తెలుగు వెన్నెల - 1

www.apteachers.in

తెలుగు వాచకం (ప్రథమ భాష)

తొమ్మిదో తరగతి

పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి

శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు
కమీషనర్
పాఠశాలవిద్య
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

శ్రీ బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

శ్రీ డి. మధుసూధనరావు
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
ఆంధ్రప్రదేశ్, అమరావతి.

సంపాదకులు

డా॥ పోరంకి దక్షిణామూర్తి విశ్రాంత ఉపసంచాలకులు
తెలుగు అకాడమి, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

డా॥ డి. చంద్రశేఖర రెడ్డి విశ్రాంత ప్రధానాచార్యులు
ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాద్

డా॥ దహగాం సాంబమూర్తి విశ్రాంత ప్రధానాచార్యులు
ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్

డా॥ బూదాటి వేంకటేశ్వర్లు తెలుగు శాఖాధిపతి
ద్రవిడ విశ్వవిద్యాలయం, కుప్పం, చిత్తూరు

డా॥ నోరి రాజేశ్వర రావు ఉపన్యాసకులు
ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వాంధ్ర ప్రాచ్యకళాశాల హైదరాబాద్

సమన్వయకర్తలు

శ్రీ టి.వి.యస్. రమేష్, కో - ఆర్డినేటర్
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ
ఆంధ్రప్రదేశ్

డా॥ ఆశావాది ప్రకాశ రావు,
విశ్రాంత ఉపన్యాసకులు
ప్రభుత్వ డిగ్రీ కాళాశాల, పెనుగొండ
అనంతపురం

డా॥ దోనెపూడి నరేశు బాబు భాషోపాధ్యాయులు
జి.ప.ఉ.పా., గోస్పాడు, కర్నూలు

WHU8RN

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించండి
హక్కులను పొందండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి

దేశ భాషలందు తెలుగు లెస్స

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

© Government of Andhra Pradesh, Amaravati

First Published 2013

New Impressions - 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020.

All rights reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Amaravati, Andhra Pradesh.

This Book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచేత ఉచిత పంపిణీ

Printed in India
at the Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

ముందుమాట

www.apteachers.in

భాషను ఆలోచించే సాధనంగా పరిగణించి నవవసంతం అనే పేరుతో ఎలిమెంటరీ స్థాయి పాఠ్య పుస్తకాల రూపకల్పనను ప్రభుత్వం 2011-12లో ప్రారంభించింది. చదవడం, రాయడం వంటి ప్రాథమిక సామర్థ్యాలు పొందిన పిల్లలు ఎలిమెంటరీ స్థాయిలో ప్రవేశించి, భాష గురించి, భాషలోని వివిధ ప్రక్రియల గురించి ఆరు, ఏడు,ఎనిమిది తరగతుల పాఠ్య పుస్తకాల ద్వారా అభ్యసించి ఉన్నత స్థాయిలో ప్రవేశిస్తారు. ఈ పిల్లల భాషాసామర్థ్యాలు, సృజనాత్మకత పెంపొందడానికి వీలుగా ఈ నూతన పాఠ్య పుస్తకాన్ని (తెలుగు దివ్వెలు-1) వాటికి కొనసాగింపుగా రూపొందించారు. వీటితో పాటు ఉన్నతమైన వైఖరులు, వ్యక్తిత్వనిర్మాణం, సాహిత్యాభిలాష, సామాజికస్పృహ, మానవత్వపు విలువలు వంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకొని దీన్ని తీర్చిదిద్దారు. దీనికి అనుగుణంగా ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపిక చేశారు. భాషలోని వివిధ ప్రక్రియలైన పద్యం, గేయం, వ్యాసం, ఆత్మకథ, శతకం, విమర్శ, పద్యకథ, జీవితచరిత్ర పుస్తక పరిచయం వంటివి చేర్చారు. ఇందుకోసం వివిధ ప్రాంతాలకు చెందిన కవులు, రచయితలకు సంబంధించిన రచనలను ఎంపికచేశారు.

ప్రతి పాఠం చివర ఉన్న అభ్యాసాలు పిల్లలను ఆలోచింపజేయడంతోపాటు వాళ్ళలో విశ్లేషణాత్మక ధోరణిని, బహుకోణాల్లో అర్థం చేసుకొనే లక్షణాన్ని, సమకాలీన సామాజిక అంశాలకు అన్వయించి అవగాహన చేసుకొనే నేర్పును, ప్రత్యేకమైన వైఖరుల నిర్మాణాన్ని పెంపొందించేలా ఉన్నాయి.

వ్యాకరణాన్ని సులభంగా అర్థం చేసుకొనేటట్లు, పిల్లలతో వ్యాకరణసూత్రాలను బట్టీ పట్టించడానికి బదులుగా, తామే సూత్రీకరణ చేసుకొనేలా, అట్టి జ్ఞానాన్ని అన్వయించుకొని స్వీయ అధ్యయనం చేసేలా వ్యాకరణ నియమాలను పొందుపరచారు. పాఠ్యపుస్తకం చివర **పద విజ్ఞానం** పేరుతో నిఘంటువును సమర్థంగా వినియోగించుకొనే ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు తరగతిగదుల్లో సోపానక్రమం ప్రకారం పాఠ్యబోధన చేయడానికి వీలుగా పాఠాల నిర్మాణాన్ని అమర్చారు. ప్రతి పాఠాన్నీ ప్రారంభించే ముందు, పిల్లలకు పాఠంపట్ల ఆసక్తిని పెంపొదించడానికి చర్చ, ప్రశ్నించడం, ఆలోచింపజేయడంకోసం పద్యాలు, కవితలు, గేయాలు, కార్టూన్లు, ప్రశ్నలు, సంఘటనలు, చిన్నకథలు మొదలయినవి చేర్చారు. అట్లాగే ప్రక్రియ, కవిపరిచయం, విశేషాంశాలు ప్రత్యేకంగా పొందుపరచారు.

భాషోపాధ్యాయులు భాషను సమర్థంగా వినియోగించే వాతావరణాన్ని తరగతిగదిలో కల్పించాలి. పిల్లలకు భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రశ్నించే అవకాశం ఇవ్వాలి. పాఠ్యాంశంలోని విషయాన్ని ఉన్నదున్నట్లుగా వివరించడంకన్నా, ఆ విషయంలోని అంతరార్థాన్ని, విశేషాంశాలను, విలువలను, కవి హృదయాన్ని అర్థం చేసుకోడానికి వీలుగా తరగతి గదిలో చర్చలు జరపాలి. జట్టు కృత్యాలవంటి భాగస్వామ్య పద్ధతుల ద్వారా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి. పాఠంలోని విషయంలో అక్కడక్కడ ప్రత్యేకమైన పదప్రయోగాలు, జాతీయాలు, సందేశాత్మక వాక్యాలు, అలోచింపజేసే సంఘటనలున్నాయి. ఇవి భాషాభ్యసనాన్ని అర్థవంతం చేయడానికి, పిల్లల్లో సాహిత్య విమర్శపట్ల ప్రాథమిక అవగాహన పెంపొందించడానికి తోడ్పడతాయి. పాఠ్యాంశాలకు అనుబంధంగా పూర్వగాథలు, గ్రంథాలయ పుస్తకాలు, పరామర్శగ్రంథాలు, సాహితీచరిత్ర, కవుల జీవిత విశేషాలు మొదలైనవి పిల్లలు చదువుకునే వాతావరణాన్ని కల్పించాలి. తదనుగుణంగా భాషోపాధ్యాయులు పాఠశాల గ్రంథాలయాలను బలోపేతం చేసి, సక్రమంగా వినియోగించుకోవాలి.

ఈ వాచకరూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు, విషయనిపుణులకు, సమన్వయకర్తలకు, ఉపాధ్యాయులకు, చిత్రకారులకు, డిజైనర్లకు ధన్యవాదాలు. పాఠ్యపుస్తక రూపకల్పనలో సలహాలు, సూచనలు అందజేసిన ఢిల్లీ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు **ప్రొఫెసర్ రమాకాంత్ అగ్నిహోత్రి** గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

ఒక ఆవృతం పూర్తయింది. నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భవించింది. తెలుగునేల నలుచెరగులా వెలుగులీనుతున్న జాతి ఔన్నత్యాన్ని అక్షరబద్ధం చేసి తరువాతి తరానికి అందించేందుకుగాను పాఠ్యపుస్తకంలో కొద్దిపాటి మార్పులు చోటుచేసుకున్నాయి. స్థానిక సంస్కృతి, కళలు, కళాకారుల గురించి, అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శించి తమ జీవితాన్ని ఇతరులకు ఆదర్శప్రాయంగా మలుచుకున్న స్ఫూర్తిప్రదాతల గురించిన పాఠ్యాంశాలు పొందుపరచడం జరిగింది. కొత్త పాతల మేలు కలయికతో రూపుదిద్దుకున్న ఈ పాఠ్యపుస్తకం పిల్లల్లో భాషాజ్ఞానంతో పాటు సాహిత్యాభిరుచిని, అధ్యయనాభిలాషను పెంపొందింపజేసి తెలుగుభాష గొప్పతనాన్ని గ్రహించేందుకు ఉపకరిస్తాయని ఆశిస్తున్నాం.

సంచాలకులు

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచేత ఉచిత పంపిణీ

www.apteachers.in

వందే మాతరం

- బంకిమ్‌చంద్ర ఛటర్జీ

వందే మాతరం, వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందే మాతరం
శుభ్రజ్యోత్స్నాపులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

మా తెలుగు తల్లి

- శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదిలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం - నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

www.apteachers.in

జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధు గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద
నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

ఉపాధ్యాయుల విభాగం

HI44TB

ఉపాధ్యాయులకు సూచనలు

www.apteachers.in

- పాఠ్య పుస్తకాన్ని సమర్థంగా వినియోగించడానికి **ముందుమాట**ను, పాఠ్యపుస్తకం ద్వారా **ఆశించే సామర్థ్యాలను, విషయసూచికను** తప్పని సరిగా చదవాలి.
- మాతృభాష / ప్రథమభాష తెలుగు బోధనకు వారానికి ఆరు పీరియడ్ల చొప్పున 220 కాలాంశాలు ఉంటాయి.
- 175 కాలాంశాలను దృష్టిలో పెట్టుకొని పాఠ్యపుస్తకాన్ని, ఉపవాచకాన్ని రూపొందించారు.
- పాఠ్యపుస్తకంలోని ప్రతి పాఠానికీ సగటున ఎనిమిది నుండి పది కాలాంశాలను ఉపయోగించుకోవచ్చు. ఉపవాచక పాఠ్యాంశ బోధనకు 15 కాలాంశాలు, పునరభ్యసనానికి 40 కాలాంశాలు కేటాయించుకోవాలి.
- పునరభ్యసనం అనే ప్రక్రియ పాఠ్యాంశం నేర్చుకోవడంలో వెనుకబడిన విద్యార్థులకోసం కేటాయించబడింది. దీనిని ఉపాధ్యాయుడు తప్పనిసరిగా నిర్దేశించిన పీరియడ్లలో కృత్యాలను నిర్వహించాలి.
- ఉపవాచక పాఠ్యాంశాలు కేవలం విస్తార పఠనానికి మాత్రమే ఉద్దేశించినవి. వీటిని పిల్లలచేత తప్పక చదివించాలి. వీటి గురించి పిల్లలతో మాట్లాడించాలి. అవసరమైనచోట్ల ఏకపాత్రాభినయం లాంటి సృజనాత్మకకృత్యాలను చేసేలా చూడాలి. ఆయా పాఠ్యాంశాల్లోని విషయాల గురించి పిల్లలు సొంత మాటల్లో రాయడం, తమకు అన్వయించుకొని ప్రతిస్పందించడం, అభిప్రాయాలు ప్రకటించడం వంటి చర్యలను ప్రోత్సహించాలి.
- పాఠాన్ని బోధించడమంటే 'ఉన్ముఖీకరణ' నుండి 'ప్రాజెక్టు పని' పూర్తి చేయడం వరకు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.
- పాఠాన్ని బోధించడమంటే కేవలం సారాంశాన్ని అందించడం మాత్రమే కాదు. నిర్దేశించిన ప్రతి సామర్థ్యంపై విద్యార్థికి అవగాహన, అధికారం కలిగేటట్లు చేయడం.
- ఒక పాఠానికి కేటాయించిన మొత్తం కాలాంశాలలో పాఠంలోని విషయాన్ని బోధించుటకు గరిష్ఠంగా నాలుగు కాలాంశాలు ఉపయోగించాలి. మిగిలిన కాలాంశాలు అభ్యాసాల సాధనకోసం వెచ్చించాలి.
- పాఠ్యాంశ బోధనలో నాలుగు సోపానాలను గుర్తుంచుకోవాలి.
- **(అ) ఉన్ముఖీకరణ :** దీని కొరకు చిత్రాలు, వివిధ సంఘటనలు, కథలు, గేయాలు, మొదలైనవి ఉన్నాయి. ఇందుకోసం ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.

  (i) చర్చ ద్వారా ఉన్ముఖీకరణ చేయాలి. విద్యార్థి సృజనను గుర్తించాలి.

  (ii) చర్చ / ప్రశ్నల ద్వారా శీర్షికా ప్రకటన చేయాలి.

  (iii) పాఠ్యాంశం లోని విషయాన్ని చిత్రాల ఆధారంగా విద్యార్థులచేత ఊహింపజేయాలి.

  (ఆ) అర్థసంగ్రహణ- పఠన కృత్యం : ఇందుకోసం ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.

  'విద్యార్థులకు సూచనలు' అనుసరించి విద్యార్థులచేత అర్థసంగ్రహణ చేయించాలి. అందుకు వ్యక్తిగత పఠన కృత్యంగా తప్పని సరిగా 'మౌన పఠనం' చేయించాలి. జట్టు కృత్యాన్ని నిర్వహించాలి.

  (ఇ) పాఠ్యాంశంపైన చర్చ - అవగాహన : ఇందుకోసం 3 నుండి 4 పీరియడ్లు కేటాయించుకోవాలి.

  ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపైన అవగాహన కలిగించటానికి చర్చను నిర్వహించాలి.

  (ఈ) అభ్యాసాల సాధన : 'ఇవి చేయండి' శీర్షిక తో ఇది మొదలౌతుంది. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగతంగా శ్రద్ధపెట్టి నిర్వహించాలి, అభ్యాసాలపైన అవగాహన కలిగించి సొంతంగా చేసేలా అభ్యాసం కల్పించాలి. అభ్యాసాల కోసం ఒక్కొక్క దానికి ఒక పీరియడ్ కేటాయించుకోవాలి.

www.apteachers.in

- ప్రతి పాఠాన్నీ ప్రణాళికబద్ధంగా బోధించాలి. ఇందుకోసం పాఠ్యప్రణాళికను కింది విధంగా రాయాలి. 1) పాఠంపేరు 2) పీరియడ్ల సంఖ్య 3) సాధించాల్సిన సామర్థ్యాలు 4) పీరియడ్ల వారీ విభజన

పీరియడ్ సంఖ్య	బోధనాంశం	బోధనవ్యూహం	బోధన సామగ్రి / వనరులు

5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచార సేకరణ 6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందన.

- స్వీయరచన, సృజనాత్మకత, ప్రాజెక్టు పనులు, ప్రశంసలోని అంశాల గురించి రాయడానికి పూర్తి తరగతిలో సూచనలు ఇవ్వాలి. చేయించాలి. పిల్లలు రాసిన తరవాత చర్చ ద్వారా సరిదిద్దాలి. ఆ తర్వాత సొంతంగా రాతపుస్తకం రాయమనాలి.
- ఏ పరిస్థితుల్లోనూ గైడ్లు, స్టడీ మెటీరియల్స్ చూసి ప్రశ్నలకు జవాబులు, అభ్యాసాలు రాయడం చేయగూడదు. ఒకవేళ అలా రాస్తే, మార్కులు రావని చెప్పాలి.
- ఆయా పాఠాలను ఆధారంగా చేసుకొని అవకాశమున్న చోట్ల మానవత్వపు విలువలు, పర్యావరణం, కళలు, పని అనుభవం, జీవవైవిధ్యం మొదలైనవాటిని గురించి పిల్లలచేత చర్చింపజేయాలి.
- * (పువ్వు) గుర్తు ఉన్న పద్యాలను తప్పనిసరిగా విద్యార్థులచేత కంఠస్థం చేయించాలి.
- తెలుగు సాహిత్యంమీద ఆసక్తి, అభిరుచి కలిగించేలా పాఠశాల గ్రంథాలయంలోని ప్రాచీన, ఆధునిక సాహిత్య గ్రంథాలను పరిచయంచేసి చదివించాలి. పాఠాలతో సంబంధమున్న గ్రంథాలను కూడా పిల్లలచేత చదివించాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు సామర్థ్యాల వారీగా అంచనావేయాలి. ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేసుకొని విద్యార్థుల ప్రగతిని వ్యక్తిగతంగా "నిర్ధారిత సామర్థ్యాలవారీగా" నమోదు చేస్తూండాలి.
- నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా జూలై, ఆగష్టు, నవంబర్, ఫిబ్రవరి మాసాల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్యం పరిశీలన, రాసిన అంశాలు, ప్రాజెక్టు పనులు, లఘుపరీక్ష ఆధారంగా పిల్లల ప్రగతిని అంచనా వేసి నమోదు చేయవలసి ఉంటుంది.
- సెప్టెంబర్ / అక్టోబర్, డిసెంబర్ / జనవరి, ఏప్రిల్ మాసాల్లో నిర్వహించే సంగ్రహణాత్మక మూల్యాంకనంకోసం ఉపాధ్యాయులే సామర్థ్యాల ఆధారంగా ప్రశ్నపత్రాలు తయారుచేసుకొని పరీక్షించాలి.
- పాఠాలలోని అభ్యాసాలను సొంతంగా రాయడం ఆధారంగా పిల్లలు రాసిన అంశాలకు మార్కులు కేటాయించాలి. అలాగే ప్రాజెక్టు పనులకు కూడా కేటాయించాలి.
- పాఠ్యపుస్తకాన్ని ఉపకరణంగా చేసుకొని విద్యార్థుల భాషాభివృద్ధితోపాటు సర్వతోముఖవికాసానికి ఉపాధ్యాయుడు తోడ్పడాలి– పాటుపడాలి.
- ప్రతి పాఠంలో ఇచ్చిన సృజనాత్మకతలోని అంశాలను పిల్లలు రాసిన తరవాత పుస్తక సంకలనంగా చేసి తరగతిలో ప్రదర్శించాలి.
- 'విద్యార్థులకు సూచనలు' పిల్లలచేత చదివించి అర్థమయేటట్లు చెయ్యాలి.

www.apteachers.in

రూపకల్పనలో పాల్గొన్నవారు

యన్. సరోజినీ దేవి
విశ్రాంత ఉపన్యాసకులు, యస్.సి.ఈ.ఆర్.టి

మువ్వల రాంబాబు, యస్.ఎ, తెలుగు
జి.ప.ఉ.పా., కోడూరు, విశాఖపట్నం జిల్లా

ఎ. భాను ప్రకాశ్ తెలుగు పండితులు
జి.ప.ఉ.పా., కోనాపూర్, మెదక్‌జిల్లా

శ్రీ గంగా కాశీనాథ్, తెలుగు పండితులు
జి.ప.ఉ.పా., కొత్లాపూర్, మెదక్ జిల్లా

కె. లీలా కుమార్, తెలుగు ఉపాధ్యాయులు
లక్కవరం, జంగారెడ్డిగూడెం (మం) ప.గో.జిల్లా

డా॥ దోనెపూడి నరేశు బాబు, తెలుగు పండితులు
జి.ప.ఉ.పా., గోస్పాడు, కర్నూలు జిల్లా

చెఱుకూరి వేంకట సూర్యనారాయణ శర్మ, యస్.ఎ.(తె)
జి.ప.ఉ.పా., లూటుకుర్రు, తూర్పు గోదావరి జిల్లా

డా॥ ఊటుకూరి వరప్రసాద్, తెలుగు పండితులు
జి.ప.ఉ.పా., కన్నాపురం, పశ్చిమగోదావరి జిల్లా

కె.రామమోహన్, యస్.ఎ, తెలుగు
జి.ప.ఉ.పా., చిన్నగురవలూరు, కడపజిల్లా

క్యూ ఆర్ కోడ్స్ బృందం

పోకూరి శ్రీనివాస్, APeKX -కోఆర్డినేటర్,
హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ - డిజిటల్ ఎడ్యుకేషన్,
ఎస్.సి.ఈ.ఆర్.టి., ఆంధ్రప్రదేశ్, అమరావతి.

నాగెళ్ళ ఆల్విన్ జోసఫ్
అసిస్టెంట్ కోఆర్డినేటర్ - డిజిటల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్,
ఎస్.సి.ఈ.ఆర్.టి., ఆంధ్రప్రదేశ్, అమరావతి.

చిత్రకారులు

శ్రీ కూరెళ్ళ శ్రీనివాస్,

www.apteachers.in

విషయసూచిక

క్రసం.	పాఠం	ప్రక్రియ	ఇతివృత్తం	కవి/రచయిత	నెల	పుట
1	శాంతికాంక్ష	పద్యం	శాంతిస్థాపన	తిక్కన	జూన్	1
2	స్వభాష	వ్యాసం	భాషాభిరుచి	పానుగంటి లక్ష్మీనరసింహారావు	జూలై	11
3	స్వామి వివేకానంద (ఉపవాచకం)	జీవితచరిత్ర	నైతిక విలువలు	రచయితల బృందం	జూలై	20
F 4	శివతాండవం	గేయం	ప్రకృతివర్ణన	పుట్టపర్తి నారాయణాచార్యులు	ఆగస్టు	32
5	ప్రేరణ	ఆత్మకథ	వ్యక్తిత్వవికాసం	ఎ.పి.జె. అబ్దుల్‌కలాం	ఆగస్టు	40
6	నేనూ సావిత్రీబాయిని (ఉపవాచకం)	ఆత్మకథ	మానవత్వపు విలువలు	సావిత్రీబాయి	సెప్టెంబర్	50
7	పద్యరత్నాలు	పద్యం	నైతిక విలువలు	శతక కవులు	సెప్టెంబర్	57
8	ప్రబోధం	లేఖ	స్త్రీ చైతన్యం	కనుపర్తి వరలక్ష్మమ్మ	అక్టోబర్	69
9	నేనెరిగిన బూర్గుల (ఉపవాచకం)	వ్యాసం	స్ఫూర్తి	పి.వి. నరసింహారావు	అక్టోబర్	77
10	ఆడినమాట	పద్యకథ	నైతికవిలువలు	అనంతామాత్యుడు	నవంబర్	82
11	చూడడమనేకళ	వ్యాసం	ప్రకృతి పరిశీలన	జిడ్డు కృష్ణమూర్తి	డిసెంబర్	94
12	గిడుగు వేంకట రామమూర్తి (ఉపవాచకం)	వ్యాసం	భాష-సామాజిక చైతన్యం	రచయితల బృందం	డిసెంబర్	102
13	భూమి పుత్రుడు	పద్యం	గ్రామీణ జీవనం	దువ్వూరి రామిరెడ్డి	డిసెంబర్	107
F 14	బతుకు పుస్తకం	పుస్తక పరిచయం	మానవత్వపు విలువలు	సావిత్రి	జనవరి	115
15	ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి (ఉపవాచకం)	వ్యాసం	భాష-సామాజిక చైతన్యం	రచయితల బృందం	జనవరి	123
16	ధర్మదీక్ష	కథ	జీవకారుణ్యం	పిలకా గణపతిశాస్త్రి	ఫిబ్రవరి	128
17	ధ్రువతారలు (ఉపవాచకం)	వ్యాసం	సాంకేతిక విజ్ఞానం	రచయితల బృందం	ఫిబ్రవరి	138
	పునశ్చరణ & సామర్థ్యాలు				మార్చి/ ఏప్రిల్	

సూచనలు

F ఉన్న పాఠాలు సంస్కృతం కాంపోజిట్ కోర్సుగా చదివేవారు నేర్చుకోవలసిన అవసరం లేదు.

_ పువ్వు గుర్తు గల పద్యాలు కంఠస్థం చేయాలి.

www.apteachers.in

ఈ పాఠ్యపుస్తకం ద్వారా విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు

1. అవగాహన - ప్రతిస్పందన

- విన్న, చూసిన, చదివిన అంశాలపై విమర్శనాత్మకంగా మాట్లాడడం, చర్చల్లో పాల్గొనడం.
- పోస్టాఫీసు, బ్యాంకులు, రైల్వేస్టేషన్లు, ఇ- సేవాకేంద్రాలు, ఆయా ప్రాంతాల్లో జాతరలు, విచారణ కేంద్రాల వద్ద తమకు అవసరమైన సమాచారాన్ని ప్రశ్నించడం ద్వారా సేకరించడం.
- పాఠశాలలో వివిధ దినోత్సవాల సందర్భంగా స్వేచ్ఛగా పాల్గొని ఆత్మవిశ్వాసంతో మాట్లాడడం.
- చదివిన అంశం గురించి తార్కికంగా ప్రశ్నించడం.
- అపరిచిత అంశాలను చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం,
- చదువుతున్న అంశానికి చెందిన భావాన్ని గ్రహించడం, కీలక పదాలను గుర్తించడం.
- వార్తాపత్రికల్లోని సామాజికాంశాలను చదివి వాటిమీద ప్రతిస్పందించడం
- నేపథ్యాంశాలకోసం మూలగ్రంథాలను చదవడం.
- సగటున నెలకు మూడు, నాలుగు కథల పుస్తకాలు, మాసపత్రికలను చదవడం.
- రచనల్లోని శైలీభేదాలననుసరించి చదవడం, కొత్త పోకడలను గుర్తించడం.

2. వ్యక్తీకరణ - సృజనాత్మకత

- కథలను, విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన కాల్పనిక అంశాలను, వివిధ ప్రక్రియలను చదివి అర్థంచేసుకొని, సొంతమాటల్లో రాయడం.
- జీవిత విశేషాలు వర్ణనాత్మకంగా రాయడం.
- ఇచ్చిన ప్రశ్నలకనుగుణంగా విశ్లేషణాత్మకంగా జవాబులు రాయడం.
  స్వీయరచన చేయడం.
- పాఠ్యాంశాల ఆధారంగా ప్రాజెక్టుపనులు పూర్తిచేసి, నివేదికలు రూపొందించడం
- ప్రక్రియలను ఒకదాన్ని మరొక రూపంలోకి మార్చడం. ఉదా॥ (కథను గేయంగా / సంభాషణగా)
- విరామ చిహ్నాలను సమర్థంగా ఉపయోగిస్తూ, దోషరహితంగా, క్రమపద్ధతిలో రాయడం.
- కరపత్రాలు, నివేదికలు, ఆహ్వానపత్రికలు రాయడం.
- భాషాసంఘంలో సభ్యులుగా చేరి పాఠశాల పత్రిక (మ్యాగజైన్) రూపకల్పనలో భాగస్వాములు కావడం, సాహితీ సమావేశాలు నిర్వహించడం.
- పాఠాలనుంచి గ్రహించిన అంశాలను వ్యక్తిత్వ నిర్మాణానికి ఉపయోగించుకోడం.
- పద్యాలకు సొంతంగా భావాలు రాయగలగడం.
- ఇతర భాషలలోని కథలు, పాటలు, గేయాలు, వివిధ ప్రక్రియల ఇతివృత్తాలను అవగాహనతో ప్రశంసించడం. బహుభాషాతత్వాన్ని గుర్తించి అభినందించడం.

3. భాషాంశాలు

- వివిధ రంగాలకు చెందిన (క్రీడలు, కళలు, సాంకేతిక విజ్ఞానం, నిర్మాణాలు, వృత్తులు మొ॥) పదజాలంపై పట్టు సాధించడం, చదివేటప్పుడు, రాసేటప్పుడు ఈ జ్ఞానాన్ని వినియోగించుకోడం.
- వివిధ పదజాలాలకు చెందిన అర్థపరిణామం గుర్తించడం.
- నిఘంటువుతోపాటు విద్యార్థి కల్పతరువులాంటి పుస్తకాలను వినియోగించడం.
- సంధి, సమాస లక్షణాలను అవగాహన చేసుకోడం, ప్రయోగించడం.
- ప్రత్యక్ష, పరోక్ష కథనాలు, కర్తరి, కర్మణి వాక్యరూపాలు అవగాహనచేసుకోడం.
- కావ్యభాష / ప్రాచీనభాషలోని వాక్యాలను ఆధునిక వ్యావహారిక రూపంలోకి మార్చడం.
- వివిధ వాక్యభేదాలను గ్రహించి, ప్రయోగించడం.

www.apteachers.in

1. శాంతికాంక్ష

- తిక్కన సోమయాజి

చదవండి - ఆలోచించండి - చెప్పండి

అది 1945వ సంవత్సరం. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా జపాన్‌లోని హిరోషిమా అనే నగరం మీద అణుబాంబులతో దాడి చేసింది. దాని ఫలితంగా కొద్ది క్షణాల్లో అరవైఆరువేలమంది ప్రాణాలు కోల్పోయారు. డెబ్బై వేలమంది క్షతగాత్రులయ్యారు. నిన్న మొన్నటి వరకూ అక్కడి ప్రజలకు అది పీడకలగా నిలిచి పోయింది.

ప్రశ్నలు

1. ఈ పేరా చదివాక మీకేమర్థమైంది?
2. మానవ కళ్యాణానికి ఉపయోగపడాల్సిన సైన్సు దేనికి దారితీసింది?
3. ఆధునిక కాలంలో యుద్ధాలవల్ల ఎలాంటి నష్టాలు సంభవిస్తాయి?
4. యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి?

ANDHRA PRADESH

నేపథ్యం

మహాభారతం అన్నదమ్ముల బిడ్డలైన కౌరవపాండవుల కథ. కౌరవులు కుటిల బుద్ధితో మాయాజూదంలో పాండవులను ఓడించి అడవులపాలు చేస్తారు. పందెం ప్రకారం పన్నెండేళ్ళు అరణ్యవాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం పూర్తి చేస్తారు పాండవులు. ఆ సందర్భంలో ధర్మరాజు శ్రీకృష్ణుణ్ణి రాయబారిగా పంపిస్తూ శాంతియుతంగా తమ రాజ్యం తమ కిమ్మని కోరుతాడు.

ప్రస్తుత పాఠ్యభాగం తిక్కన రచించిన మహాభారతంలోని - ఉద్యోగపర్వం-తృతీయాశ్వాసంలోది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

తే. సమయమిది మిత్రకార్యంబు చక్కఁజేయ
నీకతంబున నే మవినీతుఁడైన
యా సుయోధను తోడి పోరాట దక్కి
యనుభవింతుము మా యంశమగు ధరిత్రి. 1

క. ఇచ్చుటి బంధులు నీవును
నచ్చెరువడి వినుచునుండ **నయిదూళ్ళును** మా
కిచ్చినను జాలునంటినిఁ
బొచ్చెముగా దింతవట్టు పూర్ణము సుమ్మీ ! 2

పాండవులు
కోరిన ఐదూళ్లు
1. ఇంద్రప్రస్థం,
2. కుశస్థం,
3. వృకస్థలం
4. వాసంతి,
5. వారణావతం

PRADESH



www.apteachers.in

*శా. ఆ దుర్యోధనుఁడంత మాత్రమును జేయంజాలఁడో కాని, పెం
పేదం గ్రూరత కోర్వరాదు, సిరి నాకేలందునే, గ్రాసవా
సోదైన్యంబులు వచ్చు నాయరయు నీ చుట్టాలకుం, గావునన్
మోదంబందుట గల్గుఁ గౌరవులు నేముం బొంది శ్రీనొందినన్. 3

*ఉ. అక్కట! లాఁతులైనఁ బగతైనను జంపన కోరనేల? యొం
డొక్క తెఱంగు లేదె? యది యొప్పదె? బంధు సుహృజ్జనంబు లా
దిక్కున నున్నవారు, గణుతింపక సంపదకై వధించి దూ
ఱెక్కుట దోషమందుటను నీ దురవస్థల కోర్వవచ్చునే ? 4

ఆ.వె. పగయ కలిగెనేనిఁ బామున్న యింటిలో
నున్న యట్ల కాక యూఱడిల్లి
యుండునెట్లు చిత్త మొకమాటుగావున
వలవ దధిక దీర్ఘ వైరవృత్తి 5

*చ. పగయడఁగించు టెంతయు శుభం, బది లెస్స, యడంగునే పగం
బగ? పగగొన్న మార్కొనక పల్కక యుండఁగ వచ్చునే ? కడుం
దెగ మొదలెత్తి పోవఁ బగ దీర్పఁగ వచ్చినఁ గ్రౌర్యమొందు, నే
మిగతిఁ దలంచినం బగకు మేలిమి లేమి ధ్రువంబు గేశవా! 6

*ఉ. కావున శాంతిఁ బొందుటయ కర్జము, దా నది యట్టులుండె, శ్రీ
గావలెనంచుఁ, బోరితము గామియుఁ గోరెద, మెల్ల సొమ్ములుం
బోవుటయుం గులక్షయము వుట్టుటయున్ వెలిగాఁగ నొందుమై
నేవిధినైనఁ జక్కఁబడు టెంతయు నొప్పుఁజుమీ జనార్దనా ! 7

*చ. మనమునఁ బక్షపాతగతి మాదెస మానుము ధర్మనీతి వ
ర్తనముల రెండు దిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ
ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రా నుచితంబు తోడి మె
ల్పునఁ బరుసందనంబునను భూపతులెల్ల నెఱుంగ నాడుమీ! 8

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

మ. సుతువాఁడై వినయంబు సేకొనక యే చొప్పుం దగం జెప్ప కా
ధృతరాష్ట్రుం డవినీతిఁ జేసినను సంధింపంగ రాదంచు వే
గ తెగంబాఱకు తెంపుసేయునెడ లోకం బెల్ల మెచ్చం బ్రకా
శిత ధర్మ స్థితి నొంది మా మనము నిశ్చింతంబుగాఁ జేయుమీ ! 9

క. మమ్మెఱుఁగు, దెదిరి నెఱుఁగుదు
నెమ్మి యెఱుఁగు దర్థ సిద్ధి నెఱి యెఱుఁగుదు వా
క్యమ్ముల పద్ధతి నెఱుఁగుదు
పొమ్మెవ్వఁడ నేను నీకు బుద్ధులు సెప్పన్ 10

కవి పరిచయం

తిక్కన (ఊహాచిత్రం)

మహాభారతాన్ని తెలుగులో కవిత్రయం వారు (ముగ్గురు కవులు) రచించారు. వారిలో తిక్కన రెండోవారు. వీరు13వ శతాబ్దానికి చెందిన మహాకవి. నెల్లూరును పరిపాలించిన మనుమసిద్ధికి మంత్రిగా, ఆస్థానకవిగా ఉన్నారు. తిక్కన మొట్టమొదట 'నిర్వచనోత్తర రామాయణము'ను రచించి మనుమసిద్ధికి అంకితం ఇచ్చారు. తిక్కన రెండోగ్రంథం 'మహాభారతం'. విరాటపర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు 15 పర్వాలు రచించి హరిహరనాథునికి అంకితం ఇచ్చారు.

మహాభారత రచనలో ఈయన తీర్చిదిద్దిన పాత్రలు సజీవంగా కనిపిస్తాయి. వీరి శైలిలో 'నాటకీయత' ఉంటుంది. సందర్భానుగుణంగా వీరు ప్రయోగించిన పదాలు సృష్టించిన సన్నివేశాలు రసాస్వాదన కలిగిస్తాయి. ఔచిత్యవంతంగా రసపోషణ చేయగలడాన్ని 'రసాభ్యుచితబంధం' అంటారు. ఇందులో తిక్కన సిద్ధహస్తుడు. సంస్కృతాంధ్రాలలో కవిత్వం రాయగలిగిన ప్రతిభాశాలి కాబట్టి 'ఉభయకవి మిత్రుడు' అనీ, కేతనాది కవులకు ప్రేరణ కలిగించి మార్గదర్శకులుగా నిలిచినందుకు 'కవిబ్రహ్మ' అనీ బిరుదులు పొందారు.

ప్రక్రియ - ఇతిహాసం

'ఇతిహాసం' అనే పదానికి 'ఈ విధంగా జరిగింది' అని అర్థం. ఇతిహాసంలోని ఇతివృత్తం వాస్తవంగా జరిగినదై ఉంటుంది. రామాయణ మహాభారతాలు మన ఇతిహాసాలు.

www.apteachers.in

భావాలు

ధర్మరాజు కృష్ణునితో పలికిన మాటలు

1. కృష్ణా! మిత్రులమైన మాపని చక్కబెట్టడానికి నీకిది తగిన తరుణం. నీవు రాయబారానికి వెళ్తే అయోగ్యుడైన ఆ దుర్యోధనునితో మేము యుద్ధం చేయవలసిన అవసరం రాదు. మాకు రావలసిన రాజ్యం మాకు దక్కుతుంది.

2. కృష్ణా! నాచుట్టూ ఉన్న బంధువులూ నీవూ ఆశ్చర్యపడ్డా – 'సక్రమంగా మాకు అర్ధరాజ్యం పంచి ఇవ్వడానికి మా తండ్రి మనస్స్పొప్పకపోతే మేము తలదాచుకోవడానికి ఐదూళ్ళిచ్చినా చాలు' అని సంజయుడితో నేనింతవరకూ చెప్పిన మాటలలో దాపరికం లేదు.

3. ఆ దుర్యోధనుడు నేనడిగిన ఐదూళ్ళయినా ఇస్తాడో! ఇవ్వడో! తెలియదు. కాని గౌరవం చెడేటట్లు క్రూర కార్యాచరణకు నా మనసు ఒప్పుకోదు. పోనీ రాజ్యసంపద నాకెందుకని వారిని అడగటం మానితే,నన్ను ఆశ్రయించుకొని ఉన్న నా బంధుజనులకు కూటికీ గుడ్డకూ దైన్యం ఏర్పడుతుంది. కాబట్టి కౌరవులూ, మేమూ కలిసిమెలిసి ఉండి రాజ్యసంపద పంచుకొంటే ఉభయులకూ సంతోషం సమకూరుతుంది.

4. అయ్యో! వారు ఇతరులైనా, విరోధులైనా చంపాలని ఎందుకు కోరాలి. పోరాటం కంటే మరో మార్గం లేదా? ఆ మార్గం మంచిది కాదా! కౌరవులలో మా బంధువులూ మిత్రులూ ఉన్నారు. కేవలం రాజ్యంకోసం అందరినీ సంహరిస్తే పాపాలు మూటగట్టుకొనక తప్పదు. నిందలుపడక తప్పదు. ఇహపరాలకూ దూరమైతే నేను తట్టుకోలేను.

5. శత్రుత్వమంటూ ఏర్పడితే పాముున్న ఇంటిలో కాపురమున్నట్లే. ఒక్క క్షణమైనా మనశ్శాంతి ఉండదు. కాబట్టి ఎవరితోనూ (దీర్ఘకాల) విరోధం తగదు.

6. విరోధాన్ని అణచి వేయడం ఎంతో శ్రేయస్కరం. అది మంచిపని. విరోధంవల్ల విరోధం సమసిపోదు. ఒకడు వైరం వహించి ఎదుటివాడిని బాధపెడితే వాడు ఏనాటికైనా పగతీర్చుకోడానికే చూస్తాడు. మళ్ళా వాడితో తలపడకుండా ఊరకుండడం సాధ్యం కాదు. అలాగని పగను నిర్మూలించడానికి పూనుకుంటే దారుణ కృత్యాలు చేయవలసి వస్తుంది. కాబట్టి ఎన్ని విధాల ఆలోచించినా పగవల్ల కీడేగాని మరే ప్రయోజనమూ లేదు. ఇది నిజం.

7. వైరంవల్ల ప్రయోజనం శూన్యం. కలతలేక నిమ్మళంగా ఉండడమే తగినది. కృష్ణా! నేను యుద్ధం జరగకుండా ఉండాలనీ సంపద కావాలనీ కోరుకుంటున్నాను. యుద్ధంవల్ల ధననష్టం, వంశనాశనం జరుగుతాయి. ఈ రెండు నష్టాలూ కలగకుండా ఆలోచించడం సముచితం కదా!

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

8. ఓ కృష్ణా! మా విషయంలో పక్షపాతం చూపవద్దు. ధర్మాన్నీ నీతినీ అనుసరించి ఇరుపక్షాలవారికి మేలు, అభివృద్ధి సమకూరే రీతిలో, విదురుడు మొదలైన సత్పురుషుల మనసులకు సమ్మతమయ్యేటట్లుగా, తగినంత మెత్తదనంతోనూ, కఠినమైన మందలింపులతోనూ కురుసభలో రాజులందరూ గ్రహించేటట్లు మాట్లాడు.

9. ఆ ధృతరాష్ట్ర మహారాజు తన కుమారుడి పక్షం వహించి, తన అభిప్రాయం వెల్లడించక అవినీతితో మెలిగినపుడు, ఇక ఏ మాత్రం సంధి పొసగదని వెంటనే సాహసించ వద్దు. సాహసించాల్సి వస్తే ప్రజలంతా కొనియాడేటట్లు ధర్మంమీదే నిలిచి, నాకు ఆనందాన్ని కలగజేయి.

10. ఓ కృష్ణా! పాండవులూ కౌరవులూ ఎట్లాంటివారో ఎరుగుదువు. కూర్మి అంటే ఎలాంటిదో ఎరుగుదువు. కార్యసాధన విధానమెలాంటిదో ఎరుగుదువు. మాట్లాడే విధానమేమిటో నీకు తెలుసు. నీకు ఉపాయాలు చెప్పడానికి నేనేపాటివాణ్ణి? హస్తినకు వెళ్ళిరా......

SCERT ANDHRA PRADESH

ఇవి చేయండి

I. అవగాహన -ప్రతిస్పందన

అ) కింది అంశాలను గురించి చర్చించండి.

1. శ్రీకృష్ణుణ్ణి కష్టాలను తొలగించే వ్యక్తిగా ధర్మరాజు కీర్తించాడు గదా ! అలా ఎందుకన్నాడో చర్చించండి.
2. యుద్ధాలవల్ల కలిగే నష్టాలూ. అనర్థాలూ చెప్పండి.

ఆ)* గుర్తున్న పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి.

ఉదా॥ *శా. ఆ దుర్యోధనుఁడంత మాత్రయును జేయంజాలఁడో కాని, పెం
పేదం గ్రూరత కోర్వరాదు, సిరి నాకేలందునే, గ్రాసవా
సోదైన్యంబులు వచ్చు నాయరయు నీ చుట్టాలకుం, గావునన్
మోదంబందుట గల్గుఁ గౌరవులు నేముం బొంది శ్రీవొందినన్.

www.apteachers.in

ప్రతిపదార్థం

ఆ దుర్యోధనుడు	=	ఆ సుయోధనుడు
అంతమాత్రయును	=	ఆ కొద్దిపాటి అయినను
చేయన్	=	చేయడానికి
చాలడు+ఓ	=	ఇష్టపడడేమో
కాని	=	కాని
పెంపు	=	అభివృద్ధి
ఏదన్	=	నశించునట్లుగా
క్రూరతకున్	=	క్రౌర్యానికి
ఓర్వరాదు	=	సహించగూడదు
సిరి	=	రాజ్యం (సంపద)
నాకున్+ఏల	=	నాకెందుకు
అందున్+ఏ	=	అని అందునా
నా+అరయు	=	నేను బాగోగులు చూసుకోవలసిన
ఈ చుట్టాలకున్	=	ఈ ఆశ్రితులకు (పరివారానికి, బంధువులకు)
గ్రాస	=	తిండికి
వాసః	=	బట్టకు (నివాసానికి)
దైన్యంబులు	=	దురవస్థలు
వచ్చు	=	కలుగుతాయి
కావునన్	=	కాబట్టి
కౌరవులున్	=	కౌరవులును
ఏమున్	=	మేమును
పొంది	=	సంధిచేసుకొని
శ్రీన్	=	రాజ్యాన్ని
పొందినన్	=	పొందినట్లైతే (పంచుకున్నట్లైతే)
మోదంబు	=	(అందరికీ) సంతోషం
అందుట	=	పొందుట
కల్గున్	=	జరుగుతుంది

అని ధర్మరాజు శ్రీకృష్ణునితో అన్నాడు.

SCERT ANDHRA PRADESH

ఇ) కింది పేరాను చదివి ఎలా, ఎందుకు? అనే ప్రశ్నపదాలను మాత్రమే ఉపయోగించి కొన్ని ప్రశ్నలు తయారు చేయండి.

మనసుకు నచ్చిన పనులే పిల్లలు ఇష్టంగా చేస్తారు. కఠినంగా మాట్లాడితే పిల్లలకు నచ్చదు. కాబట్టి అలా మాట్లాడేవారికి దూరంగా ఉంటారు. పిల్లలు అద్భుతంగా ఆలోచిస్తారు. కొందరు తల్లిదండ్రులు పిల్లల్ని అర్థం చేసుకోలేక అనవసరంగా బాధపడుతూంటారు. తమకు స్వేచ్ఛ ఉన్నచోటనే నిర్భయంగా ప్రశ్నిస్తారు. భద్రత ఉందని భావిస్తేనే స్వేచ్ఛగా ఉంటారు. మనసువిప్పి మాట్లాడతారు.

ఈ) పాఠం చదివి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. ధర్మరాజు రాజ్యసంపద దేనికోసం కోరాడు?
2. శత్రుత్వభావనను కవి దేనితో పోల్చాడు?
3. చాకచక్యంగా మాట్లాడమంటూ శ్రీకృష్ణునికి ధర్మరాజు ఎలాంటి సలహా ఇచ్చాడు?

www.apteachers.in

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1. 'పాము న్న ఇంటిలో కాపురమున్నట్లే' అంటే ఏమిటి? ధర్మరాజు ఈ వాక్యాన్ని ఎందుకు చెప్పాడు?
2. 'ఎవరితోనూ దీర్ఘకాలం విరోధం మంచిదికాదు' దీనిమీద మీ అభిప్రాయమేమిటి?
3. 'కార్యసాధన' అంటే అనుకొన్న పనిని సాధించడం. ధర్మరాజు మాటల్ని బట్టి ఈ కార్యసాధనను మనం ఎలా సాధించాలి?
4. మాట్లాడే విధానం అంటే ఏమిటి? కార్యసాధకుడికి ఉండాల్సిన లక్షణాలు ఏమిటి?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1. ధర్మరాజు శాంతి వచనాలను సొంతమాటల్లో రాయండి.
2. ధర్మరాజు యుద్ధంవల్ల కలిగే నష్టాలు చెప్పాడు గదా! ఈ రోజుల్లో కూడా యుద్ధాలు జరుగుతున్నాయి. యుద్ధాలు రాకుండా ఉండటానికి చేపట్టాల్సిన చర్యలేమిటి?

ఇ) సృజనాత్మకంగా రాయండి.

పగ, ప్రతీకారం మంచివి కాదనీ, శాంతియుత జీవనం గొప్పదనీ మీ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

'శాంతి' ఆవశ్యకతను తెలియజేసేలా ఒక 'కరపత్రాన్ని' తయారుచేయండి.

ANDHRA PRADESH

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

ప్రపంచశాంతి కోసం పాటుపడిన 'నెల్సన్ మండేలా', 'గాంధీ', 'యాసర్ అరాఫత్' వంటి వారి వివరాలు సేకరించి, వారిని అభినందిస్తూ ఒక వ్యాసం రాయండి. దాన్ని చదివి వినిపించండి.

(లేదా)

మీ ఊరిలో ఏవైనా గొడవలు జరిగితే వెంటనే స్పందించి, గొడవలు వద్దు అని సర్దిచెప్పే పెద్దవాళ్ళ గురించి, 'నలుగురూ శాంతియుతంగా సహజీవనం చేయాలి' అని 'శాంతికోసం' పాటుపడేవాళ్ళని గురించి అభినందిస్తూ కొన్ని వాక్యాలు రాయండి.

III. భాషాంశాలు

పదజాలం

అ) కింద గీతగీసిన పదాలకు అర్థాలు రాసి, వాక్యాల్లో ప్రయోగించండి.

1. గురువులు <u>శుభంబైన</u>వాటిని సమకూర్చెదరు. ______________________
2. <u>దీర్ఘవైరవృత్తి</u> మంచిది కాదు. ______________________
3. శ్రీకృష్ణుడు అన్ని విషయాల ఎఱుక గలవాడు. ______________________

ఆ) కింది వాక్యాలను పరిశీలించి, గీతగీసిన పదాలకు నానార్థాలు రాయండి.

1. రెండు దిక్కుల న్యాయం చెప్పడానికి నీవే మాకు దిక్కు.
2. ఒక రాజు దివినేలు నొక రాజు భువి నేలు నొక రాజు రాత్రిని యేలు నిజము.

www.apteachers.in

3. వైరి పక్షములోని పక్షి, పక్షమునకు గాయమై, పక్షము రోజులు తిరుగలేకపోయెను.

4. పాఠానికి సంబంధించిన మరికొన్ని పదాలకు నానార్థాలను నిఘంటువులో వెతికి, పై విధంగా వాక్యాలలో ప్రయోగించండి.

ఇ) కింద గీతగీసిన పదాలకు పర్యాయపదాలు రాసి, వాక్యాలలో ప్రయోగించండి.

ఉదా : ప్రేమ్, సంతోష్ ప్రాణస్నేహితులు :

(i) స్రవంతికి సంగీత, రాధికలు మంచి నేస్తాలు.

(ii) మిత్రులు ఆపద్బాంధవులు.

1. అనుకున్నది సాధించినపుడు మోదం కలుగుతుంది.
2. ధరిత్రి పుత్రిక సీత.
3. పోరితము నష్టదాయకం.

వ్యాకరణం

అ) పాఠం చదవండి. కింద తెలిపిన సంధులకు సంబంధించిన ఉదాహరణలను వెదికి రాయండి. సూత్రాలు కూడా రాయండి.

1. సవర్ణదీర్ఘసంధి
2. సరళాదేశ సంధి
3. ఉత్వ సంధి
4. యడాగమం

ఆ) కర్మధారయ సమాసం.

'నల్ల కలువ' అనే సమాస పదంలో నల్ల, కలువ అనే రెండు పదాలున్నాయి. మొదటి పదం 'నల్ల' విశేషణం. రెండో పదం 'కలువ' నామవాచకం. ఇలా విశేషణానికీ, నామవాచకానికీ (విశేష్యానికీ) సమాసం జరిగితే దాన్ని 'కర్మధారయసమాసం' అంటారు.

1. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం.

విశేషణం పూర్వపదంగా (మొదటిపదంగా) ఉంటే ఆ సమాసాన్ని "విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం" అంటారు.

ఉదా : తెల్లగుర్రం – తెల్లదైన గుర్రం

తెల్ల – విశేషణం (పూర్వపదం – మొదటిపదం)

గుర్రం – నామవాచకం (ఉత్తరపదం – రెండోపదం)

2. విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం.

'మామిడి గున్న' అనే సమాసంలో మామిడి, గున్న అనే రెండు పదాలున్నాయి. మొదటి పదం (పూర్వపదం) 'మామిడి' – నామవాచకం. రెండోపదం (ఉత్తరపదం) 'గున్న' విశేషణం. ఐతే విశేషణమైన 'గున్న' 'ఉత్తరపదం'గా (రెండోపదంగా) ఉండడంవల్ల దీన్ని 'విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసం' అంటారు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

కింది పదాలు చదవండి. విగ్రహవాక్యాలు, ఏ సమాసమో రాయండి.

1. పుణ్యభూమి 2. మంచిరాజు 3. కొత్తపుస్తకం 4. కార్మికవృద్ధుడు 5. తమ్ముగుఱ్ఱలు

ఇ) ఛందస్సు

1. కింది పద్య పాదాలకు గణవిభజన చేసి, అవి ఏ పద్యపాదాలో తెలిపి, లక్షణాలను రాయండి.

i. కావున శాంతిఁబొందుటయ కర్జము దానది యట్టులుండె శ్రీ

ii. పగయడగించు టెంతయు శుభం బదిలెస్సయడంగునే పగం

2. శార్దూలం

U U U	I I U	I U I	I I U	U U I	U U I	U
ఆ దు ర్యో	ధనుడం	త మాత్ర	ము న జే	యం జా ల	డో గా ని	పెం

పై గణ విభజనను పరిశీలించండి. ఇలా మ, స, జ, స, త, త, గ అనే గణాలు వరసగా ప్రతీపాదంలో వస్తే అది 'శార్దూల' పద్యం అవుతుంది. అన్ని వృత్తపద్యాలలాగా దీనికీ ప్రాసనియమం ఉంటుంది. యతి – 13వ అక్షరానికి చెల్లుతుంది. (ఆ–యు)

మీరు కూడా మిగిలిన పాదాలకు గణ విభజన చేసి పై లక్షణాలు సరిపోయాయో లేదో చూడండి. (పాఠంలోని 4వ పద్యం)

ఉ) అలంకారాలు

i. ఇంతకుముందు తరగతులలో 'ఉపమాలంకారం' గురించి తెలుసుకున్నారు కదా! ఈ పాఠంలోని ఉపమాలంకారానికి సంబంధించిన ఉదాహరణను రాసి, వివరించండి.

ii. గతంలో తెలుసుకున్న 'వృత్త్యనుప్రాస' ను గూర్చి ఆ అలంకార లక్షణం రాసి, ఉదాహరణలు రాయండి.

SCERT ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

ప్రపంచశాంతి కోసం కృషిచేసిన వారి వివరాలు సేకరించండి.
వారిని గురించి ఒక నివేదిక తయారు చేసి ప్రదర్శించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HASDG7

శాంతి రాయబారం బలహీనత కాదు – మారణహోమం రాజనీతి కాదు
– డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

www.apteachers.in

2. స్వభాష

– పానుగంటి లక్ష్మీనరసింహారావు

ఆలోచించండి - చెప్పండి



ప్రశ్నలు

1. జంఘాలశాస్త్రి దేన్ని గురించి ఉపన్యసించి ఉంటాడని మీరనుకుంటున్నారు?
2. ఎదుటి వ్యక్తి ప్రశంసిస్తున్నా, జంఘాలశాస్త్రి నిర్ఘాంతపోవడానికి కారణమేమైఉంటుంది?
3. జంఘాలశాస్త్రి అంటే ఎవరో మీకు తెలుసా?

ఉద్దేశం

పానుగంటి లక్ష్మీ నరసింహారావుగారు సంఘసంస్కరణాభిలాషతో 'సాక్షి' పేరుతో అనేక వ్యాసాలను రాశారు. అందులో భాగంగా మన భాష గొప్పతనాన్ని గూర్చి 'జంఘాలశాస్త్రి' అనే పాత్ర ఉపన్యాసం ద్వారా తెలియజేశారు. ఈ విధమైన ఉపన్యాసాల ద్వారా పానుగంటివారు మనలోని ఆధునిక విపరీతపు పోకడలను వ్యంగ్యంగా చిత్రించి ఎత్తి చూపారు. భాషాభిమానం పెంచడం పాఠం ప్రధాన ఉద్దేశం.

ఈ పాఠ్యభాగం **పానుగంటి లక్ష్మీ నరసింహారావు** గారు రచించిన సాక్షి వ్యాసాలలోని మూడవ సంపుటిలోది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

నేపథ్యం

ఒక పాఠశాల విద్యార్థులు తెలుగువాడైన ఒక పెద్దమనిషి వద్దకు వెళ్ళి, వార్షికోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించవలసిందిగా కోరారు. ఆయన న్యాయవాదవృత్తి చేస్తూ పేరు గడించినవాడు. 'నేను వస్తానుగాని, తెలుగులో మాట్లాడలేను. ఇంగ్లీషులో మాట్లాడతా'నన్నాడు. పిల్లలు సరే అనక తప్పలేదు. సమావేశానికి వచ్చిన ఆ పెద్దమనిషి ఆంగ్లంలో 'దేహసాధన' గురించి పావుగంట మాట్లాడి 'విల్ ఎనీ జెంటిల్మన్ కమ్ ఫార్వర్డు టు స్పీక్' అని ముగించాడు. అప్పుడా సభలోనున్న జంఘాలశాస్త్రి లేచి ఈ విధంగా ఉపన్యసించాడు.

SCERT ANDHRA PRADESH

హరహరా! మహాదేవశంభూ! మహాదేవశంభూ! ఎంతమాట వినబడెను. ఎంతమాట వినబడెను. నాయనలారా! మీరు కూడ వింటిరి కాదా! నేనొక్కడనే వింటినా? ఏదో విని మతియేదో యని భ్రమపడితినా? నాయనలారా! అట్లే యగునెడల నదృష్టవంతుడను గదా! నేనొకడను మాత్రమే యదృష్టవంతుడనా? ఆంధ్రులందఱదృష్టవంతులే కదా! ఆంధ్రదేశమంతయు నదృష్టవంతమైనదే కదా? ఆంధ్రదేశమున బుట్టి, యాంధ్రమాతాపితల కుద్భవించి, యాంధ్రసంప్రదాయములభ్యసించి, యాంధ్ర జాతీయ తత్త్వసంపత్తిచే నభివృద్ధి నొంది, యాంధ్రభాషలో బండితులై యాంధ్రగ్రంథముల రచించి యాంధ్రభాషాదేవి కమూల్యాలంకారములుగా నర్పించి, యాంధ్రదేశసేవ నాచరించి తమ యంగములు నసువులు నాత్మలు పవిత్రములుగ జేసికొని, ప్రాణములను బాసి పరమపదమును జేరిన ప్రాచీనాంధ్రులందఱు కూడ నదృష్టవంతులు కదా! అయ్యయ్యో ! అంతయదృష్టము పట్టునా? పట్టదు. వింటిని – నిజముగా వింటిని – నాది భ్రమము కాదు. తాత్కాలికోన్మాదము కాదు. మీరు గూడ నాతో పాటు వింటిరి. వినకయేమి చెవులు చిల్లులు పడినవా? మతి మందగించినదా! వినకపోవుట కూడానా? గుండెలు పగిలిపోవ వింటిమి – మనస్సు మండిపోవ వింటిమి – సిగ్గు చిమిడిపోవ వింటిమి

– ప్రాణములు పైకెగిరిపోవ వింటిమి – నాయనలారా! "బ్రతికి యుండిన సుఖములు పడయవచ్చు" నని కవి చెప్పినాడే– ఇంకను జీవించి యున్నందుల కిదియా ఫలము – ఇదియా సుఖము?

www.apteachers.in

ఆహాహా! ఏమని? ఏమని? మన యధ్యక్ష భగవానుని యాలాపకలాప మేది? వారు సాయించిన శ్రీసూక్తి యేది? వారి యాస్యగహ్వరము నుండి యవతరించిన యాగమసూత్రమేది? చెప్పనా, ఆంధ్రుడు వచింపదగినది కాదే? చెప్పనా? చెప్పక తప్పునా? మన యగ్రాసనాధిపతి దేవుని కాంధ్రభాష రాదట – ఆయన యాంధ్రమున మాటలాడనే లేరట. అయ్యయ్యో ! ఆంధ్రమున మాటలాడలేకపోవుటయేమి? మూగవారు కారే! నంగి నంగి మాటలవారు కారే – మెమ్మె పెప్పెయనువారు కారే – ఆంగ్లేయ భాషాపండితాగ్రగణ్యులే – బర్కు సిసిరో డెమాస్థెనీసు గ్లాడ్స్టను నిత్యాది మహా వక్తృవావదూకతావైభవమును గబళించి, నమలి, చప్పళించి, మ్రింగి, జీర్ణించుకొని రక్తమాంసముల గలుపుకొనినవారే. ఇది గాక బి.ఎల్. పరీక్షలో గడతేఱి, కాలాంబర కవచధారియై న్యాయమూర్తుల యెదుట గాకిని గ్రద్దను, గ్రద్దను గాకిని జేయజాలిన కర్కశతర్కవాగ్వాహినీ మోహినీకరణదక్షులే. అట్టి వాగ్ధోరణీధీరులగు వీరులాంధ్రమున మాటలాడలేకపోవుటయేమి? లేకపోవుట యనగా నాకేమో బోధపడలేదు. మ్యావుమని కూయలేని పిల్లి యెచ్చటనైన నుండునా? కిచకిచలాడలేని కోతిని మీరెచ్చటనైన జూచితిరా? ఈతరాని కప్ప యేదేశమందైనా నుండునా? పుట్టగానే క్యారుమనలేని బిడ్డ చచ్చిన దనుటకేమైన సందేహమా? ఆంధ్రదేశమున బుట్టిన పక్షులైన ననవరతశ్రవణమున నాంధ్రమున మాటలాడుచుండగా – అయ్యయ్యో! మనుజుడే అంత మనుజుడే – ఆంధ్రమాతాపితలకు బుట్టినవాడే – ఆంధ్రదేశీయ వాయునీరాహార పారణ మొనర్చినవాడే – అధమాధమ మాఱు సంవత్సరముల యీడు వఱకైన నాంధ్రమున మాటలాడినవాడే – అట్టి వాడాంగ్లేయ భాష నభ్యసించినంత మాత్రమున నిప్పుడాంధ్రమున మాటలాడలేకుండునా? ఆశ్చర్యము అవిశ్వసనీయము. అసత్యము.



పరభాషాపదములకర్థము తెలిసినంత మాత్రమున బరభాషాపాండిత్యము లభించినదని భ్రమపడకుడు. భాషలోని కళను బ్రాణమును తత్త్వము నాత్మను గనిపట్టవలయును. అది మీకసాధ్యము. తుదకిన్ని యీనాముల నమ్మి యమ్మమెడలోని పుస్తె పూసలమ్మి – వంట యింటి పాత్రల నమ్మి – దైన్య పడి – వారములు చేసికొని – ముష్టియెత్తి సంపాదించిన – యాంగ్లేయభాషలోని పాండిత్యపుంబస యీ రంగులోనికి దిగినది. ఈ విధముగా బ్రద్దలైనది.

www.apteachers.in

స్వభాష యిదివఱకు మీ చేతఁబాఱవే వచ్చినది. మీగతి యెంత యుభయభ్రష్టమైనదో చూచుకొంటిరా? మీరు వెచ్చించిన ధనములోఁ బడిన శ్రమములో వినియోగపఱచిన కాలములోఁ, బొందిన దైన్యములో, నేడ్చిన యేడ్పులలోఁ, బదునాలవవంతైన నక్కఱలేకుండ మీరు దేశభాషాపండితులై యుందురు. స్వభాషను మీరు నేర్చుకొనుటకే మంత శ్రమమున్నది? అక్షరాభ్యాస దినమునుండియే మీరు స్వభాష నభ్యసించుచున్నారని యనుకొనవలదు. మీ తల్లి కడుపులో నున్నప్పుడే నేర్చుకొనుట మొదలుపెట్టినారు.

ఉపాధ్యాయుడైఁన నక్కఱలేకుండ గ్రంథములూరక చదువుకొనుచుఁబోయిన యెడల భాషాజ్ఞాన సంపాదన మీకెంతసేపు? నాకాంధ్ర భాష రాదని మన యధ్యక్షుఁడు కంఠోక్తిగాఁ బలికినాఁడు. మా భాష మాకు రాదను నసర్వవాక్య మాంధ్రుని నోట నుండి వెడలఁదగదు. ఏ జాతివారి నోటనుండియు నంతే – ఆంధ్రదేశమున పుట్టి యెంత కాలమైనదో, ఆంధ్రజాతి పుట్టి యెంత కాలమయినదో, ఇట్టి యనుచితవాక్యము నేఁడు బయలువెడలినది. అనుచిత మనుమాట నిస్సందేహము. పోనిండు దీనికేమి? అనుచితతకు – నసందర్భతకు – నవకతవకకు – ననేక సంవత్సరములనుండి యలవాటు పడియేయున్నాము. భాష మీకు రాదేమి? అబ్బా ! మీరే ప్రయత్నము చేసినారని రాదనుచున్నారు? భాష తనంతతాను మీకు వచ్చుననియే యనుకొనుచున్నారా?

అందఱు తెలుఁగు మాటలాడవలసిన యిందఱిలో నీవొక్కఁడ వింగ్లీషులో మాటలాడితివి! కావు కావు మని యనవలసిన కాకులన్నిటిలో నొక్క కాకి కొక్కొరొకో యని యఱచిన యెడల మిగిలిన కాకులు దానిని ముక్కుతో బొడిచివేయక మానునా? మేము నీవంటి యనేక ప్రకృతుల కలవాటుపడినవారము కావున సరిపోయినది. కాని లేకున్ననేమి కాఁదగినది? ఆంగ్లేయభాష యేల చదువుకొంటివని నేనధిక్షేపింపను. ఇంతకన్న నధికజ్ఞానమును గూడ నీవాభాషలో సంపాదింపుము. నాకు మఱింత యిష్టము. కాని నీయాంగ్లేయ భాషాజ్ఞానమెందులకో నీవెఱుఁగుదువా? ఆంగ్లేయ భాషయే కాదు, ఇంక ననేక భాషలు కూడ నేర్చుకొనుము. నీవు సంపాదించిన పరభాషా జ్ఞానమంతయు నీభాష నభివృద్ధి పఱచుటకే. నీ భాషను భాగ్యవత్తరమును జేయుటకే – నీ భాషను బరభాషాగ్రంథ ప్రశస్తాభిప్రాయములతో వన్నెపెట్టుటకే – అంతకంటే వేఱుకాదే. ఆంధ్రభాషలో అ, ఆలకంటే నవతలి యక్కఱము లెఱుఁగనివాఁడవుకదా? ఆంధ్రుఁడవై యుండియు నాంధ్ర భాషలో 'ఆ' యని నోరు మెదలుపలేనివాడవు కదా? నీ యాంగ్లేయభాషాజ్ఞానమును దేశమున కెట్లు పచరింపఁదలఁచితివో చెప్పుము నాయనా! నిన్ను గ్రంథములు వ్రాయుమని కోరుచున్నాననుకొంటివేమో? నీవు వ్రాయునదేమి? పార్టీలనెత్తిని పేఁడ – ఏ గ్రంథమును నీవు వ్రాయవలదు – ఏ గ్రంథము జదువవలదు. ఏడుపులో గూడ మన కస్వతంత్రత యేమి కర్మము? అందుకు సర్వస్వతంత్రులము సంపూర్ణాధికారులమే కదా? ముష్టి బ్రాహ్మణుడు నీయింటికి వచ్చి యాయావరపు బ్రాహ్మణుడి నయ్యాయని యఱవక "బాయ్! రూములో నున్న పాట్‌లో రైస్ యేమైన నున్నదేమో, కైన్‌డ్లీ గెటిట్ హియర్". థాంకుయూ ఇన్ ఆంటిసిపేషన్" అని నీతో సంభాషింపఁగ నీవాతనికి ముష్టి వేయుదువా? మూఁతిమీఁద నీడ్చి యొక్కటి వేయుదువా? అలాగే మనముష్టిలోని యీ యింగ్లీషు మాటలు కూడ నంత గౌరవప్రదములే యని నిశ్చయముగా నమ్ముఁడు. నమ్ముఁడు.

నాయనలారా! మీ సభా కార్యక్రమము నంతయుఁ జెడఁగొట్టితిని. నన్ను మీరు క్షమింపవలయును. మఱి యెప్పుడైన నీసభ తిరుగఁజేసికొనుడు. ('అప్పుడు మీరధ్యక్షులుగా రావలయును' కేకలు) నాయనలారా! అటులే – మీరంత యాంధ్రభాషాభిమానముతోఁ బ్రవర్తించుచున్నప్పుడు నాచేతనైన సేవను నేను జేయనా? ఇఁక నాలుగు మాటలు మాత్రము చెప్పుదును. ఆంధ్రభాష బొత్తిగ రానివానితోడనేకాని మీరాంగ్లేయమున నెన్నఁడు మాటాడవలదు. మీరు మీ మిత్రులకుత్తరము

SCERT ANDHRA PRADESH

వ్రాయునప్పుడు 'డియర్ఫ్రెండ్'తో నారంభించి 'యువర్సు ట్రూలీ'తోఁ బూర్తి చేయక 'బ్రహ్మశ్రీ' తోడనో ? 'మహారాజశ్రీ' తోడనోయారంభించి, 'చిత్తగింపవలయును'తో బూర్తి చేయవలయును. ఆంధ్రభాష వచ్చినవాని కాంగ్లేయభాషలో నుత్తరమెన్నఁడును వ్రాయకుఁడు. ఈ నియమములను మీరు చేసికోఁగలరా? (అభ్యంతరమేమి యను కేకలు) నూతనముగా నచ్చుపడుచున్న యాంధ్రగ్రంథము లెల్లను విమర్శనబుద్ధితోఁజదువుఁడు. తొందరపడి యధిక్షేపింపకుఁడు. శనివారాది వారములందు రాత్రి తప్పకుండ రెండు గంటలు పురాణ పఠనమునఁ గాలక్షేపము చేయుఁడు. స్వభాషా పత్రికలను జూడకుండ నావలఁ బాఱవేయకుఁడు. ఆంగ్లేయ భాషాగ్రంథములు మీరు చదువుచున్నప్పుడు వానిలో 'మనభాష కక్కఱకు వచ్చు నంశము లేమియా" యని తదేక దృష్టితోఁ జూచుచు వానిని మెదటిలోఁబదిలపఱుపుఁడు.

మీరీ నియమము లొనర్చుకొని పట్టుదలతోఁ బాటించి పుట్టుక చేతనే కాక, బుద్ధి చేత, స్వభావము చేత, యోగ్యత చేత, నాంధ్రులని యనిపించుకొనుడు.

ఓమ్ శాంతిశ్శాంతి శ్శాంతిః

రచయిత పరిచయం



పానుగంటి లక్ష్మీ నరసింహారావుగారు 11.2.1865 లో రాజమండ్రి - సీతానగరంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు రత్నమాంబ, వేంకటరమణయ్య. ఉన్నతవిద్య వరకూ రాజమండ్రిలోనే విద్యాభ్యాసం చేశారు. బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలో దివానుగా కొంతకాలం చేసి, తరవాత పిఠాపురం సంస్థానంలో ఆస్థాన కవిగా స్థిరపడ్డారు.

సారంగధర, ప్రచండ చాణక్యము, విప్రనారాయణ, కంఠాభరణము, పూర్ణిమ, సరస్వతి, సరోజిని, సాక్షి మొ॥వి వీరి ప్రసిద్ధ రచనలు. వీరి శైలి అద్భుతమైన గ్రాంథిక భాషా ప్రవాహంతో సున్నితమైన వ్యంగ్యంతో, చురుక్కుమనే హాస్యంతో అలరారుతుంది.

సమకాలీన సమస్యలపై తీవ్రంగా స్పందించి, సంఘసంస్కరణకు నడుం కట్టి, తన రచనల ద్వారా ప్రజల్లో ఆలోచనలు రేకెత్తించిన పానుగంటివారు చిరస్మరణీయులు. వారి రచనలు ఈనాటి పరిస్థితులకు కూడా అద్దం పడుతున్నాయి.వీరు 1-1-1940 న పరమపదించారు.

ప్రక్రియ : అధిక్షేప వ్యాసం

విషయ ప్రాధాన్యం ఉండి. ఒక క్రమంలో సమగ్రంగా వివరించిన దాన్ని వ్యాసం అంటారు.

అధిక్షేపమంటే ఎత్తిపొడుపు. ఇది వివిధ విషయాలపట్ల విమర్శదృష్టితో వ్యంగ్య, హాస్యధోరణిలో వ్యాఖ్యానిస్తూ, పరిష్కారమార్గాన్ని సూచిస్తూ సాగే సాహిత్య ప్రక్రియ.

www.apteachers.in

ఇవి చేయండి

I. అవగాహన-ప్రతిస్పందన

అ) కింది వాటి గురించి సొంతమాటల్లో చెప్పండి.

1. మాతృభాషలోనే మాట్లాడితే కలిగే ప్రయోజనాలేమిటి?
2. కింది అంశం గురించి విభేదిస్తూ లేదా సమర్థిస్తూ మాట్లాడండి.
   'మాతృభాషలో విద్య'

ఆ) పాఠం చదవండి. కింది అంశాలను గుర్తించండి.

1. ఆంగ్లభాష గురించి ప్రస్తావించిన అంశాలు.
2. పాఠంలోని ఆంగ్లపదాలు.
3. జంఘాలశాస్త్రి సందేశ వాక్యాలు.

ఇ) పాఠం చదివి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. జంఘాలశాస్త్రి ఎవరు?
2. జంఘాలశాస్త్రి ఆవేదనతో పలికిన మాటలేవి?
3. జంఘాలశాస్త్రి ఎవరిని అదృష్టవంతులంటున్నాడు?

ఈ) కింది అంశానికి భావం ఏమిటి? దీన్ని ఏ సందర్భంలో మాట్లాడాడు?

1. "కావు కావుమని యనవలసిన కాకులన్నిటిలో నొక కాకి కొక్కొరోకో యని యఱచిన యెడల మిగిలిన కాకులు దానిని ముక్కుతో బొడిచివేయక మానునా?"
2. మకరంద బిందుబృందరస స్యందన మందరమగు మాతృభాషయే.

SCERT ANDHRA PRADESH

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సొంతమాటల్లో జవాబులు రాయండి

1. కావ్యభాష, వ్యావహారిక భాషలంటే ఏమిటి ? వీటి మధ్య భేదాలు ఏమిటి?
2. జంఘాలశాస్త్రి మంచి వక్త అని ఎలా చెప్పగలవు?
3. సభాధ్యక్షుడు తెలుగు మాట్లాడక పోవడానికి కారణం ఏమైఉంటుంది?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాలలో సొంతమాటల్లో రాయండి

1. జంఘాల శాస్త్రి గురించి సొంత మాటల్లో రాయండి.
2. "ఆంగ్లభాషయే కాదు. ఇంకననేక భాషలు కూడా నేర్చుకొనుము. నీవు సంపాదించిన పరభాషా జ్ఞానమంతయు నీ భాషను అభివృద్ధిపరచడానికే" ఈ వాక్యాల ద్వారా మీరేం గ్రహించారు? దీనిపై మీ అభిప్రాయం రాయండి.
3. తెలుగు భాష వచ్చి కూడా కావాలని ఆంగ్లంలో మాట్లాడేవారు ఎదురై, మీతో ఆంగ్లంలోనే మాట్లాడితే, మీకెలా ఉంటుంది? మీరేం చేస్తారు?

ఇ) సృజనాత్మకంగా రాయండి.

www.apteachers.in

జంఘాలశాస్త్రి పాత్రను ఏకపాత్రాభినయం చేయండి?

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

మీ స్నేహితులలో కేవలం తెలుగులోనే ఒక రోజంతా మాట్లాడగలిగేవారెవరో గుర్తించి, వారిని అభినందిస్తూ కేవలం తెలుగుపదాలతో ఒక అభినందన పత్రం రాయండి.

లేదా

పాఠంలోని ఏవైనా రెండు పేరాలను వ్యవహార భాషలోకి మార్చి రాయండి.

III. భాషాంశాలు

పదజాలం

అ) కింద గీతగీసిన పదాలకు అర్థాలు రాసి, ఆ పదాలను ఉపయోగిస్తూ సొంతవాక్యాలు రాయండి.

1. శిశువుల మాటలు చిలుక పలుకుల్లా ఉంటాయి.
2. తొందరపడి ఎవరినీ అధిక్షేపించ గూడదు.

ఆ) కింది పట్టికలో ప్రకృతి వికృతుల పదాలున్నాయి. వాటిని గుర్తించి రాయండి.

భాష	రాతిరి	పక్షి	అచ్చెరువు
పక్కి	ఆశ్చర్యము	విద్దె	గృధ్రము
విద్య	గద్ద	రాత్రి	బాస

SCERT ANDHRA PRADESH

వ్యాకరణం

(అ) రెండుగాని, అంతకంటె ఎక్కువగాని వాక్యాలలోని సమాపక క్రియలను అసమాపక క్రియలుగా మార్చి, ఆ వాక్యాలను ఒకే వాక్యంగా రాస్తే దాన్ని 'సంశ్లిష్ట వాక్యం' అంటారని మీరు తెలుసుకొన్నారు కదా!
కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.

1. ఆంగ్లేయ గ్రంథములెన్నియో వ్రాయుచున్నారు.
   ఆంగ్లేయ ఉపన్యాసములెన్నియో ఇచ్చుచున్నారు.
2. నన్ను మీరు క్షమింపవలయును.
   మఱి యెప్పుడైన ఈ సభ తిరుగ జేసికొనుడు.

(ఆ) సమాన ప్రాధాన్యంగల సామాన్యవాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే దాన్ని సంయుక్తవాక్యమంటారని తెలుసుకున్నారు కదా!

(ఆ) కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.

1. ఆయన ఆంధ్రుడు.
   ఆయన కృష్ణాతీరమున పుట్టినవాడు.
2. మోహిని కూచిపూడి నృత్యం నేర్చుకొంది.
   భావన భరతనాట్యం నేర్చుకొంది.

www.apteachers.in

భూతకాలిక అసమాపక క్రియను క్త్వార్థకం అంటారు. సంస్కృతంలో 'చేత్' అనే ప్రత్యయానికి 'అయితే' అని అర్థం. ఇలా తెలుగులో అదే ప్రత్యయం ఏ పదానికైనా చేరితే దాన్ని 'చేదర్థకం' అంటారు. వర్తమాన అసమాపకక్రియను 'శత్రర్థకం' అంటారు. ఇవన్నీ మీరు కిందిటి తరగతిలోనే నేర్చుకున్నారు కదా!

ఇ) కింది వాక్యాలు చదవండి. వీటిలో క్త్వార్థకం, చేదర్థకం, శత్రర్థకం ఉన్న అసమాపక క్రియలున్న వాక్యాలను గుర్తించండి.

1. వర్షాకాలంలో వానలు పడితే పంటలు పండుతాయి.
2. కవిత గ్రంథాలయానికి వెళ్ళి పుస్తకాలు తెచ్చింది.
3. సుగుణ వంట చేస్తూ పాటలు వింటోంది.
4. సరిగ్గా మందులు వాడితే జబ్బు తగ్గుతుంది.
5. రంగయ్యకు రెక్కాడితే కాని డొక్కాడదు.
6. మాధవి ఉద్యోగం చేస్తూ చదువుకొంటున్నది.

HB29HU

ఈ) కింది పేరాలో అవసరమైన చోట తగిన విరామ చిహ్నాలుంచండి.

మనము చూడనేలేదయ్యా మన జంఘాలశాస్త్రియే యయ్యా యని వారిలో వారనుకొనుచు ఎప్పుడు వచ్చినారు ఎక్కడి నుండి వచ్చినారు మీరు సభకు వచ్చిన తరువాతనైనను మాకు తెలియజేయనక్కఱ లేదా ఏమి న్యాయమయ్యా యని యేవేవో అసందర్భములాడి నన్నుపన్యాసరంగము నొద్దకు తీసికొనిపోయిరి.

SCERT ANDHRA PRADESH

ఉ) ప్రత్యక్ష, పరోక్ష కథనాలు

ప్రత్యక్ష కథనం :-

కింది వాక్యాలు చదవండి.

1. "నాయనలారా! నేను మీ సభా కార్యక్రమమునంతయు జెడగొట్టితిని."
2. "నన్ను మీరు క్షమింపవలయును."

పై వాక్యాలన్నీ జంఘాల శాస్త్రి నేరుగా చెబుతున్నట్లు ఉన్నాయి కదా!

నేను, మేము,...... ఇలా ఉండే వాక్యాలు అనగా ఉత్తమ పురుషలోని వాక్యాలు సాధారణంగా ప్రత్యక్షంగా చెబుతున్నట్లుగా ఉంటాయి.

అట్లే కింది వాక్యాలను చదవండి.

1. "నేనొక్కడినే అదృష్టవంతుడినా?" అన్నాడు జంఘాల శాస్త్రి.
2. "నేను రాను" అని నరేశ్ రఘుతో అన్నాడు.

లేదా

"నేను రా"నని నరేశ్ రఘుతో అన్నాడు.

పై వాక్యాలలో గీతగీసిన మాటలను ఎవరు అన్నారు?

మొదటి దాంట్లో జంఘాలశాస్త్రి అన్న మాటలను, రెండవదాంట్లో నరేశ్ అన్నమాటలను "ఉద్ధరణ చిహ్నాలు" (ఇన్వర్టెడ్ కామాలు) ఉంచి చెప్పారు కదా!

ఇలా నేరుగా చెప్పదల్చుకున్న అంశాలను ఉద్ధరణ చిహ్నాలు ఉంచి చెప్పినపుడు వారే ప్రత్యక్షంగా చెప్పినట్లుగా ఉంటుంది.

ఈ విధంగా చెప్పడాన్ని ప్రత్యక్ష కథనం అంటారు.

పాఠం చదవండి. ప్రత్యక్ష కథనంలోని వాక్యాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

www.apteachers.in

పరోక్ష కథనం :-

HB9IUN

కింది వాక్యాలు చదవండి.

1. నరేశ్ తాను రానని రఘుతో అన్నాడు.
2. ప్రధానోపాధ్యాయుడు చెప్పినట్లుగా చేస్తామని పిల్లలు అన్నారు.
3. తనను క్షమించమని రాజు తన మిత్రుడితో అన్నాడు.

పై వాక్యాలను చదివారు కదా! ఇవి నేరుగా చెబుతున్నట్లుగా ఉన్నాయా? ఉత్తమ పురుషలో కాకుండా, ఇంకొకరు చెబుతున్నట్లుగా ఉన్నాయా?

ఇలాంటి వాక్యాలను పరోక్ష కథనం అంటారు. వీటిలో ఉద్ధరణ చిహ్నాలు ఉపయోగించాల్సిన అవసరంలేదు.

పాఠం చదవండి. పరోక్ష కథనంలోని వాక్యాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

ప్రత్యక్ష కథనంలో ఉన్న వాటిని పరోక్ష కథనంలోకి మార్చడం.

కింది వాక్యాలను చదవండి. ఏం మార్పు జరిగిందో గమనించండి.

1. "నేనొక్కడినే అదృష్టవంతుడినా?" అన్నాడు జంఘాల శాస్త్రి.
2. తానొక్కడే అదృష్టవంతుడా అని జంఘాల శాస్త్రి అన్నాడు.

మొదటి వాక్యంలో జంఘాలశాస్త్రి మాట్లాడిన మాటలను ఉద్ధరణ చిహ్నాలు ఉంచి రాశారు. రెండో వాక్యంలో జంఘాల శాస్త్రి అన్నమాటలను ఇంకొకరు చెప్పినట్లుగా రాశారు. ఇందుకోసం ఉద్ధరణ చిహ్నాలు తీసివేసి "అని" చేర్చి వాక్యాన్ని రాశారు. కాబట్టి మొదటి వాక్యం ప్రత్యక్ష కథనంలో ఉంటే, రెండో వాక్యం పరోక్ష కథనంలోకి మారింది.

ప్రత్యక్ష కథనంలోని వాక్యాలు పరోక్ష కథనంలోకి మారేటప్పుడు కింది మార్పులు చోటుచేసుకుంటాయి. మాటలు / వాక్యంలోని భావాన్ని స్వీకరిస్తారు. ఉద్ధరణ చిహ్నాలు తొలగించి 'అని' చేరుస్తారు. ఉత్తమ పురుషపదాలు అంటే నేను, మేము వంటివి. ప్రథమ పురుషలోకి అంటే తను, తమ, తాను, తాములాగా మారతాయి. అలాగే మధ్యమపురుషపదాలు నీవు, మీరు – అతడు/ఆమె, వారు గా మారతాయి.

1. పాఠంలోని ప్రత్యక్ష కథనంలోని వాక్యాలను గుర్తించండి. వాటిని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.
2. మీరే మరికొన్ని ప్రత్యక్ష కథనంలోని వాక్యాలు రాయండి. వాటిని పరోక్ష కథనంలోకి మార్చండి.

SCERT ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

తెలుగుభాష గొప్పదనాన్ని వివరించే వ్యాసాలను, పద్యాలను సేకరించండి.వాటి గురించి తరగతిలో చర్చించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

నిజమైన భావ ప్రేరణ, ప్రగతి మాతృభాషవల్లనే లభిస్తాయి.

– గాంధీజీ

www.apteachers.in

భారతీయ ధర్మం అన్ని మతాల్ని అంగీకరిస్తుందనీ, గౌరవిస్తుందనీ, అన్ని మతాలూ సత్యాలేననీ, అవన్నీ భగవంతుని చేరుకోడానికి మార్గాలనీ స్వామీజీ చెప్పారు. ఎవరూ మతాన్ని మార్చుకోనవసరంలేదనీ, నా మతమే గొప్పది. నా మతమే నిలవాలి అనుకునేవారు బావిలో కప్పవంటివారనీ స్వామీజీ తెలిపారు. మిగతా వక్తలు తమ తమ మతాలకే ప్రాతినిధ్యం వహిస్తే, స్వామీజీ మాత్రం అన్ని ధర్మాల తరఫునా మాట్లాడి నిజమైన మతసామరస్యాన్ని చూపారు. సదస్యులందరికి స్వామీజీ ప్రసంగమే నచ్చింది.

3 స్వామి వివేకానంద

SCERT ANDHRA PRADESH

బాల నరేన్

ఒక బాలుడు కలకత్తానగర వీధుల్లో నడుస్తూ వెళ్తున్నాడు. హఠాత్తుగా పెద్ద శబ్దం వినబడింది. ఏమయ్యుటుందబ్బా! చూస్తే... ఒక గుర్రపు బండి రోడ్డుపై దూసుకుపోతోంది. ఆ బండిని గుర్రం తన బలమంతా ఉపయోగించి వెఱ్ఱివేగంతో లాక్కెళుతోంది. దేన్నో చూసి అది బెదిరిపోయినట్లుంది. దాన్నుంచి దూరంగా వెళ్ళడానికేమో అన్నట్లు పరుగెడుతోంది. బండిలో పాపం ఒక మహిళ కూడా ఉంది. చాలా భయంగా చూస్తూ బండిని గట్టిగా పట్టుకుని పడిపోకుండా కూర్చుని ఉండడానికి ప్రయత్నిస్తోంది. బండి ఎప్పుడు బోల్తా పడుతుందో తెలియదు. ఎవరూ ఆవిడకి సహాయం చేయడానికి ముందుకు రావడంలేదు.

ఇదంతా ఈ బాలుడు చూశాడు. సాహసవంతుడైన అతడు బండి దగ్గరకు రాగానే ప్రాణాలకు తెగించి, పరుగెత్తి ఆ బండిలోకి ఎక్కాడు. జోరుగా పరుగెడుతున్న ఆ గుర్రపు కళ్ళెం చేజిక్కించుకొని, నైపుణ్యంతో కొద్దిసేపట్లోనే ఆ గుర్రాన్ని శాంతపరచి ఆగిపోయేటట్లు చేశాడు. ఆ మహిళ ప్రాణం నిలిచింది. అందరూ ఆ బాలుడి సాహసానికి మెచ్చుకున్నారు. ఆవిడ అతనికి ఎంతగానో కృతజ్ఞతలు తెలుపుకొన్నది.

ఎవరీ అబ్బాయి? అతని పేరు నరేంద్రనాథ్. అందరూ నరేన్ అని పిలిచేవారు. అతడే తరవాతికాలంలో విశ్వవిఖ్యాతినొంది సింహసదృశమైన మనోబలానికి ప్రతిరూపమై భారతదేశ యువజనులందరికీ ఆదర్శమై నిలిచిన శ్రీ వివేకానందస్వామి. ఈయన జన్మదినమైన జనవరి 12వ తేదీనే మన దేశ ప్రజలంతా జాతీయ యువజన దినోత్సవంగా పండుగ జరుపుకొంటారు. నరేన్ తండ్రి శ్రీ విశ్వనాథ్ దత్త. మంచి పేరున్న వకీలు. ఎంతో చదువుకున్నవాడు. అందరి గౌరవాన్నీ పొందేవాడు. తల్లి భువనేశ్వరీదేవి. రూపంలోను, ప్రవర్తనలోను ఒక రాణిలా ఉండేది. అందరూ ఆ తల్లిని ప్రేమించేవారు, గౌరవించేవారు.

www.apteachers.in

మన నరేన్ అల్లరి పిల్లవాడండోయ్! ఈ గడుగ్గాయిని పట్టుకోడం పాపం ఆ తల్లికి గగనమైపోయేది. అతన్ని చూసుకోడానికి ఇద్దరు నౌకర్లను పెట్టవలసి వచ్చింది. కానీ ఎలాగో ఒక ఉపాయం కనుక్కుంది. నరేన్ అల్లరి బాగా మితిమీరిపోయినపుడు 'శివశివా' అంటూ నెత్తిమీద చల్లనీళ్ళు పోస్తే మాత్రం అల్లరంతా క్షణంలో తగ్గిపోయి శాంతపడిపోయేవాడు. లేదా "ఏయ్, ఇలా అల్లరి చేస్తే శివుడు నిన్ను కైలాసానికి మళ్ళీ రానివ్వడు" అనగానే చల్లబడిపోయేవాడు. తన పథకాలేవీ పారనప్పుడు ఆ తల్లికి పాపం ఈ రెండే చివరి అస్త్రాలు.

బాలనరేంద్రుడు తన తల్లిదగ్గర ఎన్నో విషయాలు నేర్చుకునేవాడు. తల్లి భాగవత, రామాయణ మహాభారతాల్లోని కథలన్నీ చక్కగా కళ్ళకు కట్టినట్లు చెప్పేది. ముఖ్యంగా శ్రీరాముడి కథంటే నరేంద్రుడికి పంచప్రాణాలు. మట్టితో చేసిన చిన్న సీతారాముల విగ్రహాన్ని తెచ్చి రకరకాల పూలతో పూజించేవాడు. రామాయణమంటే ఎంత ప్రేమో! హనుమంతుడు అరటి తోటల్లో తిరుగుతూ రామనామ జపంచేస్తూ ఉంటాడని ఎవరో చెప్పగా విని, ఆ మహావీరుణ్ణి చూడడానికై తరచూ చాలాకాలం ఆ తోటల్లో వెతుకుతూ నిరీక్షిస్తూ గడిపేవాడు. ఆహా! ఎంత విశ్వాసం.

పాఠశాలలో... ఆటల మైదానంలో

ఆరేళ్ల వయస్సులో నరేంద్రుడు తన విద్యాభ్యాసం మొదలుపెట్టాడు. మొదట్లో కొన్నిరోజులు పాఠశాలకు వెళ్లకుండా, తల్లిదండ్రులు నియమించిన ఉపాధ్యాయుడివద్ద ఇంట్లోనే పాఠాలు నేర్చుకునేవాడు. చదవడం, వ్రాయడం చాలా త్వరగా నేర్చేసుకున్నాడు. అతని జ్ఞాపకశక్తి అమోఘం! ఏ పాఠమైనా గురువు ఒక్కసారి చెప్పటంతోనే నేర్చేసుకునేవాడు. మళ్ళా అప్పజెప్పగలిగేవాడు.

ఏడేళ్ళ వయస్సు వచ్చేటప్పటికి అతన్ని ఈశ్వరచంద్ర విద్యాసాగర్ స్థాపించిన మెట్రోపాలిటన్ ఇన్‌స్టిట్యూషన్‌లో చేర్పించారు. నరేంద్రుడి తెలివితేటలూ, చురుకుదనం, ఎప్పుడూ చిరునవ్వు చిందించే ముఖం, అన్నిటా ఎంతో ఉత్సాహంగా పాల్గొనే స్వభావంవల్ల అనతికాలంలోనే తోటిబాలురందరికీ నాయకుడయిపోయాడు. ఆటలంటే ప్రాణం. అందరికంటే ముందే మధ్యాహ్నం టిఫిన్ బాక్సుని ఖాళీచేసేసి ఆటల మైదానంలోకి పరుగెత్తేవాడు. పరుగులు తీయడం, కుస్తీపట్టడం, బాక్సింగు, గోళీఆటలు, కప్పగంతులూ – ఒకటేమిటి, ఉన్న ఆటలన్నీ ఆడేసేవాడు. కొత్తకొత్త ఆటలు కూడా కనిపెట్టేవాడు. రోజుకో లాగు చినిగిపోయేది. రెండురోజులకొక కొత్త దెబ్బ తగిలేది. బాధ తల్లికేగానీ, బాలుడు మాత్రం మళ్ళీ చిచ్చరపిడుగే.

ఒక్కోసారి తరగతి గదిలో ఉపాధ్యాయుడుండగానే ఇతర బాలురతో ముచ్చట్లు చెప్పడం, వారిని నవ్వించడం వంటివి చేసేవాడు. ఒకరోజు నరేంద్రుడూ ఇతర స్నేహితులూ మాట్లాడుకుంటూ ఉండడం చూసి వాళ్ళని మాస్టారు అప్పటిపాఠం అప్పజెప్పమన్నారు. ఒక్క నరేంద్రుడు తప్ప ఇంకెవరూ ఆ పాఠం అప్పజెప్పలేకపోయారు. పాఠాన్ని ముందే చదివిన నరేన్ అన్ని ప్రశ్నలకీ సరైన సమాధానాలు చెప్పారు. మాస్టరుగారు ఎవరు మాట్లాడారని మళ్ళీ అడిగారు. అందరూ నరేన్‌వైపు వేలుచూపారు. అది నమ్మలేక, అంతా అబద్ధం చెప్పారని తలచి నరేన్ తప్ప అందరినీ బల్లలెక్కి నుంచోమన్నారు. వారితోపాటు నరేంద్రుడు కూడా నుంచున్నాడు. ఆశ్చర్యంగా మాస్టారు 'నువ్వెందుకు నుంచున్నావని' అడగ్గా "ఊఁ, నేనే నుంచోవాలి. ఎందుకంటే వీళ్ళతో మాట్లాడుతున్నవాణ్ణి నేను" అని సమాధానమిచ్చాడు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

నరేంద్రునికి ఇష్టమైన ఇంకొక ఆట రాజు - దర్బారు. ఎప్పుడూ అతడే రాజు. విశాలమైన తమ ఇంట్లోని వసారా నుండి పూజగదికి దారితీసే మెట్లే రాజసభాప్రాంగణం. అన్నిటికంటే పైమెట్టుపై నరులకి ఇంద్రుడైన నరేంద్ర మహారాజుగారు ఆసీనులై ఉంటారు.

తాను ఆడే ఎన్నో ఆటల్లో వంటచేయడం కూడా ఒకటి. కూరగాయలు, మసాలాదినుసులతో కొన్ని రకాల వంటకాలు తయారుచేసేవాడు. నిజానికి అతడు మంచి రుచికరమైన వంటలు చేయగలిగేవాడు. అలాగే స్నేహితులందరినీ కూడగట్టి ఒక చిన్న నాటక బృందాన్ని తయారుచేశాడు. తర్వాత శరీరదార్ఢ్యం పెంపొందించుకోడంమీద అతనికి మక్కువపెరిగి, తన ఇంటిలోని ఖాళీ ప్రదేశంలో సొంతంగా ఒక వ్యాయామశాల వంటిది ఏర్పరిచాడు. కొంతకాలానికి బయట ఒక పెద్ద వ్యాయామశాలలో చేరాడు. కర్రసాము, కత్తిసాము, గుర్రపుస్వారీ, ఈత,కుస్తీ మొదలైన ఆటల్లో నిపుణులవద్ద తర్ఫీదు తీసుకున్నాడు.

యువ నరేన్

మన కథానాయకుడు పెద్దవాడవుతున్నకొద్దీ పుస్తకాలు చదవడంలో నిమగ్నమై ఆటలు ఆడడంపై మొగ్గుచూపించడం తగ్గించేశాడు. బడిలో బాగా చదువుతూ ఉండేవాడు. కానీ వాళ్ళ నాన్నగారు కలకత్తానుంచి రాయ్‌పూర్‌కి బదిలీ అవడంవల్ల రెండేళ్ళు చదువు ఆగిపోయింది. మళ్ళీ తిరిగి బడిలో చేరేసరికి మూడేళ్ళ చదువు ఒక్క సంవత్సరంలో పూర్తిచేయవలసి వచ్చింది. పరీక్షలు దగ్గరపడుతూ ఉంటే నరేన్ శ్రద్ధగా ఎక్కువసేపు కష్టపడీ, ఇష్టపడీ చదివేవాడు. చివరికి పరీక్షలో మొదటిశ్రేణిలో ఉత్తీర్ణుడయాడు. ఆ సంవత్సరంలో తన పాఠశాల నుంచి ఆ శ్రేణిలో పాసైన ఒకేఒక విద్యార్థి అతడే (ఆ రోజుల్లో అదే గొప్ప). తర్వాత ఒక సంవత్సరం ప్రెసిడెన్సీ కాలేజీలోను, మరుసటి సంవత్సరం ఇప్పుడు స్కాటిష్ చర్చ్ కాలేజి అనే కళాశాలలోనూ చేరాడు. ఈ కళాశాలలోని ఆచార్యులంతా యువనరేంద్రుడి ప్రతిభాపాటవాల్ని, ఆసక్తినీ, ధారణాశక్తినీ చూసి ఆశ్చర్యచకితులయారు. దాదాపు పాతికేళ్ళ తన అనుభవంలో ఈ దేశంలోకానీ, పరాయిదేశాల్లో కాని ఇంతటి ప్రతిభని తానెక్కడా చూడలేదని ప్రిన్సిపల్ డబ్ల్యు డబ్ల్యూ హేస్టీ అనేవారు.

నరేంద్రుడు అన్నిరకాల అంశాలపై ఎన్నెన్నో గ్రంథాలు చదివేవాడు. అతడు విద్యను ఆర్జించే ఒక నిజమైన విద్యార్థి. జ్ఞానసముపార్జనే అతడి లక్ష్యంకానీ, ఇతరులకన్నా ఎక్కువ చదివేయాలి అనే తపన అతనిలో ఉండేది. అందుకే అంత చదివినా అతనికి కష్టమనిపించేది కాదు. పైగా ఆ చదువు ఎంతో తృప్తినీ, ఆనందాన్నీ ఇచ్చేది. 1884లో బి.ఏ. పట్టా కూడా పొందాడు. నలుగురితోను ఉన్నప్పుడు శాస్త్రచర్చలు జరపడంలో మక్కువ చూపేవాడు. ఒక్కోసారి పెద్దవారితోను తాత్త్విక చర్చలు చేసేవాడు. అతని మేధాసంపత్తి, తర్కించగల శక్తి ముందు ఎవరూ నిలవగలిగేవారు కాదు.

ఈ సమయంలో నరేంద్రుడికి ఆధ్యాత్మికమైన, మతపరమైన సమస్యల మీదికి మనస్సుపోయింది. ఆ సమయంలో కలకత్తా మహానగరం మొత్తం దేశానికి రాజధాని. అక్కడి యువకులందరిలాగే నరేంద్రుడు కూడా బ్రహ్మసమాజమనే ఆధ్యాత్మిక సంస్థలో చేరి కేశవ్‌చంద్రసేన్ మొదలయిన ప్రముఖుల ప్రసంగాలు వినడం, పాటలు పాడడం వంటివి చేసేవాడు.

శ్రీరామకృష్ణులను కలవడం

ఆధ్యాత్మికత అంటే నరేంద్రుడికి ఇష్టం. మతం బోధించే చాలా విషయాలలో అతనికి నమ్మకంపోయింది. ఏది నమ్మాలో, ఏది నమ్మకూడదో స్పష్టంగా తెలియటంలేదు. ఎంతోమంది మతపెద్దలనేవాళ్ళవద్దకి పోయినా

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఏమీ ప్రయోజనం కలగలేదు. చివరికి ఇద్దరు ముగ్గురు శ్రేయోభిలాషులు చెప్పగా పరమహంస అని అందరూ కీర్తించే శ్రీరామకృష్ణుల వద్దకు వెళదామని నిశ్చయించుకున్నాడు. శ్రీరామకృష్ణుల సొంతగ్రామం కామార్పుకూరు. ఆయన ఆ సమయంలో కలకత్తా నగరానికి ఉత్తరంగా ఉన్న దక్షిణేశ్వర కాళికాలయంలో నివసిస్తూ ఉండేవారు. ఆయన జీవితమంతా జప, ధ్యాన, భక్తి, యోగ సాధనలమయం. ఎంతోమంది వారివద్దకు వచ్చేవారు. ఆయన వారికి శాంతిని ప్రసాదించేవారు.

శ్రీరామకృష్ణులను కలిస్తే తనకు సమాధానం దొరుకుతుందేమోననే ఆశతో నరేంద్రుడు ఇద్దరు ముగ్గురు స్నేహితులతో కలిసి ఆయన వద్దకు వెళ్ళాడు. తన సంశయాన్ని ప్రశ్నరూపంలో, "అయ్యా! తమరు భగవంతుణ్ణి చూశారా?" అని సూటిగా అడిగాడు. వెంటనే, అంతే సూటిగా, ఏ తడబాటూ లేకుండా "ఓ చూశాను. నిన్నిప్పుడు ఎంత స్పష్టంగా చూస్తున్నానో అంతకంటే స్పష్టంగా చూశాను. కావాలంటే నీకు కూడా చూపించగలను. కానీ నాయనా! భగవంతుడు కావాలని ఎవరు ఆరాటపడతారు? భార్యాపిల్లలకోసం, ధనసంపాదనకోసం కడవలకొద్దీ కన్నీరు కారుస్తారు. భగవంతుడికోసం ఎవరు విలపిస్తారు? ఎవరైనాసరే భగవంతుడికోసం తీవ్రవ్యాకులతతో విలపిస్తే ఆయన వారికి తప్పకదర్శనమిస్తాడు. ఇది నిజం. నా అనుభవం" అని గుండెపై చేయివేసుకొని శ్రీరామకృష్ణులు సమాధానమిచ్చారు. నరేంద్రుడికి కొంతసేపు నోటమాటరాలేదు.

"నేను భగవంతుణ్ణి చూశాను," అని ధైర్యంగా చెప్పగలిగిన ధీరుణ్ణి మొదటిసారి చూశాడతను.

ఒక నెలరోజుల తరవాత, ఒంటరిగా మళ్లీ దక్షిణేశ్వరానికి వచ్చాడు నరేన్. పరమానందంతో శ్రీరామకృష్ణులు అతన్ని తమ పక్కన కూర్చోబెట్టుకుని అతన్ని స్పృశించారు. అంతే! శ్రీరామకృష్ణులు గొప్ప ఆధ్యాత్మిక శక్తి సంపన్నులని నరేంద్రుడికి ఆ స్పర్శ తెల్పింది.

గురుశిష్యులు

నరేంద్రుడు శ్రీరామకృష్ణుల దగ్గరికి తరచూ వెళ్ళడం ప్రారంభించారు. శ్రీరామకృష్ణులు మహాశక్తి సంపన్నులే కాదు, ఆయన జీవితం పవిత్రతకి ప్రతిరూపమని గ్రహించాడు. ఆయన ఏమి ఆలోచించేవారో అదే చెప్పేవారనీ, ఏం చెప్పేవారో అదే చేసేవారని పరీక్షించి తెలుసుకున్నాడు. వీటన్నిటికీ మించి తనను తన తల్లిదండ్రులకంటే కూడా ఎక్కువగా ప్రేమించే వ్యక్తి

రామకృష్ణ పరమహంస, స్వామివివేకానంద

ధ్యాన స్థితిలో ఉన్న గురుశిష్యులు

శ్రీరామకృష్ణులని తెలుసుకొని ఆయన ప్రేమానురాగ శిక్షణలను మహాప్రసాదంగా స్వీకరించాడు. అలా సమయం నడుస్తోంది. 1884వ సంవత్సరం మొదట్లో నరేంద్రుని తండ్రి మరణించాడు.

www.apteachers.in

కాశీపూర్‌లో

తండ్రి మరణంతో నరేంద్రుడి జీవితం తెగిన గాలిపటమైంది. మనశ్శాంతి ఎక్కడైనా దొరుకుతుందంటే అది శ్రీరామకృష్ణులవారి పాదపద్మాల చెంత మాత్రమే. 1885లో శ్రీరామకృష్ణులవారి గొంతులో ఒక వ్రణం కనిపించింది. అది కేన్సరు వ్యాధి అని వైద్యులు నిర్ణయించారు. శిష్యులంతా కలిసి గురువుగారికి సేవచేయడం మొదలుపెట్టారు.

ఎక్కువ కాలం గురుసేవలో గడిపిన శిష్యుల్లో నరేంద్రుడొకరు. అప్పుడప్పుడూ కుటుంబానికి కావలసిన చిన్న చిన్న పనులుచేయడానికి బయటకు వెళ్ళినా, ఎక్కువకాలం కాశీపూర్‌లోనే గురువుకి సపర్యలు చేస్తూ గడిపేవాడు. ఎప్పటిలాగే శిష్యుల్లో నరేంద్రుడే నాయకుడు.

శ్రీరామకృష్ణులు నరేంద్రుణ్ణి భవిష్యత్తులో అతడు సాధించవలసిన మహత్కార్యాలకోసం సమాయత్తపరుస్తున్నారు. ఇతర శిష్యుల భౌతిక ఆధ్యాత్మిక ప్రగతి బాధ్యతని నరేంద్రుడికి అప్పగించారు శ్రీరామకృష్ణులు. యోగ్యులైన శిష్యులందరికీ కాషాయవస్త్రాలు ప్రసాదించి సన్యాసులను చేశారు. తర్వాత వారిని భిక్షాటనకి పంపించారు. అలా అందరూ తెచ్చి సమర్పించిన ఆహారాన్ని ఆనందంగా భుజించి అటువంటి ఆహారం అతి పవిత్రమైనదని చెప్పారు. ఆ తర్వాత నరేన్ సన్యాసాన్ని స్వీకరించి స్వామీజీగా మారాడు.

SCERT ANDHRA PRADESH

దేశ పర్యటన

స్వామీజీ (నరేన్ / నరేంద్రుడు) బారానగర్ మఠంలో రెండేళ్ళు నివసించారు. హిందూ సన్యాసుల సంప్రదాయం ప్రకారం ఇతర సోదర సన్యాసులు కొంతమంది మఠాన్ని వదిలి దేశంలోని తీర్థయాత్రలకని ఒక్కొక్కరుగా బయల్దేరారు. స్వామీజీ ఇక ఉండలేక, 1888లో కాశీకి ప్రయాణమయారు.

కాశీలో ఒక సంఘటన జరిగింది. ఒకరోజు దుర్గా అమ్మవారి ఆలయానికి వెళ్ళి వస్తూంటే దారిలో ఒక కోతులగుంపు కనిపించింది. అవి ఆయనవైపు తిరిగి పరుగెత్తిరాసాగాయి. అవి కరుస్తాయనే తలంపుతో స్వామీజీ వెనుదిరిగి చిన్నగా పరుగెత్తనారంభించారు. అవి ఇంకా వెంబడిస్తూనే ఉన్నాయి. ఏంచేయాలా అని ఆలోచిస్తూ పరుగెడుతున్న స్వామికి అటుగా వెళ్తున్న ఒక వృద్ధ సన్యాసి కనిపించాడు. అడగకుండానే ఆ సన్యాసి అంతా గమనించి "ఆగు! వెనుదిరిగి ఆ జంతువుల నెదుర్కో" అని గట్టిగా అరిచాడు. స్వామీజీ ఆగి వెనక్కి తిరగగానే కోతులు కూడా ఆగి వెనుదిరిగాయి. స్వామీజీ రెండు మూడడుగులు వేసి భయపెట్టగానే అవి పరుగులంకించుకున్నాయి. తరవాతికాలంలో స్వామీజీ అమెరికాలో ప్రసంగిస్తూ ఇది తన జీవితంలో తాను నేర్చుకున్న ఒక గొప్ప పాఠం అనీ, ఆ కోతుల్లాగ కష్టాలు మనల్ని వెన్నాడతాయనీ, ఎప్పుడైతే ఆగి మనం వెనుదిరిగి వాటినెదుర్కొంటామో అప్పుడు అవే పారిపోతాయని బోధించారు.

1890లో మళ్ళీ యాత్రలకు బయల్దేరి ఎన్నో ఏళ్ళదాకా వెనక్కి రాలేదు. ఒక సోదర సన్యాసితో కాశీ లోనూ హిమాలయ ప్రాంతాలలోను తిరిగారు. ఈ పర్యటనలలో స్వామీజీకి ఎన్నో అనుభవాలు ఎదురైనాయి. కొన్ని మంచివి, కొన్ని చెడ్డవి. చాలాసార్లు ఆయనకి ఎన్నో రోజులు తినడానికి ఏమీ ఉండేది కాదు. చాలా రాత్రులు ఆయనకి ఆకలీ బడలికలే స్నేహితులుగా ఉండేవి.

అప్పుడొక అద్భుతం జరిగింది. మిఠాయికొట్టు యజమాని అయిన ఒక వ్యక్తి వెతుక్కుంటూ వచ్చి స్వామీజీ పాదాలపై వాలి, వెంట తెచ్చిన భోజనం పొట్లాన్ని చూపిస్తూ స్వీకరించమని ప్రాధేయపడ్డాడు. స్వామీజీ “ఎవరు నాయనా నీవు? నేను నిన్నెఋగనే! పొరబడుతున్నట్లున్నావు. నీవు వెతుకుతున్న వ్యక్తిని నేను కాను,” అని అంటూ ఉంటే, ఆ వ్యక్తి స్వామీజీ ముందు చిన్నపీటవేసి భోజనం ఒక ఆకు మీదికి మారుస్తూ “లేదు స్వామీ, నేను కలలో చూసింది మిమ్మల్నే. శ్రీరామచంద్రమూర్తి స్వయంగా నా కలలో కనిపించి మిమ్మల్ని చూపించి, నా బిడ్డ ఆకలితో ఉంటే నువ్వు హాయిగా తిని నిద్రిస్తున్నావా? లే, లేచి అతనికి భోజనం పెట్టు' వెళ్ళమని ఆజ్ఞాపించాడండీ. ఆహా! ఏమి నా భాగ్యం! మీవల్లనే నాకు రామదర్శనం కలిగింది. తండ్రీ బిడ్డలిరువురిదీ ఏమి గాంభీర్యం! ఏమి సౌందర్యం! ఒక్కసారి చూస్తే చాలు, ఎవరూ మరిచిపోలేరు. నేను పొరబడటంలేదు స్వామీ. దయచేసి వేడి చల్లారకముందే ఆరగించండి. చల్లని నీళ్ళు కూడా తెచ్చాను” అన్నాడు. స్వామీజీ కనుల వెంబడి జలజలా నీరుకారింది. ఏ అభయహస్తమైతే తన జీవితమంతా ఆయన్ను కాపాడుతూ వస్తోందో, అదే అభయహస్తమిది. ఎదురుగా నోరు వెళ్ళబెట్టి ఇదంతా చూస్తున్న వడ్డీ వ్యాపారికి సన్యాస జీవితమంటే భగవంతుడి ఒడిలో నివసించడమని అర్థమైంది. అశ్రునయనాలతో లేచివచ్చి స్వామికి సాగిలపడి నమస్కరించాడు. ఇలాంటి ఘటనలు స్వామీజీ జీవితంలో ఎన్నో జరిగాయి.

స్వామీజీ ఎన్నోసార్లు తనకోసం తాను కొన్ని నియమాలు పెట్టుకునేవారు. ఎవరైనా పిలిచి ఆపితే తప్ప ఆగకుండా యాత్ర సాగిస్తూనే ఉండాలనీ, ఎవరైనా పిలిచి భిక్ష ఇస్తే తప్ప ఆహారం తీసుకోకూడదనీ ఇలాంటి కఠిన నియమాలెన్నో పాటించేవారు. స్వామీజీ వద్ద ఒక చిన్న భగవద్గీత; 'ద ఇమిటేషన్ ఆఫ్ క్రైస్ట్' అనే గ్రంథాలు తప్ప ఇంకేవీ ఉండేవి కావు.

ఇలా పర్యటిస్తూనే తమిళనాడులోని కన్యాకుమారికి చేరుకొన్నారు. మూడు సముద్రాలు కలిసే కన్యాకుమారిలో అమ్మవారి ఆలయాన్ని సందర్శించాక సముద్రంలో అల్లంత దూరంలో ఉన్న ఒక పెద్ద శిలను చూశారు స్వామీజీ. ఆ శిలదాకా పడవలో వెళ్ళడానికి స్వామీజీ దగ్గర డబ్బులు లేవు. ఎవరు నా మాతృభూమిని అంధకారంనుంచి మేల్కొలుపుతారు? ఈ దేశ ప్రజల అలసత్వాన్నీ, అజ్ఞానాన్నీ పటాపంచలుచేసి మళ్ళీ దానికి తన పూర్వవైభవాన్నీ తీసుకురావడం ఎలా? ఇన్ని ప్రశ్నలు, ఇంత ఆవేదనా మనస్సులో ఉవ్వెత్తున లేచి చేసే అల్లకల్లోలం ముందు, ఎదుట ఉన్న మూడుసముద్రాల అలలజోరు లెక్కలోకి రానిదై స్వామీజీ ఆ సాగరాన్ని ఈది శిలను చేరుకున్నారు.

అమెరికా

అమెరికా దేశంలో సకల మతాల మహాసభ ఒకటి జరగబోతున్నదని అంతకుముందు ఎక్కడో విన్నారు స్వామీజీ. ఆ సభలో పాల్గొని భారతదేశపు ధర్మాన్ని ప్రపంచానికి సరైన విధంగా తెలియజేయడానికి నిశ్చయించుకున్నారు.

స్వామీజీ మద్రాసుకు వెళ్ళారు. అక్కడ కొంతమంది యువకులు ఆయన ప్రణాళిక విని సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఖేత్రీ మహారాజు ఈ సమయంలో స్వామివారిని ఆహ్వానించి వారి ఆలోచన విని, కెనడాకి వెళ్ళే ఒక ఓడలో ప్రథమశ్రేణి టిక్కెట్టుకొని ఇచ్చారు. ఆయన స్వామీజీకి మంచి కాషాయవస్త్రాలు బహూకరించి 'వివేకానంద' అనే నామధేయాన్ని స్వీకరించవలసిందిగా ప్రార్థించారు. స్వామీజీ ఈ విధంగా వివేకానందస్వామి అయ్యారు.

www.apteachers.in
SCERT ANDHRA PRADESH

www.apteachers.in

వివేకానందస్వామి బొంబాయి నుండి 1893 మే 31వ తారీఖున అమెరికాకి బయలుదేరారు. ఓడ దారిలో సిలోను, సింగపూరు, హాంగ్‌కాంగ్, చైనా, జపాన్‌లలోని రేవులలో ఆగింది. స్వామీజీ ఆయా ప్రాంతాలను ఎంతో ఆసక్తితో గమనించేవారు. కొన్నాళ్ళకి ఓడ కెనడా దేశంలోని వాంకోవర్‌లో ఆగింది. స్వామీజీ అక్కడి నుండి షికాగోకి రైలులో వెళ్ళారు. రైల్లో సాన్‌బోర్న్ అనే ఒక మహిళ స్వామీజీతో మాట్లాడింది. స్వామీజీ ప్రతిభాపాండిత్యాలనీ, పవిత్రతనీ గమనించి 'స్వామీ మీరెప్పుడైనా బోస్టన్ నగరానికి వస్తే, దయచేసి మా ఇంటికి అతిథిగా వచ్చి మమ్మానందింపజేయండి' అని తన చిరునామా ఇచ్చింది. జూలై నెల మధ్యలో స్వామీజీ షికాగో చేరుకున్నారు. అదొక చిత్రమైన కొత్త ప్రపంచం. అక్కడి భవంతులు, రోడ్లు, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలూ, యంత్రాలూ, కర్మాగారపు తయారీలూ, కళలూ మొదలైనవన్నీ చూసి స్వామీజీ విస్తుపోయారు.

కొన్నిరోజుల తర్వాత స్వామీజీకి కొన్ని విషయాలు తెలిసాయి. ఏ విశ్వమత మహాసభలకై ఆయన వచ్చారో అవి సెప్టెంబర్ మాసం మధ్యలోగాని మొదలుకావనీ, అంతేగాక తనవద్ద కావలసిన ధ్రువపత్రాలేవీ లేనందువల్ల ఆయన వాటిలో వక్తగా పాల్గొనడం కుదరదనీ, పత్రాలు ఒకవేళ ఉన్నా వక్తలనంగీకరించే సమయం మించిపోయిందనీ తెలుసుకున్నారు. ఇంకొక సమస్యేమిటంటే షికాగో ధనవంతుల నగరం. అక్కడి ధరలకూ తనదగ్గర ఉన్న కొద్దిపాటి డబ్బుకూ పొంతనే లేదని, ఇంకొన్నాళ్ళలో డబ్బులన్నీ ఖర్చయిపోయి పస్తులుండవలసిందేననీ అర్థమైంది.

బోస్టన్ వంటి చోటైతే తక్కువ ఖర్చుతో జీవించవచ్చని ఎవరో చెప్పగా, సాన్‌బోర్న్ ఆహ్వానం కూడా గుర్తుకు వచ్చి ఆ పట్టణానికి ప్రయాణమయ్యారు. ఆవిడ ఇంట్లో ఉండగానే హార్వర్డ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసరయిన జె.హెచ్.రైట్ అనే వ్యక్తితో పరిచయమైంది స్వామీజీకి. శాస్త్రీయమైన, తాత్త్వికమైన విషయాలెన్నో చర్చించుకున్నారు వారు. ప్రొఫెసర్‌గారు స్వామీజీ పాండిత్యాన్ని చూసి జరగబోయే విశ్వమత మహాసభల్లో హైందవ ధర్మానికి ప్రాతినిధ్యం వహించవలసిందిగా ఆయనను కోరారు. స్వామీజీ తాను వచ్చింది అందుకనేననీ, కానీ తన వెంట ఏ ధ్రువపత్రాలూ లేవనీ, అందువలన సభల్లో పాల్గొనడం కుదరదని విన్నాననీ తెలిపారు. అది విని విస్తుబోయిన ఆ అమెరికా పండితుడు "స్వామీ! మిమ్మల్ని ధ్రువపత్రాలడగడమంటే, సూర్యుడికి ప్రకాశించే హక్కు ఎవరిచ్చారని అడగడమే," అని జవాబిచ్చారు.

అంతేకాక, షికాగో విశ్వమత మహాసభల అధ్యక్షుడికి ఒక ధ్రువపత్రం వ్రాస్తూ ప్రొఫెసర్‌గారు "ఈ వ్యక్తి మేదస్సూ, పాండిత్యం మన దేశంలోని గొప్ప గొప్ప పండితులందరి పాండిత్యాన్నీ కలిపితే వచ్చే పాండిత్యం కన్నా గొప్పది," అని పరిచయం చేశారు. షికాగో వరకు ఒక టిక్కెట్టు కూడా కొనిఇచ్చారు ప్రొఫెసర్‌గారు. దైవసంకల్పం ఎంత బలమైందో చూసి స్వామీజీ ఆనందించారు.

షికాగో చేరి చూసుకునేసరికి ఆ కమిటీ చిరునామా ఎక్కడో పడిపోయిందని అర్థమైంది స్వామీజీకి. అంత మహానగరంలో ఇప్పుడెక్కడికి పోవాలి? అప్పటికే చాలా అలసటగా ఉంది, మరోచోటు దొరక్క కనిపించిన ఒక పెద్ద ఖాళీ డబ్బాలో రాత్రి గడిపారు. పొద్దునే లేచి ఒక వీధిలో నడుస్తూ తన సన్యాస సంప్రదాయం ప్రకారం ఆహారంకోసం యాచించారు. అక్కడి ఇళ్లు చాలా పెద్దవి, ధనవంతులవి. కానీ అందరూ ఆయన్ని ఛీకొట్టారు. పనివారు కూడా అవమానించారు. పాశ్చాత్యంలో భిక్షాటన చేయడం గర్హనీయం కదా. ఇక ఏం చేయాలి? భగవంతుడే కనుక నన్నిక్కడికి తీసుకువస్తే ఆయనే నాకేదో దారి చూపిస్తాడులే అనుకొని ఒక చెట్టుకింద

SCERT ANDHRA PRADESH

కూర్చున్నారు. అప్పుడే ఒక ఇంటి తలుపు తెరుచుకొని, ఒక మహిళ సూటిగా స్వామీజీ వద్దకు వచ్చింది. "మీరు విశ్వమత మహాసభలకి వచ్చినవారా? చూస్తే భారతీయ సన్న్యాసిలా ఉన్నారు!" అని అడిగింది. స్వామీజీ కథ విని ఇంటికి ఆహ్వానించి ఎంతో గౌరవంతో చూసుకుంది ఆ తల్లి. ఆవిడ పేరు జార్జ్ డబ్ల్యూ. హేల్. తర్వాత ఆ కుటుంబమంతా స్వామీజీకి జీవితాంతం మంచి స్నేహితులుగా మిగిలిపోయారు.

www.apteachers.in

1893వ సంవత్సరం, సెప్టెంబర్ 11వ తేదీ సోమవారంనాడు విశ్వమత మహాసభలు మొదలైనాయి. కొలంబస్ హాల్ అనే ఒక పెద్ద భవనంలో అవి జరిగాయి. వివేకానంద స్వామి ఇతర వక్తలతోపాటు వేదికపై ముందు వరసలో కూర్చున్నారు. రోమన్ క్యాథలిక్కు చర్చికి చెందిన కార్డినల్ గిబన్స్ మధ్యలో కూర్చున్నారు. రెండుపక్కలా దాదాపు అన్ని దేశాల, అన్ని మతాల ప్రతినిధులంతా కూర్చున్నారు. భారతదేశం నుంచీ ఇంకొంతమంది కూడా ఉన్నారు. బ్రహ్మసమాజానికి మజుందార్, నాగార్కర్ అనేవారు ప్రతినిధులు, సిలోను బౌద్ధధర్మానికి ధర్మపాలా, థియోసఫీకి శ్రీమతి బిసెంట్ చక్రవర్తి ప్రతినిధులు. శ్రోతలు దాదాపు నాలుగువేలమంది.

షికాగో విశ్వమత మహాసభల్లో స్వామివివేకానంద

SCERT ANDHRA PRADESH

స్వామీజీకి అంతమంది ముందు మాట్లాడాలంటే కొంత బెరుకు కలిగింది. అందరూ పుటలకొద్దీ వ్రాసుకుని చదివేస్తున్నారు. మరి స్వామీజీ మాత్రం అటువంటి ఏ సన్నాహాలు లేకనే వచ్చేశారు. సభాధ్యక్షుడు రెండుమూడుసార్లు మాట్లాడమంటే ఇప్పుడు కాదు తర్వాత అని తోసిపుచ్చారు. సాయంత్రం ఇక అడక్కుండానే స్వామివారి పేరుని పిలిచేసరికి లేచారు. సరస్వతీదేవిని తలచుకొని, శ్రావ్యమైన ఆయన కంఠంతోను, అంతకంటే మధురమూ, పరమపవిత్రమూ అయిన ఆయన హృదయాంతరాళాలలో నుంచీ వచ్చిన విశ్వమానవ సౌభ్రాత్ర భావనతోను "నా అమెరికా దేశ సోదర సోదరీమణులారా...." అని మొదలుపెట్టాడు. దాంతో ఆ జనసముద్రమంతా ఒక్కసారిగా లేచి నుంచొని కమ్మని ఆ పిలుపుకీ, ఇంద్రియగ్రహణం కాకపోయినా తమముందు... మూర్తీభవించిన ఆ పవిత్రతకూ, ఏ నాగరికత పరిపూర్ణతకైనా చిహ్నమైన ఆ సన్యాస స్ఫూర్తికీ తమకు తెలియకనే పులకించిపోయి కరతాళధ్వనుల వర్షం కురిపించారు. ఉపన్యాసపు ఆరంభంలోనే అందిన ఆ అపూర్వ అభినందన మూడు నిమిషాలపాటు సాగింది. మధ్యలో స్వామివారు మళ్ళీ మాట్లాడడానికి చేసిన రెండు మూడు ప్రయత్నాలు విఫలమే అయ్యాయి.

అందరూ కూర్చున్నాక స్వామీజీ కొనసాగించారు. భారతీయ ధర్మం అన్ని మతాల్నీ అంగీకరిస్తుందనీ, గౌరవిస్తుందనీ, అన్ని మతాలూ సత్యాలేనని, మతాలన్నీ భగవంతుని చేరుకోడానికి మార్గాలనీ స్వామీజీ చెప్పారు. ఎవరూ మతాన్ని మార్చుకోనవసరంలేదనీ, నా మతమే గొప్పది. నా మతమే నిలవాలి అనుకునేవారు బావిలో

కప్పవంటి వారనీ స్వామీజీ తెలిపారు. మిగతా వక్తలు తమ తమ మతాలకే ప్రాతినిధ్యం వహిస్తే, స్వామీజీ మాత్రం అన్ని ధర్మాల తరఫునా మాట్లాడి నిజమైన మతసామరస్యాన్ని చూపారు. సభ్యులందరికీ స్వామీజీ ప్రసంగమే నచ్చింది. రాత్రికి రాత్రి స్వామీజీ ఖ్యాతి దేశమంతటా వ్యాపించింది. పత్రికలన్నీ స్వామీజీని వేనోళ్ళ పొగిడాయి.

www.apteachers.in

భారతదేశపు వార్తాపత్రికలు కూడా ఈ వార్తని బాగా ప్రచురించాయి. ప్రజలంతా వివేకానందుణ్ణి చూసి చాలా గర్వించారు. బారానగర్ మఠంలోని సన్యాసులంతా తమ నరేంద్రుడే ఈ 'వివేకానందస్వామి' అని తెలుసుకుని అమితానందం పొందారు.

షికాగో నగరంలోని ప్రముఖులూ, ధనవంతులూ స్వామీజీకి ఆతిథ్యం ఇవ్వడంకోసం పోటీపడేవారు. వారి ఇంట్లో పరిచారకులు ఆయనకు వడ్డించడంకోసం నేనంటే నేనని కొట్లాడుకునేవారు. రాత్రి పడుకోవడానికి స్వామీజీకి ఇచ్చిన గది ఇంద్రభవనంలా ఉంది. హంసతూలికా తల్పం ఎదురుచూస్తున్నది. ఇవన్నీ చూసిన స్వామీజీ గుండెను ఎవరో రంపంతో కోసినట్లయింది. అయ్యో! నా భారతదేశ ప్రజల్లో అధికభాగం తినడానికి తిండిలేక, కట్టుకోడానికి బట్టలేక అలమటిస్తూంటే ఇక్కడ వీళ్ళు డబ్బుల్ని నీళ్ళలా ఖర్చుపెడుతున్నారే! వీరికి ఉన్న సదుపాయాల్లో కొన్నైనా నావారికి లేవే! అటువంటప్పుడు నాకెందుకీ హంసతూలికా తల్పాలు? ఎవరిక్కావాలి ఈ ధనం, కీర్తిప్రతిష్ఠ? అమ్మా జగజ్జననీ, నేనివేవీ అడగలేదే? నాకివేవీ వద్దు. నా దేశ ప్రజల అన్నార్తినీ, జ్ఞానార్తినీ తీర్చు. వారిని మేల్కొలుపు. వారిని మనుష్యులను చేసి తమ కాళ్ళపై తాము నిలబడి తామూ ఏదైనా సాధించగలమనే విశ్వాసాన్ని కలగజేయి అంటూ రోదిస్తూ నేలకు వాలి అక్కడే శయనించారు.

SCERT ANDHRA PRADESH

ఆ తరవాత స్వామీజీ ఇంగ్లాండు దేశానికి వెళ్ళి రెండునెలలు విజయవంతంగా ధర్మప్రచారం చేశారు. మళ్ళీ న్యూయార్కు వచ్చారు. మళ్ళీ అక్కడ చేసిన ప్రసంగాలు 'కర్మయోగం', 'రాజయోగం', 'భక్తియోగం' అనే పేర్లతో పుస్తకరూపంలోకి వచ్చాయి. అవన్నీ వెంటనే చాలా పేరు తెచ్చుకొని అధికసంఖ్యలో అమ్ముడుపోయాయి. అమెరికా భారతదేశాల మధ్య ప్రాక్పశ్చిమ సంబంధాలు పెరిగి, భారతదేశం పశ్చిమ దేశాలకు ధర్మము, ఆధ్యాత్మికతను బోధించాలని వాళ్లు భారతీయులకు సైన్సు, సాంకేతిక సంస్థలుగా కలిసి ఒకటిగా పనిచేయడం వంటివి నేర్పించాలనేది ఆయన కల.

తరువాత స్వామీజీ జర్మనీ వెళ్ళారు. అక్కడ జర్మన్ సంస్కృతపండితుడైన ప్రొఫెసర్ డుసెన్‌ని కలిశారు. వారిద్దరూ ఎన్నో విషయాలపై చర్చించుకున్నారు, ఎన్నోచోట్లకి కలిసివెళ్ళారు. మళ్ళీ లండన్ వచ్చి ఉపన్యాసాలివ్వడంలో మునిగిపోయారు స్వామీజీ.

భారతదేశం స్వామీజీకి బ్రహ్మరథం పట్టడం

ఇక స్వామీజీ భారతదేశానికి తిరిగి రావాలని నిశ్చయించుకున్నారు. నెపల్స్ అనే ఊరి నుండీ స్వామీజీ తన శిష్యులు గుడ్‌విన్, సెవియర్ దంపతులతో భారతదేశానికి తిరిగి ప్రమాణమయ్యారు....

వచ్చేముందు ఒక ఆంగ్లేయమిత్రుడు స్వామీజీని ఇలా అడిగాడు. "స్వామీ! నాలుగేళ్ళు ఎన్నో భోగాలతో నిండిన పాశ్చాత్యంలో గడిపి పేదరికంతో ఉన్న భారతదేశానికి వెళ్తున్నారు ఏమనిపిస్తోంది?" స్వామీజీ ఇలా సమాధానమిచ్చారు. "నేనిక్కడికి రాకముందు నా దేశాన్ని ప్రేమించేవాడిని. ఇప్పుడు నా దేశపు గాలి, నీరు, ధూళి కూడా నాకు పవిత్రమూ, పూజనీయమూ అయ్యాయి. నా మాతృదేశం ఇప్పుడొక మహాతీర్థస్థానం."

www.apteachers.in

స్వామీజీ తిరిగిరావడం భారతదేశపు జవసత్వాలు తిరిగి రావడమే అయింది. అప్పటికే వివేకానందస్వామి అంటే తెలియనివారు భారతదేశంలో ఎవరూ లేరు.

ధర్మప్రచారంలో స్వామి వివేకానంద

1897 జనవరి 15వ తారీఖున ఓడ అప్పటి బ్రిటీషు ఇండియాలోని కొలంబో చేరింది. మళ్ళీ తన పవిత్ర భారతభూమిపై కాలుపెట్టగలుగుతున్నారని స్వామీజీ మనస్సు ఆనందంతో పొంగిపోయింది. స్వామీజీకి స్వాగతం పలకడానికి భారతదేశ ప్రజలు చేసిన స్వాగత సన్నాహాల గురించి వారికి తెలియదు. ఆయన్ని స్వాగతించడానికి అన్ని నగరాల్లోను స్వాగత కమిటీలు ఏర్పడ్డాయి. వార్తాపత్రికలు ఎన్నో సంపాదకీయాలు రాశాయి.

తర్వాత స్వామీజీ స్టీమర్‌లో భారతదేశపు ప్రధాన భూమికి వచ్చి పంబన్ అనే గ్రామంలో దిగబోయారు. రామనాడుకు రాజైన భాస్కర సేతుపతి స్వామీజీకి ఎదురువెళ్ళి, ఆయన ముందు మోకాళ్ళపై కూర్చుని మొదట తన తలపై కాలుమోపి తరువాత భారతభూమిపై దిగమని శిరస్సువంచి ప్రార్థించాడు. స్వామీజీ అందుకు సున్నితంగా నిరాకరించారు. స్వామీజీకి సపరివారంగా సాష్టాంగ నమస్కారంచేసి స్వయంగా తన రథంలో కూర్చుండబెట్టాడు.

కలకత్తా, ఉత్తరభారతం

1897 మే నుండీ 1898 జనవరి వరకూ స్వామీజీ ఉత్తరభారతదేశంలోని ఎన్నో నగరాలకు వెళ్ళారు. ప్రతిచోటా స్వామీజీకి ప్రజలు ప్రేమాభిమానాలతో, పూర్ణకుంభంతో స్వాగతమిచ్చారు. దక్షిణంలోని కొలంబోనుంచి ఉత్తరంలోని అల్మోరా వరకూ స్వామీజీ అంతటా భారతీయులకు తమ శక్తిసామర్థ్యాలనూ, పూర్వవైభవాన్నీ గుర్తుచేశారు. వారు ఎంత పుణ్యభూమిలో పుట్టారో, భారతదేశ సంస్కృతినాగరికతలు ఎంత ప్రాచీనమైనవో, ఘనమైనవో, వేల ఏళ్ళు కాలపరీక్షను తట్టుకుని ఎలా జీవించి ఉన్నాయో వివరించి చెప్పారు. పాశ్చాత్యులనీ, వారి అనాధ్యాత్మికతనూ అనుకరిస్తే అధోగతి తప్పదనీ, భారతదేశం, దాని సంస్కృతీ నామరూపాల్లేకుండా పోతాయనీ, ప్రపంచానికంతటికీ ఆధ్యాత్మిక జ్ఞానభిక్ష పెట్టవలసిన భారతావనే నశిస్తే ప్రపంచంలోనే ధర్మం, భగవత్తత్త్వం నశిస్తుందనీ హెచ్చరించారు.

SCERT ANDHRA PRADESH

సందేశం

స్వామి వివేకానందులు తన సందేశాల్లో మతం విశాల దృక్పథాన్ని, విద్యావశ్యకతను, స్త్రీలను గౌరవించడాన్ని, దరిద్రనారాయణుల సేవను, యువత కర్తవ్యాన్ని భారతీయాత్మతో జోడించి వివరించేవారు. "నా భారతం అమర భారతం" అన్న పవిత్ర భావన ఆయన దేశభక్తికి అద్దం పడుతుంది. ఆయన సందేశాల్లోని కొన్ని మాటల్ని మననం చేసుకుందాం–

ఏ భూమిలో సౌకుమార్యం, ఉదారత, పవిత్రత అత్యున్నత స్థాయికి చేరుతాయో; ఏ ప్రాంతంలో ఆత్మవిచారం, తాత్త్వికప్రవృత్తి అధికపాళ్ళలో ప్రవర్తిల్లుతాయో అదే పుణ్యభూమి. ఆ అర్హత కలిగింది మన భారతదేశం మాత్రమే!

www.apteachers.in

భారతజాతి అనేక శతాబ్దాలపాటు శక్తిమంతంగా వర్ధిల్లిన జాతి. కానా తనదేశంనుండి బయటికి వెళ్ళి ఇతర రాజ్యాలపై ఏనాడూ అది దండయాత్ర చేయలేదు. సంపద, అధికారం ఈ జాతికి ఎన్నడూ ఆదర్శాలు కాలేదు.

భారతీయుడెవరైనా సరే జాతి, మత తారతమ్యంలేకుండా; పేద, గొప్ప వివాదంలేకుండా; కులవివక్షను దరిజేరనీయకుండా అందరూ నా సహోదరులేనని ఎలుగెత్తి చాటాలి. అంతేకాదు, భారతీయ సమాజం నా బాల్యడోలిక; నా యౌవన ఉద్యాన వనం; వార్ధక్యంలో పాపహారిణియైన వారణాసి. ఆ సమాజమే నాకు స్వర్గతుల్యం. భారతదేశానికి అంతటికీ ఏది హితమో నాక్కూడా అదే హితం అని ప్రకటించు.

భారతదేశంలో రెండు గొప్ప దుష్కర్మలు సాగుతున్నాయి. ఒకటి స్త్రీజాతి అణచివేత, రెండవది బీదప్రజల పట్ల నిర్దాక్షిణ్య వైఖరి. భారతదేశానికి ఏదైనా మంచి జరగాలంటే స్త్రీజనోద్ధరణ, జనచైతన్యం ప్రధానంగా సంభవించాలి. స్త్రీలకు సముచిత గౌరవప్రతిపత్తి నివ్వడంవల్లనే ప్రపంచ జాతులు ఔన్నత్యాన్ని సాధించాయి. ఏదేశమైతే స్త్రీలను గౌరవించదో ఆదేశం ఉన్నతస్థితిని పొందజాలదు.

బీదలకు ఉపాధి కల్పించాలంటే ద్రవ్యసమృద్ధి అవసరం. నాకు ఈ లోకంలో సరిపడే తిండిని ప్రసాదించలేక స్వర్గంలో నిత్యానందాన్ని సమకూర్చే భగవంతునిపై నేను విశ్వాసముంచలేను. ముందు కడుపునిండా తిండి, తరవాతే మతం. పేదజనానికి ఆహారమివ్వాలి. విద్యావ్యాప్తి సక్రమంగా జరగాలి. సర్వజనులకూ తగినంత ఆహారం, విస్తృతమైన జీవనోపాధి అవకాశాలు కల్పించాలి.

మనదేశంలో ప్రాచీనకాలం నుంచీ విద్యాభ్యాసం సంస్కృతభాషలో జరిగినందు వల్ల విద్యావంతులైన వారి భాషకు, వాడుక భాషకు విపరీతమైన అంతరం ఏర్పడింది. కాని బుద్ధుడు, చైతన్యప్రభువు, రామకృష్ణులు, ప్రపంచాన్ని ఉద్ధరించడానికి వచ్చిన మహామహులందరూ వారివారి బోధనలను వాడుక భాషలోనే చేశారు. పాండిత్యం గొప్పదే! కాని సర్వులకూ అర్థంగాని, కృతమైన గ్రాంథిక భాషలో గాక, వ్యావహారిక భాషలో కళాత్మకంగా, సహజంగా శాస్త్రపాండిత్యం సాధించాలి. విద్యాసంబంధమైన పరిశోధనలను కూడా ఇంట్లో మాట్లాడుకునే వాడుక భాషలోనే నిర్వహించాలి. విద్య సమస్త సమస్యలనూ పరిష్కరించే మార్గం కావాలి.

ఇప్పటి యువకులమీద, వారి ఆధునికతపైన నాకు పరిపూర్ణమైన విశ్వాసం ఉంది.

సాహసికులైన యువకులారా! మీకు కావలసినవి మూడే విషయాలు: అవి ప్రేమ, నిజాయితీ, సహనం. ప్రేమించలేని మానవుడు జీవన్మృతుని కింద పరిగణింపబడతాడు. నిరుపేదలను, అమాయిక ప్రజలను, అణగదొక్కబడిన వారిని ప్రేమించండి; వారికొరకు వేదన చెందండి; పరితపించండి. పిరికితనాన్ని విడనాడండి. ధైర్యంగా సమస్యలను ఎదుర్కోండి. దీనజనులకోసం శ్రమించండి. వారిని ఉద్ధరించండి. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోండి. సహనంతో వ్యవహరించడమే సత్ఫలితాలను సాధిస్తుందని మరవకండి!

ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్య వరాన్ నిబోధత!

(లేవండి! మేల్కొనండి! శ్రేష్ఠులైన ఆచార్యుల బోధనలననుసరించండి!)

చివరిరోజులు

1900 డిసెంబరు నెల నుండి స్వామీజీ బేలూరు మఠంలో ఉన్నారు. మఠంలో జీవనానికి కొన్ని నిర్దిష్ట నియమాలు పెట్టారు. అందరూ అవి పాటించేటట్లు చూసేవారు. స్వామీజీ రోజూ తెల్లవారుఝామున చాలాముందుగా లేచేవారు. ధ్యానం చేసుకున్నాక, తోటలో తిరుగుతూ, ఆవులను చూస్తూ భక్తులకు జరిగే వంటలను పర్యవేక్షిస్తూ ఉండేవారు స్వామీజీ.

SCERT ANDHRA PRADESH

ఆయన చాలా జంతువులను పెంచేవారు. బాఘా అనే కుక్క ఉండేది. హంసి అనే ఆడమేక ఉండేది. అలాగే ఆవులూ, ఒక గొఱ్ఱె, కొన్ని బాతులు, ఒక జింక, ఒక కొంగ, 'మాత్రు' అనే ఒక మేకపిల్ల మొదలయినవి ఉండేవి. స్వామీజీ వీటన్నిటినీ ప్రేమించేవారు. ఆ జంతువులు కూడా స్వామీజీని బాగా ప్రేమించేవి. మాత్రు అయితే స్వామీజీ ఎక్కడికి వెళితే అక్కడికి వెళ్ళేది.

www.apteachers.in

శరీరాన్ని త్యజించడం

వివేకానందస్వామి వారి ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింది.

వివేకానందస్వామి జీవితంలో చివరి నెలలు బేలూరు మఠంలో గడిపారు. తన తుదిశ్వాస వరకూ ప్రజలని చైతన్యవంతులని చేసి తమ కాళ్ళమీద తాము నించోగలిగేట్లు చేయడంకోసం శ్రమించారాయన. ప్రజలందరినీ స్వామీజీ అమితంగా ప్రేమించేవారు.

స్వామీజీ ఎక్కువకాలం జీవించదలుచుకోలేదు. ఎన్నోసార్లు తన శిష్యులకీ, స్నేహితులకీ తాను త్వరలో ఈ ప్రపంచాన్ని వదిలివేయబోతున్నట్లు పరోక్షంగా చెప్పారు. కానీ ఎవరూ ఇంత త్వరగా ఆ ముహూర్తం వస్తుందని అనుకోలేదు. "నేను నలభై చూడను అని" జోసెఫిన్ మక్లౌడ్ అనే స్నేహితురాలితో స్వామీజీ స్పష్టంగా చెప్పారు. తన అంతిమ దినానికి వారంరోజులముందు ఒక శిష్యుణ్ణి పిలిపించుకుని, పంచాంగం చదవమన్నారు.

అది 1902, జులై 4వ రోజు. ఆ రోజు స్వామి పొద్దున శ్రీరామకృష్ణుల మందిరానికి వెళ్ళి తన అలవాటుకి భిన్నంగా అన్ని కిటికీలు తలుపులూ మూసుకుని మూడుగంటలసేపు గాఢ ధ్యానంలో గడిపారు. తర్వాత దినచర్యకు భిన్నంగా సన్యాసులందరితో కలిసి భోజనం చేశారు.

సంధ్యాసమయం. శ్రీరామకృష్ణులకి ఆరాత్రిక సేవ జరిగేందుకు ముందు శంఖం పూరించడం జరిగింది. స్వామీజీ తన గదికి వెళ్ళి గంగకు అభిముఖంగా కూర్చుని ధ్యానముద్ర ధరించారు. ఒక గంట తర్వాత ఆయన మంచంపై పడుకున్నారు. రెండుసార్లు దీర్ఘంగా ఊపిరి పీల్చారు. పరీక్షిస్తే స్వామి దేహంలో ఊపిరి లేదని గ్రహించారు వైద్యులు. స్వామీజీ ఇక శాశ్వతంగా ఆ శరీరాన్ని వదలివేశారు.

స్వామీజీ తన జీవితాంతం ఎంతో శ్రమపడి కష్టపడి పనిచేశారు. ఆయన భౌతిక జీవితం ముగిసింది. కాని ఆయన పని కొనసాగుతూనే ఉంది. "లేవండి! మేల్కొనండి! గమ్యం చేరేవరకు విశ్రమించకండి!" అని తన దేశ ప్రజలకి పిలుపునిచ్చారు. వారంతా ఆ పిలుపు విన్నారు. భరతమాత మేల్కొంచింది. ఆయన భావజ్వాలతో మొదలైన నవభారత నిర్మాణం, దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే కాక ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.....

SCERT ANDHRA PRADESH

ప్రశ్నలు

WBB5JH

I. కింది ప్రశ్నలకు పదిహేను వాక్యాలకు మించని సమాధానాలు రాయండి.

1. నరేంద్రుని బాల్యం, విద్యాభ్యాసం గురించి రాయండి.
2. వివేకానందుని అమెరికా పర్యటన విశేషాలు తెల్పండి.
3. వివేకానందుడు జాతికిచ్చిన సందేశమేమి ?
4. వివేకానందుని సందేశాలు ఆధారంగా ఏకపాత్రాభినయం చేయండి.

www.apteachers.in

4. శివతాండవం

– పుట్టపర్తి నారాయణాచార్యులు

చదవండి - ఆలోచించండి - చెప్పండి

నా గానపు స్వరలయలకు
శివుడు తాండవించాడట
నా గానపు గతికి జతికి
గణపతి నర్తించాడట
నా గానపు మధురిమలకు
కృష్ణమురళి మోగిందట
నా గానపు రసఝరిలో
ప్రకృతి నాట్య మాడిందట

ప్రశ్నలు :

1. ఈ పంక్తులు దేని గురించి చెబుతున్నాయి?
2. ఈ పంక్తులలోని ముఖ్యమైన పదాలేవి?
3. ఈ పంక్తులు వింటున్నప్పుడు లేదా చదువుతున్నప్పుడు మీరు పొందిన అనుభూతి ఏమిటి?
4. ఇలాంటి గేయం మీకు తెలుసా?

A PRADESH

ఉద్దేశం

శివుడి నాట్యంలో కవి సత్త్వరజస్తమో గుణాలను దర్శించాడు. ఆ త్రిగుణాత్మకమైన తాండవంలోని వర్ణనను, అద్భుతమైన లయాత్మకతను పరిచయం చేయడం ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను, భాషాభిరుచిని, ప్రకృతిఆరాధనను పెంపొందింప చేయడం ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠ్యభాగం 'సరస్వతీపుత్ర' పుట్టపర్తి నారాయణాచార్యులవారు రచించిన 'శివతాండవం' అనే గ్రంథం లోది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

ఆడెనమ్మా ! శివుడు !
పాడెనమ్మా ! భవుడు

తరితీపు వెన్నెలలు విరిసికొన్న విధాన
నెరజాజులవి కుప్ప నెరసికొన్న విధాన
తెలిబూది పూత దెట్టులు గట్టిన విధాన
చలికొండ మంచుకుప్పలు గూర్చిన విధాన
పొసగ ముత్తెపు సరుల్ప్రోహళించు విధాన
అసదృశము నమృతంబు నామతించు విధాన
ఘనసారమును దెచ్చి కలయజల్లు విధాన
మనసులో సంతసము గనుల జారు విధాన
కులుకు నీలపుగండ్ల దళుకు జూపులు బూయ
ఘలు ఘల్లుమని కాళ్ళ జిలిపి గజ్జెలు మ్రోయ
ఆడెనమ్మా ! శివుడు !
పాడెనమ్మా! భవుడు

మబ్బుగము లుబ్బికొని ప్రబ్బికొన్న విధాన
అబ్బురపు నీలములు లిబ్బిసేరు విధాన
నల్లకలువలు దిక్కులెల్ల విచ్చు విధాన
మొల్లముగ దుమ్మెదలు మొనసికొన్న విధాన
నగలు కాటుకకొండ పగిలి చెదరు విధాన
తగిలి చీకటులు గొప్పగ గప్పెడు విధాన
తనలోని తామసము కనుల జారు విధాన
తనలోని వక్రతయె కనుల దీరు విధాన
కులుకు నీలపు గండ్ల దళుకు జూపులు బూయ
ఘలు ఘల్లుమని కాళ్ళ జిలిపి గజ్జెలు మ్రోయ
ఆడెనమ్మా ! శివుడు !
పాడెనమ్మా! భవుడు

తమ్ములై, ఘటిత మోదమ్ములై, సుకృత రూ
పమ్ములై, శాస్త్ర భాగ్యమ్ములై, నవకోర
కమ్ములై, వికచ పుష్పమ్ములై, తుమ్మెదల
తమ్ములై, భావ మంద్రమ్ములై, హోవపు

SCERT ANDHRA

HBIEHB

ఘనసారము
పచ్చకర్పూరం.
పరిమళ ద్రవ్యాల్లో
ఒకటి
ఇది
చల్లదన్నాన్నిస్తుంది.

ల్లమ్ములై, నూత్నహారమ్ములై, వల్లు
హాసమ్ములై, కన్గొనల సొమ్ములై, విశ్రాంతి
దమ్ములై, రక్త కిసలమ్ములై, రక్తి చి
హ్నమ్ములై, తంద్ర గమనమ్ములై, గెడగూడి
కులుకు నీలపు గండ్ల తళుకు జూపులు బూయ
ఘలు ఘల్లుమని కాళ్ళ జిలిపి గజ్జెలు మ్రోయ
ఆడెనమ్మా ! శివుడు !
పాడెనమ్మా! భవుడు

www.apteachers.in

కస్తురి
మృగం నాభి నుండి తీసిన పరిమళ ద్రవ్యం. ఇది చల్లదనాన్నిస్తుంది.

తరగలను జిరుగాలి పొరలు లేచిన యట్లు
చిరుగాలిలో దమ్మి విరులు గదలిన యట్లు
విరులలో నును తావి తెరలు లేచినయట్లు
తెరలపై చిత్రాలు పరిఢవించిన యట్లు
కమ్మ **కస్తురి** వీణె గడగి విరసిన యట్లు
నెమ్మి దన పింఛమ్ము నెమ్మి విప్పిన యట్లు
చిగురుటాకులు గాలి వగలు వోయిన యట్లు
నగవులో లేవలపు బిగువు జారినయట్లు
కులుకు నీలపు గండ్ల దళుకు జూపులు బూయ
ఘలు ఘల్లుమని కాళ్ళ జిలిపి గజ్జెలు మ్రోయ
ఆడెనమ్మా ! శివుడు !
పాడెనమ్మా! భవుడు

SCERT ANDHRA PRADESH

కవి పరిచయం

పుట్టపర్తి నారాయణాచార్యులు (1914–1990) స్వస్థలం అనంతపురం జిల్లా చియ్యేడు గ్రామం. 14 భాషల్లో ప్రవీణులు. 8 భాషల్లో కవిత్వం చెప్పగల దిట్ట. సంగీత, నాట్య శాస్త్రాల్లో సంపూర్ణ పాండిత్యం కలవారు. "సరస్వతీ పుత్ర" వీరి బిరుదు. శివతాండవం, మేఘదూతం, షాజీ, కావ్యమాల, జనప్రియ రామాయణం, పండరీ భాగవతం, సాక్షాత్కారం మొదలైన రచనలు చేశారు. 'లీవ్స్ ఇన్ ద విండ్' అనే ఆంగ్ల కావ్యం కూడా వీరి రచనే! వీరు రాసిన శివతాండవం సంగీత సాహిత్య నాట్య సంకేతాల సమ్మేళనం. పుట్టపర్తి రచనల్లో దేశభక్తి, సాంస్కృతికవిలువలు, జాతీయభావాలు, మానవీయవిలువలు తొణికిసలాడతాయి.

ప్రక్రియ – గేయ కవిత

గేయకవిత పాడుకోవడానికి అనువైనది. మాత్రాఛందస్సును అనుసరించి నడుస్తుంది. లయాత్మకంగా సాగుతుంది.

www.apteachers.in

సారాంశం :

నిర్మలమైన వెన్నెల కురుస్తున్నట్లుగా, అందమైన పూలు కుప్పపోసినట్లుగా తెల్లని విభూతి పొరలు పొరలుగా ఉన్నట్లు మృదువైన ముత్యాలహారాన్ని కూర్చినట్లుగా, అనన్య సామాన్యమైన అమృతాన్ని పంచినట్లుగా, పచ్చకర్పూరాన్ని అన్ని వైపులా చల్లినట్లుగా, మనసులోని ఆనందం కన్నులలోంచి జారుతున్నట్లుగా, చురుకైన నీలపుకళ్ళలో కాంతులు విరబూయగా, ఘల్లు ఘల్లుమని చిలిపి గజ్జెలు మోగుతూండగా శివుడు ఆడుతున్నాడు. శివుడు పాడుతున్నాడు. దీనిలో ఉపమానాలన్నీ ధవళత్వాన్ని ప్రతిబింబిస్తాయి. స్వచ్ఛతకు సంకేతం తెలుపు. అది పవిత్రతకు నిదర్శనమని అంతరార్థం. శివునితాండవం వల్ల ఆనందం పరివ్యాప్తమయిందని కవి భావన.

మేఘాలన్నీ ఒక్కసారిగా అలుముకున్నట్లుగా, అద్భుతమైన నీలమణులు ఒక్కచోట పేర్చినట్లుగా, నల్లకలువలు దిక్కులంతటా విచ్చుకొన్నట్లుగా, తుమ్మెదలు ముసురుకొని శోభిస్తున్నట్లుగా, నల్లని కొండలు పగిలి ముక్కలయినట్లుగా, ఒక్కసారి చీకట్లు వ్యాపించినట్లుగా, తనలోని అజ్ఞానం కళ్ళలోంచి జారుతున్నట్లుగా, వక్రతలు కళ్ళలో కన్పిస్తున్నట్లుగా, చురుకు నీలపు కళ్ళలో కాంతులు విరబూయగా పాదాలకున్న చిలిపి గజ్జెలు ఘల్లుఘల్లుమని మోగుతూండగా శివుడు ఆడుతున్నాడు, పాడుతున్నాడు. దీనిలో అంశాలన్నీ నీలవర్ణ వర్ణితాలు. సృష్టిలో నలుపు కూడా అద్భుతమైనదనీ వర్ణించారు.

ఆయన నాట్యం తామర పూలలా విప్పారి గొప్ప ఆనందాన్నిచ్చింది. శుభప్రదరూపంతో, శాస్త్రీయ సంపదతో నిండి ఉంది. సరికొత్త పూమొగ్గల్లా, వికసించిన పువ్వుల్లా ఆయన నాట్యం ఉద్ధృతమౌతోంది. తుమ్మెదలు మూసిన తామరలా, కొత్త రత్నాల్లాగా, చక్కని నవ్వుల్లో, కనుకొలకుల సోకులతో ఎర్రని చిగురులా సాక్షాత్కరిస్తుంది. ఆనందానికి సంకేతమై, తూగు నడకలతో చురుకైన నీలపు కళ్ళు కాంతులు విరబూయగా ఘల్లు ఘల్లుమని పాదాలకున్న చిలిపి గజ్జెలు మోగుతూండగా శివుడు ఆడుతున్నాడు, పాడుతున్నాడు. దీనిలో వర్ణితాంశాలన్నీ అరుణవర్ణప్రపూర్ణాలు. తాండవం రానురాను ఉద్ధృతి చెందుతుందని, అది ఆనందాన్నిస్తుందని వర్ణించడం దీనిలో ప్రత్యేకత.

అలలు కదిలినట్లు, చిరుగాలికి ఆకులు కదలినట్లుగా, తామరపూలు కదిలినట్లు, పూలలోని సువాసనలు గాలిలో వ్యాపించినట్లు, తెరపై బొమ్మలు నటనను ప్రదర్శించినట్లు, శ్రావ్యమైన పరిమళ వీణలు మోగినట్లు, నెమలి తన అందమైన పింఛాన్ని విప్పినట్లు, గాలికి చిగురాకులు ఒయ్యారాలు పోయినట్లుగా, లేతనవ్వులొలికినట్లుగా, చురుకైన నీలపు కళ్ళు కాంతులు విరబూయగా, ఘల్లు ఘల్లుమని పాదాలకున్న చిలిపిగజ్జెలు మోగుతూండగా శివుడు ఆడుతున్నాడు. శివుడు పాడుతున్నాడు.

శివతాండవంలో అలలు కదలడం అనేది గంభీరతకు ప్రతీక. పరిమళాలు వ్యాపించడం, నెమలి నాట్యమాడడం, చిగురాకుల ఒయ్యారాలు సౌకుమార్యానికి ప్రతిబింబాలు. ఆయన తాండవంలో గంభీరం, సౌకుమార్యం కలగలిసి అద్భుత అందాన్ని ఆవిష్కరించడం ఇక్కడ విశేషం. స్థూలంగా శివతాండవంలో ప్రకృతి ప్రతిబింబించింది. ప్రకృతి వర్ణన పదాల కూర్పు అలంకారాలతో కూడి మరింత సౌందర్యాన్ని కలిగించింది.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఇవి చేయండి

I. అవగాహన - ప్రతిస్పందన

అ) కింది అంశాల గురించి మాట్లాడండి.

1. మీకు తెలిసిన నాట్యరీతుల గురించి చెప్పండి.
2. 'శివతాండవం' గేయాన్ని లయబద్ధంగా పాడండి. ఇది వింటున్నప్పుడు మీకు ఎలా అనిపించిందో చెప్పండి.
3. పుట్టపర్తి నారాయణాచార్యులు శివతాండవాన్ని 'నల్లకలువలు విచ్చుకొన్నట్లు, నల్లనికొండలు పగిలినట్లు, చీకట్లు వ్యాపించినట్లు, - ఇలా ఎన్నో అంశాలతో పోల్చారు కదా! ఇలాంటి పోలికల ద్వారా మీరేం గ్రహించారు?

ఆ) 'గేయంలో' అంత్యప్రాస పదాలు ఏమున్నాయి - పాఠ్యభాగంలో గుర్తించి కింద గీతగీయండి ?

ఇ) కింది గద్యం చదివి ప్రశ్నలకు జవాబులివ్వండి.

మహాశివుడు ఆనందంతో నాట్యం చేస్తూ తన చేతిలోని డమరుకాన్ని 14 మార్లు మోగించాడు. ఆ ధ్వని విశ్వవ్యాప్తమైంది. పాణిని అలా వెలువడ్డ శబ్దాలను స్వీకరించి సంస్కృత భాషలో సూత్రమయమైన వ్యాకరణాన్ని రచించాడు. 'అ ఇ ఉణ్, ఋ ౡక్...... అంటూ 14 మాహేశ్వర సూత్రాలతో తన వ్యాకరణ రచన ఆరంభించాడు. ప్రపంచ వాఙ్మయంలో పాణిని సంస్కృతవ్యాకరణం సర్వోత్తమమైనది.

1. శివుడు డమరుకం ఎందుకు మోగించాడు ?
2. పాణిని వ్యాకరణం గొప్పతనం ఏమిటి ?
3. పై సన్నివేశం దేనికి ప్రారంభంగా చెప్పవచ్చు ?

ఈ) కింది ప్రశ్నలకు పాఠ్యాంశంనుంచి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. పాఠంలో గేయంలోని మొదటి చరణం చదవండి. శివతాండవాన్ని కవి ఎలా వర్ణించాడో రాయండి.
2. 'తమ్ములై' - అంటూ సాగిన గేయంలో శివుని నాట్యాన్ని కవి కొన్ని పూలతో పోల్చాడు. వాటిని తెలపండి.
3. తెల్లదనాన్ని తెలిపే కొన్ని అంశాలతో శివతాండవాన్ని పోల్చారు. ఉదాహరణకు 'వెన్నెల కురుస్తున్నట్టు' మొదలైనవి. ఇలాంటి అంశాలను కొన్నింటిని రాయండి.
4. శివుని నాట్యాన్ని వర్ణించే కొన్ని పంక్తులను రాసి, వాటిని వివరించండి.

SCERT ANDHRA PRADESH

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

www.apteachers.in

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. వసంతశోభ ఎలా కమ్ముకుందో సొంతమాటల్లో రాయండి.
2. ఈ పాఠ్యభాగంలోని కవివర్ణనల్లో మీకు బాగా నచ్చిన అంశమేది? అది ఎందుకు నచ్చింది? వివరించండి.
3. 'శివుని తాండవం కర్పూరం చల్లినట్లుంద'ని కవి భావించాడు. దాని ఆంతర్యాన్ని మీరు ఏమని భావిస్తున్నారు?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి పంక్తుల్లో జవాబులు రాయండి.

1. శివతాండవం గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.
2. శివుడు నర్తించిన విధానంలో ప్రత్యేకతలు ఏమున్నాయి ?
3. పాఠం ఆధారంగా కవి శివుని నాట్యాన్ని ఏయే ప్రకృతి అంశాలతో పోల్చాడో వివరంగా రాయండి.

ఇ) సృజనాత్మకంగా రాయండి.

1. ఈ గేయంలో 'పొరలు లేచినయట్లు', 'విరులు కదలినయట్లు' మొదలైన అంత్యప్రాసలున్నాయి కదా! ఇవిచదువుతుంటే లయాత్మకంగా ఉండడం వల్ల ఆనందం కలుగుతుంది. ఇలాంటి వాటిని కొన్నింటిని గ్రహించి వాటితో చిన్నకవిత గాని, గేయంగాని రాయండి.

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

పుట్టపర్తి నారాయణాచార్యులుగారు అంత్యప్రాసలతో శివతాండవాన్ని దాని సౌందర్యాన్ని వర్ణిస్తూ రాసిన విధానాన్ని చూశారు కదా! దీనివల్ల మీరు పొందిన అనుభూతిని మీ 'దినచర్య'లో రాయండి. ఉపాధ్యాయులకు చూపండి.

III. భాషాంశాలు

పదజాలం

అ) కింది పదాలకు సమానార్థక పదాలను పాఠంనుండి గ్రహించి రాయండి. వాటితో వాక్యాలు రాయండి.

1. తామరలై
2. సంతోషాలై
3. మొగ్గలై
4. హొయలనడకలై

ఆ) కింది వాక్యాల్లో ఒకే అర్థానిచ్చే పదాల్ని గుర్తించి, వేరు చేసి రాయండి.

1. వెన్నెల విరగకాస్తే హాయి కలుగుతుంది. ఆ కౌముది చల్లదనాన్నిస్తుంది. మన కవులు అనేకులు తమ కావ్యాల్లో చంద్రికల్ని వర్ణించారు.
2. సూర్యుడు అస్తమించగానే అంధకారం అలముకుంది. ఆ తమస్సు భయం కలిగిస్తుంది. అందుకే చీకట్లో ప్రయాణం మంచిది కాదంటారు పెద్దలు.
3. ఆహా! ఏమి తావి! బహుశా ఈ పరిమళం గులాబీతోట నుండి కాబోలు ! భగవంతుడు పుష్పాలకు మంచి సౌరభాన్ని కూడా అందించి గొప్పపని చేశాడు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఇ) కింది పదాలకు పాఠం ఆధారంగా వికృతి పదాల్ని గుర్తించి రాయండి.

అపూర్వం, మౌక్తికం, సంతోషం

ఈ) కింది పదాలకు అదే అర్థం వచ్చే మరి రెండు పదాలను రాయండి.

1. చలికొండ 2. పుష్పం 3. మోదం 4. కిసలయం 5. తరగలు

వ్యాకరణం

అ) కింది సంధులకు సంబంధించిన ఉదాహరణలను పాఠంలో వెతికి రాయండి. విడదీసి, సంధి సూత్రం రాయండి.

1. ఉత్వసంధి, 2. సరళాదేశసంధి 3. యడాగమం 4. గసడదవాదేశసంధి.

ఇ) టుగాగమ సంధి :

WBK1L5

కింది పదాలను పరిశీలించండి.

నిలువు + అద్దం = నిలువుటద్దం

తేనె + ఈగ = తేనెటీగ

పల్లె + ఊరు = పల్లెటూరు

వీటిలో సంధి జరిగినపుడు 'ట్' అదనంగా వచ్చి చేరుతుంది. ఇలా 'ట్' వర్ణం వచ్చే సంధిని 'టుగాగమసంధి' అంటారు.

అట్లే కింది పదాలను కూడా పరిశీలించండి.

చిగురు + ఆకు = చిగురుటాకు / చిగురాకు

పొదరు + ఇల్లు = పొదరుటిల్లు / పొదరిల్లు

వీటిలో 'ట్' అనే వర్ణం సంధి జరిగినపుడు రావచ్చు, రాకపోవచ్చు. 'ట్' వస్తే టుగాగమం అవుతుంది. 'ట్' రాకుంటే ఉత్వసంధి అవుతుంది.

సూత్రం : కర్మధారయములందు ఉత్తునకు అచ్చు పరమగునప్పుడు టుగాగమంబగు.

కింది పదాలను విడదీసి రాయండి.

1. పడకటిల్లు 2. కరకుటమ్ము 3. నిక్కంపుటుత్తర్వు 4. నిగ్గుటద్దం.

ఈ) లు,ల,న,ల సంధి

పుస్తకములు –పుస్తకాలు — గ్రంథములు – గ్రంథాలు

దేశముల– దేశాల — రాష్ట్రముల – రాష్ట్రాల

జీవితమున–జీవితాన — వృక్షమున – వృక్షాన

పై పదాలలో మార్పును గమనించారా?

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

పుస్తకములు, గ్రంథములు, దేశములు, రాష్ట్రములు, జీవితమున, వృక్షమున వీటినే మనం పుస్తకాలు, గ్రంథాలు, దేశాల, రాష్ట్రాల, జీవితాన, వృక్షాన అని అంటాం.

లు,ల,న, అనే అక్షరాల ముందున్న 'ము' పోయింది. 'ము' కంటే ముందున్న అక్షరానికి దీర్ఘం వచ్చింది కదా! దీనినే సూత్ర రూపంలో

సూత్రం : "లు,ల,న,లు పరమైనపుడు ఒక్కొక్కప్పుడు ము వర్ణానికి లోపమూ, దాని పూర్వ స్వరానికి దీర్ఘమూ విభాషగా వస్తాయి".

లు,ల,న,ల సంధికి సంబంధించిన మరిన్ని ఉదాహరణలు రాయండి.

ఉ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసానికి సంబంధించిన ఉదాహరణలు ప్రస్తుత పాఠంలో వెతికి రాయండి.

ఉదా – చిలిపి గజ్జెలు – చిలిపి (విశేషణం) గజ్జెలు (నామవాచకం) – చిలిపివైన గజ్జెలు

ఊ) సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం

'తమ్మి విరులు' అనే సమాసంలో మొదటి పదమైన 'తమ్మి' ఏరకం విరులో (తామరపూలు) తెలియజేస్తుంది. ఇలా పూర్వపదం నదులూ, వృక్షాలూ, ప్రాంతాలూ మొదలైనవాటి పేర్లను సూచిస్తే దాన్ని 'సంభావనాపూర్వపద కర్మధారయ సమాసం' అంటారు.

ఉదా 1. మర్రిచెట్టు – మర్రి అను పేరుగల చెట్టు

2. గంగానది – గంగ అనే పేరు గల నది

3. భారతదేశం – భారతం అనే పేరు గల దేశం

HBSAXY

సంభావనాపూర్వపదకర్మధారయ సమాసానికి మరికొన్ని ఉదాహరణలు రాయండి.

SCERT ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

మీగ్రామంలో / పట్టణంలో రకరకాల కళాకారులుంటారు. ఒగ్గుకథ చెప్పేవాళ్ళు, బుర్రకథలు చెప్పేవాళ్ళు, చిందు భాగవతులు, హరికథలు చెప్పేవారు .... ఇలాంటివారి వివరాలు సేకరించండి, వారి ప్రదర్శనల గురించి వివరాలు అడిగి తెలుసుకొని రాయండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

సౌందర్యం, సత్యం – వీటి రసవత్సమ్మేళనమే కళ
– ఠాగూర్

www.apteachers.in

5. ప్రేరణ

- డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్

అనువాదం : వాడ్రేవు చినవీరభద్రుడు

చదవండి - ఆలోచించండి - చెప్పండి

ప్రజ్ఞ చాలా తెలివికలది. ఆమెకు శాస్త్రవేత్త కావాలని బలమైన కోరిక ఉంది. ప్రతి దాన్నీ పరిశీలన దృష్టితో చూస్తుంది. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో బహుమతులు కూడా గెల్చుకుంది. శాస్త్రవేత్తలకు సంబంధించిన పుస్తకాలను చదువుతుంది. సందేహ నివృత్తికోసం ఉపాధ్యాయులను, పెద్దలను, అన్నయ్యను సంప్రదిస్తుంది. ఒకరోజున విజ్ఞానశాస్త్ర కార్యక్రమంలో పాల్గొనడానికి వారి గ్రామానికి ఒక శాస్త్రవేత్త రాగా, ప్రజ్ఞ వెళ్ళి కలుసుకున్నది.

ప్రశ్నలు

1. ప్రజ్ఞ శాస్త్రవేత్తను ఏమడిగి ఉంటుంది?
2. శాస్త్రవేత్త ప్రజ్ఞకు ఏమి చెప్పి ఉంటాడు?
3. ప్రజ్ఞ శాస్త్రవేత్త కావాలనుకుంది కదా! మీరేం కావాలనుకుంటున్నారు? ఇందుకోసం మీరేం చేస్తారు?
4. అతిసామాన్య కుటుంబంలో జన్మించి, పరిశోధన సంస్థలకు ప్రాణం పోసి 'భారతరత్న' బిరుదు పొందిన శాస్త్రవేత్త ఎవరో తెలుసా?

ANDHRA PRADESH

ఉద్దేశం

ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అత్యున్నత శిఖరాల నధిరోహించిన మహనీయుని జీవితం విద్యార్థులకు ప్రేరణై వారి లక్ష్య నిర్దేశానికి పునాదులు వేయాలన్నదే ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠ్యభాగం డా॥ అవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలామ్, అరుణ్ తివారిగారితో కలిసి రాసిన 'ఒక విజేత ఆత్మకథ' లోనిది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

నేను రామనాథపురంలో హైస్కూల్లో విద్యార్థిగా ఉన్నప్పుడు నాలోని పదిహేనేళ్ళ జిజ్ఞాసువు మేల్కొన్నాడు. తన ముందు పరచుకొని ఉన్న జీవితావకాశాల గురించీ ప్రత్యామ్నాయాల గురించీ ఇదమిత్థంగా ఏమీ తెలుసుకోలేని ఒక నవ ఔత్సాహికుడికి నా ఉపాధ్యాయుడు ఇయదురై సోలోమోన్ ఆదర్శపథ నిర్దేశకుడయ్యాడు. తన ఉదార విశాల దృక్పథంతో ఆయన తన తరగతిగదిలోని విద్యార్థుల్ని ఉత్సాహపరిచేవాడు. 'మందబుద్ధి శిష్యుడు ఉత్తమగురువు నుంచి నేర్చుకోగలిగిన దానికన్నా ఉత్తమ విద్యార్థి చెడ్డఉపాధ్యాయుడి నుంచి కూడా ఎక్కువ నేర్చుకోగల'డనే వాడాయన.

నేను రామనాథపురంలో ఉన్న కాలంలో మా అనుబంధం గురుశిష్యబంధాన్ని దాటి వికసించింది. ఆయన సాహచర్యంలో ఒకరి జీవితగమనాన్ని ఎవరైనా ఏ మేరకు ప్రభావితం చేయగలరో తెలుసుకున్నాను. ఇయదురై సోలోమోన్ అంటూండేవారు, జీవితంలో విజయం పొందడానికీ ఫలితాలు సాధించడానికీ నువ్వు మూడు అంశాలమీద పట్టు సాధించాల్సి ఉంటుంది– అవి "కోరిక", "నమ్మకం", "ఆశ పెట్టుకోవడమూ"ను.

తరవాతి రోజుల్లో రెవరెండ్‌గా మారిన సోలోమోన్ నాకు నేర్పిందిదే. నాకేదన్నా సంభవించాలని నేననుకునే ముందు నేను దాన్ని గట్టిగా ఆకాంక్షించాలనీ, అది తప్పక జరిగి తీరుతుందనీ ప్రగాఢంగా విశ్వసించాలనీను. నా జీవితం నుంచి ఒక ఉదాహరణ ఇస్తాను. నాకు చిన్నప్పటినుంచీ ఆకాశపు రహస్యాలన్నా, పక్షుల ప్రయాణమన్నా అమితాసక్తి. కొంగలూ, సముద్రపు గువ్వలూ ఎగురుతూండటం చూస్తూ నేను కూడా ఎగరాలని కోరుకునేవాణ్ణి. సాధారణ గ్రామీణ బాలుడినయినప్పటికీ, నేను కూడా ఏదో ఒక రోజు ఆకాశంలో విహరించగలననీ ఎంతగా నమ్మానంటే మా రామేశ్వరం నుంచి ఆకాశయానం చేసిన మొదటి బాలుణ్ణి నేనే కావటం విశేషం.

ఇయదురై సోలోమోన్ ఎందుకు గొప్ప ఉపాధ్యాయుడంటే ఆయన విద్యార్థులందరిలో ఏదో ఒక విలువ గురించి స్పృహని మేల్కొల్పేవాడు. ఆయన నా ఆత్మగౌరవాన్ని ఏ మేరకు మేల్కొల్పాడంటే ఏ మాత్రమూ చదువుకోని తల్లిదండ్రుల బిడ్డనైన నేను కూడా ఏది కావాలనుకుంటే అది కాగలనని నమ్మాను. "విశ్వాసంతో నువ్వు నీ విధిని కూడా తిరిగి రాయగలవు" అనే వారాయన.

స్క్వార్ట్జ్ పాఠశాలలో నా చదువు పూర్తిచేసుకునేటప్పటికి జీవితంలో విజయం సాధించాలన్న నా దృఢ సంకల్పం ఇనుమడించింది. పై చదువులకు వెళ్ళాలన్న నిర్ణయంలో రెండవ ఆలోచన లేదు. ఆ రోజుల్లో మాకు ప్రొఫెషనల్ చదువుల గురించిన ఊహ కూడా లేదు. ఉన్నత చదువులంటే అప్పటికి కాలేజి చదువు మాత్రమే. అప్పటికి దగ్గరలో ఉన్న కాలేజి తిరుచినాపల్లిలో ఉండేది. ఆ ఊరి పేరు ట్రిచినోపోలీ అని, క్లుప్తంగా ట్రిచీ అని అనేవారు.

1950లో ఇంటర్మీడియెట్ పరీక్షకు చదవడానికి ట్రిచీ సెంట్ జోసఫ్ కాలేజీలో చేరాను. పరీక్షల గ్రేడుల లెక్కన చూస్తే నేనేమంత చురుకైన విద్యార్థిని కాను.

మా అన్నయ్య ముస్తఫా కమల్‌కి స్టేషన్‌రోడ్‌లో ఒక కిరాణా దుకాణముండేది. హైస్కూల్లో చదువుకునేటప్పుడు నేను రామేశ్వరం వెళ్ళినప్పుడల్లా నన్ను సాయం చెయ్యమంటూ పిలిచి, షాపులో కూచోబెట్టి ఇంక గంటల తరబడి అతను అదృశ్యమైపోయేవాడు. నేను అక్కడ ఆ షాపుని కనిపెట్టుకు కూచొని బియ్యం, నూనె, ఉల్లిపాయలు ఒకటేమిటి అన్నీ అమ్ముతుండేవాణ్ణి. వాటిలో తొందరగా చెల్లిపోయేవి సిగరెట్లూ, బీడీలూను. బీదవాళ్ళు తమ కష్టార్జితాన్ని ఎందుకట్లా పొగపీల్చేస్తుంటారని ఆశ్చర్యం కలిగేది నాకు. మా అన్నయ్య ముస్తఫా నన్ను వదిలి పెట్టగానే మా తమ్ముడు కాశిం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

మహమ్మద్ నన్ను తన ఫ్యాన్సీ షాపులో కూర్చోబెట్టడానికి సిద్ధంగా ఉండేవాడు. అక్కడ నత్తగుల్లలతోను, శంఖాలతోను చేసిన రకరకాల అలంకార సామగ్రి అమ్మేవారు.

సెంట్ జోసెఫ్‌లోని మా ఉపాధ్యాయులంతా కంచి పరమాచార్యకు అనుచరులు. త్యాగనిరతి ద్వారా ఆనందించే గుణాన్ని ఆయన వాళ్ళల్లో మేల్కొల్పారు. కళాశాల కేంపస్‌లో మా గణితశాస్త్ర ఉపాధ్యాయులు ప్రొఫెసర్ తోతత్రి అయ్యంగార్, ప్రొఫెసర్ సూర్యనారాయణశాస్త్రిగార్లతో కలిసి నడుస్తున్న ఆ దృశ్యం నాకిప్పటికీ గుర్తొచ్చి ఉద్వేగభరితుణ్ణి చేస్తుంది.

నేను సెంట్ జోసెఫ్‌లో నా చివరి సంవత్సరంలో ఉన్నప్పుడు ఇంగ్లీషు సాహిత్యం పట్ల మక్కువ పెంచుకున్నాను. ఇంగ్లీషులోని సర్వశ్రేష్ఠ కృతుల్ని చదువుతుండేవాణ్ణి. టాల్‌స్టాయ్, స్కాట్, హార్డీల పట్ల ప్రత్యేక ఆసక్తి ఉండేది. అప్పుడప్పుడు తత్వశాస్త్ర గ్రంథాలు చదువుతుండేవాణ్ణి. దాదాపుగా ఆ సమయంలోనే భౌతికశాస్త్రంపట్ల నాకు అమితమైన ఆసక్తి ఏర్పడింది.

కొంతమంది మనుషులు సైన్సుఅనేది వేరే ఒక అంశమన్నట్టుగా,అది మనిషిని భగవంతుడి నుంచి దూరం చేస్తుందన్నట్టుగా ఎందుకు మాట్లాడుతారో నాకర్థం కాదు. విజ్ఞానశాస్త్ర పథం మానవహృదయ వీధుల్లోంచి సాగి పోయేదే, నాకయితే సైన్స్ ఎప్పుడూ ఆధ్యాత్మిక ఉన్నతికీ ఆత్మ సాక్షాత్కారానికి మార్గం గానే ఉంటూ వచ్చింది.

సెంట్ జోసెఫ్‌లో బి.ఎస్.సి. డిగ్రీ కోర్సులో చేరినప్పుడు అంతకు మించిన ఉన్నత చదువేమీ నాకు తెలియదు. ఒక సైన్స్ విద్యార్థికి ఉన్న భవిష్య అవకాశాల గురించిన సమాచారం కూడా నాకేమి తెలియదు. బి.ఎస్సి. డిగ్రీ పూర్తి చేశాకే భౌతికశాస్త్రం (ఫిజిక్స్) నా సబ్జెక్ట్ కాదని గ్రహించాను. నా కలలు నిజం కావాలంటే నేను ఇంజనీరింగ్ చదవవలసి ఉంటుందని తెలుసుకున్నాను. ఇంటర్మీడియేట్ అయిన తరవాతనే నేను నేరుగా ఇంజనీరింగ్‌లో చేరి ఉండవచ్చు. దక్షిణ

www.apteachers.in

భారతదేశమంతటిలోనూ సాంకేతిక విద్యకు [illegible] మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశానికి దరఖాస్తు చేశాను.

ప్రవేశానికి ఎంపికైతే అయ్యాను గానీ అటువంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో చదవడమంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. దాదాపు వెయ్యిరూపాయలన్నా అవసరమవుతాయి. కానీ అది నా తండ్రికి తలకు మించిన విషయం. అప్పుడు నా సోదరి జొహారా నాకు తోడు నిలబడింది. తన బంగారు గాజులు, గొలుసు కుదవబెట్టి ఆమె నాకు సహాయం చేసింది. నేను చదువుకోవాలన్న ఆమె ఆకాంక్ష నా సామర్థ్యంపై ఆమె నమ్మకం నన్ను గాఢంగా చలింపజేశాయి. నేను నా సొంత సంపాదన మీదనే ఆమె గాజుల్ని విడిపిస్తానని ఒట్టుపెట్టుకున్నాను. అప్పుడు నాకు డబ్బు సంపాదించడానికున్న ఏకైక మార్గం కష్టపడి చదువుకుని స్కాలర్‌షిప్ సంపాదించుకోడమే.

నన్ను ఎమ్.ఐ.టిలో అన్నిటికన్నా మిన్నగా ఆకర్షించింది అక్కడ ప్రదర్శనకోసం పెట్టిన రెండు పాత విమాన యంత్రాలు. విమానయంత్రాల ప్రదర్శనకోసం అవక్కడుంచారు. వాటిపట్ల ప్రత్యేక ఆకర్షణకు లోనయ్యాను. విద్యార్థులంతా హాస్టలుకు వెళ్ళిపోయాక కూడ చాలా సేపు వాటి దగ్గరే కూర్చుండేవాణ్ణి. పక్షిలాగా ఆకాశంలో విహరించాలన్న మనిషి ఆకాంక్షని ఆరాధిస్తూ అక్కడే గడిపేవాణ్ణి.

నా మొదటిసంవత్సరం పూర్తయ్యాక ఒక ప్రత్యేకవిషయాన్ని ఎంపిక చేసుకోవాల్సి వచ్చినప్పుడు మరేమీ ఆలోచించకుండా ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌ని ఎంచుకున్నాను. లక్ష్యం నా మనసులో స్పష్టంగానే ఉండింది. నేను ఎలాగైనా విమానాల్ని నడపాలి. నిలదొక్కుకునే శక్తి లేదని తెలిసికూడా నాకా లక్ష్యం సాధ్యమనే నేను నమ్మాను. నా సాధారణ కుటుంబ నేపథ్యం అందుకు అడ్డు రాలేదు.

ఆ సమయంలోనే నేను వివిధ రకాల వ్యక్తులతో పరిచయాలు పెంచుకోడానికి ప్రయత్నించాను. ఆ దారిలో వైఫల్యాలున్నాయి. ఆశాభంగాలున్నాయి. తోవ తప్పడాలున్నాయి. కానీ దారితప్పిన ప్రతివేళా నా తండ్రి మాటలు నన్ను మళ్ళా సరిగా నిలబెట్టేవి. ఆ ఉత్తేజకరమైనమాటలు 'ఇతరుల్ని అర్థం చేసుకున్నవాడు విజ్ఞాని. కానీ తనని తాను తెలుసుకున్నవాడే వివేకి. వివేకంలేని విజ్ఞానం ప్రయోజన శూన్యం'.

ఎమ్.ఐ.టిలో నా విద్యాభ్యాసంలో నా ఆలోచనని ముగ్గురు ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. వారి సంయుక్త ప్రోత్సాహం ఏర్పరచిన పునాది పైనే నా సాంకేతిక ప్రతిభ అంతా ఆధారపడి ఉంది. వారు ప్రొఫెసర్ స్పాండర్, ప్రొఫెసర్ కే.ఏ.వి. పండలై, ప్రొఫెసర్ నరసింగరావుగార్లు. వారిలో ప్రతి ఒక్కరిదీ ఒక ప్రత్యేక వ్యక్తిత్వం కానీ అందరి ఆశయమూ ఒకటే. తమ విద్యార్థుల జ్ఞానతృష్ణని తమ చైతన్యంతోనూ అకుంఠిత సంకల్పంతోనూ సంతృప్తిపరచడమే.

ఏరోనాటిక్స్ ఉవ్విళ్ళూరించే సబ్జెక్టు. అందులో స్వాతంత్ర్య వాగ్దానం ఉంది. స్వేచ్ఛకీ, తప్పించుకోడానికీ; చలనానికీ, గమనానికీ; పక్కకి జారడానికీ, ప్రవహించడానికి మధ్యగల వ్యత్యాసాన్ని తెలుసుకోవడంలోనే విజ్ఞానశాస్త్ర రహస్యాలు దాగి ఉన్నాయి. తమ నిశిత బోధనవల్ల వారు ఏరోనాటిక్స్‌పట్ల నాలో తృష్ణని జాగరితం చేశారు. వారి మేధాగరిమ, ఆలోచనాస్పష్టత, సమగ్రత గురించిన ఆకాంక్ష ద్రవపదార్థాల గతిశీలతకు చెందిన ఎన్నో అంశాలపట్ల నా శ్రద్ధను బలోపేతం చేశాయి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

విస్తృత పరిజ్ఞానం నా మనసులో [illegible] మొదలయ్యింది. వివిధ రకాల ఏరోప్లేన్‌ల నిర్మాణాంశాల ప్రాముఖ్యం తెలియడం మొదలైంది. నా జ్ఞానం సమగ్రం కావడానికి ఆ ముగ్గురు ప్రొఫెసర్లూ వారి వారి శ్రేష్ఠ వ్యక్తిత్వాలతో నాకెంతో సహకరించారు.

ఈ లోగా నా కోర్సు పూర్తిచెయ్యగానే నలుగురు సహచరులతో కలిసి ఒక చిన్న తరహా యుద్ధ విమానం డిజైన్ చేసే బాధ్యత చేపట్టాను. అందులో ఏరోడైనమిక్ డిజైన్ రూపకల్పన బాధ్యతనాది. చోదనం, నిర్మాణం, అదుపు, ఉపకరణ సామగ్రికి సంబంధించిన రూపకల్పనని నా మిత్రులు తమ వంతుగా తీసుకున్నారు.

ఒకరోజు మా డైరక్టర్, మాకు డిజైనింగ్ ఉపాధ్యాయుడూ అయిన ప్రొఫెసర్ శ్రీనివాసన్ మా పనిలో ప్రగతిని సమీక్షించి, ఏమీ పురోగతి లేదని చాలా నిరాశాజనకంగా ఉందని తేల్చేశారు. నేను పనిలో జాప్యానికి ఓ డజను సాకులు చెప్పినా ఆయన్ని ఒప్పించలేకపోయాను. ఆ పనిని పూర్తి చెయ్యడానికి చివరికి ఒక నెలరోజుల వ్యవధి కోరాను. ఆ ప్రొఫెసర్ నా వంక కొంతసేపు చూసి, 'చూడు యంగ్‌మన్, ఈ రోజు శుక్రవారం మధ్యాహ్నం. నేను నీకు మూడు రోజుల టైమిస్తున్నాను. సోమవారం ఉదయానికి గానీ విమాన నిర్మాణం డ్రాయింగ్ పూర్తికాక పోతే మీ స్కాలర్‌షిప్‌ని ఆపెయ్యవలసి ఉంటుంది' అన్నాడు. నాకు నోట మాట రాలేదు. ఆ స్కాలర్‌షిప్పే నా జీవన భాగ్యరేఖ. అది గాని లేకపోతే ఇక ఏ దిక్కూ లేదు. చెప్పినట్టు ఆ పని పూర్తి చెయ్యడం తప్ప మరో మార్గం కనిపించలేదు.

ఆ రాత్రి నేను భోజనం మానేసి డ్రాయింగ్ బోర్డ్ దగ్గరే పనిలో నిమగ్నుణ్ణై పోయాను. మర్నాడు ఉదయం ఒక గంట మాత్రమే విరామం తీసుకుని ఏదో తిన్నాననిపించి మళ్ళా పనిలో పడ్డాను. ఆదివారం ఉదయానికి దాదాపుగా పని పూర్తి కావస్తుండగా హఠాత్తుగా ఎవరో అక్కడ మసిలినట్టుగా అనిపించింది. చూద్దును కదా ప్రొఫెసర్ శ్రీనివాసన్. నన్ను కొంత దూరంనుంచీ పరికిస్తున్నాడు. ఆయన నా పని ప్రగతిని చూడడానికి జింఖానా నుండే నేరుగా తన టెన్నిస్ డ్రెస్‌లో వచ్చేసాడు. నా పనితీరు పరిశీలించాక ప్రొఫెసర్ శ్రీనివాసన్ నన్ను ఆప్యాయంగా కావిలించుకొని ప్రశంసాత్మకంగా వెన్ను తట్టాడు. 'నాకు తెలుసు నిన్ను ఒత్తిడి చేస్తున్నానని, అసాధ్యమైన పరిస్థితికి నెడుతున్నానని కూడా తెలుసు. కానీ నువ్వింత చక్కగా ఈ పనిని పూర్తి చెయ్యగలవని ఊహించలేదు,' అన్నాడు.

ప్రాజెక్ట్ పని పూర్తి చేస్తున్న కాలంలోనే నేను ఎమ్.ఐ.టి. తమిళ సంఘం వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలో పాల్గొన్నాను.

'మన విమానాన్ని మనమే తయారు చేసుకుందాం' అని ఒక వ్యాసాన్ని తమిళంలో రాశాను. ఆ వ్యాసం గొప్ప ఆసక్తిని రేకెత్తించింది. ఆ పోటీలో గెలిచాను. ప్రఖ్యాత తమిళ వారపత్రిక ఆనంద వికటన్ సంపాదకుడైన దివాన్ చేతుల మీదుగా దానికి మొదటి బహుమతి అందుకున్నాను.

ఎమ్.ఐ.టికి సంబంధించి నా ఆత్మీయమైన జ్ఞాపకం ప్రొఫెసర్ స్పాండర్‌కి సంబంధించిందే. వీడ్కోలు సమావేశంలో భాగంగా మేము గ్రూప్ ఫోటో కోసం నిలబడ్డాము. ప్రొఫెసర్లు ముందు కూర్చొని ఉండగా గ్రాడ్యుయేట్ విద్యార్థుల మంతా మూడు వరుసల్లో వెనుక నిల్చొన్నాము. హఠాత్తుగా ప్రొఫెసర్ స్పాండర్ లేచి నిల్చొని నా కోసం కలియచూశాడు. నేను మూడో వరుసలో నిల్చున్నాను. 'రా నాతో పాటు ముందు కూర్చో' అన్నాడు. నేను ప్రొఫెసర్ స్పాండర్ ఆహ్వానానికి నిర్ఘాంతపోయాను. 'నువ్వు నా బెస్టు స్టూడెంట్‌వి.' నీ పరిశ్రమ నీ ఉపాధ్యాయులకి భవిష్యత్తులో మంచి పేరు తేవడానికి ఉపకరిస్తుంది' అన్నాడు. ఆ ప్రశంసకి సిగ్గుపడ్డాను. అదే సమయంలో నాకు లభించిన గుర్తింపుకు గర్విస్తూ నేను ప్రొఫెసర్

SCERT ANDHRA PRADESH

స్పాండర్‌తో కలిసి ఫోటోగ్రాఫ్ కోసం కూచున్నాను. 'దేవుడే నీ ఆశా, ఆశ్రయమూ, మార్గదర్శి కాగలడు. భవిష్యత్‌లోకి నీ ప్రయాణానికి ఆయనే దారి చూపే దీపం కాగలడు' అన్నాడు ఆ మహామేధావి నాకు వీడ్కోలు పలుకుతూ.

www.apteachers.in

ఎమ్.ఐ.టి. నుంచి నేను బెంగుళూర్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో ట్రైనీగా చేరాను. అక్కడ ఒక టీంలో భాగంగా ఇంజన్ ఓవర్ హాలింగ్‌లో పనిచేశాను. విమానాల ఓవరాలింగ్‌లు ప్రాక్టికల్‌గా పనినేర్చుకోవడం ఒక అనుభవం. తరగతి గదిలో నేర్చుకున్న సూత్రాన్ని వాడుకలో పెట్టి తెలుసుకోడం విచిత్రమైన ఉద్వేగాన్ని కలగజేస్తుంది. అది అపరిచితుల గుంపులో నీ పాత మిత్రుడిని పసిగట్టడం లాంటిది. ఎచ్.ఏ.ఎల్‌లో నేను పిస్టన్, టర్బయిన్ ఇంజన్‌లు రెండింటి ఓవరాలింగ్ మీద పనిచేశాను. వాయుపదార్థాల డైనమిక్స్‌లోని ఎన్నో అంశాలు నాకప్పుడే బోధపడ్డాయి.

గ్రాడ్యుయేట్ ఏరోనాటికల్ ఇంజనీర్‌గా నేను ఎచ్.ఏ.ఎల్ నుంచి బయటికి వచ్చేటప్పటికి ఆకాశయానం గురించిన నా చిరకాల స్వప్నాన్ని నిజం చేసే రెండు ఉపాధి అవకాశాలు నా ముందుకొచ్చాయి. ఒకటి వైమానిక దళంలో ఉద్యోగం, రెండోది రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే సాంకేతిక అభివృద్ధి ఉత్పాదక డైరెక్టరేట్‌లో ఉద్యోగమూను. నేను రెండింటికి దరఖాస్తు చేసాను. రెండు చోటుల్నించీ కాల్ లెటర్లు ఒక్కసారే వచ్చాయి.

వైమానిక దళంలో ఉద్యోగానికి డెహరాడూన్‌కీ, రక్షణ మంత్రిత్వశాఖ ఉద్యోగానికి ఢిల్లీకి వెళ్ళవలసి ఉంది. అప్పుడీ కోరమాండల్‌తీర బాలుడు ఉత్తర దేశానికి పోయే రైలెక్కాడు. నా జీవిత లక్ష్యం రెండువేల కిలోమీటర్లకు పైగా దూరంలో ఉంది. నా మాతృభూమి విస్తృతి ఎటువంటిదో మొదటిసారి తెలుసుకున్న సందర్భం అది.

WBTWMS

PRADESH

రచయిత పరిచయం

అందరూ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ అని పిలిచే డాక్టర్ అబ్దుల్ ఫకీర్ జైనుల్ ఆబిదీన్ అబ్దుల్ కలామ్ 1931 అక్టోబర్ 15 న తమిళనాడు లోని రామేశ్వరం దగ్గర ఉన్న ధనుష్కోటిలో పుట్టారు. సామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన పట్టుదల, క్రమశిక్షణ, జ్ఞాన జిజ్ఞాసతో ఇంజనీరుగా, శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగా తమ సేవలను ఈ జాతికి అందించారు. "ఒక విజేత ఆత్మ కథ", (ఇగ్నైటెడ్ మైండ్స్ ద వింగ్స్ఆఫ్ ఫైర్-యాన్ ఆటోబయోగ్రఫీ) వంటి రచనలు చేశారు.

శాస్త్రరంగంలో విశేష కృషి చేసినందుకు గాను పద్మభూషణ్, పద్మవిభూషణ్‌తో పాటు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నతోను భారతప్రభుత్వం సత్కరించింది. దేశ విదేశాల్లోని విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌లతో ఆయనను గౌరవించాయి.

ప్రక్రియ - ఆత్మకథ

ఒక వ్యక్తి తన జీవిత విశేషాల్ని తానే గ్రంథస్థం చేసుకుంటే అది ఆత్మకథ. ఆత్మకథనే స్వీయచరిత్ర అని కూడా అంటారు. ఇందులో సమకాలీన విశేషాలు ప్రతిబింబిస్తాయి. రచయిత అనుభవాలే కాక ఆ కాలం నాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు తెలుస్తాయి. ఆత్మకథ ఇతరులకు ప్రేరణ కలిగిస్తుంది. ఇది ఉత్తమ పురుష కథనంలో ఉంటుంది.

www.apteachers.in

I. అవగాహన- ప్రతిస్పందన

అ) కింది విషయాలను చర్చించండి

1. ప్రేరణ అని 'పాఠం' పేరు వినగానే మీకేమనిపించింది?
2. అబ్దుల్ కలామ్ చదువుకున్న రోజుల్లోని విద్యావిధానం గూర్చి మీ మిత్రులతో చర్చించండి.

ఆ) కింది వాక్యాలు పాఠంలో ఏ పేరాల్లో ఉన్నాయో గుర్తించండి. ఆ వాక్యాల కింద గీతగీయండి.

1. కలామ్ తత్వశాస్త్ర గ్రంథాలు చదవడం
2. విజయానికి సూత్రాలు మూడు.
3. సోదరిసహాయం
4. ప్రొఫెసర్ పక్కన కూర్చొని ఫొటో దిగడం.

ఇ) కింది పేరా చదవండి. తప్పు ఒప్పులను గుర్తించండి.

భారత జాతీయోద్యమ నాయకులలో బిపిన్ చంద్రపాల్ ఒకడు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న సైచెల్‌లో జన్మించాడు. సహాయనిరాకరణోద్యమానికి పిలుపునిచ్చాడు. దేశ స్వాతంత్ర్యం కోసం, అభ్యుదయంకోసం పాటుపడ్డాడు. కవులనూ పండితులను, తత్వవేత్తలను, వక్తలను, నాయకులను, సాధారణ ప్రజలనూ అందరినీ ఆహ్వానించాడు. ఈ విధంగా దేశానికి సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కొక్క రంగాన్ని ఎంచుకొని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

SCERT ANDHRA PRADESH

1. బిపిన్ చంద్రపాల్ జాతీయోద్యమ నాయకుడు. ( )
2. బిపిన్ చంద్రపాల్ సహాయ నిరాకరణోద్యమానికి వ్యతిరేకి. ( )
3. బిపిన్ చంద్రపాల్ కవులను, పండితులను స్వాతంత్ర్యోద్యమంలోకి ఆహ్వానించాడు. ( )
4. బిపిన్ చంద్రపాల్‌కి స్వాతంత్ర్యోద్యమ కాంక్ష ఉంది. ( )
5. బిపిన్ చంద్రపాల్ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన జాతీయనాయకుడు. ( )

ఈ) పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. అబ్దుల్‌కలాం దారితప్పినప్పుడు ఆయన తండ్రి మాటలు అతన్ని దారిలోపెట్టేవి కదా! ఆ మాటలు ఏవి?
2. కలాం బాల్యంలో వేటిని పరిశీలించేవాడు? వాటి ద్వారా ఏ స్ఫూర్తిని పొందాడు ?
3. మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశానికి ఆర్థిక సహాయం చేసిందెవరు?
4. వీడ్కోలు సమావేశంలో ఏం జరిగింది?
5. ప్రొఫెసర్ శ్రీనివాసన్ అప్పగించిన పనిని కలాం ఎలా పూర్తి చేశాడు?

II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

www.apteachers.in

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో సొంతమాటల్లో జవాబులు రాయండి.

1. 'ఇతరుల్ని అర్థం చేసుకున్నవాడు జ్ఞాని' ఈ వాక్యంపై మీ అభిప్రాయం రాయండి.
2. 'కోరిక, నమ్మకం, ఆశపెట్టుకోడం' అనే మూడు అంశాల మీద ఎందుకు పట్టు సాధించాలి.
3. 'తమ విద్యార్థుల జ్ఞానతృష్ణను తమ చైతన్యంతో, అకుంఠిత సంకల్పంతో సంతృప్తి పరచడమే!' ఈ మాటలు ఎవరినుద్దేశించినవి. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?
4. ప్రొఫెసర్ శ్రీనివాసన్ అప్పగించిన పనిని పూర్తి చేసే సమయంలో కలాం స్థానంలో మీరుంటే ఏం చేసేవారు?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1. కలాం తన ఆశయ సాధనలో ఎలా కృతకృత్యుడయారు? మీ సొంత మాటల్లో రాయండి.
2. కలాం విద్యాభ్యాసం ఏ విధంగా కొనసాగిందో మీ సొంత మాటల్లో రాయండి.
3. 'మనమే విమానాన్ని తయారు చేసుకుందాం' అన్న వ్యాసంలో అబ్దుల్ కలాం ఏమి రాసి ఉంటారు?

SCERT ANDHRA PRADESH

ఇ) సృజనాత్మకంగా రాయండి.

- పాఠంలోని మూడవ పేరాను చదవండి. కలాం తన కోరికను గురించి చెప్పారు కదా ! అలాగే మీరు కూడా మీ కోరికను చిన్నకవిత రూపంలో రాయండి.

(లేదా)

- ఈ పాఠం స్ఫూర్తితో మీరే అబ్దుల్ కలాం అయితే నేటి విద్యార్థులకు ఏం చెపుతారు? సందేశమివ్వండి. ఏకపాత్రాభినయం చేయండి.

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

కలాం గురించి చాలా విషయాలు ఈ పాఠం ద్వారా తెలుసుకున్నారు కదా! కలాం జీవితం నుండి మనం నేర్చుకోదగిన మంచి విషయాలేమిటి? వీటిలో మీరు వేటిని ఆచరణలో పెడతారు?

III. భాషాంశాలు

పదజాలం

అ) కింద గీతగీసిన పదాలకు అర్థాలను రాసి ఆ పదాలను సొంత వాక్యాలలో రాయండి.

ఉదా॥ వివేకానందుడు రామకృష్ణుని పథం లో పయనించాడు.

మహాత్ములు చూపిన మార్గంలో పయనించాలి.

www.apteachers.in

1. ఔత్సాహికుడైన వ్యక్తి ఏ రంగంలోనైనా రాణిస్తాడు.
2. జిజ్ఞాసువు కొత్త విషయాలను తెలుసుకుంటాడు.
3. బందు కారణంగా పనులు నిలిచిపోకుండా యాజమాన్యం ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేసింది.
4. వివేకానందుని ఉపన్యాసాలు ఎందరినో ప్రభావితం చేశాయి.
5. సుస్మితకు డాక్టరుగా ఎదగాలని ఆకాంక్ష.
6. అభ్యర్థులు ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేస్తారు.

ఆ) పాఠం చదివి కింది పదాలను వివరించి రాయండి.

1. ఆకాశయానం
2. అణుభౌతిక శాస్త్రం
3. సాంకేతిక విద్య
4. ప్రొఫెషనల్ చదువు
5. జ్ఞానతృష్ణ

ఇ) ఈ పాఠంలో శాస్త్ర సంబంధ పదాలున్నాయి. వాటిని పట్టికగా రాయండి.

ఉదా : ఎరోనాటికల్ ఇంజనీయర్

ఈ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు సమానార్థాన్నిస్తాయి. ఆ పదాలతో కొత్త వాక్యాలు రాయండి.

1. ఆకాశంలో చుక్కలు మెరుస్తున్నాయి. ఆ గగనంలోనే చంద్రుడు కాంతులీనుతున్నాడు. అందుకే నింగి అంటే నాకెంతో ఇష్టం.
2. భూమి మీద ఎన్నో జీవరాశులున్నాయి. వసుధలో నిధి నిక్షేపాలుంటాయి. ధరణికి వృక్షాలు అందాన్నిస్తాయి.
3. ఆయనకు సుమారు ముప్పై ఏళ్ళు. ఉద్యోగంలో చేరి ఇంచుమించు ఆరు సంవత్సరాలైంది. నెలకు దాదాపు నలభైవేలు సంపాదిస్తున్నాడు.

SCERT ANDHRA PRADESH

ఉ) కింది వాక్యాలు చదవండి. ప్రతివాక్యం లోనూ ప్రకృతి – వికృతి పదాలున్నాయి. వాటిని గుర్తించి పట్టికగా రాయండి. వాటితో కొత్త వాక్యాలు తయారు చేయండి.

1. ఆకాశం మేఘావృతమై ఉంది. ఆకసం నిండా మబ్బులున్నాయి.
2. మా ఉపాధ్యాయుడు పాఠాలు బాగా చెప్తారు. అందుకే మా ఒజ్జ అంటే మా కిష్టం.
3. అగ్ని దగ్గర జాగ్రత్త అవసరం. అగ్గితో ఆటలాడగూడదు.
4. సముద్రంలో గవ్వలుంటాయి. సంద్రంలో అలలు వస్తుంటాయి.
5. ఆకాశంలో పక్షి ఎగురుతోంది. పక్కి లా ఎగరటమంటే పవన్‌కు ఎంతో సరదా.

www.apteachers.in

వ్యాకరణం

అ) పాఠంలోని ప్రత్యక్ష కథనంలోని వాక్యాలు గుర్తించండి. వాటిని పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

1. "మా అన్నయ్య ముస్తఫాకమల్‌కి స్టేషన్ రోడ్‌లో ఒక కిరాణా దుకాణం ఉండేది" అన్నారు కలామ్.

ఆ) క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలు రాయండి.

HC26ZL

1. పుస్తక రచనను పూర్తి చేయడానికి ఒక నెల రోజుల వ్యవధి కావాలి.
2. నా మాతృభూమి విస్తృతి ఎంతో తెలుసుకోలేకపోయాను.

ఇ) కర్తరి వాక్యాలు, కర్మణి వాక్యాలు

కర్తరి వాక్యం : జిడ్డు కృష్ణమూర్తిగారు ఎన్నోమంచి విషయాలను చెప్పారు.

కర్మణి వాక్యం : ఎన్నో మంచి విషయాలు జిడ్డు కృష్ణమూర్తిగారి చేత చెప్పబడ్డాయి.

పై రెండు వాక్యాలలో కర్తరి వాక్యం మనకు సూటిగా అర్థమవుతుంది. సహజంగా ఉంటుంది. కర్మణి వాక్యం చుట్టు తిప్పి చెప్పినట్లుంటుంది. కారణం మన తెలుగు భాషలో సహజంగా వాడుకలో ఉండేది కర్తరి ప్రయోగమే.

కర్మణి వాక్య ప్రయోగాలు సంస్కృత భాషాప్రభావంవల్ల చొరబడ్డాయి.

ఇంగ్లీషు వాక్య పద్ధతి కూడా ఇలాగే ఉంటుంది.

ఇలాగే మీరు మార్చండి.

i. రమేశ్ భారతాన్ని చదివాడు (కర్తరి వాక్యం) ------------------- (కర్మణి వాక్యం)

ii. నేనెన్నో పుస్తకాలు రాశాను (కర్తరి వాక్యం) ------------------- (కర్మణి వాక్యం)

AP ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

మీకు నచ్చిన శాస్త్రవేత్తను గురించి వారెలా ప్రేరణ పొందారో, ఏ కొత్త విషయాలు కనుకున్నారో వివరాలు సేకరించి వ్యాసం రాయండి.

లేదా

శాస్త్రవేత్తల గురించి పత్రికల్లో వచ్చిన అంశాలను సేకరించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HC3SPF

> తన గురించి, తన కాలాన్ని గురించి రాసేవాడే సర్వప్రజల గురించి సర్వకాలాల గురించి రాసిన వాడవుతాడు.
>
> \- బెర్నార్డ్ షా

www.apteachers.in

"జ్యోతీ! సావిత్రికెందుకు చదువు నేర్పుతున్నావు?"

"ఎందుకు నేర్పకూడదు?"

అసలు మన కులంవాళ్ళమే చదువుకోకూడదు. అయినా నిన్ను చదివించాను. ఇప్పుడు నువ్వు నీ భార్యకు చదువు చెబుతున్నావు"–

"ఆమె కూడా మనిషేగా? కాదంటే చెప్పు."

"నిజమే కావచ్చు కానీ ఆడదానికి చదువు పనికిరాదు. చదువుకున్న ఆడది చెడిపోతుంది. బుద్ధిలేని దవుతుంది"–

"నాన్నా! సావిత్రి చదువుకుని ఆ మాటలన్నీ అబద్ధాలని నిరూపిస్తుంది"

6 నేనూ.... సావిత్రీబాయిని

మూలం : సుషమా దేశ్‌పాండే, అనువాదం: ఓల్గా

నమస్కారం!

ఇవాళ మీ అందరితో మాట్లాడటానికి వచ్చాను. నేను కళ్ళు తెరచి నా చుట్టూ ఏం జరుగుతోందని చూస్తే గుండె పగిలిపోతోంది. మా కాలం వెళ్ళిపోయింది. కానీ మీరందరూ మా కాలంలో మేం ఎక్కడున్నామో అక్కడే నిలబడిపోయారా అని ఆశ్చర్యం కలుగుతుంది నాకు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందా, అనుకుంటారు. నా కీ రోజు మీతో ఎంతో చెప్పాలని ఉంది. ఎన్నో విషయాలు, మేం ఎట్లా బతికాం, ఏం చేశాం. అన్నీ! అడగండి. మే మేదో గొప్ప ఘనకార్యాలు చేశామని చెప్పబోవడంలేదు. నా గురించి చెప్పాలంటే నేను సేఠ్‌జీ పెళ్ళాన్నికాగానే ఆయన చేసే పనిలో చిక్కుకొనిపోయాను. ఆ పనేమిటో, దాని సంగతేమిటో తెలియకుండానే అందులో చిక్కుకున్నాను. అదెలా జరిగిందో తెలియకముందే అదంతా నా పని అనుకోడం బొత్తిగా బాగోలేదు.

మొదట్నించి చెప్తా వినండి. నేను పుట్టిందేమో నైగావ్. అయ్యో అదెక్కడుందో మీకు తెలియదు గదూ! మహారాష్ట్రలో సతారాజిల్లాలో ఖండాలా తాలూకాలో ఉంది. అబ్బో ఎంత కుగ్రామమని,అక్కడసలు మనుషులుంటారా అని అనుమానం కలిగేంత చిన్నఊరు. ఆ రోజుల్లో ఆ ఊళ్ళో అందరూ అందర్నీ ఎరిగి ఉండేవాళ్ళు. నేనా? పాటిల్ గారింట్లో పెద్దకూతుర్ని, మొదటి సంతానాన్ని, అబ్బా– మీకదంతా చూపించేదా? ఆ చేలలో పడి పరుగెత్తుతూ, ఆ గులకరాళ్ళను, దుమ్మునూ తన్నుకుంటూ–ముళ్ళు గుచ్చుకోవా అంటున్నారా? ముళ్ళూ గిళ్ళూ ఏవీ లెక్కలేదు నాకు. విరబోసుకున్న జుట్టు ముఖంమీద పడుతుంటే వెనక్కి తోసుకుంటూ ఊరంతా వెర్రిగా పరిగెత్తేదాన్ని.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

చింతకాయలు కొట్టుకు తినటం, రేగిపళ్లు కోసుకుతినటంలో నన్ను మించినవాళ్లు లేరు. ఒకరోజు యేమైందో తెలుసా? ఔను, మీరనుకుంటున్నట్టే జరిగింది. నేనెక్కిన సీమ చింతచెట్టు కొమ్మ విరిగింది. నేనా కొమ్మ పట్టుకుని ఉయ్యాల ఊగుతున్నా - సీమ చింతకాయలు నా పరికిణీలోంచి కిందపడిపోతున్నాయి. 'అమ్మా నా సీమ చింతకాయలు, నేను పడిపోతున్నా, కొమ్మ విరిగింది, నేను పడిపోతున్నా' నా గోలకి అమ్మ పరిగెత్తుకొచ్చింది. వచ్చింది నన్ను దించొచ్చు కదా! ఊహూ, వెళ్ళి మా నాన్నను పిల్చుకొచ్చింది. 'చూడండి మీ ముద్దుల కూతురు ఏంచేసిందో' అంటూ అమ్మ నావైపు చూపిస్తూ, నేనేమో కొమ్మకు వేలాడుతూ, మా నాన్న విరగబడి నవ్వుతూ- ఎంత బాగుంది... కదూ.

నాన్న నన్ను కిందికి దించాడు. అమ్మ మాత్రం ఆపలేదు. 'ఈ పిల్లకు తొందరగా పెళ్ళిచేసి పంపించాలి. ఏ కాలో చెయ్యో విరక్కొట్టుకుంటే ఎవరు చేసుకుంటారు? గుదిబండలా మన మెడకు చుట్టుకు వేలాడుతుంది. అసలిది ఆడపిల్లేనా అంట?'

'నేను ఆడపిల్లను కాదమ్మా. ఇదిగో ఈ సీమచింతకాయ చూడు ఎంత తియ్యగా ఉందో' అని నోట్లో కుక్కుకుంటూ అమ్మకు ఒకటిచ్చి మళ్ళీ పరుగుతీసేదాన్ని.

నాన్న కూడా పెళ్లి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. పూనాలో వుండే పూలే కుటుంబంలో ఒక అబ్బాయితో నా పెళ్ళి నిశ్చయించాడు. 'ఈ సేఠ్‌జీ ఎట్లా ఉంటాడబ్బా అనుకునేదాన్ని!' చింత చెట్లెక్కుతాడా? బావిలో ఈతగొడతాడా? రాత్రిళ్ళు ఆరుబైట పడుకుని చుక్కలు లెక్కబెడతాడా? ఏమో! ఎవరికి తెలుసు? బళ్ళో చదువుకుంటున్నాడని చెప్పారుగా! పుస్తకాలు చదవగలడేమో!

ఆ రోజుల్లో ఆడవాళ్లు గడప దాటగూడదు. ఆడపిల్ల పెరిగిపెద్దయ్యేసరికి- లక్ష్మణుడు గీసిన గీత దాటడం వల్లనే సీతమ్మవారిని రావణాసురుడు యెత్తుకుపోయాడనే కథ ఎన్ని వందలసార్లు విన్నానో ఎవరూ లెక్కబెట్టలేదు. ఆడదంటే వంటింటికీ, వంటింట్లో పొయ్యికీ కట్టుబడి ఉండాలి. పొయ్యిలో కట్టెలు, పొయ్యి ఊదే గొట్టం, ఆ పిల్లచేతిలో ఉండాల్సిందే. ఆ పిల్ల ఆ గొట్టం గుండా ఊపిరంతా పొయ్యిలోకి ఊదాల్సిందే. భర్తనీ, అత్తమామల్ని సేవించుకోవాలి. అంతే ఇక నీ పని, ఇప్పుడు మీ పిల్లలు రెండో తరగతి చదువుతుంటే, మీరు బుజ్జగిస్తుంటారే, ఆ వయసులో మేం అత్తగారింట్లో ఉండేవాళ్ళం.

మా అత్తగారింట్లో నేనెన్నడూ పరాయిదానిలాగా అనుకోలేదు. అదే అసలు నీ ఇల్లనీ ఆడపిల్ల రక్తంలో ఇంకిపోయేట్లు చెప్తారనుకోండి. కానీ మా మామగారు చాలా మంచిమనిషి. ఇక మా సేఠ్‌జీకి ఎప్పుడూ బడీ, పుస్తకాలు, చదువు. ఇదే ప్రపంచం. ఇంతింత లావు పుస్తకాలు ముందేసుకుని యెప్పుడూ చదువుతూనే ఉండేవాడు. రాస్తూనే ఉండేవాడు. వాళ్ళ పంతులుగారికి ఈయనంటే పరమ ఇష్టమట. ఆc! ఎప్పుడూ పుస్తకాల్లో మునిగి ఉంటే ఎందుకిష్టం ఉండదూ? ఒక్కసారి వచ్చి నాతో ఆడుకోమని అడిగితే యిక చిరునవ్వు చిందిస్తాడు. అన్నీ తనకు తెలుసన్నట్లు బడాయి. నాకు ఆయన్ని సేఠ్‌జీ అని పిలవటమే ఇష్టం.

ఒకరోజు నేను ఇల్లు సర్దుతున్నాను. పుస్తకాల గుట్టమీద వున్న దుమ్ము దులుపుతున్నాను. ఇల్లు శుభ్రంగా ఉండాలి గదా. అదుగో అప్పుడే ఆయనొచ్చాడు. 'నా పుస్తకాలనేం చేస్తున్నావు!' అన్నాడు. 'దుమ్ము దులిపి శుభ్రం చేయొద్దా?' అన్నాను. 'పేజీలు పోగొడతావ్ జాగ్రత్త?' అంటే 'ఎక్కడికీ పోవు, అన్నీ ఉంటాయి' అన్నాను.

SCERT ANDHRA PRADESH

ఇదేమిటో మరి?' 'ఏ పేజీ అది' – 'ఏ పేజీనో ఏమిటో నాకేం తెలుస్తుంది? ఏమయిందని మీరిప్పుడీ రగడ చేస్తున్నారు?' అన్నాను. 'అవన్నీ జీవితచరిత్రలు. ఇదిగో చూడు. ఇది శివాజీ గురించి రాసింది, ఆయన ఫోటో ఇది. ఇక్కడ వాషింగ్టన్ గురించి రాశారు. ఇది ఆయన ఫోటో, అని సేఠ్‌జీ అన్నాడు. 'ఎవరూ! శివాజీ నాకూ తెలుసు. మనవాడే కదా! కానీ ఈయనెవరూ ?' పరాయిదేశం మనిషిలాగా ఉన్నాడు' – 'మన దేశం అయితేనేం కాకపోతేనేం, మనిషి మంచి పనులు చేస్తే మనం అతని జీవితం, వ్యక్తిత్వం, విలువలు అన్నీ తెలుసుకోవాలి.' అన్నాడు. అబ్బో ఈ సంగతులన్నీ మీ బుర్రలో ఉన్నట్టే చెప్తున్నారే' అన్నాను. బుర్రలో ఉంచాలనే ప్రయత్నిస్తున్నా. ఈ పుస్తకం చూడు. ఇది థామస్ పెన్ రాసిన 'మానవుని హక్కులు' అన్న పుస్తకం. మనిషికున్న హక్కులేమిటో బాధ్యతలేమిటో అన్నీ ఈ పుస్తకంలో రాసిఉన్నాయి.' అని చూపించాడు సేఠ్‌జీ.

www.apteachers.in

ఇలా ప్రతిరోజూ సేఠ్‌జీ నాకు యేదో ఒకటి చదివి వినిపించేవాడు. మధ్యలో ప్రపంచం గురించి, మన చుట్టూ ఉండే ప్రపంచం గురించి నాకర్థమయ్యేలా చెప్పటంకోసం ఆపేవాడు. హిందూ ముస్లిం మతాల మధ్య ఉన్న తేడాలేమిటి? క్రైస్తవమతం, మనిషిని గురించి ఏం చెప్తుంది? మన కులవ్యవస్థ మన సమాజాన్ని యెట్లా నాశనం చేస్తోందో చెప్పేవాడు. వీటన్నిటి గురించీ ఆయన మాట్లాడుతుంటే చెవులు రిక్కించుకుని వినేదాన్ని. సేఠ్‌జీ నిరంతరం చదివేవాడు. కబీర్, తుకారాం, జ్ఞానేశ్వర్ వంటి భక్తుల సాహిత్యం, భక్తిమార్గాన్ని గురించి, బుద్ధుడు, బసవేశ్వరుడు, తీర్థంకరుడు మొదలైన మతసంస్కర్తల రచనలన్నీ చదివాడు. చదివాక అవన్నీ నాతో చెప్పేవాడు. స్నేహితులతో చర్చించేవాడు. 'ఇదంతా చదివితే నీకేం వస్తుంది?' ఆపుకోలేక ఒకరోజు అడిగేశాను. ఒకప్పుడు మంచిగా ఉండే మతం మూర్ఖపు ఆచారాలలో, సంప్రదాయాలలో చిక్కుకుపోయింది. వీటన్నిటినీ రూపుమాపాలి.' ఈ దరిద్రపు ఆచారాలన్నీ ఎక్కువ తక్కువ కులాలనే విభజనవల్లే వచ్చాయి. మామూలు మనుషులందరికీ చదువు ఎందుకుండగూడదు?' ఆయనలా చెప్పుకుపోతున్నాడు.

SCERT ANDHRA PRADESH

పీష్వాలకాలంలో శూద్ర, అతిశూద్ర కులాల గొడవలు తారస్థాయికి చేరడంవల్లనే బ్రిటిష్‌వాళ్లు మన దేశంలో చొచ్చుకురాగలిగారు. ఈ తేడాలు చదువువల్ల మాత్రమేపోతాయి. విద్యే ఈ వివక్షలను పోగొట్ట గలుగుతుంది. అదే – ఆ విద్యే మన ధ్యేయం కావాలి. అణచివేయబడ్డ వర్గాల ప్రజలకు చదువు చెప్పాలి. విద్యావంతుల్ని చెయ్యాలి. 'అయితే నువ్వు చదువు చెబుతుంటే నేను చూస్తూ ఉండాలా? లేకపోతే వంటచేసి పెట్టాలా?' సేఠ్‌జీ తన ఆలోచనల్లో మునిగిపోయాడు. కళ్ళముందున్న భార్య కూడా కనబడటంలేదు. విద్య అనే తపన ఆవహించిన మహావృక్షంలా ఉన్నాడు.

కొన్నిరోజుల తర్వాత సేఠ్‌జీ సాగర్ వెళ్ళాడు. ఆయన బుర్రలో ఒకే ఒక్క విషయం తిరుగుతోంది. చదువు, చదువు, చదువు. సదాశివ గోవింద్ ఆ రోజుల్లో సాగర్‌లో ఉండేవారు. ఆయన సేఠ్‌జీని ఫర్రార్ అనే ఆమె నడిపే బడికి తీసుకెళ్లాడు. ఆమె తెల్లజాతి మనిషి. వీళ్ళిద్దరూ బళ్ళో ఏం నేర్పాలి, ఎట్లా నేర్పాలి అని ఆమె నడగటానికి వెళ్ళారు. ఆమె అందిగదా, "ఇంటికి కేంద్రం ఆడమనిషి. ఆమె చదువుకుంటేనే కుటుంబం బాగుపడుతుంది. లేకపోతే లేదు. మీరు మీ ఆడవాళ్ళకు చదువు చెప్పించకపోవడం అన్యాయం. ఘోరం" అన్నది. అంతే, సేఠ్‌జీ తలలో తొలుస్తున్న పురుగు తన దారి కాస్త మార్చుకుంది. ప్రతి మగవాడూ తన భార్యకు చదువు నేర్పాలి. అక్కడ్నుంచి రావడం రావడమే పలక, బలపం, పుస్తకాలతో వచ్చాడు. నేనప్పుడే రొట్టెలు చేసి పొయ్యి ఆర్పబోతుండగా ఆయన ముఖం వెలిగిపోతూ వుంది. కాళ్ళూ చేతులు కడుక్కుంటూనే నన్ను కేకేశాడు. "అంతా

www.apteachers.in

సిద్ధంగా ఉంది. రొట్టెలు, కూర అన్నీ వున్నాయి. నీదే ఆలస్యం" అని నేను కేకపెట్టాను – "నాకిప్పుడు రొట్టేగిట్టే ఏమీ వొద్దు– నువ్వు ముందిటురా!" అన్నాడు. అబ్బబ్బా ఇవ్వాళ సేఠ్‌జీకేమయింది అనుకుంటూ వచ్చాను. సేఠ్‌జీ చేతిలో పుస్తకాలరాశి.

అప్పట్నుండి నా చదువు మొదలైంది. సేఠ్‌జీ పలకమీద వరసగా అచ్చులు, హల్లులు రాసి దిద్దమన్నాడు. అవే మళ్ళీమళ్ళీ. వేళ్ళు నొప్పెడుతున్నాయి. విసుగుపుట్టేది. సేఠ్‌జీ ప్రతిక్షణం నా చదువుపై శ్రద్ధపెట్టాడు. నాకిప్పుడు చదవడం వచ్చింది. నిన్నమొన్ననేగా సేఠ్‌జీ నాకు అన్నీ చదివి వినిపించేవాడు. ఇప్పుడేమో నేను మాటలు గుర్తుపడుతున్నా. అక్షరాలు, మాటలు, వాక్యాలూ నా ముందు నాట్యంచేస్తున్నాయి. గొబ్బిళ్ళ పాటలన్నీ రాయాలనిపించేది. నా పేరు రాయాలనీ, దాన్ని నా వేళ్ళతో తాకి చూసుకోవాలని అనిపించేది. నెమ్మదిగా నాకు చదవటమంటే చాలా ఇష్టం కలిగింది.

ఒకరోజు మామగారు అడగనే అడిగారు. "జ్యోతి– సావిత్రికెందుకు చదువు నేర్పుతున్నావు?" అని. "ఎందుకు నేర్పకూడదు?" అని సేఠ్‌జీ అన్నాడు. అసలు మన కులంవాళ్ళమే చదువుకోగూడదు. అయినా నిన్ను చదివించాను. ఇప్పుడు నువ్వు నీ భార్యకు చదువు చెబుతున్నావు" అని మామగారు అన్నారు. "ఆమె కూడా మనిషేగా? కాదంటే చెప్పు" అని సేఠ్‌జీ అన్నాడు. "నిజమే కావచ్చు కానీ ఆడదానికి చదువు పనికిరాదు. చదువుకున్న ఆడది చెడిపోతుంది. బుద్ధి లేనిదవుతుంది" అని మామగారు అన్నారు. "నాన్నా! సావిత్రి చదువుకుని ఆ మాటలన్నీ అబద్ధాలని నిరూపిస్తుంది," అని అన్నారు సేఠ్‌జీ. మామగారు యింకేమీ చెప్పలేక అక్కడినుంచి వెళ్ళిపోయారు.

ఇదంతా ఒకవైపు జరుగుతుండగానే సేఠ్‌జీ తక్కువ కులాల ఆడపిల్లల కోసం ఒక బడిపెట్టాడు. ఇక దాంతో ప్రళయం ముంచుకొచ్చింది. ఎవరేమనుకున్నా సేఠ్‌జీ ఖాతరు చెయ్యలేదు. బడి బ్రహ్మాండంగా ఉంది. అన్నాసాహెబ్ చిప్‌లూంకర్ భవనంలో ఆడపిల్లలకోసం రెండో బడి కూడా మొదలైంది. కేశవరావ్ భవాల్కర్, జగన్నాథ్ సదాశివ్, అన్నాశాస్త్రి బుద్ధే, బాపూరావ్‌జీ మందే, విష్ణు మోరేశ్వర్, భిడే కృష్ణశాస్త్రి, చిప్‌లూంకర్– వీళ్ళందరూ కార్యనిర్వాహకులుగా ఉన్నారు. ఆ బడికూడా చక్కగా నడుస్తోంది. ఒకరోజు సాయంత్రం సేఠ్‌జీ ముఖం వేలాడేసుకుని వచ్చాడు. ఏం జరిగిందని అడిగాను. ఆయన మాట్లాడకుండా అటూ యిటూ అశాంతిగా తిరుగుతున్నాడు. మళ్లీ అడిగాను. 'ఏమైంది? జరగరానిది జరిగిందా?' – "స్కూలు నడిపే పంతులుగారు బడిమానివేశారు. ఇప్పుడేం చెయ్యాలి?" అన్నారు. "మనమేం చెయ్యగలం?" అన్నాను. నాకు తెలియటంలా. కానీ తక్కువ కులాలవాళ్ళు కూడా చదువుకుని టీచర్లు కావాలి. కానీ అంతవరకూ యేంచెయ్యాలి?" చివరకు కొత్తపంతులుగారు దొరికేవరకు నన్ను బడికి రమ్మన్నాడు. "ఆ పిల్లకు పుస్తకాలు చదివి వినిపించుదువుగాని" అన్నాడు. "నేనా, చదువు చెప్పటమా? నా వల్లగాదు," నేను చెప్పేది వినిపించుకోకుండానే సేఠ్‌జీ భావాల్కర్‌తో మాట్లాడడానికి వెళ్ళిపోయాడు. వాళ్ళేం మాట్లాడుకున్నారో దేవుడికి తెలియాలి. భవాల్కర్‌గారు వెంటనే మా యింటికొచ్చారు. "అంతా నిర్ణయమైపోయింది. రేపట్నించి నువ్వు బడికొచ్చి పిల్లలకు చదువు చెప్పాలి?" అని అన్నారు. "నేనెట్లా చెప్తాను? ఏం చెప్తాను"– అని అన్నాను. "నువ్వు చెప్తావు అంతే, ఎట్లా చెప్పాలో నేను నేర్పిస్తా," వాళ్ళిద్దరూ కూడా నేను చెప్పేది వినిపించుకునే స్థితిలో లేరు. బడిలో పాఠాలు చెప్పడానికి ఒప్పుకోక తప్పలేదు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

నేను బడికిపోతుంటే జనం కిటికీల వెనక నిలబడి తిట్టేవారు. శాపనార్థాలు పెట్టేవారు. నీచమైన మాటలన్నీ అనేవారు. బడికి వెళ్ళగానే అక్కడ తలుపులు కిటికీలు మూసే లోపల పిల్లలకు నీతిపద్యాలు, కూడికలు, తీసివేతలూ, భూగోళశాస్త్రం, మరాఠా చరిత్ర ఇవన్నీ చెప్పేదాన్ని. సేఠ్‌జీ మాల మాదిగల పేటలకు వెళ్ళి చదువు ఎంత అవసరమో ప్రచారం చేస్తూండేవాడు.

ఆ రోజుల్లో సేఠ్‌జీ, జస్టిస్ రనడే ఇలా అనేవారు : "మానవులందరూ పుట్టుకతో సమానులు. వాళ్ళు ఒకరికొకరు సమానులుగా చూసుకోవాలి. ఏ ఒక్కరి ప్రయోజనమూ మిగిలినవారందరికీ హానిచేసేదిగా ఉండకూడదు." కానీ ఇట్లా ఆలోచించే శక్తి కూడా నశించిపోతుంది. ఇప్పటికే నశించిపోయినదాన్ని పునరుద్ధరించటానికి ఒక తరం మొత్తం పనిచేసినా చాలదు. కానీ ఒకవైపు నాశనం యింకా జరుగుతూనే వుంది. చివరకు మన చేతుల్లో ఏదీ మిగలదా అనిపించే విధంగా నడుస్తోంది చరిత్ర.

కాని ఆ రోజుల్లో యిట్లా లేదు. ఆలోచనాశక్తి నాశనంకాలేదు, మీకు చెప్తాను వినండి. ఒకరోజు రాత్రి అందరం అన్నాలు తిన్నాం. అందరూ ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు. సేఠ్‌జీ లెక్కలు చూసుకుని నిద్రపోవడానికి సిద్ధమయ్యాడు. దుప్పట్లు కప్పుకున్నాం. అంతలో పెరటిగుమ్మం తలుపు కిర్రుమన్న చప్పుడు. ఇద్దరు మనుషులు గొడ్డళ్ళతో ఆ తలుపుగుండా చప్పుడు చేయకుండా వస్తున్నారు. ఆ మసక వెల్తురులో కూడా వాళ్ళ ముఖాలలో భీకరత్వం కనబడుతోంది. నేను పెద్దగా అరిచాను. సేఠ్‌జీ కూడా ఎవరు వాళ్ళు అని అడుగుతున్నంతలో వాళ్ళొచ్చి మా ముందు నిలబడ్డారు. గొడ్డళ్ళు పైకెత్తారు. నేను పరిగెత్తుకెళ్లి వాళ్ళకూ సేఠ్‌జీకి మధ్యలో నిలబడ్డాను. "అన్నలారా– ఆపండి, దయచేసి వెళ్ళిపొండి" భయంతో ప్రార్థించాను. వాళ్ళలో ఒకడు గర్జించాడు. "నువ్వవతలకు పో, మేం ఆగటానికి యిక్కడకు రాలేదు"– అయితే మీరిక్కడికి యెందుకొచ్చారు" అని అడిగాడు సేఠ్‌జీ నెమ్మదిగా. "కొందరు పెద్దలు నిన్ను చంపే కాంట్రాక్టు మాకిచ్చారు. నువ్వు ఈ బడులు నడపటం, ఈ యవ్వారమంతా మానేస్తేగాని సంఘం బాగుపడదని వాళ్ళు చెప్పారు"– అంటే నా చావు మీకు లాభం అన్నమాట. చంపండి మరి. బీదవాళ్ళకు సహాయం చెయ్యడమే నా జీవితాశయం. వాళ్ళ చేతుల్లో చావటంలో తప్పేముంది? చంపండి. రండి, చంపండి" సేఠ్‌జీ మెడవంచి సిద్ధమయ్యాడు. శాంతంగా చావుకు సిద్ధమయ్యాడు. అంతా నిశ్శబ్దంగా ఉంది. నేను ఊపిరితీసే చప్పుడొక్కటే వినిపిస్తోంది.

ఆ ఇద్దరు మనుషులు గొడ్డళ్ళు కిందపారేశారు. సేఠ్‌జీ కాళ్ళమీద పడ్డారు. "మేం మిమ్మల్ని చంపం. మీరు మాకు తండ్రిలాంటివారు. ఇప్పుడే వెళ్ళి మమ్మల్ని పంపినవాళ్ళని చంపివస్తాం" వాళ్ల కళ్ళు ఎర్రగా వున్నాయి. కోపమూ బాధా రెండూ ఆ కళ్ళలో కనపడుతున్నాయి. సేఠ్‌జీ వాళ్ళను ఆపాడు. వాళ్ళ ఆలోచన మారేదాకా వాళ్ళతో మాట్లాడాడు. ఆ ఇద్దరు హంతకుల పేర్లు దోండిరామ్, నామ్‌దేవ్ కుంబార్‌రోడే. వాళ్ళిద్దరూ రాత్రి బడిలో చేరారు. తర్వాత రోడే సేఠ్‌జీ బాడీగార్డుగా తయారయ్యాడు. కుంబార్ 'వేదాచార్' అనే పుస్తకం రాసి మా పనికెంతో సహకరించాడు. చంపటానికి వచ్చినవాళ్ళ హృదయం మారిందంటే ఆ రోజుల్లో మనుషులు ఆలోచించేవాళ్ళు. నాకట్లాగే అనిపిస్తోంది.

మేము ఒక బిడ్డను దత్తత చేసుకున్నాం. మా స్వంత కొడుకులాగానే అతన్ని పెంచాం. మనిషినీ మనిషినీ కట్టివేసేది రక్తసంబంధం మాత్రమే కాదు. మానవత్వం మరింత బలమైన బంధం. కానీ ఇవాళ కులం పెద్ద సమస్యగా మారింది. ఎందుకంత పెద్ద సమస్య అయింది? మీరు ఆలోచించండి. మా ఆలోచనలూ మా ఆదర్శాలూ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

వాటికి కాలం చెల్లిపోయిందా? ఇవాళ, రేపు ఎవరైనా దత్తత తీసుకోవాలంటే కులం, రంగు, జాతి అన్నీ చూస్తున్నారు. అసలు దత్తత తీసుకోవాలనే అనుకోరు. కానీ కొత్తగా ఈ లోకంలోకి వచ్చిన ప్రాణికి కులం ముద్రవేయటం దేనికి?

జ్యోతిరావ్ పూలే మొదటి బాలికల పాఠశాల ప్రారంభించాడంటారు. శిశుహత్యలకు వ్యతిరేకంగా మొదటి ఆశ్రమం స్థాపించాడంటారు. సావిత్రిబాయి మొదటి పంతులమ్మ అని కూడా అంటారు. ఇదంతా నిజమే కావచ్చు. కాని ఆ పని అక్కడితో ముగిసిపోకూడదు. ఆశ్రమాన్ని మా సొంత డబ్బుతో ప్రారంభించాం. తరవాత పందరిపురంలో అలాంటి ఆశ్రమాన్నే ఏర్పరచినపుడు సేఠ్‌జీ మా ఆశ్రమాన్ని ఇక పెంచలేదు. ఆయన అనేవాడు, "నిజమే, ఈ పని నేను మొదలుపెట్టాను. కానీ మనం మాత్రమే ఈ పని చెయ్యాలి అని అనుకోగూడదు. ఇంకొకళ్ళు ఇలాంటి పనే చేస్తుంటే మనం ఇంకో కొత్త పని ప్రారంభించడాకి సంకోచించగూడదు."

మా మనసుల్లో ఒకసారి ఆ ఆలోచనకు బీజం పడిందంటే ఇక అది కార్యరూపం దాల్చాల్సిందే. ఆలోచన ఆచరణగా వెంటనే మారాల్సిందే. మా ఆలోచనలు అన్నిచోట్లా విస్తరించేందుకు సంఘం పెట్టాలని అనుకున్నాం. 1873 సెప్టెంబరు 23న తారీకున సత్యశోధక సమాజాన్ని ఆవిష్కరించుకున్నాం. ఆ సమాజం ఒక మౌలిక సూత్రంమీద ఆధారపడింది. దేవుడు ఒక్కడే. మనందరం ఆయన పిల్లలం. ఆయనను ప్రార్థించటానికి ఈమధ్య దళారీలు యెందుకు? ఒక మనిషిని మంచివాడిగా, గొప్పవాడిగా చేసేది గుణమేగాని కులం కాదు. మనం సత్యంకోసం అన్వేషిస్తున్నాం. భగవంతుడు అన్నిటినీ సృష్టించాడు. అందువల్ల సేఠ్‌జీ ఆయనను సృష్టికర్త అనేవాడు. ఆయన మన తండ్రి; మనం ఆయన పిల్లలం. ఈ సత్యాన్ని అంగీకరించిన వారెవరైనా సత్యశోధక సమాజంలో సభ్యుడు కావొచ్చు. కులం ఏదనే ప్రసక్తి లేదు. సత్యశోధక సమాజం ఆధ్వర్యంలో మొదటి వివాహాన్ని 25.12.1873లో సమాజం పద్ధతిలో జరిపించాం. మేం గెలిచాం. ఇప్పుడు నాలో నేను అనుకుంటాను. "మా తరవాత వచ్చిన ఈ ప్రజలు మా విజయాలను ముందుకు తీసుకెళ్తున్నారా లేక వాటిని అక్కడే భూస్థాపితం చేసి జీవం లేకుండా చేస్తున్నారా?" అని.

సేఠ్‌జీకి పక్షవాతం వచ్చి కోలుకున్నారు కాని ఎప్పుడూ ఇతరమైన జబ్బులేవో చేస్తూనే ఉన్నాయి. 'మరీ అలసిపోవద్దు' అని నేనంటే "సావిత్రీ చేయాల్సిందెంతో వుంది. ఒక జీవితకాలం సరిపోదు. నేను ఊరికే ఎట్లా కూర్చోను? నావల్లకాదు' అని సమాధానం వచ్చేది. చివరికి ఆయన మంచం దిగే స్థితి కూడా పోయింది. బలహీనమైపోయాడు. ఎప్పుడూ మంచంమీదే పడుకుని ఉండటం భరించలేకపోయేవాడు. ఆయన్ని చూడటానికి జనప్రవాహం ఎడతెగకుండా వచ్చేది. ఒక రోజు పండిత రమాబాయి వచ్చింది. "ఇంకో జ్యోతిబా, యింకో సావిత్రి మళ్ళీ పుట్టొచ్చునేమో కాని వీళ్ళిద్దరూ కలిసి ఒకటిగా పనిచేసిన విధం అన్ని కాలాలకూ ఆదర్శంగా నిలుస్తుంది" అన్నదామె. సేఠ్‌జీ తన చుట్టూ జనాన్ని ఏడవొద్దని సైగచేసి మమ్మల్ని అఖండ్ పాడమని సైగ చేశాడు. అఖండ్ పాటను వింటూనే సేఠ్‌జీ యాత్ర ముగిసింది. హృదయవిదారక రోదనలు మిన్నుముట్టాయి. నిప్పులకుండను పట్టుకుని "సత్యమేవ జయతే – అఖండ సత్యం– సత్యమేవ జయతే– అఖండ సత్యం" అనుకుంటూ ఆయన అంతిమయాత్రను నేనే నడిపించాను.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

1897 పూనాలో ప్లేగువ్యాధి ప్రబలింది. పట్టణం ఎడారి అయిపోయింది. జనమంతా దగ్గర్లో ఉన్న అడవుల్లోకి పారిపోయారు. ఇట్లాంటి సమయాల్లో తక్కువ కులాలవాళ్లకు సహాయపడాలని ఎవరనుకుంటారు? నేను నా కొడుకు యశ్వంత్, సమాజం సభ్యులు వ్యాధిగ్రస్తులకు సాయంగా వెళ్ళాం. ఒక గుడిసెలో రెండేళ్ళ పసివాడు బాధతో ఉంగలు చుట్టుకుపోతూ కనిపించాడు. ఆ పిల్లవాడిని యెత్తుకుని డాక్టర్ దగ్గరకు పరుగెత్తాను. ప్లేగు అంటువ్యాధైనా ప్రాణంకోసం పెనుగులాడుతున్న ఆ పసిగుడ్డును ఎత్తుకోకుండా ఎలా ఉండగలను? నా గుండెలకు అదుముకున్నాను. ఆ పసిబిడ్డ చావాల్సిఉంటే మరొక మనిషి ప్రేమ ఇచ్చే వెచ్చదనంలో చనిపోనివ్వు. ఆ బిడ్డ చనిపోయాడు. నాకు కూడా ప్లేగువ్యాధి సోకింది. నా ప్రయాణం పరిసమాప్తమయింది.

నేను పనిలో ఉండగా మృత్యువు నన్ను వరించటం నా అదృష్టం.

***

ఎందుకు నేను మీకీ సంగతులన్నీ చెబుతున్నాను? ఆమె గొంతుతో ఎందుకు మాట్లాడుతున్నాను?

చనిపోయిన మనుషుల గతం చరిత్రకు చెందుతుంది. కాని వాళ్ళు చేసిన పని మనుషులకు విశ్వాసాన్నివ్వాలి. ఆలోచనే మానవులను జీవింపజేస్తుంది. మళ్ళీ మళ్ళీ నేను నొక్కి చెప్పదల్చుకున్నదదే. కాని మళ్ళీ నేను ఇదంతా తిరిగి చెప్పాల్సిందేనా?

HCB329

ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు పది వాక్యాలకు మించని సమాధానాలు రాయండి.

1. సావిత్రీబాయి కాలంలో స్త్రీల పరిస్థితులు ఎలా ఉండేవి?
2. సేఠ్‌జీ అంటే ఎవరు? ఆయన వ్యక్తిత్వాన్ని గురించి వివరించండి.
3. జ్యోతీరావ్ పూలేని చంపడానికి వచ్చిన వాళ్ళు పరివర్తన చెందిన సంఘటనను తెలపండి.
4. సావిత్రీబాయి పూలే పాత్రను ఏకపాత్రాభినయం చేయండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

7. పద్యరత్నాలు

-శతక కవులు

చదవండి -ఆలోచించండి చెప్పండి

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము తెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!

\- బద్దెన

ప్రశ్నలు

1. పద్యం భావం చెప్పండి.
2. ఇలాంటి పద్యాలను ఏమంటారు?
3. మీకు తెలిసిన ఇతర శతక పద్యాలు చెప్పండి.
4. ఇలాంటి పద్యాలను కవులు ఎందుకు రాసి ఉంటారు?
5. వీటివల్ల సమాజానికి ఏం మేలు జరుగుతుంది?

ANDHRA PRADESH

ఉద్దేశం

నైతిక విలువను పెంపొందింపజేసే వివిధ శతకాలలోని నీతులను తెలియజెప్పడం ఈ పాఠ్యభాగ ఉద్దేశం. ఈ పాఠంలోని పద్యాలు వివిధ కవుల శతకాల లోవి.

(*ఈ పాఠంలోని పద్యాలన్నీ కంఠస్థం చేయాలి.)

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

*ఉ. కోరికతో ధనాఢ్యుఁడని కుత్సితు నల్పుని దుష్టచిత్తునిన్
జేరినవార లీప్సితముఁ జెంది సుఖింపరు హానిఁ గాంతు రా
చారు ఫణాగ్రభాగ విలసన్మణిరాజము గల్గి వెల్గినన్
గ్రూర భుజంగమున్ గవయఁ గూడునె శ్రీకర రాజశేఖరా! (1)

www.apteachers.in

*మ. కుల శైలంబులు పాదు పెల్లగిలి దిక్కూలంబునం గూలినం
జలధు ల్మేరల నాక్రమించి సముదంచద్భంగి నుప్పొంగినన్
జలజాతప్రియ శీతభానులు యథా సంచారముల్దప్పినం
దలకం డుబ్బడు చొప్పుదప్పడు భవద్భక్తుండు సర్వేశ్వరా! (2)

*శా. సత్యం బెప్పుడు దప్పడేనియు దురాచారుండు గాడేని యౌ
చిత్యం బేమరడేని దుర్జనుల గోష్ఠిం బొందడే భక్తి సాం
గత్యం బాదటఁ బాయడేని, మదనగ్రస్తుండు గాడేని నీ
భృత్యుండాతడు మూడు లోకములలోఁబెంపొందు సర్వేశ్వరా! (3)

*శా. గాజుంబూస యనర్ఘ రత్న మగునా? కాకంబు రాయంచయౌ
నా? జోరీగ మధువ్రతేంద్ర మగునా నట్టెన్ము పంచాస్యమౌ
నా? జిల్లేడు సురావనీజమగునా? నానాదిగంతంబులన్
రాజౌనా ఘనలోభి దుర్జనుడు? భర్గా! పార్వతీ వల్లభా! (4)

SCERT ANDHRAPRADESH

సీ. సాధు సజ్జనులతో జగడ మాడినఁ గీడు
కవులతో వైరంబు గాంచఁగీడు,
పరమదీనులఁ జిక్కఁబట్టి కొట్టినఁ గీడు,
బిచ్చగాండ్రను దుఃఖ పెట్టఁగీడు
నిరు పేదలను జూచి నిందఁ జేసినఁగీడు
పుణ్యవంతులఁ దిట్టఁబొసగుఁగీడు
సద్భక్తులను దిరస్కారమాడినఁగీడు,
గురుని ద్రవ్యము దోఁచుకొనినఁ గీడు

తే॥గీ॥ దుష్ట కార్యములొనరించు దుర్జనులకు
ఘనతరంబైన నరకంబు గట్టిముల్లె
భూషణ వికాస! శ్రీధర్మపుర నివాస!
దుష్ట సంహార! నరసింహ! దురితదూర! (5)

www.apteachers.in

*శా॥ స్నానంబుల్ నదులందుఁ జేయుట గజస్నానంబు చందంబగున్
మౌనంబొప్ప జపించు వేద మటవీ మధ్యంబులో నేడ్వగున్
నానాహోమములెల్ల బూడిదలలోన వ్రేల్చు నెయ్యై చను
న్నీ నామోక్తియు నీ పదాబ్జరతియున్ లేకున్న నారాయణా!(6)

*ఉ. రంగదరాతి భంగ, ఖగ రాజతురంగ, విపత్పరంపరో
త్తుంగ, తమః పతంగ, పరితోషితరంగ, దయాంతరంగ, స
త్సంగ, ధరాత్మజాహృదయసారసభృంగ, నిశాచరాబ్జమా
తంగ, శుభాంగ, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ ! (7)

*మ. పవి పుష్పంబగు, నగ్నిమంచగు, నకూపారంబు భూమీస్థలం
బవు, శత్రుం డతిమిత్రుఁడౌ, విషము దివ్యాహారమౌ నెన్నఁగా
నవనీమండలి లోపలన్ శివశివే త్యాభాషణోల్లాసికిన్
శివ! నీ నామము సర్వవశ్యకరమౌ! శ్రీకాళహస్తీశ్వరా! (8)

SCERT ANDHRA PRADESH

క. ఆచార్యున కెదిరింపకు
ప్రోచినదొర నింద సేయఁ బోకుము కార్యా
లోచనము లొంటిఁ జేయకు
మాచారము విడువఁ బోకుమయ్య కుమారా ! (9)

HCCNR3

క. ఉడుముండదె నూఱేండ్లునుఁ
బడియుండదె పేర్మిఁ బాము పదినూఱేండ్లున్
మడువునఁ గొక్కెర యుండదె
కడునిలఁ బురుషార్థపరుడు గావలె సుమతీ! (10)

కవి పరిచయాలు

www.apteachers.in

ఈ పాఠంలోని ప్రతి పద్యమూ ఒక విలువైన రత్నమే. ఈ పద్యాలన్నీ వేర్వేరు కవులు రాసిన శతకాల్లోనివి. ఆయా కవుల వివరాలు చదవండి.

1. శ్రీకర రాజశేఖరా! అనే మకుటంతో ఉన్న పద్యం 'రాజశేఖరశతకం' లోది. దీని కర్త 'సత్యవోలు సుందరకవి'. 20 వ శతాబ్దికి చెందినవారు. భక్తిభావం ఉట్టిపడేటట్లు సులభశైలిలో శతకాన్ని రచించారు.

2, 3. సర్వేశ్వరా! అనే మకుటంతో ఉన్న పద్యాలు 'సర్వేశ్వర శతకం'లోవి. వీటిని 'యథావాక్కుల అన్నమయ్య' రచించారు. ఇతడు 12 వ శతాబ్దానికి చెందిన శివకవి. భక్తిభావబంధురమైన కవిత్వం చెప్పగల దిట్ట.

4. 'భర్గా! పార్వతీ వల్లభా!' అనేమకుటంతో ఉన్న పద్యం 'కూచిమంచి తిమ్మకవి' రచించిన 'శ్రీభర్గశతకం' లోది. ఈయన 17 వ శతాబ్దానికి చెందిన వారు. 'నీలాసుందరీ పరిణయం' అనే ప్రబంధాన్ని కూడా రచించారు.

5. 'భూషణ వికాస శ్రీధర్మ పురనివాస! దుష్టసంహార! నరసింహ! దురితదూర!' అనే మకుటంతో ఉన్న పద్యం 'కాకుత్సం శేషప్ప కవి' రాసిన 'నరసింహ శతకం' లోది. వీరు 18వ శతాబ్దానికి చెందినవారు. గోదావరీ తీరంలోని కరీంనగర్ జిల్లాలోని ధర్మపురి గ్రామంలో వెలసిన నరసింహస్వామిని ప్రస్తుతిస్తూ రాసిన శతకం ఇది.

6. నారాయణా! అన్న మకుటంతో ఉన్న పద్యం నారాయణ శతకం లోది. రాసింది బమ్మెర పోతన. 15 వ శతాబ్దానికి చెందిన భక్తకవి. మనస్సుకు ఆహ్లాదకరమైన అందమైన పద్యాలు చెప్పిన సహజపండితులు.

7. దాశరథీ! కరుణాపయోనిధీ! అనే మకుటంతో ఉన్న పద్యం దాశరథి శతకం లోది. దీన్ని రచించిన కవి కంచర్ల గోపన్న. 17వ శతాబ్దంలోవారు. ఈయనకే రామదాసు అనే పేరుంది.

8. శ్రీకాళహస్తీశ్వరా! అనే మకుటంతో ఉన్న పద్యం 'ధూర్జటి' కవి రచించిన శ్రీకాళహస్తీశ్వరశతకం లోది. వీరు 16వ శతాబ్దంలోవారు.

9. కుమారా! అనే మకుటంతో ఉన్న పద్యం 'కుమార శతకం' లోది. కవి 'పక్కి అప్పలనర్సయ్య'. వీరు 16వ శతాబ్దంలోవారు.

10. 'సుమతీ!' అన్న మకుటంతో ఉన్న పద్యం 'సుమతి శతకం' లోది కవి బద్దెన. వీరు 13వ శతాబ్దానికి చెందినవారు.

ప్రక్రియ–శతకం

నూరుపద్యాలు గల రచనను 'శతకం' అంటారు. సాధారణంగా శతకాలలో నూరునుండి నూట ఎనిమిది పద్యాలుంటాయి. శతక పద్యాలకు మకుటం ప్రధానం. మకుటం అంటే కిరీటం. ఇది శతక పద్యాల్లో ప్రతిపద్యం చివర ఉంటుంది. ఇది పదంగా గాని, అర్ధపాదంగా గాని, పాదంగాగాని,పాదద్వయంగా గాని ఉండవచ్చు. శతకంలోని పద్యాలు ముక్తకాలు, అంటే ఏ పద్యానికదే స్వతంత్ర భావంతో ఉంటుంది.

పద్యాల భావాలు.

www.apteachers.in

1. శుభాన్ని కలిగించే రాజశేఖరా! మోసకారియైన ధనవంతుణ్ణి కోరి చేరితే, కోరికలు తీరకపోగా కీడు కూడా కలుగుతుంది. పడగమీద విలువైన మణి ప్రకాశిస్తూ ఉన్నప్పటికీ, భయంకరమైన పాముతో కలిసిఉండరు కదా!

2. సర్వేశ్వరా! కుల పర్వతాలన్నీ చెల్లా చెదురైనా, సముద్రాలు హద్దులను దాటి ఉప్పొంగినా, సూర్యచంద్రులు గతి తప్పినా నీ భక్తుడు చలించడు, అణుమాత్రం గర్వపడడు, నీతిమార్గాన్ని తప్పడు.

3. సర్వేశ్వరా! ఈ మూడులోకాల్లో సత్యాన్ని తప్పనివాడు, చెడునడత లేనివాడు, తగినట్లు మెలిగేవాడు, చెడ్డవాళ్ళతో స్నేహం చేయనివాడు, భక్తుల సాంగత్యాన్ని వదిలిపెట్టనివాడు, సంసారమోహంలో చిక్కుకోనివాడే నీ సేవకుడు.

4. భర్గా! పార్వతీపతీ! ఎక్కడైనా, ఎప్పటికీ గాజుపూస విలువైన రత్నం కాజాలదు; కాకి రాజహంస కాజాలదు. జోరీగ తేనెటీగ కాజాలదు. దున్నపోతు సింహం కాజాలదు. జిల్లేడుచెట్టు కల్పవృక్షం కాజాలదు. అట్లాగే పిసినారి అయిన దుర్మార్గుడు రాజు కాలేడు.

5. అలంకారాలచేత శోభిల్లేవాడా! ధర్మపురి అనే గ్రామంలో వెలసినవాడా! దుష్టులను సంహరించేవాడా! పాపాలను పోగొట్టేవాడా! నరసింహా! మంచివారితో గొడవ పెట్టుకొంటే హాని జరుగుతుంది. కవులతో శత్రుత్వం పెట్టుకొన్నా, దీనులైన వారిని పట్టుకొని కొట్టినా, భిక్షగాళ్ళను దుఃఖపెట్టినా, పేదవారిని నిందించినా, పుణ్యాత్ములను తిట్టినా, భక్తులను తిరస్కరించినా గురువుల సంపదను దోచుకున్నా హాని జరుగుతుంది. ఇలా చెడు పనులు చేసే వారికి నరకం తప్పదు.

6. నారాయణా! నీ నామం స్మరించనివాడు, నీ మీద భక్తిలేనివాడు ఎన్ని నదుల్లో స్నానం చేసినా అది ఏనుగు స్నానం వంటిదే అవుతుంది. అతడు మౌనంగా మంత్రాలను జపించినా అది అరణ్యరోదనే అవుతుంది. ఎన్ని హోమాలు చేసినా అది బూడిదలో పోసిన నెయ్యే అవుతుంది.

7. భద్రగిరిపై కొలువైన ఓ స్వామీ! దశరథుని పుత్రుడా! సముద్రమంతటి దయగలవాడా!నీవు యుద్ధరంగంలో శత్రువులను నాశనం చేసినవాడవు. గరుత్మంతుడినే వాహనంగా గలవాడవు. కష్టాలనే కారుచీకట్లను తొలగించే సూర్యుడవు. సంతోషమనే అలలతో నిండిన దయగల హృదయం గలవాడవు. సీతాదేవి హృదయమనే పద్మానికి తుమ్మెద వంటివాడవు. రాక్షసులనే కలువలను నాశనం చేసే ఏనుగువంటివాడవు. మంగళప్రదమైన దేహం కలిగినవాడవు.

8. శ్రీకాళహస్తి క్షేత్రంలో వెలసిన ఓ పరమేశ్వరా! నీ నామస్మరణం వల్ల అన్నీ స్వాధీనమవుతాయి. ఈ భూలోకంలో 'శివ! శివ!' అని ఉత్సాహంతో పలికే వానికి వజ్రాయుధం - పుష్పంలా, నిప్పు - మంచులా, సముద్రం- నేలలా, పగవాడు - స్నేహితునిలా, విషం - అమృతంలా సులభసాధ్యాలుగా మారతాయి.

SCERT ANDHRA PRADESH

9. ఓ కుమారా! చదువు చెప్పే గు[illegible]షించే యజమానిని నిందించకు; ఒంటరిగా అనేక విధాలైన ఆలోచనలు చేయకు; మంచి నడవడికను వదిలిపెట్టకు. ఇలా చేయడం వల్ల నీకు ఎంతో మేలు కలుగుతుంది. అందరూ నిన్ను అనుసరిస్తారు.

www.apteachers.in

10. సుమతీ! వంద సంవత్సరాలు జీవించే ఉడుము, వెయ్యి సంవత్సరాలు జీవించే పాము, చెఱువులో చాలాకాలం బతికే కొంగ - ఎన్ని సంవత్సరాలు బతికినా ప్రయోజనముండదు. మంచి చేయాలనే ఆలోచన కలిగి ధర్మార్థకామమోక్షాలను సాధించేవాడే ఉత్తముడు.

ఇవి చేయండి

SCERT ANDHRA PRADESH

I. అవగాహన - ప్రతిస్పందన

అ) కింది అంశాల గురించి మాట్లాడండి.

1. పాఠంలోని పద్యాలను రాగంతో భావయుక్తంగా పాడండి. భావాలు చెప్పండి.
2. పాఠంలోని పద్యాలు ఆధారంగా కింది అంశాలను చర్చించండి.

   i. నడవడిక ii. గుణగణాలు iii. మార్గదర్శకం iv. నైతికవిలువలు

3. పాఠంలో మీకు నచ్చిన పద్యాలేవి? ఎందుకో చెప్పండి.

ఆ) 3,4,8 పద్యాలకు ప్రతిపదార్థం రాయండి.

ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. దుర్గుణాలు గల ధనవంతునితో చేరితే ఏమవుతుంది?
2. 'కులశైలంబులు' అనే పద్యంలో అన్నమయ్య ఏం చెప్పాడో రాయండి?
3. ఎలాంటి జీవనం నిష్ప్రయోజనమని బద్దెన అంటున్నాడు?
4. ధూర్జటి అభిప్రాయం ప్రకారం అన్నీ సులభసాధ్యమయేలా చేసేది ఏది?
5. భగవంతుని సేవకుని లక్షణాలను తెలపండి.

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

www.apteachers.in

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. 'లోభియైనవాడు రాజు గా తగడు' ఇది సమర్థనీయమేనా? ఎందుకు?
2. నరసింహ శతకపద్యంలో గల విషయాలు నేటి సమాజానికి ఎంతవరకు అవసరమో వివరించండి.
3 'ధనంపై కోరికతో అల్పుని దగ్గరికి చేరితే హాని కలుగుతుంది' దీనికి సంబంధించి మీకు తెలిసిన సంఘటనను వివరించండి.
4. 'పవి పుష్పంబగు' పద్యభావాన్ని సొంతమాటల్లో రాయండి.
5. అరణ్యరోదనం అంటే ఏమిటి? దీన్ని ఏఏ సందర్భాల్లో వాడతారు?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. నిజమైన భక్తునికి ఉండదగిన లక్షణాలను గురించి రాయండి.
2. మంచి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు, ఉండకూడని లక్షణాలను సొంత మాటల్లో రాయండి.

ఇ) సృజనాత్మకంగా రాయండి.

ధనమున్న వాళ్ళు తమ ధనాన్ని దానం చేయడం ద్వారా సమాజానికి ఉపయోగపడాలని ఈ పాఠంలో చదువుకున్నాం కదా! ఈ భావం వచ్చేటట్లు అనాథశరణాలయాలకు, వృద్ధాశ్రమాలకు, బీదలకు విరాళాలు ప్రకటించమని ధనవంతులకు, వదాన్యులకు ఒక 'కరపత్రం' ద్వారా విజ్ఞప్తి చేయండి.

(లేదా)

మీ పాఠం ఆధారంగా కవుల భావాలను నీతివాక్యాల రూపంలో రాయండి.

(లేదా)

పాఠంలో మీకు నచ్చిన ఏదైనా పద్యానికి తగిన గేయాన్ని గాని, కవితను గానీ రాయండి.

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

"మంచి గుణాలుగల వ్యక్తికి రూపం, ధనం లేకపోయినప్పటికీ వాణ్ణి బుద్ధిమంతులు చక్కగా గౌరవిస్తారు." అని చదువుకున్నాంకదా! అటువంటి వ్యక్తులెవరైనా మీకు తెలిసిన వారున్నారా? వారి గురించి తెలపండి.

(లేదా)

ఈ పాఠంలో చెప్పిన గుణాల్లో ఏయే మంచి గుణాలను మీరు అలవరచుకోవాలనుకుంటున్నారో పట్టిక తయారు చేయండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

అ) కింది పదాలకు అర్థాలను పాఠ్యపుస్తకం చివర ఉన్న 'పదవిజ్ఞానం'లో వెతికి వాటిని ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

ఉదా॥ మడువు = కొలను, మడుగు

కొంగ మడువులోని చేపలను తినాలని చూసింది.

1. అవని
2. కొక్కెర
3. భృంగం
4. అనర్థం
5. పవి
6. తురంగం
7. పంచాస్యం
8. దురాచారుడు
9. దివ్యాహారం

ఆ) కింది పదాలకు పదపట్టికలో పర్యాయపదాలు వెతికి వాటితో వాక్యాలు రాయండి.

ఉదా॥ ఈప్సితం – కోరిక – వాంఛ

కళ్ళారా హిమాలయాలను చూడాలని రవికి చిరకాల వాంఛ. ఎన్నోసార్లు తన కోరికను తల్లిదండ్రుల ముందు బయటపెట్టాడు. మొత్తానికి తన ఈప్సితం తీరేటట్లు తల్లిదండ్రులు అనుమతి ఇచ్చారు.

1. అవని
2. విపత్తు
3. ఏనుగు
4. భుజంగం
5. తురంగం
6. అవని
7. సత్యం.

ఇ) కింది పదాలకు వ్యుత్పత్త్యర్థాలు రాయండి.

1. దాశరథి
2. గురువు
3. జలజాతం
4. పంచాస్యం
5. మధువ్రతం
6. అబ్జం
7. ధూర్జటి
8. ధర

ఈ) పాఠ్యాంశం ఆధారంగా కింది నానార్థాలకు సంబంధించిన మూలపదాలను వెతికి రాయండి.

1. నీరు, గరళం, తామరతూడు = ...
2. చీకటి, తమోగుణం, దుఃఖం = ...
3. ఏనుగు, మూడడుగుల కొలత, ఎనిమిది అనే అంకె = ...
4. అవయవం, ఒకదేశం, భాగం = ...

ఉ) కింది జాతీయాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1. గజస్నానం :
2. అరణ్యరోదనం :
3. బూడిదలో పోసిన నెయ్యి :

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

అ) కింది పదాలను విడదీసి సంధిపేరు రాయండి.

ఉదా :- ఫణాగ్రము = ఫణ + అగ్రము - సవర్ణదీర్ఘసంధి

పదం		విసంధిరూపం	సంధిపేరు
1.	పరమాన్నం		
2.	పంచాస్యం		
3.	పదాబ్జం		
4.	ధనాఢ్యుడు		
5.	మధువ్రతేంద్రం		
6.	సర్వేశ్వరా		

ఆ) కింది పదాలను కలిపి ఏ సంధులో గుర్తించండి.

ఉదా :- పలాయనంబు + అగుట =పలాయనంబగుట - ఉత్వసంధి

1.	అభోజ్యములు + ఔట =	
2.	కోపంబు + ఎక్కువ =	
3.	భృత్యుండు + ఆతడు =	
4.	ప్రాప్తము + అగు =	
5.	రాజు + ఔనా =	

ఇ) పాఠం చదివి కింది సంధులకు సంబంధించిన ఉదాహరణలను వెతికి రాయండి. ఆ సంధి పదాలను విడదీసి, సూత్రాలను నోటు బుక్కులో రాయండి.

1. యణాదేశ సంధి : ______________________
2. గుణసంధి : ______________________
3. సవర్ణదీర్ఘసంధి : ______________________
4. ఉత్వసంధి : ______________________

ఈ) నూతన పరిచయం – 'జశ్త్వ' సంధి (సంస్కృత సంధి)

www.apteachers.in

ఉదా :- సత్ + భక్తులు = సద్ + భక్తులు → సద్భక్తులు

పై సంధి పదాలను పరిశీలించండి. మొదట విడదీసిన పదాలలోని 'త'కారస్థానములో 'ద'కారం ఆదేశంగా వచ్చి 'సద్భక్తులు' అనే రూపం వచ్చింది.

ఈవిధంగా మొదటి పదం చివర క,చ,ట,త,ప (పరుషాలు) లలో ఏదైనా ఒక అక్షరం ఉండి, రెండవ పదం మొదట కఖ, చఛ, టఠ, తథ, పఫ లు, శ, ష, స లు తప్ప మిగిలిన హల్లులు, అచ్చులలో ఏ అక్షరం ఉన్నా గ,జ,డ,ద,బలు (సరళాలు) వరసగా ఆదేశమౌతాయి.

కింది పదాలను విడదీయండి.

దిగంతము = __________ + __________

సముదంచత్ = __________ + __________

మృద్ఘటము = __________ + __________

వాగీశుడు = __________ + __________

వాగ్యుద్ధం = __________ + __________

వాగ్వాదం = __________ + __________

తద్విధం = __________ + __________

SCERT ANDHRA PRADESH

సూత్రం : "పరుషాలకు వర్గ ప్రథమ ద్వితీయాక్షరాలు శ,ష,స లు తప్ప మిగిలిన హల్లులు కానీ అచ్చులుకానీ పరమైతే వరసగా సరళాలు ఆదేశమవుతాయి.

(ఊ) సమాసాలు – ఖాళీలను పూరించండి.

సమాసం	విగ్రహవాక్యం	సమాసం పేరు
1. సాధుసజ్జనులు		
2.	ధనముచేత ఆఢ్యుడు	
3.		ద్విగుసమాసం
4. దుష్టచిత్తుడు		
5.	క్రూరమైన భుజంగం	
6. కార్యాలోచనము		
7.		షష్ఠీతత్పురుషసమాసం
8.	అనర్ఘమైన రత్నాలు	

ఋ) కర్మధారయ సమాసాలు

www.apteachers.in

(i) ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం

'కలువ కనులు' అనే సమాసంలో కలువ, కనులు అనే రెండు పదాలున్నాయి. దీనికి కలువలవంటి కన్నులు అని అర్థం. అంటే కన్నులను కలువలతో పోల్చడం జరిగింది. సమాసంలోని మొదటి (పూర్వ) పదం ఇక్కడ ఉపమానం కాబట్టి, దీన్ని ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం అంటారు.

(ii) ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం

'పదాబ్జము' అనే సమాసంలో పద (పాదం) మరియు అబ్జము (పద్మం)అనేరెండు పదాలున్నాయి. వీటి అర్థం పద్మము వంటి పాదము అని. ఇక్కడ పాదాన్ని పద్మం (తామరపూవు) తో పోల్చడం జరిగింది. కాబట్టి పాదం ఉపమేయం, పద్మం ఉపమానం. ఉపమానమైన అబ్జము అనే పదం ఉత్తర పదంగా (రెండో పదం) ఉండడం వల్ల దీన్ని **ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం** అంటారు.

ఉదా- సమాస పదం	విగ్రహవాక్యం	సమాసం పేరు
తేనెమాట	తేనెవంటి మాట (తేనె - ఉపమానం;మాట- ఉపమేయం)	ఉపమానపూర్వపద కర్మధారయ సమాసం
తనూలత	లతవంటి తనువు (తనువు-ఉపమేయం;లత-ఉపమానం)	ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం
చిగురుకేలు	చిగురువంటి కేలు (చిగురు-ఉపమానం; కేలు-ఉపమేయం)	ఉపమానపూర్వపద కర్మధారయ సమాసం
కరకమలములు	కమలములవంటి కరములు (కరములు-ఉపమేయం; కమలములు-ఉపమానం)	ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం

కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి, సమాసం పేరు రాయండి.

సుధామధురం, జుంటిమోవి, ముఖారవిందం, కాంతామణి

ౠ) రూపక సమాసం

"విద్యాధనం" దీనిలో విద్య, ధనం అనే రెండు పదాలున్నాయి. పూర్వపదమైన విద్య, ధనంతో పోల్చబడింది. కాని "విద్య అనే ధనం" అని దీని అర్థం కనుక, ఈ విధంగా ఉపమానధర్మాన్ని ఉపమేయంమీద ఆరోపించడాన్ని రూపక సమాసం అంటారు. విగ్రహవాక్యంలో 'అనే' అనేమాట చేరుతుంది.

HCJY3H

ఉదా:- హృదయసారసం - హృదయమనే సారసం

సంసారసాగరం - సంసారమనే సాగరం

కింది పదాలకు విగ్రహవాక్యాలు రాయండి.

www.apteachers.in

జ్ఞానజ్యోతి, అజ్ఞానతిమిరం, వచనామృతం

ఎ) ఛందస్సు - నూతన పరిచయం 'మత్తేభం'

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
పవిపు	ష్పంబగు	నగ్ని మం	చగు న	కూపారం	బు భూమీ	స్థలం

పై గణవిభజనను పరిశీలించండి. ఇలా స, భ,ర,న, మ, య, వ, అనే గణాలు వరసగా ప్రతి పాదంలో వస్తే అది 'మత్తేభ' పద్యం అవుతుంది. అన్ని వృత్తపద్యాల్లాగే దీనికి ప్రాసనియమం ఉంటుంది. యతి 14వ అక్షరానికి చెల్లుతుంది. (ప-పా)

మీరు కూడా పాఠంలోని పై పద్యంలో మిగిలిన మూడు పాదాలకూ గణవిభజన చేసి పై మత్తేభ లక్షణాలు సరిపోయాయో లేదో చూడండి.

ఏ) అలంకారాలు

గతంలో మీరు నేర్చుకున్న రూపక, ఉపమాలంకారాలు 6,7 పద్యాల్లో ఉన్నాయి. ఏ పద్యంలో ఏ అలంకారముందో గుర్తించి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

వాక్యాలకు బింబ ప్రతిబింబత్వం (ఒక భావం అర్థం గావటానికి మరో భావం అద్దంలో చూపించినట్లు) ఉంటే దాన్ని **దృష్టాంతాలంకారం** అంటారు.

ఉదా- ఓ రాజా నీవే కీర్తిమంతుడవు - చంద్రుడే కాంతిమంతుడు.

దృష్టాంత అలంకారానికి రెండు ఉదాహరణలు రాయండి.

CERT ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

ఒకటో తరగతినుండి తొమ్మిదో తరగతి వరకు అన్ని తెలుగు పాఠ్యపుస్తకాల్లోని నీతి పద్యాలను సేకరించి, ఒక పుస్తకంలా తయారు చేయండి. మీ తరగతిలో ప్రదర్శించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HCLJSQ

విద్య మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. మనిషి వికాసానికి, నడవడికి తోడ్పతుంది. తేజోమయులను చేస్తుంది.

-స్వామి వివేకానంద

www.apteachers.in

8. ప్రబోధం

– కనుపర్తి వరలక్ష్మమ్మ

చదవండి - ఆలోచించండి - చెప్పండి

గాంధీజీ ఒక సభలో ఇలా సందేశమిచ్చారు.
"స్వరాజ్య సాధన స్త్రీల చేతుల్లోనే ఉంది. మీమీ పనుల్లో మీరు నిష్ణాతులు కండి. స్త్రీలు పిరికివారు, బలహీనులు అనే సామాన్యుల వాదాలు మిథ్య అని రుజువు చేయండి. స్త్రీలకు సామాజిక స్పృహ ఉండాలి. వారికున్న నైతికబలం సామాన్యమైంది కాదు. ఈ 'అంతశ్శక్తి' పై ఆధారపడ్డప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ కూడా ఆమెను ఓడించలేదు".

ప్రశ్నలు

1. 'స్వరాజ్యసాధన' ఎందుకు అవసరం?
2. సామాన్యుల మిథ్యావాదం ఏమిటి?
3. స్త్రీలల్లో ఉన్న 'అంతశ్శక్తి" ఏది?
4. స్త్రీల గురించి గాంధీజీకి ఉన్న అభిప్రాయాలు ఏమిటి?

ANDHRA PRADESH

ఉద్దేశం

'శారద లేఖల' ను పరిచయం చేయడం,
స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ప్రబోధించడం ఈ పాఠం ఉద్దేశం

ఈ పాఠ్యభాగం కనుపర్తివరలక్ష్మమ్మ రాసిన
'శారదలేఖలు' అనే గ్రంథంలోనిది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

సౌభాగ్యవతియగు కల్పలతకు,

భావపురి,
జూలై, 1928.

నెచ్చెలీ, ఒక శుభసమాచారము.

ఏ వనితామణి గంభీరోపన్యాస మాలింపవలెనని భారతీయులెల్లర నిశ ముత్కంఠపడుచుందురో అట్టి సుప్రసిద్ధ కవయిత్రియు, విదుషీమణియు, నారీరత్నమునగు శ్రీమతి సరోజనీదేవిగారి మహత్తరోపన్యాసమును ఈ నెల ౨౮.౪.౨౮ (28.04.28) మదనపల్లియందు వింటిని. నీవు వినలేదని యనుకొంటిని. లేఖామూలముగా దెలుపవచ్చును గదా యని మరల తృప్తిగంటిని.

ఈ పురమునందలి హిందూసమాజము వారి యాజమాన్యమున పై సభ జరుపబడినది. నెమలి పట్టాభిరామారావుపంతులుగారి కొమార్తెయగు శ్రీమతి పద్మావతీదేవి(బి.ఎ)గారు నాటి సభకగ్రాసనాధిపురాలు. సమావేశమైన స్త్రీలు కొద్దిమందియైనను వచ్చిన స్త్రీలెల్లరు దాదాపుగా నాంగ్లభాషా పరిచయములేని తెలుగు స్త్రీలేయైనను, శ్రీమతి సరోజనీదేవిగారు మిక్కిలి శాంతముతో స్త్రీలకు సంబంధించిన పెక్కు విషయములను గుఱించి యుపన్యసించిరి. దేవి చెప్పిన ప్రతి వాక్యమునొక మహనీయుడు తెలుగుచేసిచెప్పెను. శ్రీమతి సరోజనీదేవిగారి యుపన్యాస సారాంశ మీ విధముగా నుండెను.

సోదరీమణులారా!

ఢిల్లీ మహిళా సభవారు స్త్రీలకు సంబంధించిన పెక్కు విషయములను గూర్చి చర్చించిఉన్నారు. బాలబాలికలకు విధిగా విద్యనేర్పవలెననినారు. స్త్రీలకు నియోజక నియోజిత స్వాతంత్ర్యము కావలెనననినారు. అతిబాల్యవివాహము లనర్థకమనినారు. ఇంకను పెక్కు తీర్మానములుగావించియున్నారు. పై విషయములను గూర్చి మన దేశమునందు తీవ్రమైన యాందోళన జరుగుచునేయున్నది. కొన్నిట మనకనుకూలములు గూడా జరుగుచునే యున్నవి. ఇతర విషయములలో మన దేశపు స్థితియెట్లున్నను నియోజిత నియోజక స్వాతంత్ర్యము మాత్రము మన స్త్రీలకు శీఘ్రముగానే లభించినది. పాశ్చాత్య స్త్రీలు విశేష పరిశ్రమచేగాని బడయజాలకపోయిన ఎన్నిక హక్కులు మన దేశపు స్త్రీలకు సులభముగా లభించినవి. తత్ఫలితముగా యీ మదరాసు రాష్ట్ర శాసనసభకు ఒక స్త్రీ డిప్యూటీ ప్రెసిడెంటుగా నెన్నుకొనబడియున్నది. తిరువాన్కూరులో నొక స్త్రీ మంత్రిణిగా నియమింపబడి సమర్థతతో నిర్వహింపుచున్నది. ఇంకను పెక్కు స్థానికసభలలోను, విద్యాసంఘములలోను స్త్రీలు సభ్యురాండ్రుగా నియమింపబడుచున్నారు. కాని యీ స్వాతంత్ర్యపు హక్కులు సమర్థతతో నిర్వహింపగోరుచు స్త్రీలు మంచి విద్యావంతులుగా నుండవలెను. మన దేశపు స్త్రీల విద్యాభివృద్ధికి బాల్యవివాహములు ప్రతిబంధకముగా నున్నవి. వానిని రూపుమాపవలెను. మీరు లక్ష్మీపూజ చేయుదురు. సరస్వతీపూజ చేయుదురుగాని మీ బిడ్డలకు లక్ష్మీప్రసన్నత లేదు, సరస్వతీప్రసన్నత యసలే లేదు. లక్ష్మియన వేరే లేదు. సరస్వతియన వేరే లేదు. స్త్రీ శక్తిస్వరూపము. కాన స్వశక్తిచేత స్త్రీ లక్ష్మియు, సరస్వతియు కావచ్చును. కాని యట్టి శక్తి యిప్పుడు మీలో స్తంభించిపోయినది. ఎట్టి సాహసకార్యములనైన చేయవలసిన మీరిప్పుడు బిడియమునకును, బిఱికిదనమునకును గుఱియై యశక్తలైపోయినారు. సీత, సావిత్రి మున్నగు విదుషీమణులిట్టి బిడియమును పిఱికిదనమును కలిగియున్నచో నట్టి ప్రసిద్ధములైన కార్యముల చేయగలిగెడివారేనా?

HCTU5J

www.apteachers.in

మీరు కాశీ రామేశ్వరాది పుణ్యయాత్రలు చేయదలంచుచుందురు. కాని భూతదయ పశ్చాత్తాపముల చేతను జాతిమత భేదములులేని విశ్వమానవ భ్రాతృత్వము చేతను నకల్మష హృదయముచేతను మన తనువే పుణ్యక్షేత్రముగా జేసుకొనవచ్చును. జీవితమే యాత్ర. అన్నిటికిని మనస్సే ప్రధానము. చిత్తసంస్కారములేని

యాత్రలవలన ఫలము లేదు. తోడిమానవుల నస్పృశ్యులుగా భావించుట తప్పు. మానవులందఱొకటె. స్త్రీ ప్రేమకు స్థానము. ఒక జంతువును చూడుడు. దాని బిడ్డనెవరైన నేమియైన చేయవచ్చిన నెట్లు పోరాడునో అట్లే స్త్రీ గూడా తన బిడ్డల కేమైన ప్రమాదము వచ్చినచో తన ప్రాణములైన నర్పించుటకు సాహసించును. అలాంటి ప్రేమను స్త్రీలొక్క తమ బిడ్డలమీదనే కాక తమ యిరుగుపొరుగువారి మీదను తమ దేశముమీదను అంతియేగాదు సర్వమతములవారి యెడలను సర్వమానవులయెడను సమస్త భూతజాలముల యెడలనుగూడ గలిగి యుండవలెను. స్త్రీలకు సౌందర్యము వెలలేని నగలు ధరించుటలో లేదు. నిర్మలమును కరుణాభరితమును ప్రేమపూర్ణమునగు హృదయమును గలిగియుండుటయే స్త్రీకి నిజమైన సౌందర్యము. అట్టి సౌందర్యమును మీరు బడయగోరెదను."

మిత్రమా సరోజనీదేవి యుపన్యాసమునందలి ముఖ్యాంశములివియని జ్ఞాపకము. వీనిలో నేదైనా పొరపాటులున్న అవి నావియే యని యెంచుము.

నీ ప్రియమైన

శారద

www.apteachers.in

రచయిత్రి పరిచయం

కనుపర్తి వరలక్ష్మమ్మ గుంటూరు జిల్లా బాపట్లలో 6.10.1896న జన్మించారు. ఆమె భర్త కనుపర్తి హనుమంతరావు ప్రోత్సాహంతో సుమారు 50 కథలు, రెండు నవలలు రచించారు. భారతి, గృహలక్ష్మి, అనసూయ, వినోదవాణి, ఆనందవాణి మొదలయిన పత్రికలలో రచనలు చేశారు. గృహలక్ష్మి పత్రికలో సుమారు ఆరు సంవత్సరాలపాటు శారదలేఖలు ప్రచురణ అయ్యాయి. 'లీలావతి' అనే కలం పేరుతో ఆంధ్రపత్రికలో 'మా చెట్టునీడ ముచ్చట్లు' శీర్షికతో రచనలు చేశారు. 'గాంధీ దండకం' రచించారు. దేశభక్తిని, దైవభక్తిని ప్రబోధిస్తూ అనేక పాటలు,పద్యాలు, నాటికలు రచించారు.

ధర్మము నా జీవము, నీతి నా మతము, సతీశ్రేయము నా లక్ష్యం అని ప్రకటించి కలముపట్టి రచనలు చేసిన 'విదుషీమణి' కనుపర్తి వరలక్ష్మమ్మ. వీరి సాహిత్యకృషికి గుర్తింపుగా 1930లో గృహలక్ష్మి స్వర్ణపతకం, 1934లో 'స్వర్ణకంకణం' అందుకున్నారు. 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని అందించింది. గుడివాడలో జరిగిన సప్తతి మహోత్సవ సన్మానసభలో 'కవితాప్రవీణ' బిరుదును పొందారు. 1975లో ప్రథమ ప్రపంచ తెలుగుమహాసభల స్వర్ణఫలకం, తామ్రపత్ర బహుమతి నందుకున్నారు.

ప్రక్రియ – లేఖ

వ్యక్తులమధ్య, సంస్థలమధ్య పరస్పరం సందర్భాన్నీ, సంబంధాన్నీబట్టి రాసుకునేవి లేఖలు. కొందరు ప్రముఖవ్యక్తుల ఉత్తరాలను సాహిత్యంగా పరిగణించడం జరుగుతుంది. ఇవి ఆ వ్యక్తుల అభిప్రాయాలనూ, వివిధ వ్యక్తులతో వాళ్ళకున్న పరిచయాలను, సంబంధాలను, సమకాలీన సమాజ జీవనాన్ని, పరిణామాలను తెలియజేస్తాయి.

లేఖలను విమర్శకులు మూడురకాలుగా విభజించారు. వ్యక్తిగత లేఖలు, వ్యాపార లేఖలు, బహిరంగ లేఖలుగా వీటిని పేర్కొనవచ్చు.

SCE

ఇవి చేయండి

I. అవగాహన – ప్రతిస్పందన

అ) కింది అంశాల ఆధారంగా మాట్లాడండి.

1. "స్త్రీల విద్యాభివృద్ధికి బాల్యవివాహాలు ప్రతిబంధకములు" దీనిపై మీ అభిప్రాయం తెలపండి.
2. "స్వశక్తిచేత" ఏ పనులనైనా సాధించవచ్చు? నిజమా? కాదా? వివరించండి.

ఆ) పాఠం ఆధారంగా కిందివాటికి సమాధానాలు రాయండి.

1. 'లేఖ'ను ఎవరు రాశారు? ఎవరికి రాశారు?
2. సభలో ఉపన్యసించినవారెవరు? సభకు అధ్యక్షురాలు ఎవరు?
3. ఢిల్లీ మహిళాసభవారు చేసిన తీర్మానాలు ఏవి?
4. స్త్రీలకు ఎన్నికహక్కులు లభించడంవల్ల కలిగిన ఫలితాలేవి?
5. తనువే పుణ్యక్షేత్రముగా చేసుకొనవచ్చునని సరోజినీదేవి చెప్పిన అంశాలేవి?

www.apteachers.in

ఇ) కింది పేరా చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

మలాలా యూసుఫ్‌జాయ్ ఈ తరం బాలికల నూతన స్ఫూర్తికి ప్రతినిధి. మలాలా పాకిస్థాన్‌లోని స్వాత్‌లోయ మింగోరా పట్టణంలో 12 జూలై, 1997లో జన్మించింది.

చిన్నప్పటి నుంచి చదువంటే చాలా ఆసక్తిగల మలాలాకు తమ ప్రాంతంలోని ప్రతికూల పరిస్థితులకు ఎదురునిలిచి పోరాడింది. అక్కడి ప్రభుత్వంపై ఆధిపత్యం వహిస్తున్న తాలిబాన్ ఛాందసవాదులు బాలికలు పాఠశాలకు వెళ్ళడం, చదువుకోవడంపై నిషేధం విధించారు. మలాలా ఏ మాత్రం భయపడకుండా చదువుకొంటూనే తన తోటి బాలికలకు చదువుపై ఆసక్తిని పెంచి పాఠశాలకు వెళ్ళేటట్లుగా ప్రోత్సహించింది. దీంతో ఆగ్రహించిన తాలిబాన్లు మలాలాపై 9 అక్టోబర్ 2012న కాల్పులు జరిపారు. ఆమె తీవ్రంగా గాయపడింది. ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళిపోయింది. ప్రపంచవ్యాప్తంగా మలాలాపై సానుభూతి వెల్లువెత్తింది. అందరూ ఆమె కోలుకోవాలని కోరుకున్నారు.

ఆమె ప్రాణాపాయ స్థితి నుండి బయటికి వచ్చింది. మలాలా చైతన్యానికి, సాహసానికి, ఆత్మ స్థైర్యానికి ముగ్ధులైన ఐక్యరాజ్య సమితి ఆమె జన్మదినాన్ని (జూలై 12ను) 'మలాలా రోజు' (Malala Day)గా జరుపుకోవాలని ప్రకటించింది. ప్రతీ బాలిక చదువుకోవడం ఒక ప్రాథమిక హక్కుగా గుర్తించింది. మలాలాను 'ఇంటర్నేషనల్ చిల్డ్రన్ పీస్‌ప్రైజ్'కు నామినీగా స్వీకరించింది.

SCERT ANDHRA PRADESH

అ. మలాలా జన్మించిన ప్రాంతంలోని పరిస్థితులు ఏమిటి?

____

ఆ. తాలిబాన్ ఛాందసవాదులు దేన్ని నిషేధించారు?

____

ఇ. మలాలా బాలికలను ఏ విధంగా ప్రోత్సహించింది?

____

ఈ. మలాలా ప్రాణాపాయ స్థితిలోకి ఎందుకు వెళ్ళింది?

____

ఉ. ఐక్యరాజ్య సమితి మలాలాను ఏ విధంగా గౌరవించింది?

____

ఈ) కింది వాక్యాలు పాఠంలో ఎక్కడ వచ్చాయో గుర్తించి వాటి సందర్భాన్నిబట్టి భావం రాయండి.

అ. నియోజిత, నియోజక స్వాతంత్ర్యం మన స్త్రీలకు శీఘ్రంగా లభించినది.

ఆ. మన తనువే పుణ్యక్షేత్రముగా చేసుకొనవచ్చును.

ఇ. చిత్తసంస్కారములేని యాత్రలవలన ఫలము లేదు.

www.apteachers.in

II. వ్యక్తీకరణ- సృజనాత్మకత

అ) కింది వాటికి ఐదేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. ఇరుగుపొరుగువారితో ఎలా ఉండాలో తెలపండి.
2. మనిషికి నిజమైన సౌందర్యం ఏమిటి?
3. 'స్త్రీ శక్తిస్వరూపం.' ఈ మాటను సమర్థిస్తూ రాయండి.
4. ప్రతిబంధకాలు అంటే ఏమిటి? వాటిని ఎలా అధిగమించాలి?
5. 'సరస్వతీ ప్రసన్నత' అంటే ఏమిటి? అది ఎప్పుడు లభిస్తుంది?
6. బాలబాలికలకు విధిగా విద్య నేర్పాలని సరోజినీదేవి ఎందుకన్నది?

ఆ) కిందివాటికి పదిహేనేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. సరోజినీదేవి ఉపన్యాసంలోని ముఖ్యాంశాలను సంక్షిప్తంగా రాయండి.
2. 'స్త్రీవిద్య' ఆవశ్యకతను వివరించండి.
3. స్త్రీల చైతన్యానికి మహిళాసంఘాలు చేస్తున్న కృషిని వివరించండి.

ఇ) కింద ఇచ్చిన వివరాలను విశ్లేషిస్తూ పది వాక్యాలు రాయండి.

అక్షరాస్యత - 2011సం॥	జాతీయస్థాయి	రాష్ట్రస్థాయి
పురుషుల అక్షరాస్యత	82.14%	75.56%
స్త్రీల అక్షరాస్యత	70.04%	5974%
మొత్తం	65.46%	67.61%

ఈ) సృజనాత్మకంగా రాయండి.

సునితా విలియమ్స్ భారతసంతతికి చెందిన అమెరికా అంతరిక్ష పరిశోధకురాలు. ఆమెకు సంబంధించిన వివరాలు కింద ఉన్నాయి. వాటి ఆధారంగా ఆమె జీవితవిశేషాలను వర్ణనాత్మకంగా రాయండి.

- పూర్తిపేరు సునితా పాండ్యకృష్ణ - జననం 19 సెప్టెంబరు 1965.
- అమెరికా అంతరిక్ష పరిశోధకురాలు - అంతరిక్షంలో అత్యధిక సమయం నడిచిన తొలిమహిళ.
- ఎక్కువసార్లు అంతరిక్షయాత్ర చేసిన మహిళ - 1998లో NASA చేత ఎంపిక.
- 2007లో భారత పర్యటన.
- గుజరాత్‌లో స్వగ్రామం (జులాసన్) సబర్మతి సందర్శన - విశ్వప్రతిభ అవార్డ్, ఫస్ట్ పర్సన్ ఆఫ్ ఇండియన్ డీసెంట్ అవార్డు.
- 4 అక్టోబర్ 2007లో "అమెరికన్ ఎంబసీ"లో ప్రసంగం., - భారత ప్రధానితో సమావేశం.
- NASAలో డిప్యూటీ చీఫ్‌గా 2008లో బాధ్యత.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఉ) ప్రశంసాత్మకంగా రాయండి.

రాణి కుటుంబ ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడంవల్ల 7వ తరగతివరకు చదివి బడి మానేసింది. ఉపాధ్యాయురాలి ప్రోత్సాహంతో కస్తూర్బా పాఠశాలలో చేరి పదోతరగతి వరకు చదివి, పదో తరగతి పబ్లిక్ పరీక్షలో 9.7 పాయింట్స్ సాధించి కలెక్టర్‌గారి చేతుల మీదుగా బహుమతినందుకుంది. ఆమెను ప్రశంసిస్తూ లేఖ రాయండి.

III. భాషాంశాలు

పదజాలం

అ) కింది పట్టికలో సమానార్థక పదాలు ఉన్నాయి. వాటి నుండి పట్టిక కింద ఇచ్చిన పదాలకు పర్యాయపదాలు వెతికి రాయండి.

సోదరుడు	పరాక్రమం	పడతి	సహోదరుడు	తొందర	జాలి
స్త్రీ	దయ	రమ	పండితురాలు	ఎల్లప్పుడు	శ్రీ
విద్వాంసురాలు	ప్రాణసఖి	సదా	శౌర్యం	వేగం	స్నేహితురాలు

1. వనిత, 2. లక్ష్మి, 3. కరుణ, 4. నెచ్చెలి, 5. శీఘ్రం, 6. అనిశం, 7. భ్రాత, 8 విక్రమం, విదుషి

SCERT ANDHRA PRADESH

ఆ) కిందివాటిలో ప్రకృతి, వికృతులు కలగలిసి ఉన్నాయి. వాటిని వేరుచేసి, ఎదురెదురుగా రాయండి.

ఫలము, లచ్చి, విద్దె, కృష్ణుడు, ఇంతి, లక్ష్మి, పండు, స్త్రీ, కన్నయ్య, విద్య, శక్తి, సత్తు.

ఇ) కింది పదాలకు అర్థాలను గుర్తించి కింద గీత గీయండి. ఆ అర్థాన్ని ఉపయోగించి వాక్యాలు రాయండి.

ఉదా:- అనిశం = ఎల్లప్పుడు, అన్నము, గాలి

వాక్యం : - సూర్యుడు ఎల్లప్పుడు తూర్పున ఉదయిస్తాడు.

1. విదుషీమణి = విద్యావంతురాలు, నాయకురాలు, పండితురాలు.
2. నిర్మలం = స్వచ్ఛ, స్వచ్ఛమైనది, భిన్నంకానిది.
3. కల్మషం = నరకవిశేషం, పాపం, నలుపు.
4. ప్రతిబంధకం = ఎదిరించేది, అడ్డగించేది, తిరిగి బంధించేది.

ఈ) కింది పదాలకు ఎదురుగా వాటి నానార్థాలున్నాయి . వాటినుపయోగించి వాక్యాలు రాయండి.

ఉదా:-. ఫలం : పండు - నేను తిన్న ఫలం తీయగా ఉంది.
ప్రయోజనం- లక్ష్యంలేకుండా పనిచేస్తే ఫలం లభించదు.

1. పురము పట్టణం : ______________________
ఇల్లు : ______________________
2. నారి స్త్రీ : ______________________
వింటితాడు : ______________________

www.apteachers.in

వ్యాకరణం

అ) కింది కర్మణి వాక్యాలను కర్తరి వాక్యాలుగా మార్చండి.

1. ఈ పురంలోని హిందూ సమాజంవారి యాజమాన్యంలో పై సభ జరుపబడింది.
2. తిరువాన్కూరులో ఒక స్త్రీ మంత్రిణిగా నియమించబడింది.
3. విద్యాసంఘాలలో స్త్రీలు సభ్యురాండ్రుగా నియమింపబడ్డారు.

ఆ) పడ్వాది సంధి

1. భయము + పడు = భయంపడు, భయపడు.

విడదీసిన పదాలకు కలిపిన పదాలకు తేడా గమనించండి. కలిపిన పదంలో 'ము'కు బదులుగా సున్న(0) వచ్చింది. 'ము' వర్ణం లోపించింది.

సూత్రం : పడ్వాదులు పరమయినప్పుడు 'ము'వర్ణకానికి లోపమూ, పూర్ణ బిందువూ (0) విభాషగా అవుతాయి.

పడ్వాదులు : పడు, పట్టు, పాటు, పఱచు, పెట్టు మొ॥వి

HCVFUD

ఇ) కిందివాటిని గమనించండి

1. తృప్తిగంటిని – తృప్తిపొందాను.
2. ఉపన్యసించిరి – ఉపన్యసించారు.
3. తీర్మానములు గావించియున్నారు – తీర్మానాలు చేశారు.

మార్పు దాదాపు చివరి రెండు మూడు అక్షరాలలోనే రావడం గమనించండి. గ్రాంథిక భాషాపదాలు వ్యవహారభాషలోకి మార్చాలంటే– నిత్యం మనం మాట్లాడే భాషను బాగా పరిశీలించాలి.

కింది పదాలను వ్యవహార భాషలోకి మార్చండి.

చూడుడు –
సాహసించును –
కలిగియుండవలెను –

SCERT ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

వివిధ రంగాలలో ప్రసిద్ధులైన స్త్రీల పేర్లు సేకరించి వారు ఏ రంగంలో పేరు పొందారో పట్టికను రాసి ప్రదర్శించండి.
ఉదా : క్రీడలకు సంబంధించిన వారు, రచయిత్రులు మొదలయిన.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HD3Q77

యతులైనా, మునులైనా, ఎంతటివారైనా స్త్రీని తల్లిగా భావించాలి.
– వీరబ్రహ్మేంద్రస్వామి

www.apteachers.in

ప్రతి మానవునిలోనూ సాధారణంగా ఉన్నదానికంటే తనను గురించి ఘనంగా చిత్రించుకొనే స్వభావం ఉంటూ ఉంటుంది. ఇందుకు భిన్నంగా ప్రవర్తించేవారు బహు అరుదుగా ఉంటారు. రకరకాల వడిదుడుకులను ఎదుర్కొన్నా, విపత్కర పరిస్థితులు సేనావాహినిలా చుట్టుముట్టినా చలించకపోవడం, మనఃస్థైర్యాన్ని, సమచిత్తాన్ని విడనాడక పోవడం గొప్పవారికే సాధ్యమౌతుంది. జయాపజయాలను సమానంగా స్వీకరించడం, మిత్రులుసైతం ద్రోహం తలపెట్టినా, ప్రత్యర్థులు దూషించినా "సరే! ఇవన్నీ ఆటలో భాగమేగా!" అని స్థితప్రజ్ఞను ప్రదర్శించడం అందరికీ సాధ్యమౌతుందా? మరి ఇటువంటి వ్యక్తిత్వం కలిగినవారు ఎవరు? ఈ పాఠం ద్వారా తెలుసుకోండి.

9 నేనెరిగిన బూర్గుల

పి.వి. నరసింహారావు

SCERT ANDHRA PRADESH

I

స్వర్గీయ డా.బూర్గుల రామకృష్ణారావు గారి 5వ వర్ధంతి సందర్భంలో వారిని గురించి వ్యాసమేదైనా యివ్వవలసిందిగా మిత్రులు కొందరు నన్ను కోరారు. డా.రామకృష్ణారావు గారి పేరు వినగానే గత స్మృతులెన్నో ముప్పిరిగొని భావోద్రేకంతో నా మనస్సు ఉక్కిరిబిక్కిరైపోతూ ఉంటుంది. నా భావాలన్నింటిని యీ వ్యాసంలో వివరించడం ఎలాగ? అవన్నీ వ్రాస్తే ఒక పెద్ద గ్రంథమే అవుతుంది. అందుకని రేఖామాత్రంగా నా భావాలను ఇక్కడ పొందుపరుస్తాను.

కీ.శే.డా.రామకృష్ణారావుగారిని గురించి చరిత్రకారులు ఏమి వ్రాస్తారో మనం తేలికగానే ఊహించుకోవచ్చు. "డాక్టరు రామకృష్ణారావుగారు ఫలాన తేదీన ఫలాన గ్రామంలో పుట్టారు. పూనాలోని ఫెర్గూసన్ కాలేజి నుండి పర్షియన్ భాష ఐచ్ఛిక విషయంగా తీసుకొని పట్టభద్రులయారు. పర్షియన్ ట్యూటరుగ కొంతకాలం పనిచేశారు. తరువాత న్యాయవాద పట్టా పొంది ఫలానా సంవత్సరంలో న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఇన్ని సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేశారు. ఇన్ని ప్రజా ఉద్యమాలలో ఇన్నిసార్లు సత్యాగ్రహం జరిపి జైలుకు వెళ్ళారు. హైదరాబాదు స్టేటు కాంగ్రెసులో వారొక ప్రముఖ నాయకులు. మంత్రిగాను, ముఖ్యమంత్రిగాను, రెండు రాష్ట్రాలకు గవర్నరుగాను పని చేశారు. కొంతకాలం రాజ్యసభ సభ్యులుగా ఉన్నారు. అనేక కమిటీలకు, కమీషన్లకు అధ్యక్షులుగా ఉన్నారు. గుండెపోటు వలన 1967 సెప్టెంబరు 14వ తేదీన కన్నుమూశారు" మొదలయిన అంశాలు వ్రాస్తారు. చారిత్రికంగాను, కాలక్రమ ప్రకారంగాను అది అంతా నిజమే. కాని, అంతమాత్రం చేత డా.రామకృష్ణారావుగారి అసలు వ్యక్తిత్వం మనకు అవగతం కాదు.

ప్రతి మానవునిలోను సాధారణంగా ఉన్నదానికంటే ఘనంగా తనను గురించి చిత్రించుకొనే స్వభావం ఉంటూ ఉంటుంది. దాన్ని గురించి వాని అంతరాత్మ బోధిస్తూనే ఉంటుంది. అయినప్పటికీ తాను చిత్రించుకొన్న ఆ కృత్రిమ

www.apteachers.in

ఘనతను ఇతరుల ముందు ప్రదర్శించి ఇతరు[illegible]కోవాలనే ఉబలాటం, పెనుగులాట ప్రతినిత్యం ఉంటూనే ఉంది. తత్ఫలితంగా ఒకరినొకరు కించపరుచుకొంటూ తమ శక్తి సామర్థ్యాలను, అమూల్య సమయాన్ని వ్యర్థపరుచుకొంటూ ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. కాని యిందుకు డా.రామకృష్ణారావుగారు మాత్రం అరుదుగా కనవచ్చే ఒక చక్కని మినహాయింపు అని చెప్పవచ్చు. వారెల్లప్పుడు అన్ని విషయాలు ఆఖరికి తమలోని లోపాలను కూడా ఉన్నవి ఉన్నట్లుగా చెపుతూ వుండేవారు. ఎంత ఉంటే అంతే. వీసం ఎత్తు ఎక్కువాలేదు, వీసం ఎత్తు తక్కువా లేదు.

వారి పొట్టితనం కొంతవరకు వారిని మరుగుపరుస్తూ ఉండేదని కొంతమంది అంటారు. కాని అంతకంటే సత్యదూరమైన విషయం మరొకటి లేదని నా భావన. నిజానికి ఒడ్డూ పొడుగూ ఉన్న చాలామందికంటే కూడ వారు అతి చక్కగా గుర్తింపబడుతూ ఉండేవారు. తమ వామన రూపాన్ని గురించి స్నేహపూరితమైన ఎన్నో పరిహాసాలను వారే స్వయంగా చక్కటి భావనిర్లిప్తతతో చెప్తూ ఉండేవారు. లోగడ మన దేశంలో అమెరికా రాయబారిగా పనిచేసిన ప్రొఫెసర్ గాల్‌బ్రైత్ అసాధారణ పొడగరితనం కంటె డా.రామకృష్ణారావు గారి పొట్టితనం వారిని ఏమాత్రం మరుగుపరచలేదు. పూర్వపు హైదరాబాదు సంస్థాన ముఖ్యమంత్రిగా ఉంటున్న రోజులలో డా.రామకృష్ణారావు గారు బేగంపేట విమానాశ్రయంలో అరేబియారాజు ఇబన్‌షాఉద్‌ను పుష్పమాలాలంకృతునిగా చేసిన సందర్భంగా అతిథి ఆతిథేయులిర్వురు పరస్పర సౌజన్య సౌహార్ద్రాలతో ఎటువంటి ఫీటు చేయవలసి వచ్చిందో ఆ వినోదకర దృశ్యం ఇప్పటికీ చాలా మందికి జ్ఞాపకముండే ఉంటుంది. అలాగే ఒక విందు సందర్భంలో ప్రొ.గాల్‌బ్రైత్, డా.రామకృష్ణారావు గార్ల ఫొటో తియ్యడం ఫొటోగ్రాఫర్ల కళానైపుణ్యానికొక గీటురాయి అయి ఆ సందర్భానికొక చక్కని వినోదాన్ని చేకూర్చింది.

SCERT ANDHRA PRADESH

II

అవసరమైతే విరాట్ రూపం....

వారు గుర్తించబడడానికి, గుర్తించబడకపోవడానికి వారి శరీరాకృతి కారణం కానేలేదు. అంతకన్న గహనమైన దేదో వారి వ్యక్తిత్వంలో ఉండి ఉండాలి. ఏదో నిత్య నైమిత్తికంగా **(routine)** వారు గుర్తించబడడంకాని, గుర్తించబడకపోవడం గాని జరగలేదు. అవసరం వచ్చినప్పుడు వారు అలనాటి వామనమూర్తివలె ఇంతింతై ముల్లోకాలు ఆక్రమించి తమ విరాట్ రూపాన్ని ప్రదర్శించేవారు. పని పూర్తి అయిన వెంటనే తిరిగి తమ వామన రూపంలో ఇమిడిపోతూ ఉండేవారు, మరొక అవసరం వచ్చేవరకు. అందుచేత వారు కావాలని నిరాడంబరంగా తెరమరుగున ఉండడం జరగలేదు. అసలు రహస్యం ఏమిటంటే, చిన్న మూర్తిలో ఇమిడి ఉన్న వారి బహుముఖ ప్రతిభాయుత మూర్తిమత్త్వం అవసరం వచ్చినప్పుడు తమ మహోన్నత రూపంలో ప్రదర్శితం కావడం, అవసరం తీరగానే తిరిగి స్వస్వరూపంలో ఇమిడిపోవడం అనేది వారి స్వభావంలోనే ఉంది. విచిత్రం ఏమిటంటే డా.రామకృష్ణారావుగారి వ్యక్తిత్వపు మహోన్నత శిఖరాలు దాని అగాధపు లోతులలోనే పరిలక్షితమౌతూ ఉండేవి.

న్యాయవాదిగా

న్యాయవాదిగా వారికి కొన్ని ప్రత్యేక లక్షణాలుండేవి. వారి ప్రాక్టీసు **roaring practice** (క్షణం తీరికలేనిది) అని చెప్పడానికి వీలులేదు. అలా అని వారికి కేసుల కొరత ఎప్పుడూ ఉండేదికాదు. కాని వాటిలో ఎక్కువ కేసులు రాజకీయాలకు సంబంధించినట్టివి. ఫీజు లేనట్టివీను. ప్రజాహిత జీవితం కొందరు న్యాయవాదులకు ఫైలు పెరగడానికి, ధనసంపాదనకు ఉపకరిస్తే, డా.రామకృష్ణారావుగారి విషయంలో మాత్రం అది తారుమారైంది. వారి వద్దకు వచ్చే

క్లయింట్లలో చాలామందికి ఒక రకమైన మిశ్రితభావం ఉంటూ ఉండేది. డా.రామకృష్ణారావుగారి శక్తిసామర్థ్యాలు, ప్రజ్ఞా ప్రాభవాలలో సంపూర్ణ విశ్వాసానికి తోడు వారు రాజకీయ వ్యగ్రతవలన కేసులమీద ఎక్కువ ధ్యానముంచలేరేమో అన్న అనుమానంకూడా ఆ క్లయింట్ల మనస్సులలో ఉంటూ ఉండేది. నిజానికి రామకృష్ణారావుగారికి కేసును క్షుణ్ణంగా చదివి తయారవడానికి అవకాశమే ఉండేదికాదు. కేసు చేపట్టేటప్పుడే వారు విషయమంతా శ్రద్ధగా విని ఆ కేసు తాలూకు ఫైలుకు వెనుక అస్పష్టమైన నోటులను కొన్నిరేఖామాత్రంగా వ్రాసిపెట్టుకొనే వారు అంతే. నిజానికి వాటిని కేసుకు తయారీ అనడానికి వీలు లేదు. కాని కోర్టులో ఆ రేఖామాత్రపు నోట్సే డా.రామకృష్ణారావుగారి జాజ్జ్వల్యమానమైన ప్రతిభా విశేషతతో ఎదుటి న్యాయవాదుల వాదనాఘాతములకు దుర్భేద్యమైన కంచుగోడలుగా నిలవడం నేను స్వయంగా చూచాను. న్యాయవాద వృత్తిలో నిష్ణాతమైన సునిశిత మేధాసంపత్తిని వారు ప్రదర్శిస్తున్నారా అన్నట్లుగా ఉండేది, వారి అనన్యమైన వాదనా పటిమ.

ప్రోత్సాహం

సీనియర్ న్యాయవాదిగా వారిదొక ప్రత్యేక తరహా. నేను వారివద్ద అందరికంటె జూనియర్‌గా ఉండేవాడిని. కాని తల్లికి తన కడగొట్టు బిడ్డపై ఎటువంటి విశేషమమకారం ఉంటుందో అటువంటి మమకారమే డా.రామకృష్ణారావుగారికి నామీద ఉంటూ ఉండేది. చొరవతోను, నిరాఘాటంగాను, నేను వారి ఆఫీసును ఒక న్యాయవాద కాఫీ పానశాలగా పరిగణించి నాకు కావలసిన కేసులను – ముఖ్యంగా జూనియర్లకు కొరుకుడుపడని చిక్కు కేసులను – స్వయంగా ఏరుకొని చదువుతూ ఉండేవాడిని. నా యీ చొరవ వారి సీనియర్ గుమాస్తాకు కోపకారణమై ఆయన నామీద కారాలు మిరియాలు నూరుతూ ఉండేవాడు. ఒకసారి డా.రామకృష్ణారావుగారు దాన్ని గమనించి నా చేష్టపై తమ ఆమోదముద్ర వెయ్యడం, అంతటితో కారాల మిరియాల ప్రకరణం ముగియడం జరిగింది. అప్పటినుండి మా ఇరువురి మధ్య సీనియర్, జూనియర్ సంబంధంపోయి నిష్కాపట్యంతో కూడిన సమానస్థాయి సఖ్యసంబంధం ప్రారంభమైంది. నేను అంచనా వేసుకొన్న దానికంటే ఎక్కువగానే నాలో శక్తిసామర్థ్యాలున్నాయని, స్వయంగా గుర్తించగలిగేలా నన్ను రూపొందించిన డా.రామకృష్ణారావుగారి విశేష నైపుణ్యానికి నేను ఎల్లపుడూ జోహారు లర్పిస్తూనే ఉంటాను. వారు నాలో పూరించిన ఆ ఆత్మవిశ్వాసమే నాకు శాసనసభలలోను, యితర చోట్లను కూడ శ్రీరామరక్షగా ఉంటూ వస్తూంది. ప్రాతఃస్మరణీయులైన నా సీనియర్ రామకృష్ణారావుగారి విశిష్టవ్యక్తిత్వ మటువంటిది.

రాజకీయాలలో వారి సమ్యక్ దృష్టికోణం సంకుచిత సైద్ధాంతిక అరలకు తావివ్వలేదు. వారు పుట్టింది జాగీర్‌దారీ కుటుంబంలో అయినప్పటికీ వారు పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో తరతరాల నుండీ వస్తూఉన్న జాగీర్‌దారీ వ్యవస్థను రూపుమాపడానికి వెనుకాడలేదు. వారి స్నేహకోటిలో పెద్ద పెద్ద భూస్వాములు చాలామంది ఉండేవారు. అయినప్పటికినీ వారు పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో దున్నేవానికి భూమిహక్కు నిచ్చే కౌలుదారీచట్టాన్ని తయారుచేసి, దేశంలో సామ్యవాద వ్యవస్థకు మార్గదర్శకులైనారు. ఆ చట్టాన్ని అమలు పరచడానికి వారు ఎంపిక చేసిన జిల్లాల్లో ఎక్కువగా నష్టపోయిన భూఖామందులు వారి బంధువులూ, రాజకీయ సహచరులే.

పూర్వపు హైదరాబాద్ సంస్థానవిచ్ఛిత్తి తన రాజకీయ ప్రాబల్యానికి స్వస్తివాచకం పలుకుతుందని వారికి ముందే తెలుసు. అయినప్పటికీ తనకు నష్టం ఇతరులకు మేలు చేకూర్చే నిర్ణయాలు తీసుకొంటూ తన రాజకీయ జీవితాన్నంతా ఆత్మపరిత్యాగానికీ, చివరకు సక్రియ రాజకీయాలనుండి తన నిష్క్రమణకు దారితీసే పరిస్థితులకు వీరివలె అంకితం చేసుకొనే రాజనీతి విశారదులు బహు అరుదు. డా.రామకృష్ణారావుగారు ఏ నిర్ణయం తీసుకొన్నా దాన్ని అన్ని విధాలైన

జాగ్రత్తలతోను, మంచి వ్యవహార దక్షతతోను [illegible] నిర్ణయం తీసుకొన్నారంటే ఆరునూరైనా దానిమీద స్థిరంగా నిల్చేవారు. ఇదీ డా.రామకృష్ణారావుగారి సంక్షిప్త రాజకీయచరిత్ర.

www.apteachers.in

HD5BH1

III

సౌజన్యానికి మారుపేరు :

వారి విశిష్టవ్యక్తిత్వానికి సంబంధించిన మరో ముఖ్యాంశం ఉంది. గత తరంలోని అన్ని సుగుణాల మూర్తిమత్వమే శ్రీరామకృష్ణారావుగారు. శరాఫత్, అంటే సౌజన్యానికి మారుపేరే వారు. మతదురభిమానాన్ని పెంపొందిస్తూ రాజ్యమేలుతున్న నాటి నిజాంకు బద్ధవ్యతిరేకి అయినప్పటికీ రాష్ట్రంలోని ముసల్మానులందరికీ వారు పరమమిత్రులు, ఆప్తులూను! అతి నిరాడంబరంగా వారు మతాతీతస్థితిని పాటించేవారు. వారి డ్రాయింగు రూం ఒక సంస్కృతి ప్రదర్శనశాలలా ఉండేది. నాటి హైదరాబాద్ ప్రభుత్వ పెద్దలు, కుచ్చుటోపీల మౌల్వీలు, గడ్డాల ముల్లాలు, తలపాగాల పండితులు, మహామహోపాధ్యాయులు, గాంధీ టోపీలవారు, ఖద్దరుధారులు, అధునాతన టెరిలిన్ యువకులు – ఒకరేమిటి, అన్ని రకాలవారు, వారిని ఆహ్వానించడానికి అక్కడ హాజరు అయేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే డా.రామకృష్ణారావుగారు మూడు విభిన్నతరాల చివరి వారధిలా కన్పించేవారు. ఇంతటి విశాలవ్యక్తిత్వంతో వారు ఆనాటి ప్రజాజీవితాన్ని తీర్చిదిద్దారు.

నాటి హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలో శాసనసభా నాయకులుగా వారు సునిశితమేధ, పరిమార్జితభాష, వ్యవహార దక్షతలను మేళవించి ఏర్పరచిన ఉన్నతప్రమాణాలను, నేటికి – ముఖ్యంగా యీ రోజులలో – ఎంతో గౌరవంతో చాలామంది స్మరించుకొంటూ ఉంటారు. అవసరమైనపుడు వారు ప్రత్యర్థులను చీల్చి చెండాడేవారు. కాని అలా చేయడంలో ప్రత్యర్థుల నుండి రక్తపుబొట్టుమాట అలా ఉంచి, ఒక్క కన్నీరుబొట్టు పడడంగాని, వారి హృదయాలకు రవ్వంత నొప్పి తగలడంగాని జరిగేదికాదు. పార్లమెంటేరియన్‌గా డా.రామకృష్ణారావుగారి అద్వితీయ కళాకౌశలమలాంటిది.

SCERT ANDHRA PRADESH

బహుభాషావేత్త :

వారు చాలా ప్రతిభావంతులైన భాషావేత్తలనే విషయం అందరికీ తెలిసినదే. వారు చదువుకున్న చాలా భాషలు వాటిమీద అభిరుచులచేత ప్రయివేటుగా చదువుకొన్నవే. ముఖ్యమంత్రిగా ఉంటున్న రోజులలో డా.రామకృష్ణారావుగారు ప్రతిరోజూ అర్ధరాత్రివరకు ఆఫీసుఫైళ్ళు చూచుకొని, ఆ తర్వాత నమ్మశక్యంగాని ఉత్సాహంతో సంస్కృత ప్రాచీన కావ్యాలు చదవడంలో ఎలా మునిగి పోయేవారో నాకిప్పటికీ స్పష్టంగా జ్ఞాపకం ఉంది. బహుముఖ ప్రతిభావంతులైనప్పటికీ, డా.రామకృష్ణారావుగారు ప్రధానంగా సాహితీజగత్తుకు చెందినవారని నా నమ్మకం. ఇది చాల వింతగానే తోచవచ్చు. ఎందుకంటే వారి సాహిత్య వ్యాసంగం జరగవలసినంత ఎక్కువగా జరగలేదు.

బహుముఖప్రజ్ఞతో వచ్చిన చిక్కే ఇది. డా.రామకృష్ణారావుగారు ముట్టని, పెంపొందించని క్షేత్రం ఏదీ లేదంటే అందులో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. కాని ఏం లాభం? ఏ సాహిత్య క్షేత్రానికైతే వారి సునిశిత మేధాసంపత్తి ఎక్కువ అనుకూలంగా ఉండేదో, ఆ సాహిత్య క్షేత్రంలో చెప్పుకోదగ్గ రచనలు చేయడానికే వారికి అవకాశం కలగలేదు. రాజకీయవేత్తగా కూడ వారు తమ కాలంనాటి, అంటే దేశచరిత్రలో చాల ప్రధానమైన, ఉత్తేజకరమైన దశాబ్దాలకు సంబంధించిన స్మృతులను

www.apteachers.in

గ్రంథస్థం చేసి ఉండవలసింది. నాబోటి పి[illegible]నులు చేయలేకపోయారు. ఆవిధంగా వారు తమ జీవితకాలంలో ఎంతో విలువైన పనులు చేసినప్పటికీ, చేయకుండా వదిలివేసింది కూడా అంతకన్న ఎక్కువ విలువైనదే అని నా అభిప్రాయం. ఎందుకంటే ఆ పనులు చేయడానికి ఇతరులెవరికంటె కూడ వారే మిక్కిలి సమర్థులు. ఇందుకు నేనూ, నాలాగే ఇతరులు చాలామంది కూడా ఎప్పుడూ బాధపడుతూనే ఉన్నాం.

వారి ఔదార్యం, ఉపకారబుద్ధి ఎంతవరకు ఉండేదంటే, ఒక్కొక్కప్పుడది ఒక దోషంగా పరిణమించేది. అసాధ్యమైన కోరికలు కోరినప్పుడు కూడ వారు నెమ్మదిగా నచ్చచెప్తూ ఓపికగా చాలసేపు కూర్చొనేవారు. అప్పుడు వారి స్థానంలో మరొకరెవరైనా ఉండిఉంటే ఒక్క చీదరింపుతో దానిని వెంటనే పరిష్కరించి ఉండేవారు. కాని డా.రామకృష్ణారావుగారి ఔదార్యం అలా చేయనిచ్చేది కాదు. వారి ఉదార ప్రవృత్తి వల్ల న్యాయముగా ఎక్కువ ధ్యానముంచవలసిన పనులకంటే, శక్తిని, సమయాన్ని వ్యర్థపరిచే పనులకు అప్పుడప్పుడు వారు ప్రాధాన్యమివ్వడం జరుగుతుండేది. ఏమైతేనేమి? వారావిధంగా మలచబడ్డారు. అది అంతే.

ఉపకారశీలి

డా.రామకృష్ణారావుగారిది పెద్దకుటుంబం. ఆ కుటుంబానికి వారొక ఆత్మీయులైన తండ్రి. ఆ కుటుంబానికే కాదు, ప్రతిచోటా ఆత్మీయుడైన తండ్రిగానే ఉంటూ ఉండేవారు. వారు ఎక్కడైనా బయలుదేరితే దారిలో వారిని ఎవరైనా ఎక్కడైనా ఆపి కష్టసుఖాలు చెప్పుకోవచ్చు. అందుచేత వారు ప్రతిదానికీ ఆలస్యంగా రావడానికి పేరుబడ్డారు. అయినప్పటికీ మిత్రులు, సహచరులు, ప్రజలుకూడ ఎంతో ప్రేమతోను, ఓర్మితోను, గంటల తరబడి వేచిఉంటూ ఉండడం, వారు రాగానే "సోదర సోదరీమణులారా; నేను అలవాటు ప్రకారం నేడు కూడ ఆలస్యంగానే వచ్చాను" అంటూ ఉండడం పరిపాటి అయిపోయింది.

SCERT ANDHRA PRADESH

వారి సామాజికయాత్ర ఎప్పుడూ సాఫీగా జరగలేదు. రకరకాలైన వడిదుడుకులను వారు ఎదుర్కొనవలసివచ్చేది. చాలా సందర్భాలలో విపత్కర పరిస్థితులు సేనావాహినిలా వచ్చి చుట్టుముట్టేవి. అయినప్పటికీ వారు చలించేవారు కాదు. మనస్థైర్యాన్ని సమచిత్తతను వారు ఎన్నడూ విడనాడేవారు కాదు. విజయాలు లభించినప్పుడు సంతోషంతో ఉప్పొంగనూ లేదు, కష్టాలు సంభవించినప్పుడు అధైర్యంతో కుంగిపోనూ లేదు. స్నేహితులు ద్రోహం తలపెట్టినప్పుడు కాని, ప్రత్యర్థులు దూషించినప్పుడుగాని వారనేదల్లా ఒకటే – "సరే – అవన్నీ ఆటలో ఉండేవేగా" అని.

డా.రామకృష్ణారావుగారిని గురించి ఎంతైనా వ్రాయవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే వారు పూర్ణపురుషులు.

ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు పది వాక్యాలకు మించని సమాధానాలు రాయండి.

1. డా. రామకృష్ణారావుగారు అవసరం వచ్చినప్పుడు వామనమూర్తివలే ముల్లోకాలు ఆక్రమించి విరాడ్రూపాన్ని ప్రదర్శించేవారు అని పి.వి.నరసింహారావుగారు ఎందుకు అన్నారు?
2. సామ్యవాద వ్యవస్థ కోసం డా. రామకృష్ణారావుగారు చేసిన కృషి ఏమిటి?
3. డా. రామకృష్ణారావుగారు నిర్వహించిన పదవులు ఏవి?
4. జీవితంలో వడిదుడుకులను ఎదుర్కోడానికి డా. రామకృష్ణారావుగారు అనుసరించిన పద్ధతి ఏమిటి?

www.apteachers.in

10. ఆడినమాట

– అనంతామాత్యుడు.

చదవండి - ఆలోచించండి - చెప్పండి

ఒక అడవిలో వేటగాడు వేటకోసం వచ్చి చెట్లను, పొదలను తొలగిస్తున్నాడు. ఆ పొదల్లోంచి ఒక పాము బయటకు వచ్చి చెట్లను నరకవద్దు నీకు సహాయం చేస్తానని చెప్పి ఒక రత్నం ఇచ్చింది. దాన్ని అతడు ఎక్కువ ధరకు అమ్మి ధనవంతుడయాడు. చేసిన మేలు మరచి అతడు పాముకు ఇన్ని మణులెక్కడివని ఆలోచించి పుట్టను కనుక్కొని అందులో ఎండు గడ్డి వేసి మంట పెట్టాడు. ఆ మంటలకు పాము చనిపోయింది. మణుల కోసం పుట్టను తవ్వుతుండగా మిగతా పాములు కరచి అతడు చనిపోయాడు. 'కృతజ్ఞత' లేని నరుడు క్రూరమైనవాడు కదా!

ప్రశ్నలు

1. చెట్లను నరకవద్దని పాము అనడానికి కారణమేమిటి?
2. వేటగాడు పామును ఎందుకు చంపాడు?
3. వేటగాడి స్వభావం ఎలాంటిది? ఇలాంటిదే మరో కథ తెలుసా మీకు?

ANDHRA PRADESH

ఉద్దేశం

ఈ ఆవు – పులి కథ భోజరాజీయం కావ్యంలోది. సాధువైన ఆవు సత్యసంధత, క్రూరమైన పులి మనస్సును ఎలా మార్చగలిగిందో అనంతామాత్యుడు అత్యంత రమణీయంగా వర్ణించాడు.

ప్రస్తుత పాఠ్యభాగం 'భోజరాజీయము' లోని షష్ఠాశ్వాసంలోది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

★ చ. మునుమును బుట్టె నాకు నొక ముద్దులపట్టి, యతండు పుట్టి యే
దెనిమిది నాళ్లపాటి గలఁడింతియ, పూరియు మేయనేరఁ డేఁ
జని, కడుపారఁ జన్గుడిపి చయ్యన వచ్చెద, నన్నుఁ బోయి ర
మ్మని సుకృతంబు గట్టికొనవన్న! దయాగుణ ముల్లసిల్లఁగన్. 1

ఉ. గుమ్మెడు పాల నా సుతునకుం బరితృప్తి జనించుఁగాని, మాం
సమ్ము సమస్తముం గొనక చాలదు నీ యుదరాగ్ని కైన, ని
క్కమ్ముగ నిందులోఁ బ్రథమ కార్య వినిర్గతి నీ వెఱుంగవే,
పొమ్మన వన్న! వ్యాఘ్రకులభూషణ! చయ్యనఁ బోయి వచ్చెదన్. 2

చ. అనవుడు పుండరీక మపహాస్యముచేసి 'యిదేమి గోవ! యి
ట్లనియెదు, నన్ను బేల్పఱచి యాత్మజుఁ డున్నెడ కేగి సత్వరం
బునఁ జనుదెంతు నంటి విది పోలునె, చెప్పెడువారు చెప్పినన్
వినియెడువారి కించుక వివేకము పుట్టదె, యింత యేటికిన్. 3

★ ఉ. ప్రల్లదమాడి పెద్దలకు బాధ యొనర్చునతండు, తండ్రికిం
దల్లికి మాఱుపల్కెడు నతండును, నాఁకొని వచ్చి యొద్దచే
నుల్ల మెలర్ప మేయఁ జనుచున్న వృషంబు నదల్చునాతఁడుం
ద్రెళ్ళెడు నట్టిదుర్గతులఁ ద్రెళ్ళుదు నేనిటు రాక తక్కినన్. 4



www.apteachers.in

క.　అని శపథంబులు పలికిన
విని వ్యాఘ్రము – "నీవు ధర్మవిదురాలవు నీ
కెన యెవ్వరు, ధేనువ! యే
నిను నమ్మితిఁ బోయి రమ్ము" నినఁ బటుబుద్ధిన్, 5

చ.　పులికిఁ బ్రదక్షిణించి తలఁపుంబలుకున్ సదృశంబు గాఁగ, న
స్ఖలిత విలాసయాన మెసఁగం బురికేఁగెఁ జతుస్తనంబులుం
బలసి పొదుంగు వ్రేఁగుపఱుపంగ గభీర రవంబుతోడ వీ
థుల నడయాడు బాలకులు దోరపు భీతిఁ దొలంగి పాఱఁగన్ 6

చ.　కొడుకు చనుగ్రోలుచున్నంత దడవుఁ దల్లి
యడుగు దిరుగక కదలక యన్యచిత్త
గాక పై నీఁగ సోఁకినఁ గదలకుండె
నెమ్మిఁ బాషాణధేనువు నిలిపినట్లు. 7

వ.　అయ్యవసరంబున 8

క.　'నిన్నుఁ గని యిన్ని దినములు
చన్నిచ్చితి నేను ఋణవశంబున. నిఁక నీ
వెన్నఁడు నన్నుఁ దలంపకు
మన్న ! మమత్వంబు విడువు మన్న, మనమునన్' 9

క.　ఆడకు మసత్యభాషలు
కూడకు గొఱగానివాని గొంకక యొరు లె
గ్గాడిన నెదు రుత్తరమీఁ
జూడకు విని వినని వాని చొప్పునఁ జనుమీ. 10





www.apteachers.in

కం. చులుకన జలరుహతంతువు
చులుకన తృణకణము దూది చుల్కనసుమ్మీ!
యిలనెగయు ధూళిచుల్కన
చులకనమరి తల్లిలేని సుతుడు కుమారా! 11

వ. అని గడుపాఱc బాలు కుడిచి తనిసిన కొడుకునకుం గడచిన
వృత్తాంతం బంతయు నెఱింగించి, పెద్దగా నేడ్చు కొడుకు నెట్టకేల కోదార్చి,
తగ బుద్ధి చెప్పి యా మొదవు పులియున్న వనంబునకు
మగిడి వచ్చిన ... 12

★ ఉ. ఇట్టి మహానుభావులకు హింస యొనర్చి దురంత దోషముల్
గట్టికొనంగcజాల, మఱి కల్గవె మాంసము లొండుచోట, నీ
పుట్టువునందు నన్ను మును పుట్టcగc జేసినయట్టి దైవ మీ
పట్టునc బూరి మేపెడినె! ప్రాణములింతనె పోవుచున్నవే! 13

★ మ. అని యా ధేనువుcజూచి – నీ విమల సత్య ప్రౌఢికిన్ మెచ్చు వ
చ్చె, నినుం జంపcగc జాల, నీదు తలగాచెన్ ధర్మ మీ ప్రొద్దు, పొ
మ్ము నిజావాసము చేర, నీ సఖులు సమ్మోదంబునుం బొంద నీ
తనయుం దత్యనురాగముం బొరయc జిత్తప్రీతిమై నొందcగన్ 14

వ. అనిన నప్పులికి న మ్మొద విట్లనియె – 15

క. 'మెత్తని మనసే నాయది
యొత్తి యిటులు చూడనేల? యో పుణ్యుడ! నే'
నిత్తనువు నీకు మును వా
గ్దత్తము చేసినది కాదె! కథ లేమిటికిన్. 16

వ. కావున పగలించి యుపవాసభారం బంతయుc
బోవునట్లు మద్రక్తమాంసములతో సక్తమ్ము సేసి
నాకుc బుణ్యమ్ము ప్రసాదింపుము. 17



www.apteachers.in

క. అని గంగడోలు బిగియఁగఁ
దన మెడ యెత్తుకొని కపిల దగ్గఱఁ జనుదెం
చినఁ జూచి పుండరీకము
వెనువెనుకకె పోవు గాని విఱువదు దానిన్. 18

సీ. 'కుడువంగ ర ' మ్మని తొడరి చుట్టముఁ బిల్వ
నాఁకలి గా దొల్ల ననుచుఁ బెనఁగు
నతఁడును బోలె నాతతశోభనాంగియై
తనరు నా ధేనురత్నంబు దన్ను
భక్షింపు మని పట్టుపఱుప, సద్యోజ్ఞాన
శాలియై పరగు శార్దూలవిభుఁడు
దా నొల్ల నని పల్కఁ దమలోన నొక కొంత
దడవు ముహుర్భాషితంబు లిట్లు

HDCL8U

ఆ. జరుగుచుండ గోవుసత్యవాక్శుద్ధికిఁ,
బులి కృపాసమగ్రబుద్ధికిని బ్ర
సన్ను లైరి సురలు ; సాధువాదము లుల్ల
సిల్లె గగనవీథి నెల్లయెడల. 19

SCERT ANDHRA

కవి పరిచయం

కవిపేరు	:	అనంతామాత్యుడు
కాలం	:	15వ శతాబ్దం
నివాసం	:	శ్రీకాకుళక్షేత్ర సమీపంలోని పెనుమకూరు.
రచనలు	:	భోజరాజీయం, ఛందోదర్పణం, రసాభరణం

ప్రక్రియ - కథాకావ్యం

వివిధ కథల సమాహారం కథాకావ్యం. ఇందులో వస్తు ప్రధానమై రమణీయ కథన శోభితమై, మనోరంజనంతో పాటు నీతిని, వ్యవహార దక్షతను, కార్య కుశలతను, ధర్మ ప్రబోధాన్ని, ఉత్తమ గుణాలను పెంపొందించే కథావళి ఉంటుంది.

భావాలు:

1. అయ్యా! నా తొలి సంతానంగా కలిగిన ముద్దుల కుమారుని వయసు ఏడెనిమిది రోజులు మాత్రమే. వానికింకా గడ్డిమేయడం కూడా రాదు. వానికి కడుపునిండా పాలిచ్చి వెంటనే వస్తాను. దయతో, నేను పోయి రావడానికి అనుమతి ఇచ్చి పుణ్యం గట్టుకో.

2. ఓ పులివంశ శ్రేష్ఠుడా! ముంతెడు పాలతో నా కుమారునికి తృప్తికల్గుతుంది. నా మాంసమంతా తింటేగాని నీ ఆకలిమంట చల్లారదు. అయినా నిజంగా దేనికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలో నీకు మాత్రం తెలియదా? నాకు అనుమతినియ్యి. తొందరగా వెళ్ళి వస్తాను.

www.apteachers.in

3. అనగానే పులి అపహాస్యంచేసి, 'ఓ గోవా! ఇదేమిటి? ఇట్లా మాట్లాడుతున్నావు? నన్ను అమాయికుణ్ణి చేసి, నీ కొడుకుదగ్గరికి వెళ్ళి వస్తానంటున్నావు. ఇది సమంజసమేనా? చెప్పేవాడు చెప్పినా, వినేవాడికి వివేకం ఉండవద్దా? ఇదంతా ఎందుకు?' అన్నది.

4. కఠినమైన మాటలు మాట్లాడి పెద్దలకు బాధ కలిగించేవాడు; తండ్రికి, తల్లికి ఎదురు మాట్లాడేవాడు; ఆకలితో గట్లవెంబడి గడ్డిని మేస్తున్న పశువును వెళ్ళగొట్టేవాడు ఏ నరకాల్లో పడతారో, తిరిగి నీ దగ్గరికి రాకుంటే, నేను ఆ నరకాల్లోనే పడతాను.

5. అని ఆవు పలికిన శపథాలు విన్న పులి, "నువ్వు ధర్మం తెలిసినదానివి. నీకెవ్వరూ సాటి లేరు. నేను నిన్ను నమ్మాను. నీవు వెళ్ళిరా," అని అంది. ఆవు చక్కని బుద్ధితో–

6. పులికి ప్రదక్షిణం చేసి, తన బిడ్డకు సంబంధించిన ఆలోచనలు, మాటలు కనులముందు కనిపించగా గంభీరమైన నడకతో తన బిడ్డకు పాలివ్వటానికి తన పొదుగును చేపేటట్లు చేసుకొని వీధుల్లో ఉన్న బాలురు పక్కకు తొలగేటట్లుగా వేగంగా వెళ్తూ, తన నివాసస్థలానికి వెళ్ళింది.

7. కొడుకు పాలు తాగుతున్నంత సేపూ, ఒక్క అడుగు కూడా కదల్చకుండా, తన ఆలోచనంతా బిడ్డపైనే ఉంచి, తనమీద ఈగ వాలినా కూడా కదలకుండా, శిలాప్రతిమలా ఆవు నిలిచిఉంది.

8. ఆ సమయంలో (ఆవు తన కుమారుడితో)

9. "నిన్ను కన్నాను. నీకు, నాకు మధ్య ఉన్న ఋణానుబంధంచేత ఇన్ని రోజులు పాలు ఇచ్చాను. ఇక నువ్వు నన్ను ఎప్పుడూ తలవవద్దు. నీ మనస్సులో ఇకమీద అమ్మ అనే భావాన్ని రానీయకు." (అమ్మను తలచుకోకు)

10. "అసత్యపు మాటలు మాట్లాడకు. అక్కరకు రానివారితో కలసి ఉండకు. ఇతరులెవరైనా నీకు కీడు కలిగించే మాటలు మాట్లాడితే భయపడకు. వినీ విననట్లుగా ఉండి ఎదురు జవాబు చెప్పకుండా అక్కడినుంచి వెళ్ళిపో."

11. కుమారా! తామరతూడులోని దారము, గడ్డిపరక, దూది, దుమ్ము ఎంత చులకనో తల్లిలేని సంతానం కూడా అంతే చులకనసుమా!

12. అని బుద్ధులు చెప్పి, తనివితీరా పాలుతాగిన కొడుకును చూసి, జరిగిన సంగతి అంతా చెప్పింది ఆవు. అది విని పెద్దగా ఏడుస్తున్న కొడుకును చివరికి ఓదార్చి, తగిన బుద్ధి చెప్పి, ఆవు ఆ పులి ఉన్న వనానికి తిరిగి వచ్చింది... అప్పుడు...

13. "ఇటువంటి మహాత్ములను హింసించి, అంతంలేని పాపం మూటగట్టుకోలేను. కావాలంటే నాకు మాంసం ఎక్కడైనా దొరుకుతుంది. ఈ పులిజాతిలో నన్ను పుట్టించిన ఆ దైవం నాకు గడ్డిని ఎందుకు పెడతాడు? ఇంత మాత్రానికే ప్రాణాలు పోతాయా ఏం?" అని అన్నది పులి.

14. పులి ఆ ఆవును చూసి, "నీది మంచి మనసు. అన్న మాట నిలబెట్టుకున్నందుకు నిన్ను మెచ్చుకుంటున్నాను. నిన్ను చంపలేను. ఇప్పుడు నీ ధర్మమే నిన్ను కాపాడింది. నీ ఇంటికి వెళ్ళిపో! నీ వాళ్ళందరూ సంతోషిస్తారు."

15. అన్న ఆ పులితో ఆవు ఇలా అన్నది –

16. "ఈ కథలన్నీ ఎందుకు? నా మనసు అసలే మెత్తనిది. దాన్నింకా పరీక్షించాలనుకోకు. ఓ పుణ్యాత్ముడా! నే నీ శరీరాన్ని నీకు ఇస్తానని వాగ్దానం చేశాను కదా...

17. "కాబట్టి నన్ను చీల్చి నీ ఉపవాస భారమంతా పోయేటట్లు నా రక్తమాంసాలు ఆరగించి నాకు పుణ్యం ప్రసాదించు,"

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

18. అని చెప్పి, గంగడోలు బిగించి తన మెడ ఎత్తుకొని పులి దగ్గరకు వెళ్ళగా, ఆ పులి వెనుక వెనుకకే వెళ్తున్నది కాని ఆవును చంపడానికి ముందుకు రాలేదు.

19. తినరా! అని చుట్టం పిలిచినట్లు పిలవగా, శుభాంగాలున్న ఆ ఆవు తనను తినమని పట్టుపట్టగా ఆవు గొప్పతనాన్ని తెలుసుకొన్న ఆ పులి, 'ఆకలిగా లేదు, వద్దు' అంటూ పెనగులాడేవానిలా, 'నేను నిన్ను తినన'న్నది, చాలాసార్లు ఆవు, పులి రెండూ కొంతసేపు వాదులాడగా, ఆవు సత్యవాక్ శుద్ధికి, పులి కరుణామయ బుద్ధికి దేవతలందరూ ప్రసన్నులైనారు.' దేవతల పొగడ్తలు ఆకాశంనిండా వ్యాపించాయి.

ఇవి చేయండి

I. అవగాహన - ప్రతిస్పందన

అ. కింది అంశాల ఆధారంగా మాట్లాడండి.

1. పాఠంలో ఆవు మాట్లాడిన విషయాన్నీ పద్యాలనూ రాగయుక్తంగా పాడండి. వాటి భావం చెప్పండి.
2. అట్లాగే పులి మాట్లాడిన విషయాలున్న పద్యాలను రాగంతో పాడండి. వాటి భావం చెప్పండి.
3. కిందివాటిలో ఏదైనా ఒకదాన్ని సమర్థిస్తూ సరైన కారణాలతో మాట్లాడండి.

(అ) ఆడిన మాట తప్పని ఆవు చాలా గొప్పది ఎందుకంటే ....

(ఆ) స్వభావరీత్యా పులి క్రూరమైన జంతువు. అయినా ఇచ్చిన మాట ప్రకారం వచ్చిన ఆవును చూసి మారిన పులి ఇంకా గొప్పది. ఎందుకంటే ....

(ఇ) ఆడిన మాట ప్రకారం వచ్చిన ఆవు, మారిన పులి రెండూ గొప్పవే. ఎందుకంటే ....

ఆ. కింది మాటలు ఎవరు ఎవరితో అన్నారు

(అ) చెప్పేవారు చెప్పినా, వినేవారికి వివేకముండాలి.

(ఆ) నా మనసు అసలే మెత్తనిది. దాన్నింకా పరీక్షించాలనుకోకు.

(ఇ) నీవు ధర్మం తెలిసినదానివి. నీకెవ్వరూ సాటి లేరు.

(ఈ) నిన్ను కన్నందుకు ఋణవశాన ఇన్ని రోజులు సాకి పాలు ఇచ్చాను.

(ఉ) ఇంత మాత్రానికే నా ప్రాణాలు పోతాయా?

ఇ. పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

(అ) పులిని ఆవు ఏమని వేడుకొన్నది? ఎందుకు?

(ఆ) ఆవు మాటలు విన్న పులి ఏమన్నది? ఏం చేసింది?

(ఇ) ఆవు తన కొడుకుకు ఏమని బుద్ధులు చెప్పింది?

(ఈ) తిరిగి వచ్చిన ఆవును చూసి పులి ఏమన్నది?

(ఉ) తినడానికి నిరాకరించిన పులితో ఆవు ఏమన్నది?

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

అ. కింది ప్రశ్నలకు ఆలోచించి ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1. ఆకలితో ఉన్న పులిని ఆవు తన ఇంటికి వెళ్ళి రావడానికి ఒప్పించింది కదా! పులి ఆవును నమ్మడానికి గల కారణాలు ఏమిటి?
2. ఆవు తాను తిరిగి అడవికి వెళ్ళేముందు అబద్ధమాడకు, పనికిరానివాళ్ళతో తిరగకు, అని బుద్ధులు చెప్పింది కదా! ఆవు తన బిడ్డకు ఇంకా ఏమేమి బుద్ధులు చెప్పి ఉండవచ్చు?
3. ఇతరులు ఎవరైనా కీడును కలిగించే మాటలు మాట్లాడితే భయపడకు. వినీ విననట్లు ఉండి వెళ్ళమని ఆవు తన కొడుకుతో చెప్పింది కదా! ఇలా అనడానికి గల కారణాలు ఏమై ఉంటాయి?
4. "ఈ కథలన్నీ ఎందుకు?" అని ఆవు అన్నది కదా! ఈ మాటలనే ఇప్పుడు కూడా వాడుతుంటారు. ఏ ఏ సందర్భంలో వాడుతుంటారు?

ఆ. కింది ప్రశ్నలకు పదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1. 'ఆవు - పులి' వంటి స్వభావం ఉన్నవాళ్ళు సమాజంలో ఉంటారు కదా! వీరి స్వభావం ఎలా ఉంటుంది?
2. "ఆవు" గుణగణాలను గురించి రాయండి.
3. కథలో ఆవు గొప్పదనాన్ని తెలిపే సంఘటన ఏది? అట్లాగే పులి గొప్పదనాన్ని తెలిపే సన్నివేశం ఏది?

ఇ. సృజనాత్మకంగా రాయండి.

"ఆవు - పులి" పాత్రల సంభాషణ రాయండి. నాటకీకరణ చేయండి.

(లేదా)

"ఆవు - పులి" రెండింటినీ ఒక కుందేలు చూసింది. ఆ కుందేలు వీటిని చూసి గొప్పగా గౌరవభావంతో పొగిడింది. ఆ కుందేలు ఆవును ఏమని పొగిడి ఉంటుంది? అట్లాగే పులిని ఏమని పొగిడి ఉంటుంది? ఊహించి రాయండి.

ఈ. ప్రశంసాత్మకంగా రాయండి.

ఆవు తన కొడుక్కి మంచి బుద్ధులు చెప్పింది కదా! అట్లాగే పిల్లలకు తల్లి చెప్పే బుద్ధులు ఏవి? ఉపాధ్యాయుడు చెప్పే మంచి బుద్ధులేవో రాయండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఆచరించాల్సినవి	ఆచరించాలని అనుకొన్నవి	నెల తరవాత
ఆడిన మాట తప్పకపోవడం		
అబద్ధం ఆడకుండా ఉండడం		
సమయపాలనం		
ఎవరైనా మనను సహాయం కోరితే సహాయం చేయడం		
భయపడకుండా ఉండడం		
ఇంకేమైనా		

III. భాషాంశాలు

పదజాలం

SCERT ANDHRA PRADESH

అ. కింది పదాలకు అర్థాలు రాసి సొంత వాక్యాలలో రాయండి.

అ) కడుపార ఆ) సుకృతం ఇ) బడబాగ్ని ఈ) అపహాస్యం
ఉ) మెత్తని మనసు ఊ) ప్రసన్నులైరి ఎ) గగనవీథి ఏ) దుర్గతి

ఆ. కింది పదాలకు పర్యాయపదాలు రాయండి.

అ) పూరి .... ఈ) సత్యం ....
ఆ) అగ్ని .... ఉ) సత్వరం ....
ఇ) ప్రల్లదము .... ఊ) పులి ....
ఈ) కొడుకు .... ఎ) ఆవు ....

ఇ. కింది వాక్యాలలో భావాన్నిబట్టి గీతగీసిన పదాలకు గల వేరువేరు అర్థాలను గుర్తించి రాయండి.

1. అరణ్యంలో పుండరీకం గాండ్రించగానే చిన్న జంతువులు కకావికలం అయ్యాయి.
   సూర్యరశ్మి సోకగానే సరస్సులో పుండరీకం వికసిస్తుంది.
   పుండరీకం : ...., ...
2. సీత గుణములు చెవిసోకగానే శివధనుస్సుకు రాముడు గుణమును బిగించుటకు ప్రయత్నించాడు.
   గుణము : ...., ...
3. అందమైన తమ కులములో తమ కులము వృద్ధి చెందాలని కోరుకుంటారు.
   కులము : ...., ...
4. కొందరు పలుకులు మిఠాయి పలుకులుగా ఉంటాయి.
   పలుకు : ...., ...
5. రమణీరత్నము తన ఉంగరములో రత్నమును ధరించింది.
   రత్నము : ...., ...

www.apteachers.in

ఈ. ఈ క్రింది పట్టికలోని వాక్యాలకు సంబంధించిన వ్యుత్పత్తిపదాలను రాయండి.

వ్యుత్పత్తిపదాలు : వ్యాఘ్రము, ప్రదక్షిణ, ప్రాణం, ధర్మం, రక్తం

1. శరీరాన్ని నిలిపే వాయువు
2. జనులచేత పూనబడునది
3. పొదలచేత నానావర్ణాలతో శరీరం కలది
4. ఎఱ్ఱని వర్ణం కలది
5. దేవతాదులనుద్దేశించి మూడుసార్లు కుడివైపుగా తిరగడం

వ్యాకరణం

అ) కింది సంధులకు సంబంధించిన ఉదాహరణలను పాఠంలో వెతికి రాయండి. సూత్రాలు కూడా రాయండి.

1. ఉత్వసంధి 2. జశ్త్వసంధి 3. గసడదవాదేశసంధి 4. ఇత్వసంధి 5. యడాగమం.

త్రికసంధి

HDE7XN

ఆ, ఇ, ఏ అనే సర్వనామాలను త్రికం అంటారు.
కింది ఉదాహరణలను గమనించండి.

అప్పులి = ఆ+పులి

1. దీనిలో 'ఆ' అనేది 'త్రికము'లలో ఒకటి. ఇది దీర్ఘాక్షరం.
2. అటువంటి త్రికమైన 'ఆ' మీద ఉన్న అసంయుక్త హల్లు అయిన 'పు' అనే అక్షరానికి ద్విత్వం వచ్చి 'ప్పు' అయింది. అప్పుడు ఆ + ప్పులి అయినది.
3. ద్విత్వమైన 'ప్పు' పరమైనందువల్ల అచ్చుతెనుగు 'ఆ' ఇపుడు 'అ' అయినది. అప్పుడు 'అప్పులి' అయినది.

సూత్రాలు : 1. ఆ, ఈ, ఏలను త్రికమంటారు.

2. త్రికంమీది అసంయుక్త హల్లుకు ద్విత్వం బహుళంగా అవుతుంది.

3. ద్విరుక్తమయిన హల్లు పరమయినప్పుడు అచ్చికమయిన దీర్ఘానికి హ్రస్వం అవుతుంది.

కింది మాటలను విడదీసి రాయండి.

1. ఇచ్చోట .... 2. అక్కడ .... 3. ఎక్కడ ....

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఇ) పాఠంలోని సమాస పదాలు ఆధారంగా కింది పట్టికలోని ఖాళీ గళ్ళను పూరించండి.

	సమాసం	విగ్రహవాక్యం	సమాసంపేరు
1.	నా సుతుడు		
2.		రత్నము వంటి ధేనువు	
3.	ధర్మవిదుడు		
4.		గంభీరమైన రవము	
5.			ద్విగు సమాసం
6.	అసత్యము		
7.			ద్వంద్వ సమాసం

ఈ) బహుబ్రీహి సమాసం

కింది ఉదాహరణను గమనించండి.

చక్రపాణి – చక్రం పాణియందు (చేతిలో) కలవాడు – విష్ణువు అని అర్థం. దీంట్లో సమాసం లోని రెండు పదాలకు (చక్రానికి గాని పాణికి గాని) ప్రాధాన్యం లేకుండా ఆ రెండూ మరో అర్థం ద్వారా విష్ణువును సూచిస్తున్నాయి. ఇలా సమాసంలోఉన్న పదాల అర్థానికి ప్రాధాన్యం లేకుండా అన్యపద అర్థాన్ని స్ఫురింపజేస్తే దాన్ని బహుబ్రీహి సమాసం అంటారు. అన్యపదార్థ ప్రాధాన్యం కలది బహుబ్రీహి సమాసం.

కింది పదాలకు విగ్రహవాక్యాలు రాయండి.

1. ముక్కంటి 2. శోభనాంగి 3. మహాత్ముడు
4. అన్యచిత్త 5. చతుర్ముఖుడు 6. నీలాంబరి

ఉ) ఛందస్సు

కింది పద్య పాదాలకు గణవిభజన చేసి లక్షణాలు రాయండి.

1. ఇట్టి మహానుభావులకు హింసయొనర్చ దురంత దోషముల్

పద్యం : .... యతిస్థానం : ....

ప్రాస : .... గణాలు : ....

2. పులికి ప్రదక్షిణించి తలపుం బలుకున్ సదృశంబుగాగ న (స్ఖలిత)

పద్యం : .... యతిస్థానం : ....

ప్రాస : .... గణాలు : ....

ఊ) అలంకారాలు

7వ పద్యంలోని అలంకారాన్ని కనుక్కొని పేరు రాసి లక్షణాలతో సరిపోల్చండి.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఋ) స్వభావోక్తి

"మునుమునుబుట్టె .... దయాగుణముల్లసిల్లగన్"

పద్యంలో గోవుయొక్క కొడుకు మొన్నమొన్ననే పుట్టాడని ముద్దుముద్దుగా ఉంటాడని ఏడెనిమిది రోజుల వయస్సు కలవాడని కొద్దిగా గడ్డిని కూడా తినలేదని – ఉన్నది ఉన్నట్లుగా చక్కని పదజాలంతో వర్ణించారు. కనుక ఇది స్వభావోక్తి అలంకారం. ఇలా ఏదైనా విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

ఉదా : జింకలు బిత్తరచూపులు చూస్తూ చెవులు నిగిడ్చి చెంగుచెంగున గెంతుతున్నాయి.

స్వభావోక్తి అలంకారానికి రెండు ఉదాహరణలు రాయండి.

ప్రాజెక్టు పని

1. "ఆడిన మాట తప్పరాదు!" "సత్యవాక్కు"..... ఇలాంటి నీతికథలను మరికొన్నింటిని సేకరించండి. వాటిని రాసి ప్రదర్శించండి. (లేదా)
2. ఈ పాఠ్యపుస్తకంలోని పాఠాలు ఏ ఏ కవులు / ఏ ఏ రచయితలు రాసినవి? వాటి వివరాలు చార్టుమీద రాసి ప్రదర్శించండి.

కవిపేరు	ఏ కాలంవారు	వారు రాసిన గ్రంథాలు	వారి ఇతర వివరాలు

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HDLHAH

ఎవరి బుద్ధి ఆపదలలో కూడా పతనం కాదో అటువంటివాళ్ళే
ఆపదలనుండి అనాయాసంగా బయటపడతారు.

– పంచతంత్రం

www.apteachers.in

11. చూడడమనే కళ

\- జిడ్డు కృష్ణమూర్తి

చదవండి - ఆలోచించండి - చెప్పండి

పూర్వం ఒక రాజుగారికి ఇద్దరు మంత్రులు ఉండేవారు. రాజు అన్ని విషయాల్లో పెద్దమంత్రినే సలహా అడిగేవాడు. అది చిన్నమంత్రికి నచ్చేది కాదు. అతనికి పెద్దమంత్రి గొప్పదనాన్ని తెలియజెప్పాలనుకున్నాడు రాజు.

ఒకరోజు తన ఇంటి వెనుక హడావుడి ఏమిటో చూసిరమ్మని చిన్నమంత్రితో రాజు అన్నాడు. చూసివచ్చి 'కుక్క ఈనిం'దన్నాడు చిన్నమంత్రి. 'పిల్లలెన్ని' అన్నాడు రాజు. మళ్ళీ వెళ్ళివచ్చి 'నాలుగు' అన్నాడు. ఏ రంగులో ఉన్నాయన్నాడు రాజు. మళ్ళీ వెళ్ళివచ్చి 'రెండు నలుపు, రెండు గోధుమరంగు'లో ఉన్నాయన్నాడు.

ఇంతలో పెద్దమంత్రి వచ్చాడు. అతన్ని కూడా అడిగితే ఒకేసారి చూసి వచ్చి, రాజు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానమిచ్చాడు. పెద్దమంత్రి గొప్పతనం అర్థమైన చిన్నమంత్రి సిగ్గుపడ్డాడు.

ప్రశ్నలు

1. చిన్నమంత్రి ఒక్కొక్కసారి ఒక సమాధానాన్నే ఎందుకు చెప్పాడు?
2. పెద్దమంత్రి ఒకేసారి అన్ని విషయాలు చెప్పడానికి కారణమేమిటి?
3. ఇద్దరిలో పరిశీలనాశక్తి ఎవరికి ఎక్కువగా ఉంది?
4. మనం వేటి వేటిని జాగ్రత్తగా పరిశీలించాలి? ఎందుకు?

ADESH

ఉద్దేశం

వినడం, మాట్లాడడం, చూడడం, పరిశీలించడం, శ్రద్ధచూపడం వంటి జీవన నైపుణ్యాలను తెలియజేయడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

ఈ పాఠ్యభాగం జిడ్డుకృష్ణమూర్తి ఆంగ్ల రచన A Timeless Spring కు అరుణామోహన్ అనువాదమైన "అనాది స్రోతస్సు" లోది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

సూర్యోదయాన్ని, సూర్యాస్తమయాన్ని, విస్మయపరిచే వాటి రంగులను మీరెప్పుడయినా గమనించారా? నీటిపైన ప్రతిబింబించే కాంతులను, పడవలోని బెస్తవారిని, ఆకాశంలో ఎత్తున గుండ్రంగా తిరుగుతున్న రాబందుల్ని, చెట్లలోని చిన్ని పక్షులను, ఒక్క ఆకుపైనే మెరుస్తున్న ప్రాతఃకాల భానుణ్ణి మీరు గమనిస్తారా? వీటిని మీరు చూస్తారా? “చూడడం అసాధారణ విషయాలలో ఒకటని తెలుసుకోండి.” చంద్రుడసలు లేనప్పటి ఆకాశాన్నిగాని, కేవలం ఒక వెండితునకలాగా ఆకాశంలో వేలాడుతున్నప్పుడుగాని నిజంగా మీరు చూస్తుంటారా? మురికినీ, మాలిన్యాన్నీ, పేదల హీనస్థితినీ చూస్తారా?! మనుషులెలా మాట్లాడేది, ఎలా నడిచేది, ఎటువంటి బట్టలు వేసుకునేది, వారి మర్యాదమన్ననలు, వారి కాఠిన్యం, మృదుస్వభావం, నిజంగా పట్టించుకుంటున్నారో, ఏదో తెచ్చిపెట్టుకున్న మర్యాదో మనం చూస్తూ తెలుసుకోవచ్చు. ఎలా చూడాలో, ఎలా పరిశీలించాలో, ఎలా వినాలో తెలియనప్పుడు జీవితంలో ఎప్పటికీ దేన్ని గురించీ నిజమయిన శ్రద్ధ చూపలేము.

శ్రద్ధ చూపడమంటే ఏమిటో మీకు తెలుసా? ఒక పెంపుడు జంతువును బాగా చూడడంలో, మీ బట్టల్ని సక్రమంగా ఉంచుకోడంలో, స్నానంచేసి మిమ్మల్ని మీరు పరిశుభ్రంగా ఉంచుకోడంలో శ్రద్ధ ఉండడం. తోటలో ఓ మొక్కను నాటి ఉంటే అది ఎక్కడ పెరుగుతున్నదో ఆ నేలలో ఎరువు వేయాలి. వర్షం లేనప్పుడు నిత్యం నీళ్ళుపోయాలి. కుక్క ఉంటే దాన్ని శుభ్రంగా దువ్వాలి. సరైన ఆహారాన్నివ్వాలి. బయట నడకకు తీసుకవెళ్ళాలి. ఏ జబ్బూ లేకుండా చూడాలి. శ్రద్ధ చూపడం అంటే ఇవన్నీ చేయడానికి, అంటే మనుషుల పట్ల, జంతువుల పట్ల, మొక్కలపట్ల, వస్తువుల పట్ల స్పందన ఉండడం. శ్రద్ధ అంటే ప్రేమ అంటున్న ఆ లోతైనదానిలో నిజంగా ఒక భాగం. చిన్న చిన్న విషయాలపట్ల శ్రద్ధచూపడంతో ఇది ఆరంభమవుతుంది.

మీ చుట్టూ ఉన్న ప్రతిదాన్నీ – అంటే పక్షుల్ని, చెట్లను, పేదవారిని, మురికి రోడ్లను, ఆశ్రయంలేని ఆవులను, ఆకలితో జబ్బుతో ఉన్న కుక్కల్ని పరిశీలించకపోతే మీరు ప్రజ్ఞావంతంగా ఉండలేరు. వీటన్నిటినీ మీరు పరిశీలించకపోతే మిగిలినవాళ్లు ఎలా పెరిగి పెద్దయారో అలాగే హృదయంలో ప్రేమలేకుండా పెరుగుతారు. చాలామంది తమకు తాము మాత్రమే కేంద్రస్థానాలు, వారి చింత అంతా వాళ్ళగురించే. వారి డబ్బు, హెూదా, అధికారం, వారివారి విజయాలలోనే పూర్తిగా మునిగిపోయి ఉంటారు. వాళ్ళ ఆశయాలలో, వాళ్ళ గురువులలో, వాళ్ళ దేవుళ్ళలో, వాళ్ళ రక్షకులతో మునిగిపోయి ఉంటారు. అంతకుమించి వారిలో ఏమీ ఉండదు. వాళ్ళకు ఆస్తి చాలా ఉండొచ్చు. పెద్ద బిరుదులుండొచ్చు. అంతరంగంలో వాళ్ళకేమీ ఉండదు. ఎందుకంటే ఎలా చూడాలో వాళ్ళకు తెలియదు. నేనిది గట్టిగా చెప్తున్న మాట.

అందుకని మీరు చూసి తీరాలి. చూడండి. పరిశీలించండి. విమర్శించవద్దు. పోల్చవద్దు. ఇది ‘మంచిది అది చెడ్డది’ అనిగాని ‘ఇది సరయింది, అది కాదు’ అనిగాని చెప్పొద్దు. మీరెలా నడుస్తారో, ఎంత సిగ్గుపడతారో, నిరుత్సాహంగా ఉంటారో పరిశీలించండి. చిన్నవాళ్ళతో పెద్దవాళ్లు, మీతో మీ ఉపాధ్యాయులు ఎలా ప్రవర్తించేవారో, మీరందుకు ఎలా ప్రతిస్పందించేదీ పరిశీలించండి, జీవితంలో ప్రతిదాన్నీ ఊరకే గమనించండి. గమనించడం, అసాధారణమైన విషయం. గమనింపు లోనుంచి ప్రజ్ఞ ఉదయిస్తుంది. గమనించడమెలాగో తెలిస్తే తత్వం, మతం వంటివాటిని గురించి క్లిష్టమైన పుస్తకాలు చదవనక్కరలేదు. ఎలా చూడాలో, ఎలా వినాలో, ఎలా మాట్లాడాలో తెలిస్తే అదంతా మీకళ్ళలోనే, చెవులలోనే, మీ నాలుకమీదనే ఉన్నదని అర్థమవుతుంది.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

మనుషులంటే నిజమైన ఆప్యాయత ఉన్నప్పుడు చూడడం, వినడమే గాక వాళ్ళ గురించి పట్టించుకోవాలి. మీరసలు ఎవరి గురించైనా పట్టించుకుంటారా? మీ తల్లిదండ్రులను లక్ష్యపెడుతున్నారా? మీ తల్లిదండ్రులకు మీపట్ల శ్రద్ధ ఉన్నదా? శ్రద్ధగా ఉండడమంటే ఇతరులను బాగా చూసుకోడం, దయగా ఉండడం, వారిపట్ల క్రూరంగా ప్రవర్తించకుండా చూసుకోడం. మీరు సరిగా చూడకపోయినా, పరిశీలించకపోయినా ఎవరిపట్లా మీకు లక్ష్యం లేదన్నమాట.

పరిశీలించడమనే ఈ మొత్తం ప్రశ్నలోకి వెళ్ళనారంభిస్తే మీరు నిజంగా పరిశీలించలేకపోతుండడం తెలుసుకుంటారు. ఒక ప్రమాదం జరిగిందనుకోండి. అక్కడ చాలామంది సాక్షులున్నారు. చూసిన ప్రతి ఒక్కరూ ఒక్కొక్క రకంగా ఆ ప్రమాదాన్ని వర్ణిస్తారు. ఈ సాక్షులు చెప్పిన మాటలు ఒక్కొక్కరివి ఒక్కొక్కరకంగా ఉంటాయి. ఎందుకంటే అక్కడ నిజంగా జరుగుతున్నదేమిటో అసలెవరూ పరిశీలించరు. ఈ ప్రయోగం మీరు చేస్తే ఉన్నవాటిని ఉన్నట్లుగా చూడడం నిజానికి ఎంత కష్టమయిందో తెలుస్తుంది. అవి ఎలా ఉండాలని మీరనుకుంటారో అలా చూడడంగాదు. వికారంగా ఉన్నవాటిని అందంగా ఉంటే బాగుండును అనుకుంటారు. వీధిలో అసహ్యంగా ఉన్నవాటిని అంటే అడుక్కునే భిక్షగాండ్రనూ మీరు చూడాలనే అనుకోరు. కళ్ళుమూసుకోరేమోగాని వాళ్ళను చూడరు. ఎక్కడో చూస్తారు. పారిపోతారు.

ప్రతిదాన్నీ ఉన్నది ఉన్నట్లుగా చూడడం ఒక కళ. లెక్కలు, చరిత్ర, భూగోళశాస్త్రం నేర్చుకోడం ఎంత కష్టమో ఉన్నవాటిని ఉన్నట్లుగా చూడడం అంతే కష్టం. బయట నడుస్తూ వెళ్తున్నప్పుడు పేదల అశుభ్రతను, దైన్యాన్ని, రోడ్డుమీది బురదను, జబ్బుచేసిన కుక్కలను చూడరు.

ఇదంతా చూడడం ఆరంభించి ఉంటే ఏదో ఒకటి చేయకుండా ఉండరు. అదే చూడడంలోని అందం. చూడడమే చేయడం. నిజంగా చూస్తే, పరిశీలిస్తే, వింటే సరయినది ఏదో చేయకుండా ఉండలేరు. అయితే మనలో చాలామందిమి గుడ్డివాళ్ళం, చెవిటివాళ్ళం గాబట్టి ఏమీ చెయ్యం. ఏమైనా చేసినప్పటికీ అది ఒక ఊహ ప్రకారంచేస్తాం గనుక ఆ ఊహకు, ఆ చర్యకు మధ్య గూడా సంఘర్షణ ఉంటుంది. చూడడం, వినడం ఆరంభించి ఉంటే ఆ చూడడంనుండే, ఆ వినడంనుండే దానికి తగిన చర్య జరుగుతుంది.

ఒకరోజున, కొన్ని మాసాల కిందట, నేను స్విట్జర్లాండులో ఉన్నప్పుడు ఒక మిత్రునితోపాటు కారులో వెళ్తున్నాను. మా ముందు ఒక అమ్మాయి సైకిలుమీద వెళ్తూ అకస్మాత్తుగా దిగి సైకిలు తోసుకుంటూ నడుస్తున్నది. ఎందుకా అని గమనిస్తున్నాను. రోడ్డుమీద ఉన్న ఒక కాగితం ముక్కను తీసి దగ్గరలో ఉన్న చెత్తకుండీలో వేసి, మళ్ళీ



SCERT ANDHRA PRADESH

www.apteachers.in

సైకిలెక్కి వెళ్ళిపోయింది. నేను చెప్తున్నదానిలో ఉన్న ప్రాధాన్యం మీకర్థమయిందా? ఆ చిన్నపాపకు అలా చేయమని ఎవరూ చెప్పలేదు. రోడ్డును శుభ్రంగా ఉంచాలన్న భావంలో రోడ్డుమీద పడి ఉన్న కాగితం ముక్కను చూసినప్పుడు దాన్ని ఎత్తివేసింది. ఆ ప్రాంతాన్ని అందంగా ఉంచాలన్న స్వాభావిక భావమది.

మీరు గనక చూస్తే, పరిశీలిస్తే, వింటే అప్పుడు తక్షణమే క్రియ జరుగుతుంది. పరిశీలించినప్పుడే విన్నప్పుడే చర్య తీసుకుంటారు. పరిశీలించడమెలాగో, వినడమెలాగో మీకు తెలిస్తే ఉన్నదాన్నంతటినీ మీరు గ్రహిస్తారు. పరిశీలించడం, వినడం నిజానికి ఒకటే. ఇదంతా ఒకే పని, కాబట్టి మీ చుట్టూ ఉన్నవాటిని గురించి తెలుసుకోండి. అది సహజంగా మిమ్మల్ని సున్నితంగా చేస్తుంది. మీరు (అంటే మీ శరీరం, మీ మొత్తం అస్తిత్వం పూర్తి మెలకువతో – జీవంతో) తొణికిసలాడతారు.

WDN3ZB

దయచేసి మీరిక్కడినుండి బయటకు వెళ్ళినప్పుడు ఎప్పుడైనా ఒక్కసారి ఇది ప్రయత్నించండి. పక్షులను, చెట్లను, అశుభ్రంగా ఉన్న వీధులను అన్నింటినీ చూడండి. మనుషులవంక చూడండి. మీ తల్లిదండ్రులవంక, ఉపాధ్యాయులవంక చూడండి. మీతో వారెలా మాట్లాడేదీ, ఏ మాటలు వాడేదీ చూడండి, వాళ్ళను విమర్శించవద్దు, ఎందుకంటే విమర్శను ఎవరూ ఇష్టపడరు. విమర్శించకుండా, అంచనావేయకుండా, నిరపేక్షతో ఊరక గమనించండి. మీరిలా చేస్తున్నప్పుడు వాళ్ళకు మీరు గమనించడం తెలుస్తుంది. దాని ప్రభావం వాళ్ళమీద చాలా ఎక్కువగా ఉంటుంది. మరింత జాగ్రత్తగా ఉండడం, అశుభ్రతను, అశ్రద్ధను తగ్గించుకుంటూ ఉండడం ఆరంభిస్తారు. దాని ప్రభావం మీమీద గూడా చాలా ఉంటుంది. రోజంతా మీరు పరిశీలిస్తూ వింటూ ఉంటే మీ శరీరం మీ మనసు ఎంతో సున్నితమవడం చూస్తారు. దానితో సహజమయిన క్రమశిక్షణలో ఉంటారు. క్రమశిక్షణ, సున్నితత్వం కలిసి ఉంటాయి. ఇవి చేయాలి మిగిలినవి చేయగూడదు అనుకుంటూ బలవంతంగా ఉండేవారు– ఉదాహరణకు ఉదయాన్నే త్వరగా లేచి వాళ్ళకిష్టంలేని పనులన్నీ చేస్తూ అదే క్రమశిక్షణనుకునేవారు– చాలా కఠినంగా ఉంటారు. కాని మీరు గమనిస్తూ, పరిశీలిస్తూ వింటూ ఉంటే స్వతస్సిద్ధంగా ఒత్తిడి లేకుండా అక్కడ ఒక క్రమత, సమన్వయత ఒక క్రమశిక్షణ సంభవమవుతుంది.

ప్రపంచంలో శాంతి ఉండాలంటే మీలో మీరు శాంతిగా ఉండాలి. ఈ పోటీ ప్రపంచంలో ఆనందంగా జీవించడంకోసం ముందు మీరు పోటీపడడం ఆపాలి. పోటీపడకుండా ఉండడం బహుకష్టమంటారు. చేస్తున్న పనిని ప్రేమించకపోవడంవల్లనే అలా ఉంటుంది. మీ పనిని మీరు ప్రేమిస్తూంటే మీకంటే ముందుకు ఎవరెళ్ళారో మీ వెనక ఎవరున్నారో పట్టించుకోరు. మీ సామర్థ్యాన్నంతా – అంటే మీ మనస్సును, హృదయాన్ని, మీ శరీరాన్ని అంతా – వెచ్చించి చేస్తారు.

ఎవరో ఒకరు చెప్పింది వినడం మీకు బాగా అలవాటయిపోయింది. మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్తుంటారు. గురువులూ చెప్తారు. ప్రజాభిప్రాయమూ చెప్తుంది. నిరంతరం ఏమి ఆలోచించాలో, ఏమి చేయాలో, వార్తాపత్రికలు, రేడియో, టెలివిజను అన్నీ చెప్తాయి. 'లేదు, నా అంతట నేను తెలుసుకోబోతున్నాను' అని చెప్పే సమయం మీకుండదు. ఎవరో మీకు ఎప్పుడూ చెప్తున్నప్పుడు ఏమవుతుందో తెలుసా? మీరసలు ఆలోచించరు. ఎవరో ఒకరు అన్నీ ఆలోచించి పెడుతుంటారు. వాళ్ళ ఆలోచనలను మాత్రలాగా మీరు మింగేస్తారు. వాటిని అర్థంచేసుకున్నామని మీరనుకుంటారు. అయితే మీరలా అర్థంచేసుకోరు.

మీ చిన్నతనంలో ఈ అసాధారణ ఊహాశక్తి ఉంటుంది. దాన్ని మీరు పెరుగుతున్నప్పుడు ఎందుకు పోగొట్టుకుంటారు? నదిని చూస్తున్నప్పుడు ఆ పడవలో మీరున్నట్లు, భయంకర తుఫానుల మధ్య తేలుతూ నదివైపు పోతున్నట్లు మిమ్మల్ని చిత్రించుకుంటారు. మీరేదో చరిత్ర చదువుతారు. దాన్ని గురించి ఆలోచించేటప్పుడు ఎంతో

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

కల్పితమయినవాటిని ఊహిస్తారు. మేఘాన్ని చూస్తున్నప్పుడు మీకది ఒక మేడ. దాని మధ్యన మీరుంటారు. గాలి శబ్దం వింటే మీకు శ్రవణానందాన్ని కలిగించే సంగీతాన్ని వింటున్నట్లుంటుంది. పెద్ద పక్షిని చూస్తూంటే దానివీపుమీద కూర్చుని ప్రపంచమంతా చుట్టివస్తున్నట్లు ఊహిస్తారు. చాలా డబ్బున్నట్లు, పేరున్నట్లు లేదా అందరూ విని మెచ్చుకునే అద్భుతమయిన వ్యక్తన్నట్లు, మిమ్మల్ని ఊహించుకుంటారు. మీ చిన్నతనంలో అద్భుతమైన ఈ ఊహాశక్తి ఉంటుంది. పెద్దవారవుతున్నకొద్దీ అది పోతుంది. ఎందువల్ల? (ఆలోచించండి).

రచయిత పరిచయం



జిడ్డు కృష్ణమూర్తిగారు మే 12, 1895న ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా మదనపల్లెలో జన్మించారు. వీరు ఆంగ్లంలో ధ్యానం, స్వేచ్ఛ, నీవే ప్రపంచం, గరుడయానం మొదలైన రచనలు చేశారు. కృష్ణమూర్తిగారు ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త.

మనిషి తనంతట తానుగా భయం, కట్టుబాట్లు, అధికారం, మూఢవిశ్వాసాలనుండి విముక్తి చెందాలని బోధించారు. అసలైన విప్లవం రావలసినది హృదయపు లోతులలో. మనిషిలో సమూలమైన పరివర్తన కలగకపోతే ఈ యుద్ధాలు, ఈ హింసాకాండ, ఈ విధ్వంసం ఇట్లాగే కొనసాగుతూ ఉంటాయి. తనను తాను పూర్తిగా అవగాహన చేసుకుంటూ హృదయంతో స్పందిస్తూ జీవించటంలోనే పరివర్తన సాధ్యమౌతుంది. అని తన రచనల ద్వారా, ప్రవర్తన ద్వారా నిరూపించారు.

పాఠంలోని ముఖ్యాంశాలు

- ఎలా చూడాలో, ఎలా పరిశీలించాలో, ఎలావినాలో తెలియనప్పుడు జీవితంలో ఎప్పటికీ దేన్నిగురించీ నిజమైన శ్రద్ధ చూపలేము. శ్రద్ధ చూపడం అంటే మనుషులపట్ల, మొక్కలపట్ల, జంతువులపట్ల, వస్తువులపట్ల స్పందన ఉండడం.
- పరిశీలించడంవల్ల మనలో ప్రజ్ఞ కలుగుతుంది. ప్రజ్ఞ ఉంటే అంతరంగంలో ఎలా దర్శించాలో తెలుస్తుంది. విమర్శనాత్మకంగా గమనించాలి,సరియైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని గమనించాలి.
- వినడం, మాట్లాడడం, పరిశీలించడంపై స్పష్టమైన అవగాహన ఉండాలి.
- పరిశుభ్రతకు ప్రాధాన్యాన్నిస్తూ, క్రమశిక్షణాయుత జీవితాన్ని గడపాలి, అప్పుడే మనం నిత్యచైతన్యవంతులం అవుతాం.
- పరిశీలించడంలో క్రమం, సమన్వయం ఉండాలి. అప్పుడే క్రమశిక్షణ అలవడుతుంది.
- ప్రపంచశాంతిని కాంక్షిస్తూ ప్రతిదానికీ పోటీ పడకుండా ప్రేమాభిమానాలు పెంపొందించుకోవాలి.

www.apteachers.in

ఇవి చేయండి

I. అవగాహన- ప్రతిస్పందన

అ) కింది అంశాల ఆధారంగా మాట్లాడండి.

1. సూర్యోదయసమయంలో మీచుట్టూ ఉన్న ప్రకృతి ఎలా ఉంటుంది?
2. శ్రద్ధ చూపడం అంటే ఏమిటి?
3. ఎలా వినాలి? ఎలా మాట్లాడాలి?

ఆ) కింది వాక్యాలు పాఠ్యాంశంలో ఎక్కడ వచ్చాయో గుర్తించి వాటి భావం రాయండి.

1. బిడ్డను ప్రేమించడం అంటే ఆ బాబు, పాప సరయిన విద్యను పొందేటట్లు చూడడం.
2. పరిశీలించకపోతే మీరు 'ప్రజ్ఞావంతలుగా' ఉండలేరు.
3. ప్రతిదాన్నీ ఉన్నది ఉన్నట్లుగా చూడడం ఒక కళ.
4. 'నా అంతట నేనే తెలుసుకోబోతున్నాను' అని చెప్పే సమయం మీకుండదు.
5. ఆ చిన్నపాపకు అలా చేయమని ఎవరూ చెప్పలేదు.

ఇ) కింది పేరాను చదవండి- సమాధానాలు రాయండి.

సర్ జగదీశ్‌చంద్రబోస్ బెంగాల్‌లోని విక్రంపూర్ అనే గ్రామంలో 1858 నవంబరు 30న జన్మించారు. మొక్కలమీదా జంతువులమీదా గాఢమైన ఆసక్తిని పెంచుకున్నారు. భౌతికశాస్త్రం అభ్యసించినప్పటికీ జీవశాస్త్రం అంటే ఆసక్తి ఎక్కువ. సొంతంగా ప్రయోగశాలను ఏర్పాటుచేసుకొని అనేక పరిశోధనలు చేశారు. మొక్కలను, జంతువులను, నిశితంగా పరిశీలించారు. మొక్కలకు కూడా ప్రాణం ఉందని కనుక్కొన్నారు. చెట్లు అర్ధరాత్రి నిద్రిస్తాయని ఉదయం 8 గంటల ప్రాంతంలో నిద్రలేస్తాయని చెప్పారు. మత్తుపదార్థాల ప్రభావం చెట్లపై కూడా ఉంటుందని నిర్ధరించారు.

1. జగదీశ్‌చంద్రబోస్ ఎప్పుడు ఎక్కడ జన్మించారు?
2. జగదీశ్ చంద్రబోస్‌కు జీవశాస్త్రం అంటే ఎందుకు ఆసక్తి?
3. చంద్రబోస్ తన పరిశోధనలో ఏమి కనుక్కొన్నారు?
4. చెట్లమీద పరిశోధన చేసి నిర్ధరించిన విషయమేమిటి?

SCERT ANDHRA PRADESH

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. ఎవరయినా దేన్నయినా నిజంగా పట్టించుకుంటున్నారో, ఏదో తెచ్చిపెట్టుకున్న మర్యాద ప్రదర్శిస్తున్నారో మనం చూస్తూ తెలుసుకోవచ్చు అని జిడ్డు కృష్ణమూర్తిగారు, అన్నారు. తెచ్చిపెట్టుకున్న మర్యాద అంటే ఏమిటి?
2. పరిశీలనకు, ప్రజ్ఞకు గల సంబంధాన్ని తెలపండి.
3. 'వల్లించడం' అంటే ఏమిటి? అది విద్యార్థికి ఉపయోగపడుతుందా, కాదా? ఎందువల్ల?
4. ప్రవర్తన అంటే ఏమిటి? అది ఎలా ఉండాలి?
5. శ్రద్ధ చూపడం అంటే ఏమిటి? విద్యార్థులు వేటిపట్ల శ్రద్ధచూపాలి?

www.apteachers.in

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. జీవితంలో 'క్రమశిక్షణ' అవసరం. ఎందుకో వివరించండి.
2. 'ప్రపంచంలో శాంతి' ఉండాలంటే ఏం చేయాలి? మీ అభిప్రాయం రాయండి.
3. చిన్నతనంలో ఉన్న ఊహాశక్తి పెద్దవారవుతున్నకొద్దీ ఎందుకు పోతుంది? ఆలోచించి రాయండి.

ఇ) సృజనాత్మకంగా స్పందించండి.

పాఠంలోని మొదటిపేరా ఆధారంగా చిత్రాన్ని గీయండి. దాని గురించి వర్ణించండి.

(లేదా)

మీ పాఠశాలలో 'ప్రపంచశాంతి' అనే అంశంపై మండలస్థాయి వ్యాసరచన పోటీ నిర్వహించాలని అనుకున్నారు. విద్యార్థులను ఆహ్వానిస్తూ కరపత్రం తయారుచేయండి.

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

మీ పాఠశాలలో ఒక విద్యార్థి రాష్ట్రస్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ జంబోరీలో పాల్గొని ముఖ్యమంత్రి చేతులమీదుగా బహుమతినందుకున్నాడు. అతన్ని అభినందిస్తూ పది వాక్యాలు రాయండి.

(లేదా)

మీ జిల్లాలో ఒక విద్యార్థి వ్యర్థంగా పారవేసిన వస్తువులతో అద్భుతంగా కళాఖండాలు తయారుచేశాడు. ఆ వార్తను మీరు పత్రికలో చూశారు. అతన్ని ప్రశంసిస్తూ పత్రికకు లేఖ రాయండి.

III. భాషాంశాలు

పదజాలం

అ) ఇచ్చిన వాక్యాలు ఆధారంగా కింద గీత గీసిన పదాలకు అర్థాలను గ్రహించి మరో వాక్యం రాయండి.

1. <u>ఇంద్రధనుస్సులో</u> రంగులను చూస్తే <u>విస్మయం</u> కలుగుతుంది.
2. మనం ప్రతిరోజూ <u>ప్రాతఃకాలంలో</u> నిద్రలేవాలి.
3. వెన్నను చేతితో తాకితే <u>మృదువుగా</u> ఉంటుంది.
4. <u>ప్రవర్తన</u> సరిగా లేనివారు జీవితంలో కష్టాల్లో పడతారు.
5. ఆదర్శానికి, ఆచరణకు <u>సమన్వయం</u> ఉండడం వాంఛనీయం.

ఆ) కిందివాటిలో ఆత్మవిశ్వాసం ప్రకటించడానికి ఉపయోగపడే పదాలున్నాయి. వాటిని వేరుచేసి వాక్యాలు రాయండి.

తనంతట తాను, దురదృష్టం, కాఠిన్యం, తెలుసుకోడం, క్లిష్టం, నిజంచెప్పడం, అసాధారణం, పనిని ఇష్టపడడం, స్వతస్సిద్ధం.

ఇ) కింది వాక్యాలలో ప్రకృతి పదాలను గుర్తించండి. వాటి ఎదురుగా వికృతులను ఎంపిక చేసుకొని రాయండి.

1. ఆకాశంలో మబ్బులను చూశారా! ....
2. సరైన ఆహారాన్ని తీసుకోవాలి. ....
3. నెమలి జాతీయపక్షి. ....
4. ఉపాధ్యాయుడు బడిలో పాఠాలతోపాటు క్రమశిక్షణ నేర్పుతాడు........................

(వికృతి పదాలు: ఓగిరం, సంద్రం, పక్కి, దెస, ఒజ్జ, గారవం, ఆకసం, బాస, సాకిరి)

www.apteachers.in

వ్యాకరణం

ఈ) కిందివాక్యాన్ని పరిశీలించి, అది ఏ రకమైన వాక్యమో గుర్తించండి. క్రియా భేదాలను కూడా గుర్తించండి.

1. రమ రోడ్డుమీద ఉన్న ఒక కాగితం ముక్కను తీసి, దగ్గరలోనున్న చెత్తకుండీలో వేసి, మళ్ళీ సైకిలెక్కి వెళ్ళిపోయింది.

   అ) సామాన్య ఆ) సంయుక్త ఇ) సంశ్లిష్ట ( )

(పై వాక్యంలో ఉన్న అసమాపక క్రియలను రాయండి.)

2. ఎక్కడ? ఎప్పుడు? ఎందుకు? ఎవరు? ఏమిటి? అనే పదాలను ఉపయోగించి ప్రశ్నార్థక వాక్యాలు తయారుచేయవచ్చునని మీకు తెలుసు. వాక్యం చివరలో 'ఆ' అనే ప్రత్యయాన్ని చేర్చి కూడా ప్రశ్నవాక్యంగా మార్చవచ్చు. ఇలాంటి ప్రశ్నా వాక్యాలను రకానికి ఒకటి చొప్పున మీ పాఠ్యపుస్తకం నుంచి ఉదాహరణలు వెతికి రాయండి.

ఉదా- దైన్యస్థితిని చూస్తారు + ఆ = దైన్యస్థితిని చూస్తారా?

3. ఒక వస్తువు స్వభావాన్ని/ధర్మాన్ని తెలిపే క్రియలను, నిత్య సత్యాలను తెలిపే వాటిని "తద్ధర్మ" క్రియలు అంటారు. ఉదయిస్తాడు, అస్తమిస్తాడు, ఎగురుతుంది మొదలైనవి. ఇలాంటి క్రియలను మీపాఠంలో వెతికి రాయండి.

HDHZ1Y

ఉ) రుగాగమసంధి

పేద + ఆలు - పేద+ర్+ఆలు = పేదరాలు

పై రెండు పదాలకు మధ్య 'ర్' అనేది వచ్చి పక్కనున్న 'ఆ' అనే అచ్చుతో కలిస్తే 'రా' అయింది. అదెలా వస్తుందంటే "పేద, బీద, బాలింత, ఇలాంటి పదాలకు 'ఆలు' అనే శబ్దం పరమైతే ఇలా రుగాగమం(ర్) వస్తుంది. రెండు పదాలలో ఏ అక్షరాన్నీ కొట్టివేయకుండా కొత్తగా అక్షరం వస్తే ఆగమం అంటారు.

1. పేదాది శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైతే కర్మధారయంలో రుగాగమం వస్తుంది.

పేద (విశేషణం) - ఆలు (స్త్రీ) (నామము)

మనుమ + ఆలు = మనుమరాలు   బాలింత + ఆలు = బాలింతరాలు

కర్మధారయంలో తత్సమపదాలకు ఆలు శబ్దం పరమైతే పూర్వపదం చివరనున్న అత్వానికి ఉత్వమూ, రుగాగమమూ వస్తాయి.

ధీరురాలు = ధీర + ఆలు (ధీర + ఉ + ర్ + ఆలు) = ధీరురాలు

గుణవంత + ఆలు - గుణవంత + ఉ + ర్ + ఆలు; గుణవంతురాలు.

మరికొన్ని ఉదాహరణలు రాయండి.

SCERT ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

మనచుట్టూ ఉండే ప్రతి ప్రాణిలో ఏదో ఒక గొప్పదనం ఉంటుంది. మీరు చూసిన పక్షుల, జంతువుల లక్షణాలను, ప్రత్యేకతలను పట్టిక రూపంలో రాసి ప్రదర్శించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HE6V3L

www.apteachers.in

మనకు విలువలు లేకపోయినా
భాషకు విలువలు లేకపోయినా
జాతికి దుర్గతి తప్పదు !

భాష విలువలు కాపాడటానికి నిర్దిష్టమయిన నియమావళి, కట్టుదిట్టమయిన యంత్రాంగం అవసరం. అచ్చమయిన తెలుగు మాట్లాడటానికి ప్రజలు పండితులు కానక్కరలేదు. విద్యావంతులు కానక్కరలేదు. గొప్పగొప్ప గ్రంథాలు చదవనక్కరలేదు. మనిషి పుట్టినప్పటి నుంచి పెరిగే కొద్దీ మాతృభాషలోని మెళకువలను తనకు తెలియకుండానే నేర్చుకుంటాడు.

12 గిడుగు వేంకట రామమూర్తి

కొందరు పుడుతూనే గొప్పవారుగా పుడతారు. కొందరు స్వయంశక్తిచేత, స్వయంకృషిచేత జీవితంలో గొప్పతనం సాధిస్తారు. మరికొందరికి పరిస్థితుల ప్రాబల్యం గొప్పతనాన్ని ఆపాదించి పెడుతుంది. మహాపురుషుల జీవితాలు తరవాతి తరాలమీద కూడా ప్రభావాన్ని చూపుతాయి.

గిడుగువారి నివాసస్థలం తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురానికి మైలు దూరంలో ఉన్న ఇందుపల్లి గ్రామం. 1830లో కోనసీమలో అనావృష్టివల్ల కరువుకాటకాలు సంభవించాయి. ఈ ప్రాంతం నుంచి ఎన్నో కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్ళాయి. అలా రామమూర్తిగారితండ్రి వీర్రాజుగారు కూడా ఉద్యోగం కోసం విజయనగరం వలస వెళ్ళారు. ఈ విధంగా గిడుగువంశంవారు విజయనగరం వాస్తవ్యులయారు.

SCERT ANDHRA PRADESH

బాల్యం- విద్యాభ్యాసం

గిడుగు వీర్రాజు, వెంకమాంబ పుణ్యదంపతులకు 29.8.1863న రామమూర్తిగారు జన్మించారు. పర్వతాల పేటలో రామమూర్తిగారి అక్షరాభ్యాసం, పాఠశాల విద్యసాగింది. కీర్తిశేషులు వారణాసి గున్నయ్య శాస్త్రిగారు వీరికి రాయడం, చదవడం నేర్పించారు. గిడుగు వీర్రాజుగారు తీరిక సమయాల్లో భారతం, భాగవతంలోని పద్యాలు, బాలరామాయణంలోని కొన్ని శ్లోకాలు చదివించేవారు. మెట్రిక్యులేషన్ పాసై పర్లాకిమిడి రాజాగారి మిడిల్‌స్కూల్‌లో మొదట ఫస్ట్‌ఫారం టీచరుగా చేరారు.

ఉద్యోగం - వివాహం

ఎఫ్.ఎ.పరీక్షలో ఉత్తీర్ణులయాక ఆ వెంటనే హైస్కూలు టీచరుగా మారారు. కందికొండ రామదాసు పంతులుగారి కుమార్తె అన్నపూర్ణతో, 1879లో రామమూర్తిగారికి 16వ ఏట వివాహం జరిగింది. 1885లో

www.apteachers.in

రామమూర్తిగారికి పుత్రుడు జన్మించాడు. ఆయన పేరు వెంకటసీతాపతి. రామమూర్తిగారికి ఆశ, తొందర ఎక్కువ. తనకు వచ్చిన చదువంతా ఒక్కసారే విద్యార్థికి చెప్పాలన్న తాపత్రయం. చెప్పిన విషయాలు వెంటనే గ్రహించకపోతే విపరీతమైన కోపం. అందుకే 'అన్నప్రాశన నాడే ఆవకాయ పెడతాడీ రామమూర్తి' అనే వారట సహాధ్యాయులు.

కుటుంబ జీవితం

రామమూర్తిగారి ఇల్లాలు అన్నపూర్ణమ్మగారు పెద్దగా చదువుకోలేదు. భర్త చదువుమీద శ్రద్ధచూపుతుంటే ఇంటిని నిర్వహించే బాధ్యతంతా ఆమెమీదనే వేసుకొని రామమూర్తిగారికి దీక్షగా చదువుసాగే వాతావరణానికి వేదికను కల్పించారు. రామమూర్తిగారు తమ తండ్రిగారిలాగ మంచి సాహసి. జీవితంలో వచ్చే మార్పులను వెరవకుండా ఆహ్వానించగల తత్త్వం. అప్పట్లో రైలు మార్గాలు లేవు. రెండు మూడు కుటుంబాలు కలిసి ఎడ్లబండి కట్టించుకుని ప్రయాణించేవారు.

గిడుగువారి స్నేహితులంతా ఒక ఎత్తు. ఆప్తమిత్రుడూ, ఆత్మీయుడూ అయిన గురజాడ వేంకట అప్పారావు ఒక ఎత్తు. రెండు వేర్వేరు గ్రామాల నుంచి వచ్చిన ఇద్దరు "జీ.వీ." (గిడుగు వేంకటరామమూర్తి, గురజాడ వేంకట అప్పారావు)లు ఒకే ఏడాది ఒకే బడిలో చదవడం గొప్ప సంఘటన. భాషా సాహిత్య సామాజిక విషయపరంగా ఇద్దరి మనస్తత్త్వాలూ ఒకటే.

శ్రీ గురజాడ అప్పారావు 1880లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అప్పుడప్పుడే కవిత్వం రాయడం ప్రారంభించారు.

అప్పారావుగారి తొలికథ 'దిద్దుబాటు' అద్వితీయమైన కథ. 1910లో 'ఆంధ్రభారతి' మాస పత్రికలో తొలిసారిగా ప్రచురణ అయింది. ఆయన రచనల్లో కన్యాశుల్కం చాలా గొప్ప నాటకం. కొండు భట్టీయం, బిల్హణీయం అసంపూర్తి నాటకాలు.

అప్పారావుగారి మార్గం నవీనం. ప్రతిభ అనన్యసామాన్యం. అనుభవం అపారం. భాష సజీవం. భావాలు సంచలనం. అందుకే మహాకవి శ్రీశ్రీ "ఆదికాలంలో తిక్కన, మధ్యకాలంలో వేమన, ఆధునిక కాలంలో గురజాడ మహాకవులు"–అన్నారు. గురజాడ రాసిన గేయాలన్నీ కలిపితే ఇరవైకి తక్కువే. అవే ఆయన్ని మహాకవిని చేశాయి.

గురజాడవారి "ముత్యాలసరాలు" ప్రభావం అనంతర కవుల మీద ప్రసరించింది.

SCERT ANDHRA PRADESH

సవరల అభివృద్ధికోసం కృషి

రామమూర్తిగారు 1936 వరకు పర్లాకిమిడిలోనే స్థిరనివాసం ఏర్పరచుకొన్నారు. అక్కడ కొండ ప్రాంతంలో నివసించే సవరలు విద్యాగంధం లేకుండా ఉన్నారు. వీరికోసం బడులు పెట్టించి చదువు చెప్పించాలనే కోరిక రామమూర్తిగారికి కలిగింది. ఇందుకోసం 1892లో సవరభాష నేర్చుకోడం ప్రారంభించారు. ఒక సభలో సవరల విద్యాభివృద్ధికోసం ప్రభుత్వంవారు సవరదేశంలో పాఠశాలలు ఏర్పాటుచేయాలని, అందుకు రామమూర్తిగారు సహాయపడగలరని 1894లో గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ అంగీకరించారు. కాని, ఆనాడు జిల్లా కలెక్టరుగా ఉన్న మెక్కార్టే దొరకు, సవరలకు చదువు చెప్పించి నాగరికులను చేయడం ఇష్టంలేదు. అందుచేత రామమూర్తి పంతులుగారు చేసిన ప్రయత్నం అప్పటికి నెరవేరలేదు.

సవరభాషా సవరపాటలూ నేర్చు[illegible]తిరగడంతో రామమూర్తి పంతులుగారికి మలేరియా జ్వరం వచ్చింది. 'క్వినైన్' అనే మందును 40 రోజులు సేవించడంవల్ల చెవుడు వచ్చింది. ఇది తగ్గడానికి ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేకపోయింది. వీరి చారిత్రక పరిశోధనకృషి మాత్రం కొంతవరకు ఫలించింది. సవరభాషపై కృషిచేసి తెలుగు- సవర నిఘంటువును రచించారు. సవరపాటలూ సవరకథలూ కొన్ని సవరభాషలోనే రాసి పెట్టుకొన్నారు. సవరభాషకు వ్యాకరణం రచించడానికి కృషిచేశారు. ఇందుకు మామిడల్లం కుమారస్వామి పంతులుగారు సహకరించారు. రామమూర్తిపంతులుగారికి 'తాడు' అనే పేరుగల పైడి(పానో) వాడు సవరభాష నేర్పాడు. రామమూర్తి పంతులుగారు సొంతధనం వెచ్చించి, సవరల కోసం బడులు పెట్టించారు. 30 సంవత్సరాలు నిర్విరామంగా విద్యాబోధన చేసిన రామ్మూర్తి పంతులుగార్కి 1913లో 'రావుసాహెబ్' బిరుదును బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చింది. 1934లో కైజర్-ఇ-హింద్ సువర్ణపతకాన్ని బ్రిటిష్ ప్రభుత్వం రామమూర్తిగారికి బహుమతిగా ఇచ్చింది.

www.apteachers.in

నిఘంటువు- వ్యాకరణం రచన

గ్రాంథిక భాషావాదులు వ్యావహారికభాషావాదులకు వ్యతిరేకంగా ఆంధ్రసాహిత్య పరిషత్తు స్థాపించారు. దీనిద్వారా సాహిత్యపరిషత్ పత్రిక అనే మాసపత్రికను ప్రచురింపసాగారు. సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి పూనుకున్నారు.

గ్రాంథిక భాషావాదులకు పోటీగా వ్యావహారిక భాషావాదులు కూడా ఒక పత్రిక నడపడం, నవ్యాంధ్ర వ్యాకరణం రాయించదలచడం, వ్యవహారంలో ఉన్న పదాల అర్థచ్ఛాయలన్నింటిని సప్రయోగంగా వివరిస్తూ వ్యుత్పత్తిని, అర్థవిపరిణామాన్ని సూచిస్తూ ఒక నిఘంటువు తయారుచేయాలనుకున్నారు. దానికోసం రామమూర్తిగారు సేకరించిన సమాచారాన్ని వీరేశలింగంపంతులుగారికి ఇచ్చారు. కాని కొన్ని నెలలకే వీరేశలింగంగారు స్వర్గస్థులవడంతో ఆ వ్యాకరణ రచన జరగలేదు. గ్రాంథిక భాషావాదులకున్న అంగబలం, అర్థబలం వ్యావహారిక భాషావాదులకు లేకపోవడంవల్ల రామమూర్తి పంతులుగారు పర్లాకిమిడిలో ఆరంభించిన 'తెలుగుపత్రిక' ఏడాదికంటే ఎక్కువ నడవలేదు.

SCERT ANDHRA PRADESH

వ్యావహారిక భాషోద్యమం

గిడుగు రామమూర్తి పంతులుగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమం విస్తృత ఫలితాలను సాధించింది. విద్యాలయాల్లో ప్రాచీన తెలుగుకావ్యాలను బోధించే బోధనభాషగా ప్రాచీన కావ్యభాషను కాక ఆనాడు పండితుల నిత్యవ్యవహారంలో ఉన్న శిష్ట వ్యావహారిక భాషను వాడుక చేయాలని, విద్యార్థులకు శిష్టవ్యావహారికంలో రాసే అవకాశం ఉండాలని మాత్రమే ఆదిలో వ్యావహారిక భాషోద్యమం ప్రతిపాదించింది. 'జీవద్భాషకు నియామకుడు రచయితే కాని లాక్షణికుడూ, వ్యాకరణ కర్తాకాదు' అని రామమూర్తిపంతులుగారు స్పష్టంచేశారు.

ప్రధానలక్ష్యం

1907 నుండి 1910వరకు జరిగిన వార్షిక సమావేశాల్లో రామమూర్తి పంతులుగారు జీవద్భాష ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, పాఠశాలల్లో విద్యార్థులకు బోధనభాషగా శిష్ట వ్యావహారికమే ఎందుకు ఉండాలో అనేక ఉపపత్తులతో నిరూపిస్తూ ప్రసంగించేవారు.

www.apteachers.in

10.3.1933 నుండి 3 రోజులపాటు అభినవాంధ్రకవి పండిత సభ జరిగింది. ఆధునిక వ్యావహారికమే బోధనాభాషగా ఉండాలని తీర్మానించింది. వ్యావహారికభాషను ప్రతిష్ఠించడంలో విశ్వవిద్యాలయాలూ, ప్రభుత్వం వెనుకంజ వేసినా పత్రికలు మాత్రం రామమూర్తిగారి వాదానికి పూర్తి సహకారం ఇచ్చాయి.

విశ్వవిద్యాలయాలు వాడుకభాషను ఆమోదించడం ఆలస్యమయినా పత్రికలు, రేడియోలు, సినిమాలు వ్యావహారిక భాషను ఆమోదించాయి. రామమూర్తిపంతులుగారిచేత ఉత్తేజితులైన చాలామంది రచయితలు వాడుక భాషలో గ్రంథాలు రచించి సాహిత్యభాషగా, కవిత్వభాషగా వ్యావహారిక భాషే మరింత గొప్పదని రుజువు చేశారు కూడా.

"ప్రజల్లో విద్య వ్యాపిస్తేగాని సంఘం వృద్ధిలోకి రాదు" అని రామమూర్తిపంతులుగారు 1940 జనవరి 15న తమ సందేశంలో పేర్కొన్నారు.

1968లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అకాడమీని స్థాపించింది. పాఠ్యపుస్తకాలు వ్యావహారిక భాషలో ప్రచురిస్తున్నారు. 1969లోనే పి.హెచ్.డి. చేసే విద్యార్థులు తమ పరిశోధన వ్యాసాలను వ్యావహారికంలో రాయడానికి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం అనుమతించింది. 1973లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కూడా ఆమోదించింది. 1911లో రామమూర్తి పంతులుగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమం 1973 నాటికి విజయవంతమయింది. అంటే వ్యావహారిక భాషోద్యమం 62 ఏళ్ళు సాగింది.

SCERT ANDHRA PRADESH

బహుముఖ ప్రజ్ఞాశాలి

గిడుగు రామమూర్తిగారిది మహోన్నత వ్యక్తిత్వం. ఆయనకు నిరుపమానమైన మానవతాదృష్టి ఉంది. చైతన్యపూరిత ఘట్టాలతో కూడిన ఆయన చరిత్ర భావితరాలకు మార్గదర్శకం అవుతుంది. డేనియల్ జోన్స్ వంటి బ్రిటిష్ ధ్వనిశాస్త్రవేత్తలతో చర్చలు, ఒట్టోయస్పర్సన్ వంటి భాషాశాస్త్రవేత్తలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన అంతర్జాతీయ భాషాశాస్త్రవేత్త, కావ్యభాషా పరిశోధకులు, స్టెన్‌కోనో, హుల్ష్‌లు నిర్మించిన 'ఎపిగ్రాఫియా ఇండికా' సంపుటాల్లోను, స్వీకరించబడిన నిర్ణయాలు ప్రకటించిన శాసన పరిశోధకులు. థర్‌స్టన్ రచించిన సంపుటాల్లో సవరజాతికి చెందిన అంశాలకు పరిశోధక రచనలుచేసిన శాస్త్రవేత్త.

1930లో సవరభాషకు వర్ణనాత్మక వ్యాకరణం రచించారు. ఇది అంతర్జాతీయ ధ్వని లిపితో రాసిన మొదటి వ్యాకరణం అని ప్రొఫెసర్ డేవిడ్ స్టాంప్ పేర్కొన్నారు. రామమూర్తి పంతులుగారు చేపట్టిన అన్ని కార్యక్రమాలకూ మహనీయమైన మానవతాదృష్టే మూలం. 1913లో గిడుగువారు ప్రకటించిన A Memorandam on Modern Telugu అనే ఆంగ్లరచన ద్వారా అప్పటి భాషాస్థితిపైన, విద్యావిధానంపైన వారి దృక్పథం తేటతెల్లమవుతుంది. పాఠశాల పుస్తకాల్లోనే కాకుండా ప్రభుత్వం ప్రజలతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాల్లో కూడా వాడుకభాషే వాడాలని సూచించారు. తెలుగుభాషా బోధన విద్యార్థులందరికీ నిర్బంధంగా ఉండాలని, తెలుగులోనే శాస్త్రవిజ్ఞానం అభ్యసించాలని తద్వారానే ఆధునికభాషాభివృద్ధి చెందుతుందని రామమూర్తి పంతులుగారు విశదీకరించారు.

ప్రతిభాశాలి

గిడుగు రామమూర్తి పంతులుగారు గొప్ప భాషాశాస్త్రవేత్త, పరిశోధకుడు, గ్రంథ పరిష్కర్త, శాసనపరిష్కర్త, పత్రికా రచయిత, విద్యావేత్త, ప్రజాస్వామికవాది, మానవతావాది. భాషాబోధన గురించే కాకుండా శాస్త్ర విషయాల బోధన గురించి కూడా గిడుగువారు విద్యాశాఖాధికారిగా ఉన్న జె.ఎ.ఏట్సుతో చర్చించేవారు. వీరిద్దరూ కలిసి

www.apteachers.in

'ద టీచర్' పత్రిక స్థాపించారు. పంతులుగారు నడుస్తున్నా, కూర్చున్నా, మిత్రులు కలిసినా తెలుగుభాష గురించే ఆలోచిస్తూ ఉండేవారు. సందర్భం ఏదైనా ఆయన మాటల్లో తెలుగుభాష ప్రస్తావన తప్పక రావలసిందే.

ఆయన దత్తపుత్రిక శారదాంబగారు నవ్వుతూ, 'గ్రాంథిక భాషను ఎవ్వరూ చదవకూడదంటారా?' అని రామమూర్తిగారితో అన్నారు. అప్పుడు రామమూర్తిగారు "నేను గ్రాంథికభాషకు వ్యతిరేకిని కాదు. తెలుగుభాషలో పాండిత్యం సంపాదించాలన్నా, భాషాస్వరూపం తెలుసుకోవాలన్నా, గ్రాంథిక భాషను తప్పకుండా అభ్యసించాలి. తెలుగుభాషకు ప్రాణవాయువు వంటిది సంస్కృతం, దాన్ని కూడా అభ్యసించడం అవసరం. ప్రజలకు ఉపయోగపడే గ్రంథాలను కృతకభాషలో రచించి భేషజాన్ని ప్రదర్శించవద్దంటాను". అన్నారు. రామమూర్తిగారి వ్యావహారిక భాషావాదాన్ని వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి పండితులు కూడా ఆమోదించారు.

ఇటువంటి మహనీయుల జీవితాలు ఎందరు వినిపించినా, రాసినా ఇంకా మిగిలే ఉంటాయి. వారు తను పుట్టిన గ్రామాన్ని మాతృసమానంగా ప్రేమించారు. 1940 జనవరి 22వ తేదీన గిడుగు రామమూర్తిగారు కీర్తిశేషులయారు.

మనకు విలువలు లేకపోయినా, భాషకు విలువలు లేకపోయినా జాతికి దుర్గతి తప్పదు. భాష విలువలు కాపాడటానికి నిర్దిష్టమయిన నియమావళి, కట్టుదిట్టమయిన యంత్రాంగం అవసరం. అచ్చమయిన తెలుగు మాట్లాడడానికి ప్రజలు పండితులు కానక్కరలేదు. విద్యావంతులు కానక్కరలేదు. గొప్పగొప్ప గ్రంథాలు చదవనక్కరలేదు. మనిషి పుట్టినప్పటి నుంచి పెరిగే కొద్దీ మాతృభాషలోని మెళకువలను తనకు తెలియకుండానే నేర్చుకుంటాడు.

తెలుగునాట తెలుగువాడై పుట్టిన ప్రతిఒక్కరూ గిడుగు వేంకట రామమూర్తిగారి ఆశయసాధనకు కృషి చేయడం అవసరం.

SCERT ANDHRA PRADESH

ప్రశ్నలు

HEFR59

I. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. గిడుగు వేంకట రామమూర్తిగారి జీవిత విశేషాలను సంక్షిప్తంగా రాయండి.
2. రామమూర్తి పంతులు గారి రచనలను గురించి తెల్పండి.
3. రామమూర్తిగారు బహుముఖ ప్రజ్ఞాశాలి' అనే వాక్యాన్ని మీరెలా సమర్థిస్తారు.
4. వ్యావహారిక భాషావాదంవల్ల విద్యార్థులకు మేలే జరుగుతుందని మీరనుకుంటున్నారా? కారణాలు రాయండి.
5. గురజాడ అప్పారావుగారిని గురించి రాయండి.

www.apteachers.in

13. భూమి పుత్రుడు

- దువ్వూరి రామిరెడ్డి

చదవండి - ఆలోచించండి - చెప్పండి

మనిషి జీవించడానికి ముఖ్యంగా కావలసినవి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్ట, నివసించడానికి ఇల్లు- ఈ మూడు అవసరాలు తీరాలంటే ప్రకృతిలోని మొక్కలు, చెట్లే ఆధారం. అవి ఎక్కడెక్కడో చెల్లాచెదురుగా ఉంటే వాటినుంచి తమ అవసరాలు తీర్చుకొనేవాడు ఆదిమానవుడు. కాలక్రమేణ మానవ అవసరాలు ఎక్కువ కావడంతో, ఆయా మొక్కలను, చెట్లను ప్రత్యేకంగా పెంచడం మొదలుపెట్టాడు. దానికే వ్యవసాయం అని పేరు పెట్టాడు. రాను రాను ఆ వ్యవసాయం ప్రధాన వృత్తిగా మారింది. దాని ఆధారంగా మానవుడి నాగరికత కూడా పెరిగింది.

ప్రశ్నలు

1. మనిషికి కావలసిన ముఖ్యావసరాలు ఏవి?
2. ఆదిమానవుడు మొదట్లో తన అవసరాలను ఎలా తీర్చుకొనేవాడు?
3. వ్యవసాయం ఎలా మొదలయింది?
4. వ్యవసాయం వలన ఏమి పెరిగింది?
5. వ్యవసాయం చేసేవారిని ఏమని పిలుస్తారు?

PRADESH

ఉద్దేశం :

రైతు తొలకరితో వ్యవసాయక్షేత్రంలో ప్రవేశించి విత్తువిత్తి, కలుపుతీసి, మందుచల్లి, నీరుగట్టి, పసిబిడ్డలా పైరును పోషించుకుంటాడు. పంటనూర్చి కళ్ళాల నుండి ధాన్యాన్ని ఇంటికి చేర్చే రైతు మనకే కాక పశుపక్ష్యాదులకు కూడా ఆహారాన్ని ప్రసాదిస్తున్నాడు. అలాంటి రైతును గురించి తెలియజేయడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

ప్రస్తుత పాఠం దువ్వూరి రామిరెడ్డి గారు రాసిన "కృషీవలుడు" అనే కావ్యం లోనిది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

*చ॥ మనుజసమాజనిర్మితి సమంబుగ [illegible]
త్తి నియత, మట్టి ధార్మికవిధిం జిరకాలము గౌరవంబుతో
మనిచిరి నీ పితామహుల మాంద్యసుశీలురు సర్వవృత్తిపా
వన కృషిజీవనైక పరిపాలన లోకహితార్థకాంక్షులై 1.

తే॥ శ్రమలు లేకయె ఫలములు దుముకబోవు
పిండికొలదియె రొట్టె; యోపిన విధాన
కష్టపడుము కృషీవలా, కలుగు సుఖము
ఉత్తయాసలకన్న మే లుద్యమంబు 2.

తే॥ నేలనూతుల కుగ్గాలు నిలుపువారు,
బోడితలకు మోకాళ్ళకు ముడులువెట్టు
వారు, చిటికెల పందిళ్ళు పన్నువారు
నిన్నుఁ బోలరు, తమ్ముడా, యెన్నడైన 3

తే॥ సైరికా, నీవు భారతక్ష్మాతలాత్మ
గౌరవ పవిత్రమూర్తివి! శూరమణివి!
ధారుణీపతి పాలనదండ మెపుడు
నీహలంబు కన్నను బ్రార్థనీయమగునె? 4



తే॥ దైనికావశ్యకమ్ముల దాటిపోవ

www.apteachers.in

వెగుర తెక్కలురాని నీ యిచ్ఛలెపుడు;
పైరుపచ్చలె యవధిగాఁబ్రాకుచుండు
నీ విచారము, నూహయు, నిపుణతయును 5

తే॥ ప్రొద్దువొడిచిన దాదిగా ప్రొద్దుగ్రుంకు
వఱకు కష్టింతువేగాని యిరుగుపొరుగు
వారి సంపదకై యీసు గూరబోవ
వెంత నిర్మలమోయి, నీహృదయకళిక! 6

తే॥ ఉండి తిన్నను లేక పస్తున్నగాని
యాసచేయవు పరుల కష్టార్జితంబు!
నాకలెత్తగ నీపంచ కరుగు నతిథి
తినక, త్రావక, పోయిన దినములేదు 7

తే॥ కృషి సకల పరిశ్రమలకు కీలుచీల;
సత్పరిశ్రమ వాణిజ్యసాధనంబు,
అఖిల వాణిజ్యములు సిరికాటపట్లు
సిరియె భోగోపలబ్ధికి జీవగఱ్ఱ 8

తే॥ కావున కృషీవలా, నీవె కారణమవు
సాంఘికోత్కృష్ట సౌభాగ్య సౌఖ్యములకు;
ఫల మనుభవించువారలు పరులు; నీకుఁ
గట్టఁ గుడువను కఱవె యెక్కాలమందు! 9

*మ॥ ఫలము ల్మెక్కెడివారు తత్ఫల రసాస్వాదక్రియాలోలురై
పలుమాఱమ్మధురత్వమున్నుతుల సంభావింతురేగాని, త
త్ఫల హేతుక్రమవృక్షముం దలపరెవ్వారైన, నట్లే రమా
కలితు ల్భోనములన్ భుజించుచు నినుం గన్నెత్తియుంజూతురే? 10

www.apteachers.in

ఉ॥ అట్టి కృతఘ్నులన్ మనమునందుఁ దలంపక సేద్యనాద్యపున్
ఘట్టన నస్థిపంజరముగా తనువెండినగాని, వర్షముల్
పట్టినగాని, క్షామములు వచ్చినగాని శరీరసత్త్వమే
పట్టుగ స్వశ్రమార్జితము పట్టెదు నన్నము దిందు వెప్పుడున్! 11

తే॥ ఓ కృషీవల! నీవు కష్టోత్కటంపు
దుర్భరావస్థ యందె తోదోపువడగ
నెవరు శాసించువారు, నీకేమి కొదవ?
ఆత్మవిజ్ఞానమయముగా నలవరింపు 12

తే॥ జీవనస్పర్ధ సామాన్య చేష్టయైన
కాలమున వ్యక్తివాద మగ్రత వహించు
సత్త్వవిరహితు డన్యభోజ్యత నశించు
నర్హజీవియె యంతరాయముల దాటు 13

తే॥ కాన జీవనసంగ్రామ కార్యమందు
విజయి వగుటకు శౌర్యంబు, విద్య, బుద్ధి,
సత్యసంధత, యాత్మవిశ్వాస మనెడు
నాయుధంబుల విడవకు హాలికవర్య 14

ANDHRA PRADESH

కవి పరిచయం

శ్రీ దువ్వూరి రామిరెడ్డిగారు 09.11.1895న నెల్లూరు జిల్లాలో జన్మించారు. ఈయన 19వ ఏట సాహిత్యరంగంలో ప్రవేశించి నలజారమ్మ, వనకుమారి, కృషీవలుడు, జలదాంగన, యువకస్వప్నము, కడపటివీడ్కోలు, పానశాల-కావ్యాలను, నక్షత్రశాల-నైవేద్యము, భగ్నహృదయము, పరిశిష్టము, ప్రథమకవిత్వము అనే ఖండకావ్యాలను రచించారు. సంస్కృతం తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచి, లాటిన్, జర్మన్, బెంగాలీ, పర్షియన్, ఉర్దూ, తమిళభాషలలో పండితులు. ఈయన 11.09.1947 నాడు కన్నుమూశారు. వీరికి 'కవికోకిల' అను బిరుదు కలదు.

దువ్వూరివారి రచనాశైలి సరళసుందరంగా వుంటుంది. పాతకొత్తల, ప్రాక్పశ్చిమాల కలయికతో అందాన్ని సంతరించుకున్నది. విశ్వశాంతి, దేశభక్తి, మానవతావాదం, అభ్యుదయం ఈయన రచనలలో ప్రస్ఫుటంగా కనిపిస్తూ మనకు మేలుకొలుపు పాడుతూ ఉంటాయి.

భావాలు

1. మానవసమాజ నిర్మాణంలో భాగంగా నీకొక ముఖ్యమైన వృత్తిని అప్పగించడం జరిగింది. అది వ్యవసాయ వృత్తి. వృత్తులకెల్లా ఇది ఉత్తమమైనది. ప్రపంచానికి మేలు చేకూర్చడానికి నీ పూర్వికులు ధర్మబుద్ధితో, చాలా గౌరవంతో ఈ వృత్తిని నిర్వహిస్తూ వచ్చారు.

2. కృషీవలా! శ్రమ చేయకుండా [illegible] కదా! శక్తివంచన లేకుండా కష్టపడు. నీకు సుఖం కలుగుతుంది. కేవలం ఉత్త ఆశలతో జీవించడంకన్నా ప్రయత్నం చేయడం మంచిది.

www.apteachers.in

3. తమ్ముడా! లోకంలో కొందరు చిత్రంగా ఉంటారు. వీరిలో కొందరు చిన్నతాడు కట్టిన చిన్నచెంబుతో నేలనూతిలో నీళ్ళు తోడేవారు. కొందరు తలకు, మోకాలికీ ముడిపెట్టేవారు. ఇంకొందరు చిటికెలతో పందిళ్ళు అల్లేవారు. (అంటే వీరంతా కేవలం మాటల చమత్కారంతో అరచేతిలో స్వర్గం చూపిస్తారు). కాని చేతలతో సమాజసేవ చేస్తున్న నీకు వీరెవ్వరూ సాటిరారు.

4. హాలికుడా! నీవు భారతదేశ ఆత్మగౌరవాన్ని ప్రకటించే పవిత్ర రూపానివి. శూరులలో శ్రేష్ఠుడివి. రాజు చేతిలోని ధర్మదండం కన్నా నీచేతిలోని నాగలి గొప్పది. రాజదండంలో దండించే గుణం, నీ హలంలో పండించే గుణం ఉన్నది.

5. నిత్యావసరాలు గడచిపోతే చాలని చూస్తావే తప్ప అంతకుమించిన ఆశలు నీకు లేవు. నీ ఊహలను, ఆలోచనలను, నైపుణ్యాలన్నీ పంటలను పండించడానికే వినియోగిస్తావు.

6. దినమంతా కష్టపడతావే గాని, పక్కవారి సంపదల గూర్చి అసూయ పడవు. నీ మనసెంత స్వచ్ఛమైనది?

7 నీవు తిన్నా, తినకున్నా ఇతరుల సంపదలకు మాత్రం ఎప్పుడూ ఆశపడవు. ఆకలితో నీ ఇంటికి వచ్చిన అతిథి కడుపునిండా తిని తృప్తిగా వెళతాడు.

8. వ్యవసాయమే పరిశ్రమలన్నింటికీ మూలం. పరిశ్రమలు వ్యాపారానికి సహాయపడతాయి. వ్యాపారం వల్ల సంపద కలుగుతుంది. సంపదవల్ల సుఖం లభిస్తుంది.

9. ఓ హాలికుడా! సమాజం సుఖసంతోషాలతో ఉండడానికి నీవే కారణం. నీ కష్టఫలితాన్ని ఇతరులు అనుభవించి సుఖపడుతున్నారు. నీకు మాత్రం తిండికీ, బట్టకూ ఎప్పుడూ కొరతే.

10. పండ్లను తినేవారు వాటి తియ్యదనాన్ని పొగడుతూ తింటారే కాని ఆ పండ్లనిచ్చిన చెట్టును గూర్చి ఎప్పుడైనా ఆలోచిస్తారా? అలాగే నీ కష్టంతో భోగభాగ్యాలను అనుభవించే సంపన్నులు నిన్ను కన్నెత్తి అయినా చూడరు కదా!

11. చేసిన మేలు మరచే అలాంటివారిని నీవు అసలు పట్టించుకోవు. వ్యవసాయాన్ని చేయడంలో నీ శరీరం ఎముకలగూడుగా మారినా, వానలు ముంచెత్తినా, కరువు పీడించినా వాటిని లెక్కచేయవు. కాయకష్టాన్నే నమ్ముకున్నవాడివి. నీ శరీరశ్రమతో లభించిన పట్టెడన్నమే తింటావు.

12. కష్టాలు కన్నీళ్ళలో కూరుకుపోయిన నిన్ను శాసించేదెవరు? నీకేమి తక్కువ? నీ గొప్పదనాన్ని నీవు తెలుసుకో.

13. పోటీతత్త్వం మామూలు అయిపోయిన ఈ కాలంలో వ్యక్తిత్వమే ముందు నిలుస్తుంది. ఏ ప్రయత్నమూ చేయనివాడు ఇతరులపై ఆధారపడి జీవిస్తూ నాశనమవుతాడు. కాని శ్రమను నమ్ముకున్నవాడు ఎలాంటి అడ్డంకులనైనా దాటగలడు.

14. కాబట్టి ఓ రైతు శ్రేష్ఠుడా! జీవితమనే యుద్ధంలో విజయం పొందడానికి 'శక్తి, చదువు, తెలివి, సత్యము,నీపై నీకు నమ్మకము' అనే ఆయుధాలను ధరించి ముందుకు నడువు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

I అవగాహన- ప్రతిస్పందన

అ) కింది అంశాల గురించి మాట్లాడండి.

1 పద్యాలను భావయుక్తంగా పాడండి.

2 ఈ పాఠానికి 'భూమిపుత్రుడు' అనే శీర్షిక తగినట్లు ఉన్నదా? ఎందుకు? చర్చించండి.

ఆ) కింది ప్రశ్నలకు పాఠం ఆధారంగా ఐదు వాక్యాలలో జవాబులు రాయండి.

1 తన పంచన చేరిన అతిథిని రైతు ఎలా ఆదరిస్తున్నాడు?

2 కవి రైతును ఏమి తెలుసుకోమంటున్నాడు?

3 ఈ పాఠంలోని జాతీయాలను, సామెతలను గుర్తించి వివరించండి.

4 పాఠం ఆధారంగా రైతు గుణగణాలను రామిరెడ్డిగారు ఏయే విశేషణాలతో వర్ణించారో రాయండి.

SCERT ANDHRA PRADESH

ఇ) పాఠం ఆధారంగా కిందిపట్టికను పూరించండి.

క్ర.సం	అంశం	చేపట్టిన పని/ఫలితం
1	సమాజనిర్మాణం, సంక్షేమంకోసం	
2.	శ్రమచేయడంవల్ల	
3.	పరిశ్రమలకు ప్రధానవనరు	
4.	విజయం సాధించాలంటే	

ఈ) కింది పేరాను చదవండి. కారణాలు రాయండి.

'ఏటి కేతంపట్టి ఏయి పుట్లు పండించి ఎన్నడూ మెతుకెరుగరన్నా! నేను గంజిలో మెతుకెరుగనన్నా!' అని ఒక కవి పాటరూపంలో రైతు దుస్థితిని తెలియజేశాడు. వ్యవసాయానికి కావలసిన ముఖ్యమైన వనరులు భూమి, నీరు. దానితోపాటు ఎరువులు. వాతావరణపరిస్థితులు అనుకూలించడం కూడా అవసరమే. జనాభా పెరగకముందు పై వనరులన్నీ పుష్కలంగా ఉండేవి. రానురాను జనాభా పెరిగిపోయింది. మానవుడి అవసరాలూ పెరిగిపోయాయి. వీటన్నిటికీ భూమే ఆధారం. ఇతర అవసరాలకోసం భూమి వినియోగం ఎక్కువకావడం లాంటి పరిస్థితులవల్లనే వ్యవసాయరంగానికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైతులు ఎన్నో ఇబ్బందులను, సమస్యలను ఎదుర్కొంటున్నారు.

వ్యవసాయ రంగానికి ఉన్న వనరుల కొరత, ఇబ్బందుల వల్ల దిగుబడి ఆశాజనకంగా లేదు.

1. కవి పాట రాయడానికి కారణం : ______________________
2. వ్యవసాయ వనరులు తగ్గడానికి కారణం : ______________________
3. వ్యవసాయ రంగానికి ఇబ్బందులకు కారణం : ______________________
4. దిగుబడి తగ్గడానికి కారణం : ______________________

II వ్యక్తీకరణ- సృజనాత్మకత

www.apteachers.in

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో సొంతమాటల్లో జవాబులు రాయండి.

1. 'సుఖాల కన్నిటికీ ధనమే మూలం' అని కవి ఎందుకన్నాడు?
2. "పిండికొద్దీ రొట్టె" అనడంలో కవి ఉద్దేశమేమి?
3. "రైతుహృదయం నిర్మలమైనది" దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?
4. 'పాలనాదండం' కంటే 'హలం' గొప్పదని కవి ఎందుకన్నాడు?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాల్లో సొంతమాటల్లో జవాబులు రాయండి.

1. కర్షకుని గొప్పతనాన్ని గురించి కవి ఏమని చెప్పాడు?
2. పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

ఇ) సృజనాత్మకంగా సమాధానాలు రాయండి.

నేడు గ్రామాలలో వ్యవసాయంచేసేవారు తగ్గుతున్నారు. భవిష్యత్తులో పంటలు పండించేవారు కరువైతే, ఆహారం దొరకడం గగనమవుతుంది. కోటీశ్వరుడైనా ఆకలికి అన్నమే తింటాడు కాని బంగారాన్ని తినడు కదా! కాబట్టి వ్యవసాయం చేసే రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, సాగుకవసరమైన ప్రత్యేక ఋణ సౌకర్యం సకాలంలో అందించే బాధ్యత చేపట్టాలని వ్యవసాయాధికారికి లేఖ రాయండి.

ఈ) ప్రశంసాపూర్వకంగా సమాధానం రాయండి.

రైతుకృషివల్లనే మనకు ఆహారం లభిస్తున్నది కదా! రామయ్య ఆదర్శ రైతు. ఆధునిక పద్ధతులతో, సేంద్రియ ఎరువులతోనే అధికదిగుబడిని సాధించాడు. వ్యవసాయశాఖ తరపున ఆయన్ను అభినందించాలనుకున్నారు. ఈ అభినందనసభకోసం రామయ్యగారిని ప్రశంసిస్తూ అభినందన పత్రాన్ని తయారుచేయండి.

III. భాషాంశాలు

పదజాలం

అ) కింది ప్రకృతి వికృతులను జతపరచండి

1. ఈర్ష్య	( )	(అ) కర్జం
2. విజ్ఞానం	( )	(ఆ) సత్తు
3. సుఖం	( )	(ఇ) ఆన
4. కార్యం	( )	(ఈ) ఈసు
5. ఆజ్ఞ	( )	(ఉ) సుగం
6. సత్యము	( )	(ఊ) విన్నాణం

www.apteachers.in

ఆ) కిందివాక్యాలను అవగాహన చేసుకొని గీతగీసిన పదాలకు నానార్థాలు రాయండి.

1. ఉచితంకదా! అని దేన్నీ వృథా చేయడం ఉచితం కాదు.
2. పండించిన ఫలానికి ధర ఉన్నప్పుడే రైతు ఫలం పొందగలడు.
3. నేడు ధరకు విపరీతంగా ధర పెరిగిపోయింది.
4. ఆధునికకాలంలో <u>కృషి</u>చేయడానికి ఎవరూ <u>కృషి</u> చేయడంలేదు.
5. <u>వర్షం</u> లేక ఈ <u>వర్షం</u> జలాశయాలు నిండలేదు.

ఇ) కింది పదాలకు సమానార్థక పదాలను రాయండి. వాటిని సొంత వాక్యాలలో ఉపయోగించండి.

ఉదా : మహిళ = స్త్రీ, ఉవిద, నారి ; ఉవిద తన హక్కులకోసం పోరాటంలో భాగంగా నారీలోకాన్ని చైతన్యపరచి మహిళ అంటే ఏమిటో నిరూపించుకుంటున్నది.

1. హలం 2. హాలికుడు 3.పొద్దు 4. వృక్షం 5. సత్యం 6. సంగ్రామం 7. అతిథి 8. సౌఖ్యం 9. నుయ్యి

వ్యాకరణం

అ) కింది సంధులకు ఉదాహరణలు రాసి, సూత్రాలు కూడా రాయండి.

1. వృద్ధిసంధి, 2. త్రికసంధి, 3. గుణసంధి, 4. అత్వసంధి, 5. ఇత్వసంధి

ఆ) కింది వాటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను గుర్తించండి.

1.అమాంద్యం, 2. సచ్ఛీలురు 3. చిటికెల పందిళ్ళు 4. భారతక్ష్మాతలం 5.హృదయకళిక

ఇ) ఛందస్సు : - తేటగీతి 1. నాలుగు పాదాలుంటాయి.

2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్రగణాలూ, రెండు సూర్యగణాలు వరసగా ఉంటాయి.
3. నాలుగోగణం మొదటిఅక్షరం యతిస్థానం. ప్రాసయతి చెల్లుతుంది.
4. ప్రాసనియమం లేదు.

ఉదా:-

న	భ	నల	న	హ
I I I	U I I	I I I I	I I I	U I
శ్ర మ లు	లే క యె	ఫలములు	దుముక	బోవు
సూర్యగణం	ఇంద్రగణం	ఇంద్రగణం	సూ.గ.	సూ.గ.

HEYI8J

అలాగే మీరు ఈ పద్యానికి సంబంధించిన మిగతా పాదాలకు గణవిభజన చేయండి.

ప్రాజెక్టు పని

మీ గ్రామంలోని మీకు తెలిసిన ఒక ఆదర్శరైతువద్దకు లేదా వ్యవసాయ అధికారి వద్దకు వెళ్ళి ఆధునికపద్ధతుల ద్వారా అధికోత్పత్తిని ఎలా సాధించవచ్చో వివరాలు సేకరించండి. తరగతిగదిలో చదివి ప్రదర్శించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HF8EA7

www.apteachers.in

14. బతుకు పుస్తకం

- సావిత్రి

చదవండి - ఆలోచించండి - చెప్పండి

పుస్తకాలకు రెక్కలుండవు. కాని వాటిని చదివితే మనకు ఎన్నెన్నో రెక్కలు మొలచినట్లుగా ఉంటుంది. ఆ రెక్కలు జ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని, సృజనాత్మకతా నైపుణ్యాన్ని, లోకపరిశీలనాదృష్టిని కలిగిస్తాయి. ఏది మంచి పుస్తకం, ఏ పుస్తకాన్ని చదవాలనే ఎంపికలో పుస్తక పరిచయ వాక్యాలు మార్గదర్శనం చేస్తాయి.

ప్రశ్నలు

1. ఈ పేరా ఏ విషయాన్ని తెలుపుతుంది?
2. పుస్తకాలు చదవడంవల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?
3. 'ఏదైనా పుస్తకాన్ని చదవాలి' అనే ఆసక్తిని కలిగించే అంశమేది?
4. మీరు ఏ పుస్తకాన్ని ఐనా చదవడానికి ముందు ఏం చేస్తారు?
5. ఏదైనా పుస్తకాన్ని చదవాలనే కోరిక మీకు ఎలా కలుగుతుంది?

ANDHRA PRADESH

ఉద్దేశం :

పుస్తక పరిచయంలో ఒక్కొక్కరిదీ ఒక్కోవిధం. రచయిత్రి 'బతుకుపుస్తకం' పుస్తకం మీద ఏర్పరచుకున్న ప్రత్యేకాభిమానం ఈ రచనలో తెలుస్తుంది. పుస్తకాలను లోతుగా అధ్యయనం చేయడాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠం 'సావిత్రి' సమగ్ర రచనా సంపుటి లోది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

ఉప్పల లక్ష్మణరావుగారి 'బతుకు పుస్తకం' చదవడానికెన్నో ఏళ్ళముందుగానే – అంటే, వారి "అతడు–ఆమె" చదివినప్పుడే ఒక విశిష్ట వ్యక్తిత్వమేదో ఆయన సాధించి ఉంటారనిపించింది.

సమాజానికి లక్ష్మణరావుగారి వంటి నిజాయితీగల సాహితీమూర్తుల ఆవిర్భావం ఒక చారిత్రక అవసరం అనే చెప్పాలి. వారి "అతడు–ఆమె" చదివినప్పుడు దశాబ్దాల తరబడి నాలో పేరుకుపోయిన నీరసం పటాపంచలై ఎక్కడలేని ఉత్సాహమూ పుట్టుకొచ్చింది. తనతో సమంగా ప్రతిఒక్కరూ జీవించాలనే సదాశయంగల వ్యక్తి తప్పించి మరొకరు రాయలేరా పుస్తకం అన్పించింది. 'బతుకు పుస్తకం' నా ఆశ నిజమేనని నిరూపించింది. 'అతడు – ఆమె' వంటి పుస్తకం రాయగలిగే అర్హత వారికే వున్నదని నిరూపించిందీ బతుకు పుస్తకం.

"అతడు ఆమె" లోని "ఆమె" కి ఆధారం లక్ష్మణరావుగారి జీవితమంతా అత్యంత హుందాగా తన వ్యక్తిత్వాన్ని నిరూపించిన స్విట్జర్లాండు మహిళ – వారి జీవిత భాగస్వామి – మెల్లీ ! నిజంగా "మెల్లీ" ఈ దేశంలో పుట్టకపోతేనేం?– మన తెలుగువాడి ఇల్లాలిగా, ఆమె మనదేశాన్ని ప్రేమించి ఈ దేశపు దాస్యశృంఖలాలను తెంచివేయడంకోసం స్వాతంత్ర్యోద్యమ కారిణిగా జీవించింది. ఆమెలోని తిరుగులేని వ్యక్తిత్వాన్ని చిత్రించింది. ఏ విధంగా స్త్రీ నిర్భయంగా, నిర్నిబద్ధంగా జీవించాలని నేనాశిస్తున్నానో అలా ఈ దేశంలోనే జీవించిన మెల్లీతో జీవితం పంచుకొన్న లక్ష్మణరావుగారినీ, వారి బతుకు పుస్తకాన్ని నేను అభిమానించడంలో ఆశ్చర్యం ఏమీలేదు కదా మరి?

ఒక గ్రంథం పఠితకివ్వాల్సిందేమిటి? జడమైన విజ్ఞానమా? వికృతమైన హాస్యమా? ఉన్మాదపు ఉత్సాహమా? చిర్రెత్తించే ఉపదేశమా? రీడబులిటీ పేర కాలక్షేపమా? ఇవేవీ కావు ముమ్మాటికీ!

నిరుత్సాహికి ఉత్సాహాన్నీ, రికామికి బాధ్యతనీ, అజ్ఞానికైనా, జిజ్ఞాసువుకైనా విజ్ఞానాన్నీ తగుమాత్రపు ఆర్ద్రతనూ తప్పక అందించగలగాలి పుస్తకం. "అమ్మో! ఇది మహాగ్రంథం? మనకెక్కడ అర్థమౌతుంది? అనిపించకుండా ఒక డైరీలా, ఒక నేస్తం రాసిన ఉత్తరంలా సన్నిహితంగా ఉండాలి. నాకోసమే పాపం శ్రమపడి ఇంత రాశాడు ఓపిక తెచ్చుకొని, అనిపించాలి. తన బాధేదో దాచుకోకుండా చెప్తున్నాడు. విందాం! అనిపించేంత నిరహంకారంగా, ఆత్మీయంగా ఉండాలి. చదువుతున్నంత సేపూ ఎంత చక్కని విషయాలు తెలుసుకుంటున్నామో అనే హాయి కలగాలి. చదివిన తర్వాత "నయం" ఇన్నాళ్ళకైనా దీన్ని చదవగలిగాను" – అనిపించాలి. విషయం క్లిష్టమైనా వివరణ స్పష్టంగా వుండాలి. ఏదో ఓ కొత్త విషయం చెప్పాలి. ఎంతో కొంత కార్యశీలత రేపాలి, కదపాలి, కుదపాలి, మంచిదారి చూపాలి. మనశ్శాంతి కలిగించాలి.

నేనైతే ఇంత చెప్పాను కాని లక్ష్మణరావుగారి తల్లిగారైతే – నాటి ఆచారం ప్రకారం ఐదవ తరగతైనా చదివారో లేదో గాని తమ తండ్రిగారి నిరంతర కృషివల్ల చక్కని విమర్శకురాలిగా తయారయ్యారు. లక్ష్మణరావుగారు తొలుత రాసిన 'అతడు –ఆమె' పుస్తకంగా ప్రచురిస్తూ బైండుచేయించడానికి ముందు అచ్చు ప్రతిని వాళ్ళమ్మగారికి, పినతల్లులకూ ఇచ్చారట. అది చదివిన వాళ్లమ్మగారు పెదవి విరిచేసి, "మొగుడూ – పెళ్ళామూ కీచులాట ఏమంత బాగులేదు. దేశంలో స్వాతంత్ర్యం యజ్ఞం జరుగుతోంది. ఈ మహాసంగ్రామం పూర్వరంగంగా మలచి నవల చిత్రించి ఉంటే బాగుండేది. నవలకు కొంత విలువ ఉండేది. ఇప్పటి రూపంలో నవల అతి సామాన్యంగా ఉంది" అనేశారట. వారి పినతల్లులూ ఆమెతో ఏకీభవించారట. దానితో లక్షణరావుగారు చాలా నిరుత్సాహపడిపోయి, రెండురోజులు అన్నం కూడా తినలేకపోయి, బెజవాడకి రాసి, ప్రచురణ ఆపుచేయించి మళ్ళీ కొత్తగా వాళ్ళమ్మగారి విమర్శను దృష్టిలో ఉంచుకొని అనేకచోట్ల బాగా మార్చి తిరగ రాసారట. విమర్శ అంటే అంత నిష్పక్షపాతంగా ఉండాలి. సహృదయుడైన రచయిత అంటే లక్ష్మణరావులా ఉండాలి. ఆ రోజుల్లో లక్ష్మణరావుగారి అక్కయ్యగారిని ఆరవ తరగతివరకూ చదివించడానికే వాళ్ళ నాన్నగారి పట్టుదల తెలిసిన వాళ్ళ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

తాతగారు –కాలేజీ కమిటీ వారితో హెూరాహెూరీ పోరాడవలసివచ్చిందంట. చివరకి ఏడోతరగతి మధ్యలో ఆమె చదువు ఆపేయాల్సివచ్చింది. ఇప్పుడు బయటివారి అభ్యంతరం లేకున్నా వారి తాతగారిలా, తండ్రిగారిలా ఆలోచించగల వారెంతమంది ఉన్నారు చెప్పండి?

ఆ తాతగారు తాము ఆస్తికులైఉండి హేతువాద గ్రంథాలు కుటుంబంలోని స్త్రీలతో సహా ప్రతిఒక్కరికీ, ప్రతి రోజూ, ఒకపనిగా పెట్టుకుని చదివి వినిపించేవారట. ఆనాటి స్త్రీల పత్రికలు స్త్రీలకు పిండివంటలూ, ఫేషన్లు, నీతులూ నేర్పి ఊరుకొనే నేటి పత్రికల్లా కాక స్త్రీల అభ్యుదయంకోసం నిజంగా పాటుపడేవారి చేతులమీదుగా వెలువడేవి కాబట్టి వాటిని విరివిగా తెప్పించి వినిపించిన ఆ తాతగారి సౌజన్యాన్ని ఎంతైనా మెచ్చవచ్చు. పైగా "తాతగారూ మీరసలు దేవుణ్ణి చూశారా?" అని అడిగిన పసివాడైన మనవణ్ణి కసరకుండా ఎంతో హాయిగా 'నేను చూడలేదురా? ఉన్నాడో లేడో చెప్పలేను. కష్టాలు పంచుకొనేవాడొకడున్నాడనుకుంటే బావుంటుంది కదా! అందుకని ప్రార్థిస్తున్నాను." అన్నారట. అదీ శిశువు ముందు శిరసొగ్గే నిరహంకారమంటే ! ఇక కరుణగల విజ్ఞానం ఈ పుస్తకం నిండా వెన్నెలలా వెల్లివిలుస్తుందనే చెప్పాలి.

మెల్లీని లక్ష్మణరావుగారు మొదట చూసింది కరుణగల విజ్ఞానిగానే! మెడిసిన్ చదివే ఆ ఇరవైనాలుగేళ్ళ యువతి పాలమీగడలాంటి తెల్లని ఫ్రాకులో విందుకు వెళ్తూ దారిలో పెంటబండిని ఈడ్వలేకపోతున్న వృద్ధుని అగచాట్లు చూసి సహించలేక బండిని వెనకనుంచి తోసి సహాయపడి విందుకు ఆ నల్లని మరకలతోనే ఆలస్యంగా వెళ్తూ నిస్సంకోచంగా పాల్గొనడం ఆ దారినే ఆ విందుకే వెళ్ళిన లక్ష్మణరావుగారు చూడడం జరిగింది.

ఆ తర్వాత లక్ష్మణరావుగారు, మెల్లీ పద్నాలుగు సంవత్సరాల స్నేహంలో అన్ని కోణాలనుంచి ఒకరినొకరు అర్థం చేసుకున్నాక నిర్ణయించుకొని పరస్పరం కొన్ని షరతులు విధించుకుని వివాహం చేసుకున్నారట. మెల్లీ వంటి ఆత్మసౌందర్యమూర్తిని మాత్రమే ఆరాధించగల లక్ష్మణరావుగారు తమ సహజీవనంలో ఆమెపై ఎటువంటి నిర్బంధాలను పెట్టగలడు ?

సరే! ఇక ఇంతకంటే గొప్ప నిదర్శనం మరొకటుంది. లక్ష్మణరావుగారిని కరుణగల విజ్ఞానులలో మొదటి వరుసలో పెట్టేందుకు.

ANDHRA PRADESH



www.apteachers.in

జర్మనీలోని గ్రైప్సువాల్డు యూనివర్సిటీ నుంచి తన ప్రియమైన బోటనీలో పరిశోధనావకాశాలు శాశ్వతంగా వదిలేసుకుని తిరిగి వచ్చినప్పటి ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా పఠించదగ్గవి. "కొన్ని వేలు ఖర్చు పెట్టి జరిపిన నా పరిశోధన దేశానికి ఉపయోగకారిగా ఉంటుందనే నమ్మకం లేదు.. దేశపు తిండిగింజల సమస్య తీర్చని పరిశోధనలెందుకు?... ఒక వేళ ఉపయోగపడినా ఆ ఫలితాలను వినియోగించేందుకు విస్తీర్ణమైన పొలాలు మనకు లభిస్తాయా? ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో పరిశోధనలు భూస్వాములకో ధనిక రైతులకో ఉపయోగపడవచ్చుగాని సామాన్యునికి ఉపకరిస్తాయా? సోషలిస్టు సమాజ స్థాపన తరువాతే భౌతికశాస్త్ర సాంకేతిక పరిశోధనలవల్ల కలిగే లాభం సమాజానికి, పేదప్రజలకీ ఉపకరిస్తుంది... ఇలా తమలో తాము విపరీతంగా తర్కించుకొని ప్రాణప్రదమైన బోటనీ పరిశోధనలకు స్వస్తిచెప్పి ప్రగతి ప్రచురణాలయంలో అనువాదకవృత్తిని చేపట్టారు. ఈ నిర్ణయాలన్నీ ఆయన నిశ్శబ్దంగా చేసుకున్నారే గాని అందుకు ఆయన ఆవేదన పడిపోలేదు. ఆవేశపడిపోతూ ప్రచారమూ చేసుకోలేదు. అయితే ఈ నిశ్శబ్దమైన నిర్మలమైన ప్రవర్తన వెనుక అకుంఠితమైన దీక్ష ఉంది. లక్ష్మణరావు చూపిన విజ్ఞత ప్రపంచంపట్ల ఆయన చూపిన బాధ్యత ఎన్నటికీ విస్మరింపరానిది.

మెల్లీ సాహసానికి మారుపేరు. తనవంటివారికి అవమానమో, ఒక మంచిపనికి అవరోధమో కలిగితే ఆమె అర క్షణం ఓర్వదు. ఆ మొండిపట్టు మంకుపట్టు గాదు. ఒకసారి రాజోలు నుంచి నర్సాపురం తిరిగి వెళ్ళేందుకు లాంచి ఎక్కిన తర్వాత ఎవరో పెద్ద అధికార్ల కోసం లాంచీని ఆపేసారట. మెల్లీ ఆ కటిక అమావాస్యనాటి సాయంకాలంలో స్విమ్మింగు కాస్ట్యూమ్స్ తో అమాంతం గోదావరిలోకి దూకేసి ఐదుగంటలపాటు పదిహేను మైళ్ళదూరం ఆ చీకట్లో ఈదేసి నర్సాపురం చేరుకున్నారు.

అలాగే గాంధీజీ ఎరవాడ జైల్లో ఉన్నపుడు, సబర్మతి ఆశ్రమంలో వీరు గడిపినపుడు స్త్రీలకు గస్తీ నిషేధించడం సహించలేక సత్యాగ్రహం ప్రారంభించిందట. విషయం తెలిసి గాంధీజీ వద్దకు వెళ్ళి తన గస్తీని అంగీకరించక పోతే రాత్రివేళ గేటుదూకి గస్తీ తిరుగుతానని, ఏ శిక్ష విధించినా బద్ధురాలిననీ తెలియజేసిందంట. అప్పుడు స్త్రీలను కూడా గస్తీకి అర్హులేనని అంగీకరించటం జరిగిందట.

ఓసారి తూర్పుగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌గా అప్పుడు పనిచేస్తున్న ముస్తాఫా అలీఖాన్ ఖాదీ ప్రదర్శనల్లో పాల్గొనవద్దని ఆమెని హెచ్చరిస్తే "అది నిషిద్ధమని జీ.వో లేదు. నన్ను నిరోధిస్తే స్విట్జర్లాండ్ దేశస్థురాలైన నేను మా రాయబారికి ఫిర్యాదు చేస్తాను. ఇది అంతర్జాతీయ సమస్యగా మారుతుంది. జాగ్రత్త !" అని అతడినే బెదిరించి వచ్చిందట.

ఉప్పల లక్ష్మణరావు :

1898 ఆగష్టు 11న బరంపురంలో జన్మించారు. కలకత్తాలో బి.ఎస్‌సి. వృక్షశాస్త్రం చదివి, పై చదువుల కోసం ఎడింబరోకు, జర్మనీకి వెళ్ళి వృక్షశాస్త్ర పరిశోధనలో డాక్టర్ ఆఫ్ సైన్స్ పూర్తిచేశారు. కాకినాడ కళాశాలలో, అలీఘడ్ యూనివర్సిటీలో అధ్యాపకులుగా పనిచేశారు. "ప్రాచీన భారతంలో బానిసలు" అనే రచనను జర్మన్‌నుంచి తెలుగులోకి అనువాదం చేశారు. 'అతడు – ఆమె' నవలతో ప్రసిద్ధులయారు. 'బతుకు పుస్తకం' వీరి ఆత్మకథ. ఆంధ్రజ్యోతి వారపత్రికలో ధారావాహికగా వెలువడినప్పుడే ఇది ఎందరినో ఆకర్షించింది. రాసిన రెండు పుస్తకాలతోనే సాహిత్యంలో శాశ్వతస్థాన సంపాదించుకున్నారు. సాంఘిక, రాజకీయ, విద్యా, పారిశ్రామిక రంగాలలోనూ సేవచేశారు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

స్వాతంత్ర్యోద్యమకారిణిగా ఆమె మూడున్నర సంవత్సరాలు జైలులోనే గడిపిందట. జైల్లో స్త్రీలకు మరుగుదొడ్ల సౌకర్యం కోసం నిరాహారదీక్షపూని సాధించిందట.

ఇంతటి దుందుడుకు స్వభావంగలదనిపించే ఆమె ముఖ్య విషయాలలో ఎంతో నిదానం చూపిస్తుంది. లక్ష్మణరావుగారి సూచన ప్రకారం ఆమె ఆయనను వివాహం చేసుకోడానికి ముందు ఏడు సంవత్సరాలు ఇండియాలో గడిపి, మన దేశ స్వాతంత్ర్యంకోసం, వివిధరంగాల్లో మన దేశ ప్రజల పురోగమనంకోసం స్నేహపూర్వకంగా, తాదాత్మ్యంతో పాటుపడి తన నిర్ణయాన్ని బలపరుచుకొని మరీ వివాహం చేసుకున్నదట ఆయన్ని. (మెల్లీది దుస్సాహసం అని ఆమె గోదావరికి అడ్డుపడి ఈదినప్పుడు బాధపడిన లక్ష్మణరావుగారు మాత్రం ఆమెకు అవమానం జరిగితే సహిస్తారనా?)

బెజవాడ సిమెంటు కంపెనీ కొత్త మేనేజింగ్ డైరెక్టరు నారాయణ గణపతిరాజుగారొకసారి లక్ష్మణరావుగారు తయారు చేసి తెచ్చిన స్టాకిస్టుల జాబితాలో తనకిష్టులైన వారికి హెచ్చుకోటాలు పడలేదనే కోపంతో కాగితాన్ని కింద పడేస్తే "అయ్యా ! దాన్ని ముందు తీసి బల్లమీద పెడతారా? నన్నిప్పుడే రాజీనామా ఇచ్చి పొమ్మంటారా?" అని అడిగారట. అడుగడుగునా వారు చూపిన సాహసాలకి, సాధించిన విజయాలకీ ఆశ్చర్యంతో పాటు అసూయకూడా కలుగుతుంది.

అందుకే ఈ శతాబ్దపు మన దేశచరిత్రకు అద్దం పట్టిన లక్ష్మణరావుగారి 'బతుకు పుస్తకాన్ని' ప్రతి ఒక్కరూ చదవాలని నేను సవినయంగా కోరుకునేది.

ANDHRA PRADESH

HFHABU

రచయిత్రి పరిచయం

సావిత్రిగారు రాజమండ్రి దగ్గర ఉండేశ్వరపురంలో 18.05.1949 లో జన్మించారు. డిగ్రీ మొదటిసంవత్సరంలో చదువు అర్ధాంతరంగా ఆగిపోయినా సాహిత్య పఠనాభిలాషను కొనసాగించి అనేక కవితలు, కథలు,వ్యాసాలు, సమీక్షలు రాసి స్త్రీవాద సాహిత్యంలో తనదైన స్థానం సంపాదించుకున్నారు. 1991లో వీరి మరణానంతరం ఆమె రచనలన్నీ అరణ్యకృష్ణ సంపాదకత్వంలో "సావిత్రి" పేరుతో వెలువడ్డాయి. వీరి '.బందిపోట్లు" కవిత ప్రసిద్ధమైంది. ప్రగతిశీల దృక్పథం, రాజీలేని పోరాటమనస్తత్వం పదునైన భావావేశం ఈ రచయిత్రి ప్రత్యేకత.

ప్రక్రియ – పుస్తక పరిచయం

ఏదైనా ఒక పుస్తకాన్ని సమగ్రంగా చదివి, అందులోని విషయాల్ని సంక్షిప్తంగా పరిచయం చేస్తూ, గుణదోషాల్ని తెలియజేయడమే పుస్తక పరిచయం అంటారు. ఇది చదవగానే ఆ పుస్తకంమీద ప్రాథమిక అవగాహన, చదవాలనే ఆసక్తి కలుగుతాయి.

www.apteachers.in

ఇవి చేయండి

I అవగాహన - ప్రతిస్పందన

అ) కింది అంశాల ఆధారంగా మాట్లాడండి.

1. ఉప్పల లక్షణరావుగారు రాసిన మరో పుస్తకం ఏది? ఆ పుస్తకంపై సమీక్షకురాలి స్పందన ఏమిటి?
2. కవులు, రచయితలు రాసిన పుస్తకాలను అందరికీ పరిచయం చేయడానికి పుస్తకావిష్కరణ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఏం చేస్తారో చెప్పండి.

ఆ) పాఠ్యాంశం ఆధారంగా కింది మాటలను ఏ సందర్భంలో ఎవరు అన్నారో రాయండి.

1. 'అదీ శిశువుముందు శిరసొగ్గే నిరహంకారమంటే!'.
2. దేశపు తిండి గింజల సమస్య తీర్చని పరిశోధనలెందుకు?
3. "ఇది అంతర్జాతీయ సమస్యగా మారుతుంది. జాగ్రత్త!"

ఇ) పాఠం ఆధారంగా కింది పట్టికను పూరించండి.

పేరు	వివరాలు	స్వభావం
ఉప్పల లక్ష్మణరావు		
మెల్లీ		
లక్ష్మణరావుగారి తాతగారు		
లక్ష్మణరావుగారి తల్లి		

ఈ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. రచయిత ఈ పాఠం ద్వారా ఏ పుస్తకం గురించి పరిచయం చేసింది?
2. మెల్లీ దుందుడుకు స్వభావానికి చెందిన సంఘటనలు తెలపండి.
3. గ్రంథాలు, పుస్తకాలు ఎలా ఉండాలని రచయిత్రి తెలియజేసింది?
4. లక్ష్మణరావుగారు పరిశోధనరంగంనుంచి రచనారంగంవైపు ఎందుకు మారారు?

II వ్యక్తీకరణ - సృజనాత్మకత

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1. సమాజానికి ఎటువంటి రచయితల అవసరం ఉంది?
2. "లక్ష్మణరావుగారి విజ్ఞత, ప్రపంచంపట్ల ఆయన చూపిన బాధ్యత ఎప్పటికీ విస్మరింపరానిది" అని సావిత్రి గారు అనడం సరైందేనని మీరు భావిస్తున్నారా? ఎందుకు?
3. హేతువాదులు ప్రశ్నించే విషయాలు ఎలాంటివై ఉంటాయి?
4. కరుణగల విజ్ఞానం అంటే ఏమిటి? కరుణ కలిగినవారు చేసే పనులు ఏవై ఉంటాయి?
5. పరిశోధనలు ఎందుకు చేస్తారు? దీనివల్ల ఎవరికి మేలు జరగాలి? ఏ ఏ పరిశోధనలు సమాజానికి మేలు చేస్తాయి?

www.apteachers.in

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాల్లో సమాధానాలు రాయండి.

1. ఈ పాఠం ఆధారంగా 'బతుకుపుస్తకం'లోని అంశాలను పదివాక్యాల్లో రాయండి.
2. బతుకు పుస్తకంలో కరుణ గల విజ్ఞానానికి సంబంధించిన సంఘటనలు ఉన్నాయి కదా! వాటిలోంచి ఏదైనా ఒక సంఘటనను విశ్లేషించండి.
3. సావిత్రిగారి బతుకుపుస్తకం గురించి పరిచయం చేసిన విధానం ఏ విధంగా ఉంది?

ఇ) పాఠంలోని ఐదవ పేరాను చదవండి. ఆ పేరాలోని విషయాన్ని మూడు లేదా నాలుగు వాక్యాలుగా సంక్షిప్తీకరించి రాయండి. ప్రదర్శించండి.

ఈ) సృజనాత్మకంగా రాయండి.

ఈ పాఠం ఆధారంగా మీకునచ్చిన ఏదైనా కథ, గేయం, కవితల పుస్తకం గురించి పరిచయం చేయండి.

లేదా

మీ తొమ్మిదో తరగతి "తెలుగుదివ్వెలు - 1" పాఠ్యపుస్తకం గురించి పుస్తక పరిచయ నివేదికను, మీ అభిప్రాయాలను రాయండి.

ఉ) ప్రశంసాత్మకంగా రాయండి.

మీ తరగతిలో మీ మిత్రులు రాసిన పుస్తక పరిచయ నివేదికలలో ఎవరి నివేదిక బాగా ఉంది? అది ఎందుకు బాగా ఉందో వివరిస్తూ, వారిని ప్రశంసిస్తూ పది వాక్యాలు రాయండి.

III భాషాంశాలు

పదజాలం

SCERT ANDHRA PRADESH

అ) పాఠం ఆధారంగా ఈ కింది ఖాళీలను పూరించండి.

1. ఉప్పల లక్ష్మణరావు బతుకుపుస్తకం కంటే ముందుగా సావిత్రి చదివిన పుస్తకం ....
2. లక్ష్మణరావు తల్లిగారి.................. దృష్టిలో ఉంచుకొని నవల తిరిగిరాశారట
3. ఆనాటి స్త్రీల పత్రికలు .... పాటుపడేవారి చేతులు మీదుగా వెలువడేవి.
4. మెల్లీ .... లో సత్యాగ్రహం ప్రారంభించిందట.
5. లక్ష్మణరావుగారు జర్మనీ నుంచి తన .... శాశ్వతంగా వదలి వేసుకొని రచనారంగంవైపు మారారు.

ఆ) గీతగీసిన పదాలకు అర్థాలను గుర్తించండి. ఆ అర్థంతో మరొక కొత్తవాక్యం రాయండి.

1. నాలో పేరుకుపోయిన నీరసం <u>పటాపంచలై</u> పోయింది. ( )

   ఎ) ఎక్కువ బి) తక్కువ సి) చెల్లాచెదురు డి) ముక్కలుముక్కలు

www.apteachers.in

2. మన దేశచరిత్రకు <u>అద్దంపట్టిన</u> పుస్తకాన్ని ప్రతిఒక్కరూ చదవాలి ( )
   ఎ) పొగిడిన బి) గొప్పదనాన్ని సి) ప్రతిబింబించిన డి) సంక్షిప్తంచేసిన
3. నిరుత్సాహికి ఉత్సాహాన్నీ, రికామికి బాధ్యతనీ అందించగలగాలి పుస్తకం( )
   ఎ) చురుకైన బి) పనిలేనివాడు సి) తెలివైనవాడు డి) అజ్ఞాని

ఇ) కింది పదాలను వివరించండి. సొంత వాక్యాలు రాయండి.

1. పరించతగిన :________________
2. గొప్ప నిదర్శనం :________________
3. అకుంఠితమైన దీక్ష :________________

HFR6DH

వ్యాకరణం

అ) కిందివాటిని జతపరచండి.

1. వాటిని ఇనప్పెట్టెలో పెట్టి తాళాలు వేసి ( ) అ) చేదర్థకం
2. కాపలాకాస్తూ హాయిగా తిని కూర్చో ( ) ఆ) శత్రర్థకం
3. మానసికంగా ఎదిగినట్లైతే ( ) ఇ) ప్రశ్నార్థకం
4. నిర్భయంగా జీవించాలని ఆశించడం తప్పా? ( ) ఈ) క్త్వార్థకం

ఆ) పరోక్ష కథనంలోకి మార్చండి

1. "ఇది అంతర్జాతీయ సమస్యగా మారుతుంది. జాగ్రత్త!" అని అతన్నే బెదిరించింది మెల్లీ.
2. "చిన్నప్పటినుండి నాకు బోటనీ అభిమాన విషయం" అని అన్నాడు రచయిత.

ANDHRA PRADESH

ప్రాజెక్టు పని

మీ పాఠశాల గ్రంథాలయంలోని రెండుమూడు పుస్తకాల్లోని ముందుమాటలు చదవండి. ఆ పుస్తకాల గురించి మీరు తెలుసుకున్న విషయాలను రాసి ప్రదర్శించండి.

(లేదా)

సావిత్రి 'బందిపోట్లు' కవితను సేకరించండి. దీనిపై మీ అభిప్రాయం రాసి ప్రదర్శించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

HG12F5

మంచి పుస్తకం మంచి మనసుకు మరో పేరు.
సొంత పుస్తకం మంచి మనిషికి మరో తోడు.
– ఇరివెంటికృష్ణమూర్తి

www.apteachers.in

గొప్ప భాషాశాస్త్రవేత్తల్లో
భారతదేశానికి చెందిన ఇద్దరిలో ఒకరు;
గిడుగు వేంకట రామమూర్తి ప్రవేశపెట్టిన
వ్యవహార భాషోద్యమ స్రవంతి ఆగిపోకుండా,
ముందుకు నడిపించే బాధ్యతను తన భుజాలకెత్తుకొన్నవారు.
భాషాక్షేత్రంలో చెరగని మైలు రాళ్ళను నిలిపి,
తరగని కీర్తిని ఆర్జించినవారు

15 ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి

SCERT ANDHRA PRADESH

ఉస్మానియా విశ్వవిద్యాలయం.....

సమయం - ఉదయం పదకొండూ ఇరవై.

ఎం.ఏ తెలుగు విద్యార్థులకు భాషాశాస్త్రం మొదటి తరగతి.

విద్యార్థుల నిరీక్షణ ఫలించి తెలుగు ఆచార్యులు తరగతికి వచ్చారు. ఆయన్ని చూడగానే తరగతిలోని కలకలం హఠాత్తుగా నిశ్శబ్దంగా మారిపోయింది. ఆచార్యులు తనను తాను పరిచయం చేసుకొని, ఐదు నిముషాలు వాళ్ళ నేపథ్యాన్ని గురించి ఆసక్తికరంగా చర్చించి, ఒక ప్రశ్న వేశారు.

"భాషాశాస్త్రంలో తెలుగు వాక్య నిర్మాణపరంగా కృషి చేసినవారెవరు?"

కొంచెం సేపు గుసగుసలు, తర్జన భర్జనలు ఆపై ఒక విద్యార్థిని సమాధానం - "చేకూరి రామారావు గారు."

ఆ తర్వాత ఆచార్యులు విద్యార్థులను మరికొన్ని ప్రశ్నలడిగారు. వాటికి వాళ్ళు సమాధానాలు చెప్పారు. ఆ చర్చ కింది విధంగా సాగింది-

"పాఠ్యగ్రంథరచనల విషయంలో పేరుపొందిన రచయిత ఎవరో చెప్పండి."

"ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు"

"తెలుగు భాషను గురించి, పదప్రయోగాలను గురించి అనేక అంశాలు సమగ్రంగా రచించిన గ్రంథకర్త పేరొకటి చెప్పగలరా?"

"డా॥ బూదరాజు రాధాకృష్ణ గారు!"

www.apteachers.in

తెలుగులో మూడుప్రాంతాల జానపద మాండలికాల్లో తొలి నవలలు రాసినవారెవరో...'

"డా॥ పోరంకి దక్షిణామూర్తి గారు!"

"ఇటువంటి కాకలు తీరిన భాషాయోధులకు సర్వసైన్యాధ్యక్షుడిలాంటి గురువుగారొకరున్నారు. భాషాశాస్త్రాన్ని, భాషాచరిత్రనూ విశ్వవేదిక మీద నిలబడి నినదించి, తెలుగు జాతి కీర్తి కిరీటాన్ని రెపరెపలాడించిన వారు; ద్రవిడ భాషల తీరు తెన్నుల గురించి తులనాత్మకంగా చర్చించి, భాషా పరిశోధకులకు కరదీపికగా నిలిచిన వారు; తెలుగు పుట్టుపూర్వోత్తరాల గురించి నిర్దిష్ట సమాచారాన్నందించిన వారు; దక్షిణాసియా దేశాలన్నిటిలోనూ, మనదేశంలో, మనరాష్ట్రంలో, మనభాషలో, మొట్టమొదటి వృత్తిపదకోశాన్ని తయారు చేసినవారు; గత శతాబ్దిలో అంతర్జాతీయ స్థాయిలో గొప్ప భాషాశాస్త్రవేత్తల్లో భారతదేశానికి చెందిన ఇద్దరిలో ఒకరు; విద్యాబోధనలో వాడుక భాష వినియోగం గురించి గిడుగు, గురజాడల తర్వాత అంతటి కృషి చేసిన మహనీయులూ ఒకరున్నారు....ఆయన...." ఆచార్యుని మాట పూర్తి కాలేదు.

తరగతి గదిలోని మూడోవంతు విద్యార్థులు ముక్త కంఠంతో చెప్పిన సమాధానం– "ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారు!"

HG9XGS

***

అవును!

ఆ విద్యార్థుల మాట ప్రత్యక్షర సత్యం.

తిక్కన, శ్రీనాథుల సంప్రదాయ కవిత్వాన్ని ఆరాధించి, వాళ్ళకు దీటుగా ఛందోబద్ధ కవితారచన చేసిన కృష్ణమూర్తిగారు ఆధునిక ప్రామాణిక భాషా విషయంలో తెలుగు భాషకు అనన్య సామాన్యమైన సేవలందించారు. వర్ణనాత్మక, చారిత్రాత్మక, తులనాత్మక భాషాధ్యయనశీలిగా; నిబద్ధత, నిశితపరిశీలన, మొక్కవోనిదీక్ష కలిగిన సుప్రసిద్ధ పరిశోధకులుగా; శిష్యుల పట్ల అపార వాత్సల్యాదరాలున్న ఉత్తమ ఆచార్యులుగా; ఏ నిర్ణయానికైనా వెరవని పాలనాదక్షులుగా; నిరంతర శోధన, నిండైన ఆత్మవిశ్వాసం, ఆదర్శవంతమైన బోధన, అగాధమైన విజ్ఞానం, అందరినీ ప్రేమించే సహృదయత మూర్తీభవించిన మహోన్నత వ్యక్తిగా అంతర్జాతీయ కీర్తి గడించిన ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు మన తెలుగు తేజం. ఆయనను గురించి తెలుసుకుంటే మనకు లభిస్తుంది ఉత్తేజం!

ప్రకాశం జిల్లా ఒంగోలులో ఒక సాధారణ కుటుంబంలో 1928 జూన్ 19న జన్మించిన భద్రిరాజు కృష్ణమూర్తి 'చిన్నారి పొన్నారి చిరుతకూకటి నాడె...' శ్రీనాథుని ప్రౌఢశైలిని తలపిస్తూ 300 వృత్తపద్యాల్లో 'మాతృసందేశం' అనే కావ్యం (క్విట్ ఇండియా ఉద్యమం నేపథ్యంగా) రచించి పెద్దల మన్ననలను పొందారు. అలాగే 'పితృస్మృతి' మీద ఆయన రాసిన పద్యాలు కంటతడి పెట్టిస్తాయి. ప్రౌఢత, ప్రసాదగుణం కలిగిన పద్యాలు అలవోకగా రాయడమే గాక కృష్ణమూర్తి అవధానంకూడా చేశారు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

శ్రీగంటి జోగిసోమయాజులుగారి వద్ద సంప్రదాయ వ్యాకరణం నేర్చుకున్న కృష్ణమూర్తి పద్యరచన తర్వాత ఆధునిక భాషా, వ్యాకరణాంశాల మీద దృష్టిసారించడం తెలుగువాళ్ళ అదృష్టం.

మొదట ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ట్యూటర్‌గా పనిచేసిన కృష్ణమూర్తిగారు తర్వాత ఉస్మానియా, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులుగా సేవలందించి, చివరన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా పదవీబాధ్యతలు నిర్వహించారు. సందర్శకాచార్యులు (Visiting Professor) గా మిచిగాన్, కార్నెల్, టోక్యో, హవాయి, టెక్సాస్ వంటి ప్రసిద్ధిగాంచిన విదేశీయ విశ్వవిద్యాలయాల్లో భాషాశాస్త్రాన్ని వివిధ దేశాల విద్యార్థులకు బోధించారు.

గిడుగు రామమూర్తి పంతులుగారు ప్రవేశపెట్టిన వ్యవహార భాషోద్యమ స్రవంతి ఆగిపోకుండా, కుంటుపడకుండా, మరింత ఉద్ధృతంగా ముందుకు నడిపించే బాధ్యతను తమ భుజాలకెత్తుకొని భాషకు మాండలిక వృత్తిపదసేకరణ ఆవశ్యకతను గుర్తించి, వృత్తిపదకోశాల నిర్మాణాన్ని తమ శిష్యుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. తొలిప్రయత్నంగా వ్యవసాయ, చేనేత వృత్తిపదకోశాలను అందించారు.

కృష్ణమూర్తిగారి భాషాపరిశోధన ఫలాలు తెలుగువాళ్ళకు మాత్రమే పరిమితం కావు. 'మాండలిక వృత్తి పదకోశాల'తో పాటు 'ద్రవిడియన్ లాంగ్వేజెస్', 'కంపేరిటివ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్, కరెంట్ పర్స్‌పెక్టివ్స్', 'లాంగ్వేజ్-ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ, తదితర రచనలు ఇతర భాషల వాళ్ళు చేయవలసిన కృషికి ప్రేరణనిచ్చేవి, వరవడి పెట్టేవి.

SCERT ANDHRA PRADESH

కృష్ణమూర్తిగారు రచించినవీ సంపాదకత్వం వహించినవీ సుమారు ముప్పై గ్రంథాలు. అలాగే వారి లేఖిని నుండి వందకుపైచిలుకు భాషావ్యాసాలు వెలువడ్డాయి. వయోజన విద్యావ్యాప్తికోసం వీరు రూపొందించిన 'జనవాచకం', 'తేలిక తెలుగు వాచకం' విశిష్ట రచనలు. తెలుగు మాతృభాష కాని వారు ఇంగ్లీషు ద్వారా తెలుగు నేర్చుకునేందుకు 'ఎ బేసిక్ కోర్స్ ఇన్ మాడ్రన్ తెలుగు' శ్రీపి. శివానంద శర్మగారితో కలిసి రచించారు.

తమ సిద్ధాంత గ్రంథం 'తెలుగు వెర్బల్ బేసెస్' కృష్ణమూర్తిగారికి ప్రపంచ ఖ్యాతి నార్జించి పెట్టిన గ్రంథం. కాలిఫోర్నియాలో ఎం.బి.ఎమినో గారి శిష్యరికంలో కృష్ణమూర్తిగారు ధ్వని, పదాంశ, వాక్యశాఖల్లో లోతైన పరిశోధనలు చేశారు. 150 సంవత్సరాల నాటి కాల్వెల్డ్ రచన' కంపేరిటివ్ గ్రామర్ ఆఫ్ ద్రవిడియన్ లాంగ్వేజెస్‌కు దీటైన 'ద్రావిడభాషల తులనాత్మక అధ్యయనం' గ్రంథాన్ని కృష్ణమూర్తి వెలువరించారు.

ఈ విధంగా భాష, భాషోత్పత్తి, లిపి, ప్రాచీనత, వైవిధ్యత, రూప పరిణామక్రమం తదితర అనేకానేక అంశాలను విస్తృతంగా పరిశోధించి, ప్రామాణిక రచనలను ప్రకటించి ప్రపంచ భాషాభిమానుల, పరిశోధకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన భద్రిరాజు కృష్ణమూర్తి చదువుకున్నది మాత్రం సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో, తెలుగు మాధ్యమంలోనే అన్న సంగతి మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

ఆయన గ్రంథాలను అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు అపురూపంగా అక్కున జేర్చుకోవడం, ప్రచురించడం ద్వారా అవి ఎంతటి ప్రామాణికాలో చెప్పకనే చెబుతున్నాయి.

www.apteachers.in

తెలుగు భాషా ప్రాచీనతను నిలబెట్టడం; నాగరిక సమాజాలు ఉపయోగించే భాషకు మూలాలు గిరిజనుల్లో, జనపదాల్లో, వివిధవృత్తుల్లో ఉన్నాయని చూపడం; ఆధునిక భాషను సజీవంగా ఉంచగలిగేవి మాండలిక పదాలేనని నిరూపించడం; తెలుగు భాషా చరిత్రను ప్రకటించడం; వేల ఏండ్లనాటి మన భాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మన కళ్ళముందుంచడం భద్రిరాజు కృష్ణమూర్తిగారు భాషారంగానికి అందించిన తరగని నిధి.

వారి తులనాత్మక పరిశీలనకు ఒక చిన్న ఉదాహరణను గమనించండి.

వ. సం.	పూర్వమండలం (కళింగ) 1	దక్షిణ మండలం (రాయలసీమ) 2	ఉత్తర మండలం (తెలంగాణం) 3	మధ్య మండలం (ఇతర కోస్తా జిల్లాలు) 4
1.	మోట	కపిల	మోట	మోట
2.	నాగలి	నాగేలి/మడక	నాగలి	నాగలి
3.	పేడ	పేడ	పెండ	పేడ
4.	ఉండ	గాను/గాలు	గారె/గిర్ర/పయ్యె	చెక్రం
5.	ఆనపకాయ	సొరకాయ	ఆనిగెంకాయ	సొరకాయ
6.	గోంగూర	గోగాకు	పుండికూర/పుంటికూర	గోంగూర
7.	చోడి (బహు. చోళ్ళు)	రాగి	తమిదె/తమిద/త్తైద	తమిదె
8.	గంటి/గంటె	సద్ద	సజ్జ/ సద్ద	సజ్జ
9.	గునపం	గడ్డపార/గడారు	గడ్డపార	గడ్డపలుగు/గడ్డపార
10.	పూజు/పూదు	కాడిమాను/కాడిమాకు	కాండి/కాణి/కాని	కాడి

SCERT ANDHRA PRADESH

భాషాక్షేత్రంలో చెరగని మైలు రాళ్ళను, తరగని కీర్తిశిఖరాలను నిలిపిన భద్రిరాజు కృష్ణమూర్తిగారు స్వల్ప అస్వస్థతతో 11 ఆగస్ట్ 2012లో తన 84వ ఏట, స్వగృహం 'భారతి' (హైదరాబాద్)లో దేహయాత్ర చాలించారు.

తెలుగు నేలలో ఒక మారుమూల పట్టణంలో జన్మించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ప్రపంచ భాషాభిమానులందరికీ నిత్యస్మరణీయుడుగా నిలిచిన భద్రిరాజు కృష్ణమూర్తి 'మన వాడు' కావడం తెలుగుజాతి, భారత జాతి గర్వించదగిన విషయం. ఆ మహానుభావుడు భాషాసాహిత్యాల్లో కృషిచేయదలచిన వారందరికీ గొప్ప స్ఫూర్తి ప్రదాత!

ప్రశ్నలు

www.apteachers.in

I. పదిహేను వాక్యాలకు మించని సమాధానాలు రాయండి.

1. భద్రిరాజు కృష్ణమూర్తిగారు నిర్వహించిన బాధ్యతలు పేర్కొనండి.
2. భద్రిరాజు కృష్ణమూర్తిగారు గొప్ప పరిశోధకులు; ఆచార్యులు; దీక్షాదక్షులు; పరిపాలకులు – అని సమర్థించండి.
3. భాషాపరిశోధనకు ఉద్యమించక మునుపు భద్రిరాజు కృష్ణమూర్తి జీవితం ఎలా సాగిందో వివరించండి.
4. భద్రిరాజు కృష్ణమూర్తి భాషాసేవను గురించి రాయండి.

*****

(దీన్ని చూడండి....)

తెలుగు లిపి పరిణామ క్రమం



యూనిట్ IV

www.apteachers.in

16. ధర్మదీక్ష

- పిలకా గణపతిశాస్త్రి

చదవండి - ఆలోచించండి - చెప్పండి

వారణాసిని బ్రహ్మదత్తుడు పరిపాలిస్తున్నప్పుడు బోధిసత్త్వుడు ఐదువందల మంది శిష్యులతో హిమాలయాల్లో ఉండేవాడు. ఒకసారి ఎండలు బాగా కాసి అన్నిచోట్లా నీరు ఎండిపోయింది. జంతువులు నీళ్ళు దొరక్క అల్లాడి పోయాయి. శిష్యులలో ఒకడు వాటి దప్పిక తీర్చడంకోసం ఒక తొట్టి తయారుచేసి, దూరంగా ఉన్న నీళ్ళను తెచ్చి ఆ తొట్టెలో పోసేవాడు. జంతువులు గుంపులుగుంపులుగా వచ్చి ఆ నీరు తాగుతుండటంతో శిష్యుడికి పండ్లు తెచ్చుకోవడానికి గూడా తీరిక చిక్కలేదు. తనేమీ తినకుండానే ఆ జంతువులకు నీళ్ళుపోసేవాడు. ఇది చూసి జంతువులన్నీ మోయగలిగినన్ని పళ్ళుతెచ్చి ఇతనికివ్వాలని నిర్ణయించు కుంటాయి. అవన్నీ కలిపితే రెండువందల యాభై బండ్లు నిండాయి. వాటిని అక్కడి ఐదువందలమంది శిష్యులు తృప్తిగా తినేవాళ్ళు.

ప్రశ్నలు

1. జంతువులు ఎందుకు అల్లాడిపోయాయి?
2. వాటి బాధ ఎలా తీరింది?
3. ఈ కథ ద్వారా మీరు గ్రహించిందేమిటి?
4. జీవకారుణ్యం అంటే ఏమిటి?
5. కర్తవ్యనిర్వహణ అంటే మీరేమని భావిస్తున్నారు?

ఉద్దేశం

పిల్లల్లో సున్నిత భావన పెంపొందించి అన్ని ప్రాణులనూ జాలితో, దయతో చూడాలనే ఆలోచన పెంపొందింపచేయడం, ఎవరిపని వాళ్ళు సక్రమంగా చేస్తే సత్ఫలితాలు వాటంతటవే వస్తాయని చెప్పడం ఈ పాఠం ఉద్దేశం.

ఈ పాఠం పిలకా గణపతిశాస్త్రిగారు రాసిన 'ప్రాచీనగాథాలహరి' అనే పుస్తకంలోనిది.

విద్యార్థులకు సూచనలు

1. పాఠం చదవండి. తెలియని పదాలకు అర్థాలను తెలుసుకోండి.
2. చిత్రాలను చూసి, సందర్భాన్ని అనుసరించి, ఆలోచించి భావాన్ని గ్రహించండి.
3. పాఠంలో తెలియని విషయాలు గాని, తెలుసుకోవలసిన అంశాలు గాని మీ ఉపాధ్యాయుడితో చర్చించండి, తెలుసుకోండి.

www.apteachers.in

ఆవుదూడ 'అంబా' అని గొంతెత్తి అరిచింది! గోధూళివేళ అయ్యేసరికి ఆళవీగ్రామంలో నందగోపాలుని ఆలమంద అంతా తిరిగి వచ్చేసింది. కాని ఒకే ఒక్క ఆవు తిరిగి రాలేదు.

బాగా చీకటి పడింది. అయినా ఇంకా ఆవు తిరిగి రాలేదు. గోశాలలో గోవత్సాలన్నీ తోక లెత్తిపెట్టి ఎంతో సంతోషంగా పాలు కుడుచుకుంటున్నాయి. కాని ఆ ఒక్క ఆవు దూడ మాత్రం 'అంబా' 'అంబా' అని అదేపనిగా అరవడం మొదలు పెట్టింది. ఆ దూడ పుట్టినప్పటీనుంచీ నందగోపాలుని ఇల్లంతా పాడి పంటలతో కలకలలాడింది.

అందుచేత ఆ ఆవన్నా, ఆ దూడన్నా నందగోపాలుని కెంతో ఇష్టం. అది అదే పనిగా అరవడం మొదలుపెట్టేసరికి అతని కారాత్రి మరి అన్నం సయించలేదు. రాత్రి తెల్లవార్లూ నందగోపుడు అదేమైపోయిందో అని ఆరాటపడుతూనే ఉన్నాడు.

మరునాడు తెల్లవారగట్లే లేచి, ఆవును వెదకి పట్టుకోవడంకోసం ఆళవీ గ్రామానికి సమీపంలో ఉన్న అడవికి బయలుదేరి వెళ్లాడు.

నందుడూరి పొలిమేర సమీపించేసరికి పొద్దుపొడిచింది. పొరుగూళ్ళజనం తీర్థ ప్రజలాగ ఆళవీగ్రామానికి నడిచి వస్తున్నారు. కాని నందు డొక్కడు మాత్రం గ్రామ సమీపంలో ఉన్న అడవికి బయలుదేరి పోతున్నాడు!

ఆ ప్రజానీకం ముఖాలన్నీ అరుణోదయకాంతులలో నూతనానందావేశాలతో కలకలలాడుతున్నాయి. చిన్న చిన్న పసిపాపలను కూడా వెంటబెట్టుకొని వారంతా ఎక్కడికి వెడుతున్నారో అని నందుని హృదయాంతరాళంలో జిజ్ఞాస రేకెత్తింది. నడవలేక నడవలేక నడుస్తున్న ఓ ముసలితాత దగ్గరికి వెళ్ళి నెమ్మదిగా అడిగాడు.

SCERT ANDHRA PRADESH

"ఎక్కడికి తాతా! ఈ ప్రయాణం!"

"ఆళవికి పోతున్నాను బాబూ!"

"ఏమిటి విశేషం!"

"నీకింకా తెలియదా?"

"నాకేమీ తెలియదే!"

"ఈవేళ ఉదయమే గౌతమబుద్ధులు ఆళవికి విచ్చేస్తున్నారట! ఆ మహాత్ముణ్ణి ఒక్కసారి కళ్లారా సందర్శించి వత్తామని బయలుదేరాను. తిరిగీ ఈ జన్మలో మరి ఆయన సందర్శన భాగ్యం కలుగుతుందో! కలగదో!" అని ఆ వృద్ధుడొక పెద్ద నిట్టూర్పు విడిచిపెట్టాడు. నందగోపుడతన్ని మళ్ళీ అడిగాడు.

"వారీవేళంతా ఆళవిలోనే ఉంటారా?"

"మధ్యాహ్న భిక్ష ముగించుకొని వెంటనే తిరిగి శ్రావస్తీనగరానికి వెళ్ళిపోతారట!"

www.apteachers.in

"అయ్యో! అలాగా!" అని నందగో[illegible]ట్టాడు. ముసలితాత అతని వాలకం చూచి ఇలా గడిగాడు.

"మీదేవూరు నాయనా?"

"ఆళవీ గ్రామమే!"

"అలాగా! అయితే పొరుగూళ్ళ జనం అంతా తీర్థ ప్రజలాగ ఇక్కడికే వస్తూంటే నీవు ఉన్న గ్రామం విడిచిపెట్టి పోతావేమయ్యా!" అని ఒక చిరునవ్వు విసిరాడా ముసలితాత. నందుడతనికి తన ప్రయాణ కారణం తెలియజేశాడు. అడవిలో ఆ ఆవు ఏ పులివాత పడిందోనని భయపడుతున్నానని కూడా అన్నాడు. ఆ మాట విన్న తరువాత ముసలి తాత మరి అతనిమాటకడ్డు చెప్పలేక తనదారిని వెళ్ళిపోయాడు. అతని వెంట ఇంకా ఎందరెందరో పరిసర గ్రామస్థులు ఆళవీగ్రామం వైపు నడిచి వెళ్ళారు.

అది చూడగానే నందగోపాలుని హృదయంలో ఆరాటం ప్రారంభమైంది. గోవు గొడవ విడిచిపెట్టి తాను కూడా వారి వెంటపడి పోవాలని అనుకున్నాడు. ఇక ఈ సమయంలో కాకపోతే మరింక తథాగతుని దర్శన భాగ్యమే కలగదేమోనని అతనికొక భయం పట్టుకుంది. వెంటనే వెనక్కి తిరిగి రెండు మూడడుగులు వేశాడు.

అంతలో అతని హృదయంలో లేగ దూడ 'అంబా' అని అరిచినట్టయింది. ఆవు ఒంటరిగా అడవిలో పులివాత పడిపోతున్నట్టు కనబడింది! 'అంబా' అని గుండె పగిలిపోయేటట్టరిచినట్టు వినబడింది!

అది నందగోపాలుని ఇంట పుట్టిన ఆవు. క్రమంగా అతని పాపలతోబాటే పెరిగి పెద్దదయింది. అతని పాపలందరూ ఆ ఆవుపాలు తాగి క్రమంగా పెరిగి పెద్ద వారైనారు. నందుడు కూడా క్రమక్రమంగా వారితోబాటే ఆ ఆవు పాలు తాగి పెద్దవాడైనాడు.

ఇటీవల ఆ ఆవుకొక కోడెదూడ పుట్టింది. అంతవరకు పుట్టినవన్నీ పెయ్యదూడలే. కోడె పుట్టిన వేళా విశేషమేమో గాని ఆనాటినించీ నందగోపుని ఇల్లంతా పసిపాప నవ్వులతో కలకలలాడింది. అతని గుండెలో మళ్ళీ ఆ లేగ దూడ 'అంబా' అని అరిచినట్లు వినబడింది!

నందగోపాలునికిక కాలుసాగలేదు. ముందుగా తొందర తొందరగా అడవికి వెళ్ళి ఆవును వెదికి పట్టుకొని ఆ తరువాతే గౌతమదేవుని సందర్శించవలెనని అనుకొన్నాడు. ఒకవేళ తాను తిరిగి వచ్చేసరికి తథాగతుడు గ్రామం విడిచి వెళ్ళిపోతే! ఇక మళ్ళీ ఆయన ధర్మప్రసంగం వినే అదృష్టమే కలుగదేమోనని నందగోపాలుని కెంతో భయం వేసింది. తాను చేసుకున్న పూర్వపుణ్యం అంతే అనుకుని ఒక్క వేడి నిట్టూర్పు విడిచిపెట్టాడు. తొందర తొందరగా ఆవును వెదికి పట్టుకుని తిరిగి వచ్చి, అధమపక్షం గౌతమదేవుని దర్శనభాగ్యమైనా పొందవలెనని సంకల్పించాడు. బాగా తొందరగా అంగలు వేసుకుంటూ అడవిలోకి వెళ్ళిపోయాడు.

నందగోపు డావుకోసం అడవి అంతా గాలించేసరికి మిట్ట మధ్యాహ్నం అయింది. ఎండ నెత్తి మాడ్చివేస్తూంది. లోలోపల ఆకలి దహించి వేస్తూంది. నాలుక పిడచ గట్టుకుపోతూంది. అయినా నందుడు తన పట్టు విడువలేదు.

HGITIF

అంతలో అడవిలో ఎక్కడో మారుమూలగా ఒక ఆర్తనాదం వినబడింది. నందునికది ఆవు 'అంబా' అని పిలిచిన పిలుపులాగే స్ఫురించింది. గబగబా చెట్లు, పుట్టలు దాటి ఆ పిలుపు వినిపించిన ప్రదేశానికి చేరుకొన్నాడు. అక్కడ హఠాత్తుగా అతనికొక పెన్నిధి కనిపించినట్టయింది!

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

అది నందుడు చిన్నప్పటినించీ పెంచి పెద్ద చేసిన ఆవు! అడవిలో దారితప్పి ఎటో పడిపోతూ మాటి మాటికీ 'అంబా-అంబా' అని అరుస్తూంది. ఏ పెద్ద పులినో చూసి బెదిరిపోయి కంగారుగా పరుగెత్తి ఉండవచ్చుననీ, అందువల్లనే అడవిలో దారి తప్పి తికమకలు పడుతూ ఉండవచ్చుననీ నందగోపాలకుడూహించాడు. వెంటనే దాన్ని వెంటబెట్టుకుని ఇంటికి బయలుదేరాడు.

ఆవుతోబాటతడు గ్రామం పొలిమేర చేరుకునేసరికి మిట్టమధ్యాహ్నం దాటిపోయింది. ఎంతో ఆలస్యం అయిందని నందుడిక ఇంటికి చేరుకునే సంకల్పం విరమించుకొన్నాడు. తొందర తొందరగా నడిచి వెళ్ళి బుద్ధదేవుని ధర్మబోధ వినవలెనని అనుకొన్నాడు. ఆ అదృష్టం కలిసి రాకపోతే పోనీ అధమం ఒక్కసారి కళ్ళారా ఆ మహామహుని సందర్శన భాగ్యమైనా పొందవలెనని ఉవ్విళ్ళూరిపోతూ గౌతమదేవుడు శిష్యగణంతో విశ్రమించిన వటవృక్షంవైపు సాగిపోయాడు. గోవు కూడా అతని వెంట ఒక చిన్న లేగదూడలా నడిచిపోయింది.

2

ఆనాడాళవీ గ్రామంలో అరుణోదయ కాంతులు, కాషాయంబరధారులైన బౌద్ధ భిక్షుక సమూహాలు ఒకేసారిగా ప్రత్యక్షమైనాయి. ఆ భిక్షువులతో గౌతమదేవుని ముఖజ్యోతి అప్పుడప్పుడే ఉదయిస్తున్న భానుబింబంలా మెరిసింది.

అది చూసి ఆళవీ గ్రామస్థులందరూ భిక్షువులందరికీ ఎదురేగి అతిథి సత్కారాలతో ఎంతో ఆప్యాయంగా ఆదరించారు. విశాల వటవృక్ష చ్ఛాయల్లో వారందరికీ విడుదులేర్పాటు చేశారు.

తరవాత క్రమక్రమంగా భిక్షాసమయం ఆసన్నమయింది. భిక్షుకులందరూ తమతమ భిక్షాపాత్రలు ధరించి ఆళవీ గ్రామంలో ప్రవేశించారు. కాని గ్రామస్థులెవ్వరు దాని కనుమతించలేదు. తామంతా ప్రత్యేకంగా వారికి విందు చేయబోతున్నామనీ, ఆ విందారగించవలసిందనీ పరిపరివిధాల ప్రాధేయపడ్డారు. భిక్షువులు మొదట తమ భిక్షాధర్మం విసర్జించడానికంగీకరించలేదు గాని చిట్ట చివరికి ఆచార్యదేవుని అనుజ్ఞపై ఆ విందు భోజనానికంగీకరించారు.

కొంతసేపటికి శ్రమణకులందరూ భోజనాలు ముగించుకొని ప్రశాంత వట తరుచ్ఛాయలో సమాసీనులైనారు. అప్పటి కించుమించుగా రెండు యామాలకాలం గడిచిపోయింది. తథాగతుడు వటవృక్ష మూలంలో అమర్చిన సుఖాసనంపై విశ్రమించి ఎవరికోసమో ఎదురుచూస్తున్నట్లుగా ఆళవీగ్రామం పొలిమేరల వైపవలోకిస్తున్నాడు.

> **శ్రమణకులు**
>
> బౌద్ధధర్మాన్ని పాటిస్తూ బుద్ధుడి శిష్యులుగా ఉండేవారు.

భోజనానంతరం ఆయన చేసే ధర్మబోధలాలకించవలెననే ఆసక్తితో ఆళవీ గ్రామస్థులందరూ అక్కడికి చేరుకొన్నారు. ఇంకా పరిసర గ్రామాలనించి వచ్చిన వారెందరెందరో ఆ ధర్మబోధలాలకింపవలెనని ఉత్కంఠతో తహతహలాడిపోతున్నారు. కాని వారందరికి బుద్ధదేవుని ముఖంలో కేవలం ప్రశాంత మౌనముద్ర మాత్రమే ప్రత్యక్షమైంది. అలా ఎంతసేపు వేచి ఉన్నా ఒక్క పలుకైనా ఆయన నోటినుంచి వెలువడలేదు.

క్రమక్రమంగా మూడో యామం కూడా గడిచిపోయింది. గౌతమ దేవుని విశాల నేత్రాలప్పుడెవరికోసమో నిరీక్షిస్తున్నట్టుగా స్ఫురిస్తున్నాయి. ఆ నిరీక్షణ తాత్పర్యమేమో ఎవరికీ అవగాహన కాలేదు. కొందరు భిక్షుకుల కదేమీ బోధపడక ఆచార్యునివలెనే తాము కూడా దిక్కులు చూడడం మొదలుపెట్టారు. కాని ఎంతసేపటికీ ఏమీ ఫలితం

SCERT ANDHRA PRADESH

కలగలేదు.

www.apteachers.in

అంతట అనతిదూరంలో గంభీరంగా ఒక 'అంబా' రవం వినిపించింది. అందరు అటువైపు చూచారు. గౌతమబుద్ధుని నేత్రాలంతకుపూర్వంనుంచి ఆవైపే పరికిస్తున్నాయి.

అంతలో గోవును వెంటబెట్టుకుని తొందర తొందరగా అంగలు వేసుకుంటూ వస్తున్న నందగోపాలుడనతి దూరంలో ప్రత్యక్షమైనాడు. కాని భిక్షువు లెవరూ అతని వైపంత ఆత్రంగా పరిశీలించలేదు. అయితే గౌతముని నేత్రాలు నిశ్చలంగా అతని ఆగమనమే నిరీక్షిస్తున్నట్లున్నాయి. దానికి కారణమేమో వారెవరికీ బోధపడలేదు.

నందుడంతలో గోవును వటవృక్షచ్ఛాయలో నిలిపి నురుగులు గక్కుకుంటూ పరుగెత్తుకు వచ్చి బుద్ధదేవుని పాదాలపై సాగిలపడ్డాడు. కొంతసేపటికి లేచి అతివినయంగా దోసిలి ఒగ్గి నిలబడ్డాడు. చివరికెలాగైనా దర్శన భాగ్యమైనా లభించింది గదా! అని ఎంతో సంతోషించాడు. వెంటనే గౌతముడు లేచి నిలబడ్డాడు. వెనువెంటనే భిక్షువులందరు లేచి నిలుచున్నారు! బుద్ధదేవుడెంతో ఆత్రంగా పక్కనే నిలబడిన భిక్షువులతో

"ఇంకా భోజన పదార్థాలేమైనా మిగిలి ఉన్నాయా?" అన్నాడు.

భిక్షువులు "లేకేమి? సమృద్ధిగానే ఉన్నాయి" అన్నారు.

"అయితే వెంటనే ఆ నందగోపునికి తృప్తిదీరా భోజనం పెట్టించండి! తొందరగా వెళ్ళండి!" అన్నాడు.

వెంటనే కొందరు భిక్షువులు నందగోపాలకుని వెంటబెట్టుకొని భోజనశాలలోకి వెళ్ళిపోయారు. నందగోపునికి అన్నం కంటబడగానే పంచప్రాణాలూ లేచివచ్చాయి. గతరాత్రినించీ ఆ క్షణంవరకు అతడాకటితో నకనకలాడుతున్నాడు. ఆకలితో నవనాడులు కుంగిపోతున్నాయి. అయినా ఆ అన్నం చూసేసరికి అతనికి ఇంటి దగ్గర కట్టివేసిన ఆవుదూడ జ్ఞాపకం వచ్చింది. అక్కడికతని ఇల్లు కొంచెం దగ్గరలోనే ఉంది.

ఇక అతని కా అన్నంమీద దృష్టిపోలేదు. అంతలో ఇంటిదగ్గర లేగదూడ 'అంబా' అని గొంతెత్తి అరిచింది. అది వినగానే మర్రి నీడ కింద నిలబడిన నందగోపుని గోవంతకన్నా గట్టిగా అరిచింది. నందగోపుడన్నం తినకుండా లేచి నిలుచున్నాడు. కాని అతని కెదురుగా గౌతమ బుద్ధుడు నిలబడి చిన్న చిరునవ్వు చిందిస్తూ ఇలా అన్నాడు.

"నాయనా! నీ లేగదూడ పలుపు తెంచుకుని మర్రినీడలో నిలబడిన తల్లిదగ్గరికి వచ్చి తనివితీరా పాలు కుడుచుకుంటున్నది. తొందరలేదులే! నెమ్మదిగా భోజనం చెయ్యి!" అన్నాడు. గౌతముడు వటచ్ఛాయ విడిచిపెట్టి భోజనశాలలో ప్రవేశించినట్లంతవరకు నందగోపుడు గమనించనేలేదు. ఆయన స్వయంగా అక్కడికి వచ్చి నందగోపునికి కావలసిన భోజన పదార్థాలన్నీ వడ్డింపజేస్తున్నాడు. ఆ ఆప్యాయత చూసేసరికి నందగోపుని హృదయం ద్రవించి నీరైపోయింది.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

తథాగతుడు నందగోపుని భోజనం పూర్తి అయ్యేవరకు అతని పక్కనే కూర్చున్నాడు. ఎంతో ఆప్యాయంగా అతని గోవును గురించీ, కోడె దూడను గురించీ ఎన్నెన్నో కుశల ప్రశ్నలు వేశాడు. నందగోపుడు తన కోడెదూడ నుదుటిమీది నల్లని మచ్చలను గురించీ, ఒంటిమీది సుడులను గురించీ ఎవరికీ తెలియని రహస్యసాముద్రిక విషయాలెన్నెన్నో ఏ కరువు పెట్టాడు. ప్రత్యేకంగా వంశపారంపర్యతః గ్రహించిన కొన్ని గోసాముద్రిక రహస్యాలాచార్యదేవుని కెరుకపరిచాడు. ఆయన అవన్నీ విని తిరిగీ కొన్ని కొన్ని చిన్న సందేహాలు తీర్చవలసిందని అభ్యర్థించాడు. నందగోపుడెంతో చనువుతో అవన్నీ ఆచార్యదేవుని కుపదేశించాడు!

అంతేగాని నందగోపుని భోజనం ముగిసేవరకు ఆయన ధర్మబోధ లేమీ తల పెట్టనేలేదు. చుట్టూరా నిలిచిన కొందరు భిక్షువులకు వారి ప్రసంగాలన్నీ కేవలం ఇద్దరు గోపాలకుల ప్రసంగాలలా వినిపించాయి! వారంతా నోట మాటలేక అలాగే ఆ విడ్డూరమే తిలకిస్తూ నిలుచుండిపోయారు!

3

నందగోపుని భోజనానంతరం బుద్ధదేవుడతనిని వెంట బెట్టుకుని నెమ్మదిగా వట వృక్షచ్ఛాయకు తిరిగివచ్చాడు. వెంటనే అష్టాంగధర్మ ప్రవచనం ప్రారంభమైంది. అమృతవర్షప్రాయమైన ఆ ప్రసంగం ఆలకిస్తూ భిక్షువులు, ఆళవీ గ్రామస్థులు ఆనంద తరంగాలలో తలమునకలైనారు. ధర్మప్రవచనం చేస్తున్నంతసేపు బుద్ధదేవుడు చిరునవ్వులతో నందగోపాలుని వైపలవోకగా తిలకిస్తూనే ఉన్నాడు.

అది చూసి బౌద్ధ భిక్షువులనేకులెంతో ఆశ్చర్యపడ్డారు. మరికొందరిలో కొంచెం అసూయకూడా బయలుదేరింది. అయినా కొందరు ధర్మప్రవచనం ముగిసే వరకు ఎలాగో అలాగ నిగ్రహం అవలంబించారు. క్రమక్రమంగా కొంతసేపటికా ధర్మప్రవచనం ముగిసిపోయింది. తరవాత బుద్ధదేవుడు నందగోపునికి ధర్మదీక్ష అనుగ్రహించాడు.

వెంటనే బౌద్ధ శ్రమణకులు, గౌతమ బుద్ధుడు శ్రావస్తీ నగరానికి ప్రయాణమైనారు.

దానితో అంతవరకు నిగ్రహం అవలంబించిన శ్రమణకులలో కొంచెం చలనం, కలకలం బయలుదేరాయి. మరికొందరు కొంచెం బిగ్గరగానే గుసగుసలు మొదలుపెట్టారు!

అష్టాంగ ధర్మాలు

1. సమ్యక్ దృష్టి
2. సమ్యక్ వాక్కు
3. సమ్యక్ కర్మ
4. సమ్యక్ సంకల్పం / లక్ష్యం
5. సమ్యక్ చేతన / మనస్తత్వం
6. సమ్యక్ జీవనం
7. సమ్యక్ వ్యాయామం
8. సమ్యక్ భావన

(* సమ్యక్ అంటే సత్యమైన.)

వారి గుసగుసలకు కొంచెం కారణం లేకపోలేదు. ఇన్నాళ్ళనించీ జరుగుతున్న ధర్మప్రసంగంలో గౌతమదేవుడు స్వయంగా ఎవరినీ భోజన విషయమై ప్రశ్నించి ఉండలేదు.

ఈనాడాయన ఎంతోసేపటినించి వేచిఉన్న భిక్షువులను, ఆళవీ గ్రామస్థులను ఉపేక్షించి స్వయంగా దగ్గర కూర్చుని నందగోపునికి భోజనం ముగిసేదాకా ధర్మప్రవచనం ప్రారంభించనే లేదు. ఇక నందగోపుని విషయం చూస్తే అతడేమీ అంతటి గొప్పవాడు కాదు. వట్టి అమాయికుడు.

అలాంటి సామాన్యుని భోజన విషయంలో గౌతమదేవుని కంతటి పక్షపాతం కలగవలసిన అవసరమేమి కలిగింది?

వారి గుసగుసలావిధంగా సాగిపోయాయి. క్రమంగా అవి బుద్ధదేవునికి వినిపించే అంత బిగ్గరగా విజృంభించాయి.

SCERT ANDHRA PRADESH

ప్రశాంతంగా శ్రావస్తీనగరం వైపు వెళ్ళిపోతున్న బుద్ధదేవుడు ఆ మాటలు విని మరి అడుగు వెయ్యకుండా అలాగే నిలబడి గుసగుసలాడుకొంటున్న శ్రమణకులవైపు చూశాడు. వారిలో ఒక శ్రమణకునితో ఆ గుసగుసలకు కారణమేమని ప్రశ్నించాడు. దానితో భిక్షువులందరూ నిలబడిపోయారు. ఒక శ్రమణకుడాచార్యుని కాభిక్షువుల రహస్య సంభాషణలన్నీ తెలియజేశాడు.

అవి విని సమ్యక్సంబుద్ధుడొక చిరునవ్వు నవ్వాడు. ఆ చిరునవ్వు చూసి భిక్షువులందరు నిర్ఘాంతపడి నిలుచున్నారు.

బుద్ధదేవుడతి ప్రశాంత స్వరంతో ఇలాగన్నాడు.

"నందగోపాలకుడు నిన్నటినించి ఎంతో క్షుధార్తుడై ఉన్నాడు. కనుకనే అతని కావిధంగా భోజనం పెట్టించాను. 'క్షుధ' యాతన లన్నింటిలోను అత్యంత దుస్సహమైన యాతన! జీవచైతన్యమే ఆ యాతనానిధానం! ఇది సమ్యగ్బుద్ధితో అవగాహన చేసుకొన్నవారందరికీ నిర్వాణం కరతలామలకం!"

అది వినగానే శ్రమణకులందరు పశ్చాత్తప్తులై వంచిన తలలింక ఎత్తలేదు. అంతలోనే గౌతముని గంభీరవాణి తిరిగి ప్రతిధ్వనించింది.

"నాయనా! నందగోపాలకుని సరళ వర్తనం, సాధుస్వభావం మీరెరగరు. ఎంతగా ఆకటి చిచ్చు వేధించినా అతడు తన గోపాలక ధర్మం విస్మరించలేదు! అతని గోవాత్సల్యం అపారం! ముప్ఫయి క్రోశాల దూరం నడిచి, ఇంతగా శ్రమపడి ఈ ఆళవీ గ్రామానికెందుకు వచ్చానో మీరెవ్వరైనా ఎరుగుదురా?"

ఆ ప్రశ్నతో గుసగుసలాడిన శ్రమణక బృందం శిరస్సులింకా బాగా కిందికి వంగిపోయాయి.

'ఆ నందగోపాలకుని కోసమే!' అన్నాడు బుద్ధదేవుడు.

అది విని శ్రమణకులందరూ నందగోపాలకుని వైపెంతో గౌరవ భావంతో చూశారు. కొందరతనిని సమీపించి సవినయంగా చేతులెత్తి నమస్కరించారు.

గో, గోవత్సాలతో ఆళవీగ్రామం పొలిమేర వరకు బుద్ధదేవుని వెంట సాగిపోతున్న నందగోపాలుడాచార్యదేవుని మాటలు విని గౌతమదేవునికి, శ్రమణకులకు ఎంతో భయభక్తులతో సాగిలపడి, లేచి నిలబడి అమాయికంగా ఇలాగన్నాడు.

"బాబూ! నేనేమీ ఎరగని వట్టి అమాయికుణ్ణి! అయితే ఆ మహారాజులు నాలాంటివారే! మందలో ఒక్క గోవు తప్పిపోయినా మరి వారికిక అన్నపానాలు సయించవు! వారి మనసు అప్పుడే తీసిన వెన్నపూసలాంటిది!" ఆ అమాయిక ప్రసంగం వినగానే శ్రమణకులందరి ముఖాలలోనూ చిరునవ్వులు తాండవించాయి.

కవి పరిచయం

పిలకా గణపతిశాస్త్రి 1911 ఫిబ్రవరి 24న జన్మించారు. తూర్పుగోదావరి జిల్లాలోని కట్టుంగ వీరి స్వస్థలం. విజయనగరంలో విద్యనభ్యసించారు. సాహిత్యవిద్యా ప్రవీణ, ఉభయభాషా ప్రవీణ పూర్తిచేశారు. రత్నాపహారం వీరి తొలిరచన. మణిదీపిక, ప్రాచీనగాథాలహరి, విశాలనేత్రాలు, కాశ్మీర పట్టమహిషి, నాగమల్లిక, అందని చందమామ వీరి ఇతరరచనలు. సంస్కృతం, బెంగాలీభాషల నుంచి అనేక అనువాదాలు చేశారు. సరళమైన ఆలంకారిక శైలిలో వీరి రచన సాగింది.

www.apteachers.in
SCERT ANDHRA PRADESH

www.apteachers.in

I. అవగాహన - ప్రతిస్పందన

అ) కింది అంశాల గురించి తెలపండి.

1. ఈ కథను సొంతమాటల్లో చెప్పండి.
2. ఈ పాఠానికి 'ధర్మదీక్ష' అనే పేరు సరైందేనా? ఎందుకు?

ఆ) కింది మాటలు ఎవరు ఎవరితో అన్నారు? ఎందుకన్నారు?

1. ఆళవికి పోతున్నాను బాబూ!
2. నీకింకా తెలియదా?
3. ఇంకా భోజనపదార్థాలేమైనా మిగిలి ఉన్నాయా?
4. ఆ నందగోపాలునికోసమే!
5. బాబూ నేనేమీ ఎరగని వట్టి అమాయికుణ్ణి.

ఇ) కింది పేరా చదవండి. ఖాళీలు వివరించండి.

కర్తవ్యం.... ప్రతి జీవీ పాటించితీరవలసిన నిష్ఠ. ఒక వానపాము ఎంత అల్పజీవి! మట్టిలో పుడుతుంది. మట్టి తింటుంది. మట్టిలో మరణిస్తుంది. మరెందుకు అది జన్మ తీసుకుంటుంది. విచిత్రమైన విషయం ఏమిటంటే మట్టే దాని జీవనాధారమూ, జీవితమూ. అయినా మట్టికీ దాని అవసరం ఉంది. అది మట్టిని తలకిందులు చేస్తుంది. గుల్లగుల్ల చేస్తుంది. గునపాలు చేయలేని ఆ సున్నితమైన వ్యవసాయాన్ని, సుకుమారమైన శరీరంతో శ్రద్ధగా అదే దాని జీవిత లక్ష్యం అన్నంత కర్తవ్యనిష్ఠతో చేస్తుంది. మనిషిమాత్రం అల్పజీవుల అవసరం ఏమిటన్న తేలికభావంతో ఉదాసీనత ప్రదర్శిస్తున్నాడు.

1. కర్తవ్యం అంటే ______________________
2. వానపాము జీవనాధారం ______________________
3. మనిషి ఉదాసీనత చూపించేది ______________________
4. పై పేరాకు శీర్షిక ______________________
5. పై పేరాలోని ముఖ్యమైన ఐదు పదాలు : ______________________

SCERT ANDHRA PRADESH

ఈ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. నందగోపుడు ఆరాటపడటానికి కారణం ఏమిటి?
2. నందగోపునికి ఆ ఆవంటే ఎందుకంత ఇష్టం?
3. గ్రామస్థులు బౌద్ధభిక్షువులకు ఏయే ఏర్పాట్లు చేశారు?
4. గౌతమబుద్ధుడు నందగోపుణ్ణి ఏమేం అడిగాడు?
5. నందగోపుడు తన ధర్మాన్ని నిర్వర్తించాడని ఎలా చెప్పగలవు?

II వ్యక్తీకరణ- సృజనాత్మకత

www.apteachers.in

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1. 'గోధూళివేళ' అంటే ఏ సమయం? ఆ సమయంలో గ్రామంలో వాతావరణం ఎలా ఉంటుంది?
2. 'ప్రజానీకం ముఖాలన్నీ అరుణోదయ కాంతులతో, నూతనానందావేశాలతో కలకలలాడుతున్నాయి. ఈ వాక్యాన్ని మీ సొంత మాటలలో వివరించండి.
3. జిజ్ఞాస రేకెత్తడమంటే ఏమిటి? ఏ అంశాలపట్ల మీకు జిజ్ఞాస ఉంటుంది?
4. ఎదురేగి అతిథి సత్కారాలతో ఎవరెవరిని ఆప్యాయంగా పలకరిస్తారు?
5. బుద్ధుని ఆప్యాయతను చూసేసరికి నందగోపాలుడి హృదయం ద్రవించి నీరైపోయింది. "హృదయం ద్రవించి నీరైపోవడం" అంటే ఏమిటి? దీన్ని ఇంకా ఏయే సందర్భాలలో వాడతారు?

ఆ) కింది ప్రశ్నలకు పదిహేనేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1. నందగోపాలుడి గుణగణాలను వర్ణించండి.
2. గౌతమబుద్ధుడు నందగోపాలుడిపై వాత్సల్యాన్ని ఎలా చూపించాడు? దానికి కారణాలు ఏమిటి?
3. మానవులుగా పుట్టినందుకు మనం ఎవరిపట్ల, వేటిపట్ల మన కర్తవ్యాన్ని నిర్వహించాలి? ఎందుకని?

SCERT ANDHRA PRADESH

ఇ) సృజనాత్మకంగా రాయండి.

ఇది ఎందుకూ పనికిరాదు. దీన్ని కబేళాకు తీసుకొనిపోండి- అన్న యజమాని మాటలకు ఆ ఎద్దు గుండె గుభేలుమంది. తన గంతులేసే బాల్యం, అప్పటినుండి తన యజమానికి చేసిన సేవ గుర్తుకు వచ్చాయి. బాధగా మూలిగింది - ఇలాంటి ఎద్దు ఆత్మకథను ఊహించి రాయండి.

(లేదా)

ఈ రోజుల్లో కాలుష్యం, ఇతర కారణాలవల్ల కొన్ని పక్షులు, జంతువులు కనుమరుగయే ప్రమాదం ఏర్పడింది. వీటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ కిందివాటిలో ఒకదాన్ని తయారు చేయండి.

i. పోస్టర్, ii. కరపత్రం, iii. ప్రసంగ పాఠం

ఈ) ప్రశంసాత్మకంగా రాయండి.

సౌమ్య తొమ్మిదోతరగతి చదువుతున్నది. ఆమెకు పిచ్చుకలంటే మహా ప్రేమ. వాటికోసం అపార్టుమెంటు బాల్కనీలోనే కుండీల్లో చెట్లు పెంచింది. కొన్నాళ్ళకు ఆ పూలచెట్ల మధ్యే పిచ్చుకలు గూళ్ళు కట్టుకున్నాయి. గుడ్లుపెట్టాయి. పొదిగాయి. సౌమ్య గింజలు చల్లి, నీళ్లుపెట్టి వాటి ఆలనాపాలనా చూస్తుండేది.

ఆమె ప్రయత్నాన్ని అభినందిస్తూ పదివాక్యాలు రాయండి.

III. భాషాంశాలు

www.apteachers.in

అ) పేరా చదివి గీత గీసిన పదాలను ఏ అర్థంలో వాడారో రాయండి.

నందగోపునికి అన్నం కంటపడగానే పంచప్రాణాలూ లేచివచ్చాయి. గతరాత్రినించీ ఆ క్షణం వరకూ అతడాకటితో నకనకలాడుతున్నాడు. ఆకలితో నవనాడులు కుంగిపోతున్నాయి.

1. పంచప్రాణాలూ లేచి రావడం, 2. ఆకలితో నకనకలాడటం, 3. నవనాడులు కుంగిపోవడం

ఆ) కింది పదాలకు సమానార్థకాలు రాయండి

1. గోధూళివేళ, 2. ఆలమంద, 3. తీర్థప్రజ, 4. గాలించు 5. విడిది, 6. ఉవ్విళ్లూరు,

ఇ) వాక్యాన్ని చదివి జాతీయాల అర్థాన్ని ఊహించి రాయండి.

1. మీ ఆప్యాయతకు నా హృదయం కరిగిపోయింది.
2. మేధావులందరూ చర్చలలో తలమునకలయ్యారు.
3. ఆవు అరుపు విన్నాక నందగోపాలుడికి బుద్ధుడి దగ్గరకు వెళ్ళడానికి కాలుసాగలేదు.

వ్యాకరణం

అ) కింది వానికి వ్యతిరేకార్థక వాక్యాలు రాయండి.

1. ఒకే ఒక్క ఆవు తిరిగి రాలేదు.
2. రాత్రి తెల్లవార్లూ నందగోపుడు ఆరాటపడ్డాడు.
3. నందుడతనికి తన ప్రయాణ కారణం తెలియజేశాడు.
4. ఒక్క పలుకైనా ఆయన నోటినుంచి వెలువడలేదు.

WGSPK3

ఆ) కిందివాటిని సంయుక్త వాక్యాలుగా రాయండి.

1. బుద్ధదేవుడు వటవృక్షచ్ఛాయకు వచ్చాడు. వెంటనే అష్టాంగ ధర్మప్రవచనం ప్రారంభమైంది.
2. లేగ మూలంగా నందగోపునికి అదృష్టం కలిగింది. లేగదూడను నందగోపుడు ముద్దుపెట్టుకొన్నాడు.

SCERT ANDHRA PRADESH

ఇ) విరామ చిహ్నాలు గుర్తించండి.

నాయనా నందగోపాలకుని సరళ వర్తనం సాధుస్వభావం మీరెరుగరు ఎంతగా ఆకటి చిచ్చు వేధించినా అతడు తన గోపాలక ధర్మం విస్మరించలేదు అతని గోవాత్సల్యం అపారం ముప్ఫయి క్రోశాల దూరం నడిచి ఇంతగా శ్రమపడి ఈ ఆళవీ గ్రామానికెందుకు వచ్చానో మీరెవరైనా ఎరుగుదురా

ఈ) పాఠంలోని పది సమాస పదాలను రాసి, వాటికి విగ్రహవాక్యాలు రాయండి. ఏ సమాసమో తెలపండి.

ఉ) మీరు తెలుసుకొన్న అలంకారాలు ఏవి? ఈ పాఠంలో వాటికి సంబంధించిన ఉదాహరణలు ఉన్నాయా? వాటిని రాయండి. లేనివాటికి మీరే సొంతంగా రాయండి.

ప్రాజెక్టు పని

మీ పాఠ్యాంశాలలోని జాతీయాలను సేకరించండి. వాటితోపాటు మరికొన్ని జాతీయాలను సేకరించండి, వివరించండి, ప్రదర్శించండి.

పునరభ్యసనం (వెనుకబడిన విద్యార్థుల కొరకు)

1. పాఠ్యాంశాలలోని పదాల జాబితాను ఉపాధ్యాయుడు తయారుచేసి చదివించాలి.
2. విద్యార్థులచే ఉక్తలేఖనం రాయించాలి. దోషాలు సవరించాలి.
3. పాఠ్యాంశ సారాంశాన్ని 4 లేదా 5 వాక్యాలలో నల్లబల్లపై రాసి విద్యార్థులచే చదివించాలి, రాయించాలి, దోషాలు సవరించాలి.

WH2KLQ

www.apteachers.in

17. ధృవతారలు

అది 2000 సంవత్సరం. అమెరికాలోని లేడీస్ హెూం జర్నల్ పత్రికవాళ్ళు 'అత్యధిక ప్రజాదరణ ఉన్న వైద్యుడు' అవార్డు ఇవ్వడం కోసం సర్వే నిర్వహిస్తున్నారు. అమెరికా సంపన్నదేశం. ప్రజలు విజ్ఞాన వంతులు, చైతన్యవంతులు. ఎన్నో పేరుగాంచిన వైద్యశాలలు, ఎందరో గొప్ప వైద్యులు ఉన్నప్పటికీ, సర్వేలో పాల్గొన్నవారంతా బెస్ట్ డాక్టర్ ఎవరంటే డా॥ నోరి; ఆయనే అత్యుత్తమ వైద్యుడు అంటూ ముక్త కంఠంలో తెలియజేశారు. గొప్ప డాక్టరుగా అమెరికా ప్రజల మన్ననలు చూరగొన్న ప్రముఖ కేన్సర్ వైద్యనిపుణులు డా॥ నోరి దత్తాత్రేయుడు గారు.

ప్రపంచప్రసిద్ధ క్యాన్సర్ వైద్యనిపుణుడు
డా॥ నోరి దత్తాత్రేయుడు

జీవితాన్ని ప్రేమించినవాడు భవిష్యత్తును గురించి కలగన్నవాడు ఎన్ని కష్టాలైనా ఇష్టపూర్వకంగా భరిస్తూ తాను అనుకున్నది సాధించేంత వరకు విశ్రమించడు. తన అనుభవ పాఠాన్ని, పరిశోధన ఫలితాలను ప్రజలకు పంచి ఆనందాన్ని చవిచూస్తాడు. ఇలాంటి దివ్యమైన దీక్షతో జీవితాన్ని రూపొందించుకొని వైద్యవృత్తిలో కాలుమోపి భయంకరమైన కేన్సర్‌పై పరిశోధనలు చేస్తూ వ్యాధిగ్రస్తుల జీవితాలలో వెలుగులు నింపుతున్న ప్రపంచ ప్రసిద్ధ రేడియో అంకాలజిస్ట్ డా॥ నోరిదత్తాత్రేయుడుగారి జీవిత విశేషాలను తెలుసుకుందాం.

SCERT ANDHRA PRADESH

కృష్ణాజిల్లా 'మంటాడ' గ్రామంలో నోరి సత్యనారాయణ, కనకదుర్గ దంపతులకు పదో సంతానంగా 1947 అక్టోబర్ 21న దత్తాత్రేయుడు జన్మించారు. తండ్రి ఉపాధ్యాయుడు, తల్లి గృహిణి ఐదుగురు ఆడపిల్లలు, ఐదుగురు మగపిల్లల్లో దత్తాత్రేయుడు చిట్టచివరివాడు. ఐదోఏటనే తండ్రి మరణించటంవల్ల తల్లి పెంపకంలోనే పెరిగాడు. బందరులోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యను పూర్తిచేశాడు. తరవాత పి.యు.సి., బి.యస్సీ డిగ్రీని బందరు జాతీయ కళాశాలలో చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. సరైన వైద్యసదుపాయం లేకపోవడం వల్ల, వైద్యం ఖరీదైనది కావడంవల్లనే తండ్రి మరణించాడని ఇలాగ ఎందరో జీవితాలను కోల్పోతున్నారని తల్లి తరచుగా చెబుతుండేది. ఈ మాటలు దత్తాత్రేయమీద ఎంతగానో ప్రభావితం చూపాయి.

తాను వైద్యుడవాలని చిన్నతనంలోనే నిర్ణయించుకున్నారు. తమ మనసులోని కోరికను పెద్దమ్మ శ్రీమతి జొన్నలగడ్డ సుందరమ్మకు చెప్పారు. ఆమె ఆయన చదువుకు కావలసిన సహాయ సహకారాలందించింది. కర్నూలు వైద్యకళాశాలలో యం.బి.బి.యస్‌లో చేరారు. 1971 లో ప్రథముడిగా ఉత్తీర్ణులయారు. విద్యార్థిగా నోరివారు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించేవారు. అందుచేత ప్రతి తరగతిలోనూ స్కాలర్‌షిప్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహించింది.

1972 సంవత్సరంలో యం.బి.బి.యస్ పూర్తికాగానే గాంధీ ఆసుపత్రిలో వైద్యులుగా నియమితులయారు. ఏడాదికాలంలోనే మంచి వైద్యులుగా గుర్తింపుపొందాడు. ఆ తరవాత 1973 నుండి 1976 వరకు ఉస్మానియా

www.apteachers.in

విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న రేడియం ఇనిస్టిట్యూట్ అండ్ క్యాన్సర్ హాస్పటల్‌లో రెసిడెంట్ వైద్యునిగా సేవలందించారు. అదే సమయంలో ఉస్మానియా యూనివర్సిటీనుంచి యమ్.డి.లో ఉత్తీర్ణత సాధించారు. వ్యాధి సరైన సమయంలో గుర్తించలేకపోవడం, వైద్యం చాలా భారమైనదిగా ఉండడం, మందులు అందుబాటులో లేకపోవడం మొదలైన కారణాలవల్ల ఎందరో వ్యాధిగ్రస్తులు మరణం తప్ప మరొక శరణ్యం లేదని కుమిలిపోవడం ఆయనను ఎంతగానో కలచివేసింది. కేన్సర్‌పై పరిశోధనలకు కంకణం కట్టుకున్నారు.

1977వ సంవత్సరంలో కేన్సర్‌పై పరిశోధన చేయడానికి అమెరికాకు వెళ్ళారు. పరిశోధనల్లో ఎన్నో వైఫల్యాలు ఎదుర్కొన్నారు. ఎక్కడా నిరాశ చెందకుండా తాము అనుకున్నది సాధించేవరకు నిరంతరం కృషిచేస్తూ విజయాన్ని చేజిక్కించుకున్నారు. ముఖ్యంగా మహిళలకు వచ్చే కేన్సర్ వ్యాధుల్ని నివారించటంకోసం విశేషమైన కృషి చేశారు. 1979 నుండి బ్రాకిథెరపి (brachy therapy) అనే వైద్యప్రక్రియలో పరిశోధనలు జరిపి అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుడిగా అనేక వేలమంది కేన్సర్ రోగులకు నయం చేశారు.

భారతదేశంనుంచి కేన్సర్ వ్యాధి సోకిన సంపన్నవర్గాలవారు అమెరికాలో ఉన్న డా॥ నోరి దత్తాత్రేయుడి వద్ద వైద్యం చేయించుకుని ఆరోగ్యవంతులైనవారు అనేకమంది ఉన్నారు. అమెరికాలోని మెమోరియల్ స్లోన్ కేటరింగ్ ఆసుపత్రిలో కేన్సర్ విభాగానికి అధిపతిగా పనిచేస్తున్నప్పుడు అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యన్.టి. రామారావు గారి సతీమణి బసవతారకంగారికి కేన్సర్ వ్యాధికి చికిత్స చేశారు. ఆ సందర్భంలో యన్.టి.రామారావు గారు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కేన్సర్ హాస్పిటల్ నిర్మించమని డా॥ నోరివారికి ఒక విజ్ఞాపన చేశారట. అప్పుడు డా॥ నోరి తనకూ సొంతగడ్డపై కేన్సర్ హాస్పటల్ నిర్మించి సేవలందించాలనే తలపు ఉన్నట్లు మనసులో మాట వెల్లడించాడు. వెంటనే ముఖ్యమంత్రి ఏడెకరాల భూమిని కేన్సర్ హాస్పిటల్ నిర్మించడం కోసం కేటాయించారు. ఈ సంగతి తెలుసుకున్న అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రులు పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. ప్రభుత్వంనుంచి కూడా ఆర్థికసాయం అందడంతో ప్రపంచస్థాయి వైద్య సౌకర్యాలతో 200 పడకల "బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఇనిస్టిట్యూట్" నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఇక్కడ ఫెలోషిప్ కోర్సులను కూడా అందిస్తున్నారు.

దత్తాత్రేయగారి సతీమణి సుభద్ర కూడా వైద్యురాలిగా విశేషమయిన సేవలందిస్తున్నారు. కేన్సర్ వైద్య పరిశోధనలో ఆమె సహకారం అపూర్వమని ఆయన ఎప్పుడూ గుర్తుచేసుకుంటారు.

SCERT ANDHRA PRADESH

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వైద్యసలహామండలి సభ్యులుగా కొనసాగుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న విస్తృత పరిశోధనల ఫలితంగా మొదటి, రెండో దశల్లో ఉన్న క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా నయంచేసేందుకు, మూడు, నాలుగు దశలకు చేరిన వ్యాధి మరింతగా పెరగకుండా నిలవరించగలిగే మార్గాలు లభించాయని తిరుపతిలోని వెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ (స్విమ్స్) స్నాతకోత్సవంలో పాల్గొనడానికి వచ్చినప్పుడు ఆయన తెలిపారు. మనరాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కూడా తెలియజేశారు. కేన్సర్ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవడానికి నవ్యాంధ్రలో రాష్ట్రస్థాయి కేన్సర్ ఆసుపత్రి, దానికి అనుబంధంగా ప్రతి మూడు జిల్లాలకూ ఒక అనుబంధ కేన్సర్ వైద్యకేంద్రమూ ఏర్పాటు కానున్నాయి. వీటిద్వారా కేన్సర్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించటంతో పాటు, ప్రజల్లో చైతన్యం తీసుకొనివచ్చే కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు.

విద్యార్థి దశలో ప్రతి తరగతిలోనూ ప్రథముడిగా నిలిచి ఉపకారత వేతనాలు, బహుమతులు అందుకొన్న డా॥ నోరి వైద్యునిగా చేస్తున్న విశేషమైన సేవలకు గుర్తింపుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు పొందారు. 1984లో అమెరికన్ కేన్సర్ సొసైటీవారు క్లినికల్ ఫెలోషిప్ ఫ్యాక్టరీ అవార్డు ఇచ్చారు. 1990 లో అమెరికన్ కాలేజీ ఆఫ్ రేడియేషన్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. 1994లో అలుమిని సొసైటీ, మెమోరియల్ స్లాన్, కేటరింగ్ కేన్సర్ సెంటర్ డిస్టింగ్విష్డ్ అలుమినస్ అవార్డు అందుకున్నారు. 1995లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గోల్డ్

www.apteachers.in

మెడల్ అందుకున్నారు. 2003లో అమెరికన్ కాలేజి ఆఫ్ రేడియేషన్ అంకాలజీ ఫెలోషిప్ అందుకున్నాడు. గత 50 సంవత్సరాలలో అమెరికాలోని కేన్సర్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న ఉన్నత సేవలకు గాను అమెరికన్ కేన్సర్ సొసైటీ "ట్రిబ్యూట్ టు లైఫ్" గౌరవాన్ని బహుకరించింది. ప్రపంచ స్థాయి వైద్యునిగా గుర్తింపు పొందిన డా॥ నోరిని భారత ప్రభుత్వం 2015 సంవత్సరంలో "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించింది.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని "బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఇనిస్టిట్యూట్' నిర్వాహణ బాధ్యతల్ని చేపట్టి వైద్యసేవలందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధానమండలి సలహా సభ్యుడిగా ప్రభుత్వానికి ఆరోగ్య విషయాల్లో లక్ష్యాలను సాధించడానికి సహకరిస్తున్నారు. తాను పుట్టిన గడ్డపై అందరూ ఆరోగ్యంగా ఉండాలనే దృఢనిశ్చయంతో తాను సంపాదించినదంతా పరిశోధనలకోసం వెచ్చించిన ఈ అంతర్జాతీయ ఆణిముత్యం తెలుగువాడవడం మనకందరికీ గర్వకారణం.

సైన్స్‌కూ సాహిత్యానికీ వారధి సర్దేశాయి తిరుమలరావు

వాదనాపటిమతో న్యాయమూర్తిని మెప్పించగల వకీలు, మాటల తోనే రోగాన్ని నయం చేయగల వైద్యుడు, పనికిరాదని పారేసిన దానిలోంచిసైతం ప్రయోజనాన్ని వెలికితీసే శాస్త్రవేత్త వీరంతా వారి వారి రంగాలలో విజయ శిఖరాలు అధిరోహించినవారిగా గుర్తింపు పొందుతారు. వీరందరి విజయాల వెనుక ఒక ఉమ్మడి అంశం ఉంది. అదేమిటంటే వీరంతా సాహిత్యాభిలాష కలిగినవారై ఉంటారు. భాషాభిరుచి కలిగినవారు సున్నిత మనస్కులుగా, స్నాప్నికులుగా, మానవీయత గుబాళించేవారుగాను ఉంటారు. సైన్స్‌ను, సాహిత్యాన్ని సమపాళ్ళలో రంగరించి జీవితాన్ని సుసంపన్నం చేసుకున్న అసలు సిసలు తెలుగు శాస్త్రవేత్త, భాషావేత్త, సర్దేశాయి తిరుమలరావుగారు.

SCERT ANDHRA PRADESH

'నూనెలనేవి సమగ్రమైన ఆహారం మాత్రమే కాదు. భయంకరమైన విషతుల్యం కూడా కాగలవు.' శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం మెండుగా గల సర్దేశాయి తిరుమల రావు చమత్కారం అది. సర్దేశాయి తిరుమలరావు అనగానే తెలుగు సాహితీ ప్రియులకు కరాఖండిగా విమర్శించే పదునైన సాహిత్య విమర్శకుడుగా గుర్తుకు వస్తారు. కానీ ఆయన తైల విజ్ఞాన ప్రపంచంలో గొప్ప ప్రాయోగిక శాస్త్రవేత్తగా సుపరిచితులు. తైలసముద్రాలను పరిశోధనతో ఈదితే, సోప్ టెక్నాలజీ, పాలిమర్ టెక్నాలజీ అనే ద్వీపాలు వస్తాయని తిరుమలరావు ఆలోచనాత్మకంగా అనేవారు.

"........ నేను ఇప్పటికీ స్వచ్ఛమైన పరిశోధకుడినే! కలుషితం కాలేదు. ఎందుకంటే పిహెచ్.డి. వంటి ఉన్నతమైన పరిశోధన శిక్షణలు, పరిశోధన విధానాలు, పద్ధతులు, పునఃశిక్షణ తరగతులు, విదేశీయాత్రలు నాకు లేవు కనుక. సముద్రతీరంలో పెద్ద కళ్ళతో గవ్వలు ఏరుకునే కుర్రాడిలాంటివాడిని నేను. అలాంటి కుర్రాడికి మిలమిల మెరిసే గవ్వ అయినా, కాస్త విభిన్నంగా కనబడే గులకరాయి అయినా ఆశ్చర్యంగానే ఉంటుంది. ఆసక్తి కలిగిస్తుంది. నా పరిస్థితి కూడా అలాంటిదే!..." ఇవి ఆయన 1991 సెప్టెంబరులో జే.జే.కాణే పురస్కారం అందుకున్న సందర్భంలో చేసిన స్మారక ప్రసంగంలో అన్నమాటలు. అప్పటికి ఆయన ఆయిల్ టెక్నలాజికల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ (ఓ.టి.ఆర్.ఐ)లో

www.apteachers.in

డైరెక్టరుగా పదవీ విరమణ చేసి రెండు సంవత్సరాలు అయింది. అంతర్జాతీయ, జాతీయస్థాయిలో 500 పైచిలుకు పరిశోధన పత్రాలు ప్రచురించారు. 16 అవార్డులు, 6 బంగారు పతకాలు సాధించారు. కానీ ఆయన దృష్టిలో రాజీమార్గం లేదు. ఒకసారి అనంతపురంలో రోడ్డుమీద నడచి వెళుతూ, తిని పడవేసిన మామిడి టెంకలు విపరీతంగా ఉండటం గమనించారు. వీటి మీద ఆలోచన మొదలైంది. ప్రపంచంలో తొలిసారిగా వీటిమీద పరిశోధనలు చేశారు. గొప్ప ఫలితాలు సాధించారు. ఇపుడు మామిడి టెంక నుండి తీసిన పదార్థం నుండి తయారుచేసిన నూనెను పాశ్చాత్యదేశాలలో మేలిరకం చాక్‌లెట్లలో వాడతారు. దాని ఫలితంగా ఇప్పుడు మనకు విదేశీ మారక ద్రవ్యం లభిస్తోంది. అదీ ఆయన పరిశోధనాంశాన్ని ఎంచుకునే విధానం. అవసరంనుంచి అన్వేషణ మొదలుకావాలి. అదే ఆయన తత్వం.

డా॥ సర్దేశాయి తిరుమలరావు 1928 నవంబరు 28న కర్నూలు జిల్లా ఆలూరు తాలుకా జోరాపురంలో జన్మించారు. ఛత్రపతి శివాజీ పుట్టిన రోజునే తన పుట్టిన రోజు కూడా కావటంతో దానిని ఘనంగా చెప్పుకునేవారు తిరుమలరావు. పూర్వీకులు మరాఠీప్రాంతంనుంచి వచ్చారు. అందుకే యింటి పేరు సర్దేశాయి. మాతృభాష కన్నడం. సంస్కృతం, తెలుగు, ఇంగ్లీషు భాషలలో మంచి దిట్ట. ఆదోని, అనంతపురంలో హైస్కూలు చదువు సాగింది. తర్వాత అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బి.ఎస్సీ. చేశారు. తర్వాత తెలుగుమీద మక్కువతో ఎం.ఎ. చదవాలని, ఆంధ్రాయూనివర్సిటిలో బి.ఎ.(ఆనర్స్) చేయాలని ప్రయత్నించారు. నేరుగా రెండవ సంవత్సరంలో చేర్చుకోమని కోరితే వీలుకాలేదు. పిమ్మట రాజస్థాన్‌లోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్ (బిట్స్–పిలాని)లో ఎం.ఎస్సీ.రసాయన శాస్త్రం చదివారు. తర్వాత అనంతపురంలో ఒక సంవత్సరం ఉపాధ్యాయుడుగా చేశారు. 1954లో అనంతపురంలోనే వున్న తైలసాంకేతిక పరిశోధనా సంస్థ (ఓ.టి.ఆర్.ఐ)లో రీసర్చి కెమిస్టుగా చేరి వివిధ హోదాల్లో పనిచేసి, 1989లో ఆ సంస్థ డైరెక్టరుగా పదవీ వరమణ చేశారు.

SCERT ANDHRA PRADESH

1942 క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో తిరుమలరావు హైస్కూలు విద్యార్థి. జాతీయోద్యమ ప్రభావం అందరిమీదా ఉన్నట్లుగానే ఆయనమీదా ఉండేది. తలపై గాంధీ టోపి, చేతిలో తక్లీ పట్టుకుని పోలీసులను ఆట పట్టించేవారు. అయితే దెబ్బలు మాత్రం తినేవారు కాదట. దెబ్బలు తిని ఎదుటి వారికి ఆనందం కలిగించడంలో మాకు నమ్మకం లేదు – అని ఆయన చెప్పేవారు. ఆజన్మాంతం బ్రహ్మచారిగా వున్నారు. అలాగే జీవితం చాలించారు. మొహమాటం, కపటం ఆయనకు తెలియవు. ముక్కుసూటి మనిషి. అందువల్లనే ఆయన పరిశోధన తీక్షణంగా ఉంటుంది. విమర్శ తీవ్రంగా వుంటుంది. యూనివర్సిటీలు, అకాడమీలు, అవార్డులు, పదవులు, పతకాలు, కృతజ్ఞతలు, మొహమాటాలతో తెలుగు సాహితీ విమర్శ పతనమవుతోందని తిరుమలరావు చాలాసార్లు పేర్కొన్నారు. అలాంటి మొహమాటాలు లేవు కనుకనే ఆయన మాట కటువుగా ఉండేది. అధ్యయనం మాత్రం స్వచ్ఛంగా ఉండేది. మనిషి ఆస్తికుడిగా మొదలై క్రమంగా నాస్తికుడిగా మారాలని ఆయన భావించేవారు. ఆయన దృష్టిలో నాస్తికత్వమంటే కారణాన్వేషణ. మతానికి మంగళం పాడిన తర్వాతనే సైన్స్ ఆరంభమవుతుంది – అనే మీర్జా ఉలక్ బేగ్ అభిప్రాయం తరచూ పేర్కొనేవారు. సంగీతం అంటే మక్కువ. భీమసేన్ జోషి గాత్రం అంటే మరీ ఇష్టం. ఆయన దగ్గర అపురూపమైన గ్రంథాలయం ఉండేది.

దక్కను పీఠభూమి వాతావరణం నూనెగింజలకు అనువైనది. రాయలసీమతో పాటు, పరిసర ప్రాంతాలలో వేరుశనగ, ఆముదం, నువ్వులు, కుసుమ, వేప యిలా చాలా రకాల నూనెగింజలు పండుతాయి. వీటికి సంబంధించి నూనెలు తీసే గానుగలు అక్కడక్కడ వెలిశాయి. ఆ సమయంలో ఇటు రైతులకూ, అటు పరిశ్రమలకు చేదోడుగా ఉండాలని 1949 ఆగస్టు 26న అనంతపురంలో తైల సాంకేతిక పరిశోధన సంస్థను స్థాపించారు. ఇదే దేశంలో ఈ

www.apteachers.in

విధమైన తొలి సంస్థ. సర్దేశాయి తిరుమలరావు పరిశోధన పత్రాలు వెలుగు చూడటంతో ఈ సంస్థ కీర్తి అంతర్జాతీయ స్థాయికి వెళ్ళింది. ఎనభయ్యవ దశకంలో ఈ సంస్థను కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చి (సి.ఎస్.ఐ.ఆర్) పరిధిలోకి వెళుతుందని ఎంతోమంది భావించారు. అలా జరిగి ఉండి ఉంటే తైల సాంకేతిక పరిశోధన సంస్థ రూపరేఖలు మారిఉండేవి.

తిరుమలరావు పరిశోధనాంశాలు పరిశీలిస్తే 'కాదేది పరిశోధన కనర్హం' అని వ్యాఖ్యానించాలనిపిస్తుంది. బియ్యపు పొట్టు, కొబ్బరి, పట్టు పురుగు గుడ్డు, వాడిన కాఫీ పొడి, పత్తి విత్తనాలు, ఆముదాలు, వేరుసెనగ గింజలు, పొగాకు విత్తనాలు, వేపగింజలు, మిరప విత్తనాలు, సీతాఫలం గింజలు, సూర్యకాంతి విత్తనాలు, జీడి మామిడి, మిల్క్‌డైరీ అవక్షేపం, అరటి తొక్కలు, నారంజి తొక్కలు, టమాటా విత్తనాలు, దవనం, పుదీనా, మరువం, రోసాగడ్డి – యిలా ఆయన దృష్టి పడని అంశం లేదనిపిస్తుంది. ఇంకా నువ్వులు, మొక్కజొన్నలు, కుసుమలు, ఇప్పపువ్వు యిలా ఎన్నింటి నుండో నూనె తీయవచ్చునని పరిశోధించారు. ఏకకాలంలో విభిన్న అంశాలపై విభిన్న వ్యక్తులతో పరిశోధన సారథ్యం వహించేవారు. 1958లో తొలి పరిశోధన పత్రం ప్రచురించారు. దాదాపు వందమంది పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించి, సుమారు ఐదు వందలకు పైగా పరిశోధక పత్రాలు వెలువరించారు.

ఆయన చెప్పిన విషయం పరిశీలించండి – "నూనె గింజలలోని నూనె లేదా కొవ్వు చాలా ఆసక్తి కలిగిస్తుంది. ఇది ఒక మిశ్రమం. ఒక సమ్మేళనం. ఇది సమ్మేళనాల మిశ్రమం. ఇది మిశ్రమాల సమ్మేళనం. అంతేకాదు సమ్మేళనాల సమ్మేళనం. ఇంకా అంటే సమ్మేళనాల, మిశ్రమాల ద్రావణం." ఇది శాస్త్రపరంగా పరిశీలించినప్పుడు అగుపడిన దృశ్యం అని వివరించారు ఆయన. ఆహార పదార్థాలలోని పిండి పదార్థాలు శక్తినిస్తాయి. నూనెగింజలలో అటువంటి పిండి పదార్థాలు చాలా తక్కువ. చక్కెర పదార్థాలు ఇంకా తక్కువ. మరి నూనెలు ఎక్కడ ఉంటాయి? కేవలం నూనె గింజలలోనే కాదు, యితరత్రా కూడా ఆయన పరిశీలించారు. బియ్యపుతౌడు నుంచి తీసిన నూనెకు సంబంధించి విశేష పరిశోధనలు చేశారు. దానికి సంబంధించి 60 పరిశోధన పత్రాలు ప్రచురించారంటే ఎంత గొప్ప కృషిచేసి ఉంటారో ఊహించవచ్చు? ఇలా నూనె తీయడంలో క్లిష్టమైన ప్రక్రియలెన్నింటినో సాధించారు. నూనెలో కలసి ఉండే మైనం తీయడం చాలా క్లిష్టమైన ప్రక్రియ. దీనికి కావలసిన రకరకాల పరికరాలు దేశీయంగా రూపొందించుకోడం చిన్న విషయం కాదు.

ఆయన పరిశోధనలు కేవలం నూనెలు తీయడంలో మాత్రమే అనుకుంటే పొరపాటు అవుతుంది. నూనెలు తయారీతో పాటు, శుభ్రం చేయడం, నాణ్యతాసూచికలు నిర్ణయించడం, వీటికి అవసరమైన పరికరాల రూపకల్పన, ఇలా బహుముఖీయంగా పరిశోధన సాగేది. వ్యర్థపదార్థాలనుంచి లాభదాయకమైన పదార్థాలు తీయడం పర్యావరణ ప్రియమైన ప్రయత్నం. వాడి పడేసిన కాఫీపొడినుంచి నూనె తీసే పరిశోధన ఆశ్చర్యం కలిగించకమానదు. నూనెల నాణ్యతాప్రమాణాలు నిర్ణయించడంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌కు సంబంధించి 30 రకాల సూచికలు రూపకల్పనలో సాయపడ్డారు. సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్, మైసూరుతో కలసి పరిశోధనలు చేశారు. ఇంకా అనేక పరిశ్రమలకు చేయూతనిచ్చారు.

వ్యక్తిగా సర్దేశాయి తిరుమలరావు ఎందరికో స్ఫూర్తినిచ్చారు. సంస్థలో ఎంత చిన్నస్థానంలో పనిచేసే వ్యక్తినైనా ఉత్తేజితుని చేసేవారు. ఏకకాలంలో ఎంతోమంది పరిశోధకులతో పరిశోధన చేయించేవారు. అతని డాక్యుమెంటేషన్ విధానం గొప్పదని అతని సహచరులు అంటారు. విద్యావేత్తలతో ఎంత బాగా మాట్లాడగలిగేవారో, వ్యవసాయదారులతోను, పారిశ్రామికవేత్తలతోనూ అంతే బాగా ముచ్చటించేవారు.

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

1952లో పిలానిలో చదివేటప్పుడు ఒక సంఘటన జరిగింది. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు నిరాహార దీక్షకు పూనుకున్నారు. దీన్ని కొందరు విమర్శించారు. గాంధీజీకి నిరాహార దీక్ష సరిపోయినపుడు పొట్టి శ్రీరాములకు ఎందుకు సరిపోదని తిరుమలరావు అభిప్రాయం. అదే విషయాన్ని ఆయన 'హిందుస్థాన్ టైమ్స్'కు రాశారు. గాంధీ కుమారుడు దేవదాస్ గాంధీ ఆ పత్రిక సంపాదకులుగా దాన్ని ఉత్తరంగా ప్రచురించారు. అలా మొదలైన ఉత్తరాలు రాయడం అనేది చివరిదాకా కొనసాగింది. వీధి కొళాయిలు, మురుగు కాల్వలు, విద్యుద్దీపాలు, గతుకులరోడ్డు, బిచ్చగాళ్ళు నుంచి అణుశక్తి, అంతర్జాతీయ సమస్యల దాకా ఆయన తన అభిప్రాయాలను పత్రికల్లో ఉత్తరాలుగా రాసేవారు. భారతి, ఆంధ్రప్రతిక, హిందూ, ఎక్స్‌ప్రెస్, బ్లిట్జ్, ఇలస్ట్రేటెడ్ వీక్లి పత్రికలలో అవి ప్రచురించబడేవి. కొన్ని సందర్భాలలో చర్చలకు దారి తీసేవి. అలాగే సాహిత్య విమర్శ చాలా రకాల పేర్లతో రాశారు. సైన్స్‌కూ, సాహిత్యానికి అగాధం పూడ్చాలని ఆయన పదే పదే చెప్పేవారు.

కావ్యాలలో 'శివభారతం', నాటకాలలో 'కన్యాశుల్కం', నవలల్లో 'మాలపల్లి' చాలా గొప్పవని ఆయన తరచు చెప్పేవారు. 'సాహిత్య తత్వం-శివభారత దర్శనం' కన్యాశుల్కం - నాటకకళ అనే పేరుతో విమర్శనాత్మక గ్రంథాలు రాశారు. మేఘసందేశంలోని మేఘుని మార్గము, భౌగోళిక వాతావరణ విశేషాలు, అలెగ్జాండర్ పోప్-వేమన, ప్రపంచాన్ని మార్చిన శాస్త్రీయ సంఘటనలు మొదలైన గ్రంథాలు రచించారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ దేశాలలోని పేరుగాంచిన పత్రికలలో సర్దేశాయి తిరుమలరావుగారి పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయి. ఆయన తన రచనలలో సైన్స్‌కూ, సాహిత్యానికి ఉండే తేడాను, అనుబంధాన్ని బాగా విశ్లేషించేవారు. ఇవి రెండూ కూడా సమాజ హితాన్ని కోరేవిగా ఉండాలి అని ఆయన భావించేవారు. మనిషిని స్వావలంబునిగా, సమాజశ్రేయస్సును కోరి పనిచేసే వ్యక్తిగా ప్రేరేపించగలిగే ఉదాత్త భావమే కవిత్వమని ఆయన ఉద్దేశ్యం. ఆసక్తులను శక్తులుగా మార్చగలిగేదే కవిత్వం అని ఆయన చెప్పేవారు. కవిత్వం ఒక స్ప్రింగ్ బోర్డ్ లాంటిది. దాని మీద నిలబడి మనిషి ప్రగతి పథానికి ఎగరగలిగి ఉండాలి - అని ఆయన అనేవారు.

కవిత్వాన్ని రసాయన ప్రక్రియ లాగా ఎలా విశ్లేషించారో చూడండి - "పెద్ద బండలోని అనవసరమైన రాతి పదార్థాన్ని చెక్కి పారవేసి శిల్పి చక్కని విగ్రహాన్ని తయారు చేస్తాడు. రసాయన శాస్త్రవేత్తవంటి కవి వస్తుభావాలకు, ప్రతిభాపాండిత్యాలని, రసాయన ప్రేరకాలని చేర్చి, మేధస్సు అనే క్రియాకలశంలో చర్య జరిపి, ఫలితాలను విచక్షణ అనే జల్లెడలో వడబోసి, వచ్చిన కవితాసారాన్ని మనకు అందిస్తాడు" అని చెప్పేవారు. ఆయన ఆలోచనలు ఏకకాలంలో సంక్లిష్టాలు, సరళాలు! ఆయన ఋషితుల్యుడు. 1994 మే పదవ తేదీన గతించిన సర్దేశాయి తిరుమలరావు అపురూపమైన వ్యక్తి! శాస్త్ర, సాంకేతిక రంగాలలో "ఎవరూ రాకపోయినా, ఒక్కడవే, ఒక్కడవే, పదవోయి" అనే ఠాగూర్ గీతం స్ఫూర్తితో చివరికంటా ఒంటరి పోరాటం చేసిన మహోన్నతుడాయన.

SCERT ANDHRA PRADESH

WHBGND

ప్రశ్నలు

I. **కింది ప్రశ్నలకు పదిహేను వాక్యాలకు మించని సమాధానాలు రాయండి.**

1. వైద్యరంగంలో డా. నోరి దత్తాత్రేయుడుగారు చేసిన కృషిని గురించి రాయండి.
2. డా. నోరి దత్తాత్రేయుడు ఆంధ్రప్రదేశ్‌లో వైద్యసేవలందించడానికి కారణాలు ఏమిటి?
3. సర్దేశాయి తిరుమలరావు జీవితం సైన్స్‌కూ, సాహిత్యానికీ మధ్య గల సంబంధాన్ని ఎలా తెలియజేస్తుందో రాయండి.

www.apteachers.in

పద విజ్ఞానం

(అ)

అంకము = ఒడి

అంగన = స్త్రీ

అంగీకరించు(క్రి.) = ఒప్పుకొను

అంగుళి = వ్రేలు

అంబ = అమ్మ

అంబుజం = తామరపువ్వు

అంబుజనాభుడు = విష్ణువు

అంబువు = నీరు

అంశమవు(క్రి.) = భాగమవు

అక్కట = అయ్యో

అక్షరం = నాశనం లేనిది.

అకూపారం = సముద్రం

అగ్రాసనాధిపతి = సభాధ్యక్షుడు

అచ్చెరువడి = ఆశ్చర్యపడి

అడిగిమడిగి = అణగిమణగి, వినయంతో

అద్భుతం = ఆశ్చర్యం కలిగించేది

అద్వైతం = రెండుకానిది (ఒకటే అయినది)

అధమం = కనీసం

అధమపక్షం = కనీసంగా

అనతిదూరం = కొద్దిదూరం

అనర్ఘ = వెలకట్టలేని

అన్వహం = ప్రతి దినం

అనుగ్రహించు(క్రి) = దయచూపు

అనుజ్ఞ = అనుమతి

అనూన = తక్కువ కాని

అబ్జం = పద్మం, తామరపువ్వు

అబ్బురం = ఆశ్చర్యం

అభ్యర్థించు(క్రి.) = ప్రార్థించు

అమరులు = దేవతలు

అమృతం = మరణంలేకుండా చేసే ఒక పానీయం.

అలముకొను(క్రి.) = అల్లుకొను

అవని = భూమి

అవలోకించు(క్రి.) = చూచు

అసదృశ = సాటిలేని

అహము = పగలు

(ఆ)

ఆచారం = పెద్దలు పాటించిన పద్ధతి

ఆచు = అణచు

ఆజ్ఞ = అధికారంతో చెప్పిన మాట, ఉత్తర్వు

ఆత్మజాత = కూతురు

ఆత్మజుడు = కొడుకు

ఆదటన్ = వదలక

ఆనక = తరవాత

ఆప్యాయత = ప్రేమ

ఆమతించు(క్రి.) = విందు చేయు, ఆహ్వానించు

ఆరగించు(క్రి.) = తిను

ఆరాటం = ఆత్రం

ఆర్జితం = సంపాదించి

ఆలకించు(క్రి.) = విను

ఆలమంద = ఆవుల గుంపు

ఆవేశం = ఉద్రేకం

ఆశ = కోరిక

ఆశ్చర్యం = వింత

ఆశువు = వేగం

ఆస్యం = ముఖం

ఆసన్నమవు(క్రి.) = సమీపించు, దగ్గరికి వచ్చు

(ఇ)

ఇరుగేలు = రెండు చేతులు

ఇల = భూమి

(ఈ)

ఈప్స = కోరిక

ఈప్సితం = కోరిక

ఈర్ష్య = ఓర్వలేనితనం, అసూయ

ఈసు = అసూయ

(ఉ)

ఉచితము = తగినది

ఉద్భవం = పుట్టుక

ఉపరి = పైన

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

ఉపేక్ష = ఉదాసీనత, పట్టించుకోకపోవడం, చూడనట్టు ఊరుకోడం

ఉప్పొంగు = అమితంగా ఆనందించు

ఉభయభ్రష్టత్వం = రెండు విధాలుగానూ చెడిపోవడం

ఉఱుకు = పరుగెత్తు

ఉవ్విళ్ళూరు = తహతహలాడు

(ఎ)

ఎఱుగుదు = తెలుసుకొందువు

(ఏ)

ఏకాగ్రత = ఒకే విషయం మీద మనసు నిలపటం

ఏగు = వెళ్ళు

(ఒ)

ఒందినన్ = పొందితే

ఒడగూర్పను = కలిగించడానికి

(ఓ)

ఓర్వరాదు = సహించరాదు

(క)

కంఠోక్తి = స్పష్టంగా చెప్పడం

కంపం = వణుకు

కాంక్ష = కోరిక

కడవంబెట్టంగ = దాటించడానికి

కడు = చాలా, మిక్కిలి

కడుగొని = అతిశయించి, ఎక్కువగా

కతంబున =వల్ల

కపోలం = చెక్కిలి

కరణం = పనిముట్టు, సాధనం, కరణీకముచేసేవాడు

కరణి = విధం

కర్జము = చేయవలసిన పని,కార్యం

కరతలామలకం = బాగా తెలిసినది (అరచేతిలో ఉసిరిక)

కష్టం = బాధ

కాక = వేడి

కాయిదం = కాగితం

కాల = నల్లని

క్ష్మ = భూమి

క్ష్మాపాలుడు = రాజు

కిసలయం = చిగురు

క్షుధార్తుడు = ఆకలితో బాధపడేవాడు

కుశ = దర్భ

కృత = చేసి

కృప = దయ

కృషి = ప్రయత్నం, వ్యవసాయం

కృషీవలుడు = రైతు,

కొక్కెర = కొంగ

కోశం = నిఘంటువు

(ఖ)

ఖగరాజు = పక్షిరాజు, గరుత్మంతుడు

ఖరాఖండిగా = కచ్చితంగా

(గ)

గణుతింపక = లెక్కించక, లెక్కపెట్టకుండా

గతులు = స్థితులు

గాలించు(క్రి.) = వెదకు

గ్రాసవాసోదైన్యంబులు = తిండికీ బట్టకూ కరువు

గుణం = స్వభావం

గుణాలపోతర = మంచి గుణాల నిలయం

గురుడు = తండ్రి / గురువు

గురుత్వం = పెద్దరికం

గృహమేధి = కుటుంబ యజమాని

గోధూళివేళ = సాయంసంధ్యా సమయం. ఆవులు ఇళ్ళకు తిరిగి వచ్చే సమయం

గోసాముద్రికం = ఆవుల గురించి చెప్పే శాస్త్రం

(ఘ)

ఘనసారం = పచ్చకర్పూరం

(చ)

చన్న = వెళ్లిన, గతించిన

చాలమి = చాలకపోవడం

చిచ్చు = అగ్ని, నిప్పు

చిరకాలం = చాలాకాలం

చెలువు = అందం

చేపులు = పాలతో సిద్ధంగా ఉన్న పొదుగు

చొక్కు = ఆనందించు

(జ)

జడనిధి = సముద్రం, జడధి

జడిమ = మందకొండితనం

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

జలజకాండం = తామర తూడు

జలజాతం = పద్మం

జలజాతప్రియుడు = సూర్యుడు

జలధులు = సముద్రాలు

జిజ్ఞాస = తెలుసుకోవాలనే కోరిక

(డ)

డాగు = దాగు

డస్సి = అలసి

(త)

తక్కి = మాని

తక్కు = మిగిలిన

తడుము = తాకు

తథ్యము = నిజం

తనువు = శరీరం

తమ్మివిరులు = తామరపూలు

తరితీపు = ప్రీతి

తరుణం = సమయం

తల్పం = పాన్పు

తలపు = ఆలోచన

తలపెట్టు(క్రి.) = మనసులో అనుకొను, ప్రారంభించు

తలమునకలగు(క్రి.) = గాఢంగా నిమగ్నమగు

తల్లడము = చలనం

తహతహలాడు = వేగిరపడు, ఉవ్విళ్ళూరు

తాత్పర్యం = భావం

తామసం = రాక్షసగుణం

తార్కికులు = తర్కశాస్త్రాన్ని చదువుకున్నవారు

తావి = సువాసన

తిలకించు(క్రి.) = చూచు

తుదకు = చివరకు

తెరగు = విధం

తెరువు = బాట

తెల్లబోవు(క్రి.) = ముఖం కళావిహీనమగు / వెలవెలబోవు

తేజస్సు = ప్రకాశం, కాంతి

తేరు = రథం

తొక్కిసలాడు = జనసమూహంలో నలిగిపోవు

(ద)

దయాంతరంగ = దయతో కూడిన మనసు గలవాడా!

దహించు(క్రి.) = కాల్చు

దాపురించు(క్రి.) = జరుగు / ప్రాప్తించు

దాపెట్టుకొను = దాచుకొను

దాశరథి = దశరథుని కుమారుడు (శ్రీరాముడు)

ద్వారావతి = ఒక పట్టణం పేరు / శ్రీకృష్ణుని రాజధాని / ద్వారకా పట్టణం

దిక్కు = దిశ

దివి = ఆకాశం

దీర్ఘవైరవృత్తి = చిరకాల విరోధంతో మెలగటం

దూఱు (క్రి.) = నిందించు, తిట్టు

దూఱెక్కుట = నిందలపాలవడం

దృష్టి = చూపు

దోసిలి ఒగ్గి = నమస్కరించి; ప్రాప్తించేదానికి సిద్ధపడి

(ధ)

ధర = భూమి

ధరణీ = భూమి

ధరణీనాథుడు = రాజు

ధరణీనేత = పాలకుడు

ధరిత్రి = భూమి

ధాత్రి = భూమి

ధూర్జటి = శివుడు

(న)

నకనకలాడు(క్రి.) = ఎక్కువ ఆకలితో బాధపడు

నయనం = కన్ను

నవనాడులూ కుంగిపోవు = చాలా నీరసపడు

నిగ్రహం = సంయమం

నిర్మితి = నిర్మాణం

నిరీక్షించు(క్రి.) = ఎదురుచూచు

నునుతావి = లేత సువాసన

నృపుడు = రాజు

నెరజాజులు = అందమైన జాజిపూలు

(ప)

పంచాస్యం = సింహం

పక్షం = పక్షి రెక్క, 15 రోజుల కాలం

పణ = నుదురు

పథికుడు = బాటసారి

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

పయోనిధి = సముద్రం

పరక = గడ్డిపరక

పరిఢవించు = అతిశయించు

పరితోషము = ఎక్కువ సంతోషం

పవి = వజ్రాయుధం, పిడుగు

పవిత్రం = దర్భ, పావనమైనది

పశ్చాత్తప్తులు = తప్పు చేసినందుకు తరవాత బాధపడేవాళ్ళు

పరికించు(క్రి.) = చూచు

పస = సారం

పంక్తి = వరస

పంచప్రాణాలు లేచి వచ్చు(క్రి.) = ఉత్సాహం రావడం

ప్రశస్త = ప్రసిద్ధి కెక్కిన

పారణ = భోజనం

పిడచగట్టుకొనిపోవు(క్రి.) = ఎండిపోవు

పితామహుడు = తండ్రికి తండ్రి, తాత

పితృయుగము = తల్లిదండ్రులు

ప్రీతి = ఇష్టం

పుడమి = భూమి

పులివాతపడు(క్రి.) = పులినోట్లో పడు

పుల్గు = పక్షి

పూరుషులు = పురుషులు

పూర్ణమ్ము = సంపూర్ణము, పూర్తి

పృథివి = భూమి

పెన్నిధి = పెద్ద నిధి

పెయ్యదూడ = పాలు విడిచిన ఆడదూడ

పొద్దు = సూర్యుడు

పొద్దు పొడుపు = సూర్యోదయం

పోరితం = యుద్ధం

పోరిగొను = చంపు, నాశనం జేయు

పోరు = యుద్ధం

పోహళించు = కూర్చు

ప్రోచిన = పోషించిన

(ఫ)

ఫుల్ల = వికసించిన

(బ)

బ్రాహ్మణ్యుడు = వేదజ్ఞానం కలిగినవాడు

బుద్బుదం = నీటిబుడగ

భంగి = విధం

భగ్నోత్సాహులు = ఉత్సాహం కోల్పోయినవాళ్ళు

భాగ్యం = సంపద

భానుబింబం = సూర్యబింబం

భావుకులు = బాగా చక్కగా ఊహచేసేవారు

భాసుర = ప్రకాశించే

భుజంగం = పాము

భువనం = లోకం

భువి = భూమి

భూపతులు = రాజులు

భూసురులు = బ్రాహ్మణులు

భృంగము = తుమ్మెద

భృత్యుడు = సేవకుడు

(మ)

మడువు = కొలను

మది = మనస్సు

మధువ్రతేంద్రం = తుమ్మెదలలో శ్రేష్ఠుడు (తేనెటీగ)

మబ్బుగములు = మబ్బుల సమూహాలు

మాతంగం = ఏనుగు

ముదం = ఆనందం

ముష్టి = పిడికిలి

మూర్ధం = తల

మూలం = మొదలు

మోదం = సంతోషం

మౌక్తికం = ముత్యం

(య)

యూపస్తంభం = యజ్ఞపశువును కట్టే స్తంభం (రాట)

(ర)

రక్త కిసలయం = ఎర్రని చిగురు

రక్తి = అనురాగం

రాయంచ = రాజహంస

రీతిపొంటి = పద్ధతి ప్రకారం

రాసి = కుప్ప, పోగు

(ల)

లలన = స్త్రీ

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

లాతులు = పగవారు

లెస్స = మంచిది

లేబగలు = లేత ఎండవేళ / ప్రభాతం

లోబరచు(క్రి.) = వశపరుచు, లోబడేటట్లుచేయు

(వ)

వంశపారంపర్యం=తరతరాలుగా కొనసాగుతూరావడం, అలా వస్తున్నది

వటవృక్షం =మర్రిచెట్టు

వత్సం = దూడ

వసుమతీశుడు = రాజు

వాగ్ధోరణి = మాట్లాడే పద్ధతి

వాణిజ్యం = వ్యాపారం

విజృంభించు(క్రి.) = ఎక్కువవు, బాగాపెరుగు

విడిది = అతిథుల వసతి గృహం

విడ్డూరం = వింత

విధి = కర్తవ్యం

వినుతింప = పొగడగా

విపత్తు = ఆపద

విరులు = పూలు

విలోకించు = చూచు

వేల్పుటిల్లు = దేవుని గది

విసర్జించు(క్రి.) = వదిలివేయు, విడిచిపెట్టు

వృథా = వ్యర్థం

(శ)

శయ్య = పక్క

శార్దూలం = పులి

శిఖ = జుట్టుముడి

శిథిల బుద్ధులు = మతిమరుపు కలవారు, మతిచెడినవాళ్ళు

శిరము = తల

శిలాక్షరం = శాశ్వతమైనది (రాతిమీద చెక్కిన అక్షరంలాటిది)

శుక్తి = ముత్యపు చిప్ప

శ్రీ = సంపద

శ్రీసముపేతులు = సంపన్నులు, ఐశ్వర్యవంతులు

శైలం = కొండ

(స)

సంకల్పం = ఆలోచన

సంజీవని = ప్రాణం పోసే ఔషధపు మొక్క

సంగ్రామం = యుద్ధం

సందర్శించు (క్రి) = చక్కగా చూచు

సంపర్కం = కలయిక

సంబరం = సంతోషం

సంయోజనం = కలయిక, కూర్పు

సంతతం = ఎల్లప్పుడూ

సత్త్వం = శక్తి

సత్సంగం = మంచి సాన్నిహిత్యం, స్నేహం

సమృద్ధి = పుష్కలత్వం

సరం = దండ, మాల

స్తవము = పొగడ్త

స్పర్ధ = పోటీ, భేదాభిప్రాయం

సరులు = దండలు

సురావనీజం = కల్పవృక్షం, దేవతావృక్షం

సుహృజ్జనం = మిత్రులు

సైచి = సహించి

(హ)

హరి = విష్ణువు

హాలికుడు = రైతు

హితం = మంచి, మేలు

హృదయం = మనసు

పర్యాయపదాలు

అంకము = ఒడి, ఉత్సంగం

అంగన = స్త్రీ, పడతి, ఉవిద

అంబుజం = పద్మం, తామర, జలజం

అకూపారం = సముద్రం, పయోధి, జలధి

అమరులు = దేవతలు, సురలు

అమృతం =సుధ, పీయూషం

అవని = భూమి, ధరణి

ఆత్మజుడు = కొడుకు, కుమారుడు

ఆలు = ఆవులు, గోవులు

ఆశ = కోరిక, కాంక్ష

ఈప్సితం= కోరిక, కాంక్ష

కపోలం = చెక్కిలి, బుగ్గ

కిసలయం = చిగురు, పల్లవం

క్షుధ = ఆకలి, క్షుత్తు, బుభుక్ష(తినాలనే కోరిక)

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

కొక్కెర = కొంగ, బకం

ఖగము = పక్షి, పులుగు

గృహమేధి = కుటుంబయజమాని, గృహస్థుడు

చిచ్చు = అగ్ని, హుతభుక్కు

తనువు = శరీరం, దేహం

తల్పం = పాన్పు, శయ్య

తేరు = రథం, బండి

దిక్కు = దిశ, ఆశ, కకుభము

దివి = నభం, గగనం

ధూర్జటి = పశుపతి, భవుడు, శివుడు

నయనం = నేత్రం, కన్ను

నిసువు = బాలకుడు, శిశువు

నృపుడు = రాజు, భూపతి

నెమ్మి = కేకి, మయూరం

పథికుడు = బాటసారి, పాంథుడు

పవి = వజ్రాయుధం, కులిశం, అశని

పంచాస్యం = సింహం, కంఠీరవం

పులి = శార్దూలం, వ్యాఘ్రం

పొద్దు = ద్యుమణి, రవి

పోరితం = సమరం, సంగ్రామం

భుజంగం = వాతాశనం, సర్పం

భువనం = లోకం, జగత్తు

భూసురులు = విప్రులు, ద్విజులు

భృంగము = మిళిందం, భ్రమరం

మాతంగం = గజం, హస్తి

మూర్ధము = మస్తకం, శీర్షం

మొగులు = జీమూతం, మబ్బు

లలన = స్త్రీ, ఇంతి, ఉవిద

లాతులు = అరులు, వైరులు

వాణిజ్యం = వ్యాపారం, విపణి

విపత్తు = ఇడుము, ఆపద

విధి = బ్రహ్మ, చతురాననుడు

శైలం = గిరి, పర్వతం

స్తవం = స్తుతి, స్తోత్రం

సరులు = హారాలు, మాలికలు

సతతం = నిరంతరం, ఎల్లప్పుడు

నానార్థాలు

అంకము = ఒడి, నాటకంలోని ఒక భాగం

అంగము = ఒక దేశం, శరీరం, భాగం, అవయవం

అంబ = అమ్మ, పార్వతి, కాశీరాజు కుమార్తె

అక్షరం = పరబ్రహ్మం, నాశనం లేనిది, నీరు, ఓంకారం, ధర్మం ధ్వనికి లిపి రూపం

అమృతం = నీరు, నేయి, సుధ, పాలు

ఆజ్ఞ = ఉత్తరువు, దండనం, భ్రూమధ్య స్థానం

ఆత్మ = పరమాత్మ, బుద్ధి, ప్రయత్నం

ఆశ = కోరిక, దిక్కు

ఉచితం = రుసుములేనిది, తగినది

ఎఱుక = పరిచయం, సోదె, తెలివి

కరణం = పనిముట్టు, శరీరం

గజం = ఏనుగు, మూడడుగుల కొలత, ఎనిమిది అనే సంఖ్య

గుణం = దారం, స్వభావం, అల్లెతాడు

గురువు = ఉపాధ్యాయుడు, తండ్రి, బృహస్పతి, మేనమామ, రక్షకుడు

జలజం = చేప, తామర, ఉప్పు, శంఖం, నత్తగుల్ల

జలము = నీళ్ళు, పూర్వాషాఢ నక్షత్రం

తనువు = దేహం, తోలు, సన్నం

తమము = దుఃఖం, చీకటి, తమోగుణం

తమ్మి = పద్మం, పద్మవ్యూహం

తలపెట్టు(క్రి.) = అనుకొను, ప్రారంభించు, ప్రస్తావించు

తేజస్సు = ప్రకాశం, ప్రభావం, పరాక్రమం

తేరు = రథం, కలుగు,

దిక్కు = దిశ, శరణు, వైపు

దివి = స్వర్గం, ఆకాశం, పాలపిట్ట

దృష్టి = చూపు, కన్ను , బుద్ధి

దొర = రాజు, గొప్పవాడు, సమానుడు

ద్వారం = వాకిలి, ఉపాయం

ధర = నేల, వెల, రక్తనాళం

నరుడు = మానవుడు, అర్జునుడు, ఒక ఋషి

నెమ్మి = ప్రేమ, నెమ్మది, సంతోషం; నెమలి

పక్షం = 15 రోజులు, రెక్క, పక్క, పగ

పారణ = ఉపవాసానంతర భోజనం, భోజనం

పుండరీకం = పులి, తెల్లతామర, కప్పు, తీయమామిడి

SCERT ANDHRA PRADESH

www.apteachers.in

పొద్దు = సూర్యుడు, కాలం, దినం, ఉషః కాలం
భువనం = ఉదకం, జగం, ఆకాశం
మడుగు = అడగు, వంగు, కొలను
రక్తము = ఎఱ్ఱనిరంగు, నెత్తురు, కుంకుమ, రాగి, అనురాగంకలది
వంశం = వేణువు, కులము, వెదురు, సమూహం, వెన్నెముక
విధి = బ్రహ్మ, కాలం, భాగ్యం; కర్తవ్యం, చేయవలసినది
విషం = నీరు, గరళం, తామరతూడు
శిఖ = సిగ, నెమలిసిగ, ఊడ, సెగ
శిరం = తల, శిఖరం, సేనాగ్రం, ప్రధానం
శుక్తి = ముత్యపుచిప్ప, గుర్రపుసుడి, శంఖం
శ్రీ = లక్ష్మి, సంపద, వృద్ధి, విషం
హరి = విష్ణువు, కప్పు, కోతి, సింహం, ఇంద్రుడు, సూర్యుడు

వ్యుత్పత్త్యర్థాలు

అంబుజ నాభుడు =పద్మం నాభియందు కలవాడు(విష్ణువు)
అకూపారం = కుత్సితముగాని దరిగల్గినది (సముద్రం)
అక్షరం = నాశనం లేనిది (వర్ణం, పరబ్రహ్మం)
అతిథి = తిథి, వారం మొ॥ నియమాలు లేకుండా ఇంటికి భోజనానికి వచ్చేవాడు (ఆగంతకుడు)
ఆత్మజుడు = తనవల్ల పుట్టినవాడు (కుమారుడు)
క్ష్మాపాలుడు = భూమిని పాలించేవాడు (రాజు)
ఖగం = ఆకాశంలో సంచరించేది (పక్షి)
గురువు = అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టేవాడు
జలజాతం = నీటినుంచి పుట్టినది (పద్మం)
జలధి = జలమును ధరించినది (సముద్రం)
దాశరథి = దశరథుని కుమారుడు (రాముడు)
మధువ్రతం= మధువు సేకరించడం వ్రతంగా కల్గినది (తుమ్మెద)
పంచాస్యం = వెడల్పైన ముఖం కలది (సింహం)
భూసురులు = భూమిమీది దేవతలు (బ్రాహ్మణులు)
భృంగం = నీలిమను భరించేది (తుమ్మెద)
ధర = సమస్తాన్ని తనలో ధరించేది (భూమి)
ధూర్జటి = భారమైన జెడలు కలిగిన వాడు (శివుడు)
మౌక్తికం = ముత్యపు చిప్ప నుంచి విడువబడునది (ముత్యం)
శైలం = శిలలను తనయందు కలిగినది (పర్వతం)
హస్తి = హస్తం (తొండం) కలది (ఏనుగు)

ప్రకృతి	-	వికృతి
అంకం	-	అక్కు
అక్షరం	-	అక్కరం
అంగాఝ్గం	-	ఇంగలము
అంగుళీయకం	-	ఉంగరం
అంబ	-	అమ్మ
అపూర్వం	-	అబ్బురం
ఆశ్చర్యం	-	అచ్చెరువు
ఆజ్ఞ	-	ఆన
ఈర్ష్య	-	ఈసు
కార్యము	-	కర్జము
గుణము	-	గొనము
గృహము	-	గీము
గౌరవం	-	గారవం
చంద్రుడు	-	చందురుడు
చిత్రము	-	చిత్తరువు
దృష్టి	-	దిస్టి
నిజము	-	నిక్కము
పక్షి	-	పక్కి
పృథివి	-	పుడమి
భాగ్యము	-	బాగ్గెము
మతి	-	మది
మృదువు	-	మెదువు
మేఘం	-	మొగులు
మౌక్తికము	-	ముత్తెము, ముత్తియము, ముత్యము
రథం	-	అరదం
రాజు	-	రాయలు
రాట్టు	-	తేడు
విధము	-	వితము
వృథా	-	విత
శక్తి	-	సత్తి
సంతోషం	-	సంతసం
సముద్రం	-	సంద్రం
స్తంభం	-	కంబము
హంస	-	అంచ
హృదయం	-	ఎద - ఎడద

SCERT ANDHRA PRADESH